Special Purpose Assessment Tools

TESTS OF LANGUAGE PROFICIENCY TELUGU

CENTRAL INSTITUTE OF INDIAN LANGUAGES
Mysore, India

TESTS OF
LANGUAGE PROFICIENCY

TELUGU

TESTS OF
LANGUAGE PROFICIENCY
TELUGU

सत्यमेव जयते

CENTRAL INSTITUTE OF INDIAN LANGUAGES
Mysore, India

Central Institute of Indian Languages
Publication No. 512
Subject : Evaluation & Testing

Series Editing
Pon Subbiah

Assistance
M. Balakumar

Prepared in workshops by
J. Suryaprakasa Rao
P.V. Satyanarayana Murty
K. Viswanatham
G. Vijaya Sarathi
P. Ramanarasimham
L.K. Malleswara Rao

Revised & finalised by
P. Chandrasekhar
D. Chenga Reddy
D. Vijayalakshmi

Final Scrutiny by
M. Parandhama Reddy

Advice & Consultancy
D.P. Pattanayak
A.K. Srivastava
E. Annamalai
Udaya Narayana Singh

Tests of Language Proficiency: Telugu

First Published : November 2003 / Kartika 1925

© Central Institute of Indian Languages, Mysore, 2003

This material may not be reproduced or transmitted, either in part or in full, in any form or by any means, electronic, or mechanical, including photocopy, recording, or any information storage and retrieval system, without permission in writing from:

Prof. Udaya Narayana Singh
Director
Central Institute of Indian Languages
Manasagangotri, Mysore – 570 006, INDIA

Phone: 0091/ 0821–515820 (Director)
Telex: 0846-268 CIIL IN
E-mail: udaya@ciil.stpmy.soft.net (Director)
bhasha@sancharnet.in
Pabx: 0091/ 0821–515558
Grams: BHARATI
Fax: 0091/0821-515032
Website: http://www.ciil.org

To contact Head, Publications: Dr. K. Srinivasacharya
E-mail: scharya@ciil.stpmy.soft.net

ISBN-81-7342-115

Price: Rs.280.00 $28.00

Published by Prof. Udaya Narayana Singh, Director
Central Institute of Indian Languages, Mysore
Printed by Mr. S.B. Biswas, Manager
CIIL Printing Press, Manasagangotri, Mysore-570 006, India
Cover Design: H. Manohar
DTP: Ms. R. Shakunthala

Foreword

In partial fulfillment of the Institute's objectives, the Evaluation Unit has undertaken a series of programmes to identify the requirements of specialised areas and also to develop tools of assessment in various Indian languages. The materials so developed belong to the following three broad categories viz., Special Purpose Assessment Tools through its three sub-series viz., *Proficiency Test Series, Programme Evaluation Questionnaire Series*, and *General Ability Test Series*. Item resources developed for the construction of proficiency tests at the level of standard X are included in the 'Proficiency Test Series'. The tools meant for the assessment of various inhouse-programmes such as Refresher Courses, National Integration Camps, Contact-cum-Correspondence Courses, L_2 teaching, and also of the Language Primers, and Text Books are included under the Programme Evaluation Questionnaire series. They are prepared in English. The General Ability Test Series consists of item samples developed for the construction of graded tests of general ability in language & literature applicable to each of the seven educational levels viz., primary, upper primary, secondary, higher secondary, graduate, post-graduate, and research. To start with, these tests are developed in one Indian language, Tamil.

The volumes being brought out at present are the constituents of the *Proficiency Test Series*. The original suggestions to create a series of studies as are being presented now came from the Ministry at the instance of the then Minister of Human Resource Development (1989). The work initiated accordingly, continued for several years to give a coverage in all the fourteen major Indian Languages viz., *Assamese, Bengali, Gujarati, Hindi, Kannada, Kashmiri, Malayalam, Marathi, Oriya, Punjabi, Sindhi, Tamil, Telugu,* and *Urdu.*

There was difficulty in arriving at a consensus as the concept of proficiency continued to be a controversial issue. There are varying perceptions about *Language proficiency*. It is expected to (i) highlight how a mastery is acquired when a well founded course of study involving language competence, cultural insight, and literary acquaintances is completed - based on which tests are to be developed. It is also viewed as the (ii) reflection of whether a candidate has mastered specific skills and content deemed pre-requisites for a particular job. Further, it is visualised as (iii) a tool used for predicting how well an individual, after certain number of years of normal education, can communicate in a content-free and context-free manner across a wide variety of situations. Such a measure would test the knowledge of language in use abstracted from content-based instruction. For the purpose of clarity, it is also contrasted with *achievement* which refers to the extent of learning of the material presented in a particular course or programme of instruction. The learning achievement is usually reported either with reference to the other students of the class (norm referenced) or with reference to a particular learning material (criterion referenced). *Aptitude*, on the other hand refers to the predication of potentiality or readiness or likely success of the examinee in a

particular area of learning, employment, etc. Not withstanding all these perceptions, the item samples included in these volumes were prepared on the basis of the consensus arrived at. They can be used for different purposes with necessary modifications. A flexible approach has been adopted here with a suggestion that the test constructor is free to fix up the objectives on the basis of his own perception and priority. Accordingly, the suggested models may be used for exploring the terrain of language proficiency by various organizations that require testing the proficiency of language for the purposes of *education* and *employment*.

The important point is that this series employs a *common frame*. The common points such as main idea, sequence, cause and effect, or inferences are quite innovatively cultivated. Divided into seven parts, the tests here focus on the areas such as reading comprehension, lexical skill, structure of language, writing and composition, listening comprehension, and two optional topics such as speaking and general language related information. It goes without saying that advanced users of these books will find their own ways of creating more such test items specifically suited to their contexts based on what they find in these item resources. Such explorations and additions will only enrich the field. Much of what we see here has resulted from a series of workshops and meetings and as a consequence of burning midnight oil for a long period.

I would like to appreciate the efforts of the Series Editor and all those individual experts who have contributed the item models with so much of care and imagination. A number of senior scholars have been involved in this project. This includes former Directors and Deputy Directors of the Institute.

I am sure the students, teachers, and language evaluators in this part of the world will find this series of books very useful.

Udaya Narayana Singh
Director

Acknowledgement

Late Dr. A.K. Srivastava, the then Professor-cum-Deputy Director was instrumental for initiating action towards this series of work. His involvement and contributions are gratefully remembered. Dr. D.P. Pattanayak, the founder Director, Dr. E. Annamalai and Dr. M.S. Thirumalai, the then Professor-cum-Deputy Directors too, have given a lot of encouragements which cannot be forgotten. Dr. N. Ramaswami, Director i/c was kind enough to give his consent for taking up the finalisation of this series of work on priority. Dr. M. Balakumar, my colleague in the Evaluation faculty, has been of great help in following-up of the finalisation process. Dr. K. Srinivasacharya has completed the publication formalities. The materials were fed in computer by Ms. Uma Nagendra of Hebbal, and page layout made by Ms. R. Shakunthala of Kuvempunagar. Sri. H. Manohar designed the wrapper. Sri. S.B. Biswas, Press Manager and his staff have extended their cooperation in getting the materials neatly printed and made available in the bound forms. The help and cooperation extended by all of them are gratefully acknowledged. Last, but not the least, I must thank all the contributors and participants of the workshops who have been as interested in this work as we in the Centre for Testing and Evaluation are. I am particularly grateful to the present Director, Prof. Udaya Narayana Singh who has been very encouraging in all our endeavours.

Pon Subbiah
Series Editor

Introduction

General proficiency in the context of education is defined as the degree of ability already acquired; ability of acceptable degree, generally of a high degree, for a kind of task or for a vocation; *skill* in a comprehensive sense, including not only motor or manual activities but also *activities such as competence* in language, book keeping, economics, mathematics, etc. (Good, Carter V, 1973). However, when this definition is applied specifically to language, the proficiency as a concept has not yet found a completely satisfactory expression. Different interpretations have been aptly summarized by Stern (1983). *One set* of options relates to the *level* of proficiency - the different degrees of actual or required mastery of the language. This is what rating scales postulate, and interlanguage studies (or error analysis) investigate. The *second set* of options lies in the categories being defined as the *essential characteristics* (or components) of proficiency. They can be seen as expressed in relatively general or abstract terms, or itemized in increasingly concrete ways.

Oller (1976) has opted for a *single concept* - expression of proficiency as *expectancy grammar*, Cummins (1979) recognized a *two fold* division between a more *academic* (linguistic) and a more *communicative* component. Canale and Swain (1980) division of proficiency is *three fold* with *linguistic* (grammatical), *socio-linguistic*, and *strategic* competence. A *four fold* interpretation, implicitly incorporating the *formal* mastery (form), *semantic* mastery (meaning), *communication* capacity and *creativity* into the traditional divisions of proficiency viz., *listening, speaking, reading,* and *writing* (L,S,R,W) is advocated by Stern (1983). The Council of Europe Inventories represent a multiple interpretation of proficiency combining *roles, settings, topics, functions* and *notions* while Carroll's (1968) analysis relates the proficiency to a concept involving *four behavioural* aspects (L,S,R,W) *to three or more linguistic* categories. Thus, in the literature on language evaluation, a number of attempts have been made to explore the dimensions of proficiency but none of them appears to have had universal acceptance.

In view of all these interpretations, it was felt as possible, that language proficiency measures could be constructed and used for predicting *how well an individual*, after certain number of years of normal education, *could communicate in a content free and context-free manner across a wide variety of situations*. It was also presumed that such a measure would test the *knowledge of language in use* abstracted from content based instruction.

It was in this background, a workshop was organised at the Eastern Regional Language Centre, Bhubaneshwar during Nov. 25 - 29, 1985. In the course of proceedings, a review of the existing tests was made in the light of the syllabi of language studies being followed in standard X. After a series of

deliberations among the experts who represented six Indian languages viz., Bengali, Marathi, Punjabi, Tamil, Telugu, and Urdu, it was decided to develop a *common frame* that could serve as a guideline for the preparation of tests of language proficiency. The idea behind this was to identify the broad dimensions of the concept of language proficiency which could accommodate samples of raw items drawn from the text books of standard X and also from other reading materials of the comparable standard. On identification of those dimensions, a few model items were also prepared to represent them.

The common frame so developed with *seven components* is composed of a number of *dimensions* and each of them has been identified through a series of item types. Accordingly, question items dealing with *main idea, direct information, sequence, cause and effect, Inference, and vocabulary* - have been suggested to test READING COMPREHENSION, the first component. Items dealing with *lexical meaning, contextual meaning, synonyms,* and *antonyms* - are suggested for LEXICAL SKILLS (vocabulary), the second component. For the third component viz., STRUCTURE, items dealing with *sequence completion, error detection, sentence comprehension, transformation, & formal grammar* have been suggested. Similarly for the next one WRITING AND COMPOSITION, those of *spelling, idioms & proverbs, precise writing, text organization, letter writing & composition* are suggested. In view of the practical difficulties, specific types have not been suggested for the fifth, sixth, and seventh components viz., LISTENING COMPREHENSION, SPEAKING, and GENERAL LANGUAGE RELATED INFORMATION. For these components, the choice of identifying the item types has been left to the discretion of the item-writers themselves so that they can decide the same depending on the context in which they are needed. All these suggestions have also been accompanied by appropriate *model items* as guidelines. The assumption is that the responses obtained on these above suggested questions can be treated as *indicative* of the existence of language proficiency in the examinee. The responses so obtained could then be *consolidated* and *measured* by using the scales of respective dimensions to give numerical values to them.

Based on these models, subject experts in the respective languages were, at a later stage, requested to prepare a large number of question items in *equivalent forms* from their own respective places (so that they could give maximum attention to create appropriate context to each of the question items developed). Subsequently, all those items prepared in the *decentralized workshops* held during 1986-88 were pooled together, reviewed, and finalized in a *centralized workshop* held at the CIIL Head Quarters, Mysore. The finalised question items were then incorporated under each of the identified components of proficiency, in the same sequential order. However, this sequence has not been followed in some languages included in this series.

It is suggested that by keeping these materials as a base, a number of optimized tests of required length and time, may be constructed and made use of by any agency which seek to assess language proficiency of a large number of individuals for such purposes as *admissions* into higher education, *job selection*, training , and also for evaluation of various language instructional programmes in the country. The item resources provided here, are therefore meant primarily for assessment, and not for *diagnostic* purposes. However, they may be also used for screening purposes which may then be followed up by more elaborate forms of diagnostic tools. Further, it seeks to evaluate individual's proficiency in relation to group norm and as such, does permit norm-referenced interpretations.

Pon Subbiah
Series Editor

References :

Canale, M. and **Swain, M.** 1980. 'Theoretical bases of communicative approaches to second language teaching and testing.' *Applied Linguistics* 1 : 1-47.

Carroll, J.B. 1968. 'Language Testing' in Davies 1968 : 46-49

Cummins, J. 1979. 'Cognitive / academic language proficiency, linguistic interdependence, the optimal age question and some other matters'. *Working papers on Bilingualism* 19 : 197-205.

Good, Carter V., ed., 1973. 'Dictionary of Education' New York : McGraw-Hill Book Company.

Oller, J.W. Jr. 1976. 'Evidence for a general proficiency factor : an expectancy grammar'. *Die Neueren Sprachen* 2 : 165-74.

Srivastava, A.K., *et al.*, 1985. 'Preparation of Tests of Language Proficiency : Recommended Guidelines' – booklet by CIIL (based on the deliberations of the 1985 Workshop).

Stern, H.H., 1983. 'Fundamental Concepts of Language Teaching' Oxford : Oxford University Press.

Contents

Foreword ... v
Acknowledgement ... vii
Introduction ... ix

Tests of Language Proficiency – TELUGU

1. Reading Comprehension
   Passage I to Passage XX each with a group of questions for eliciting information on Main idea, Detail, Sequence, Cause & effect, Inference, and Vocabulary 1-72
2. Lexical Skill 73
   - Word meaning 73
   - Contextual meaning 93
   - Synonyms 107
   - Antonyms 126
3. Structure of Language 145
   - Sentence completion 145
   - Error detection 165
   - Sentence comprehension 176
   - Transformation 195
   - Formal grammar 208
4. Writing & Composition 225
   - Spelling 225
   - Idioms and Proverbs 239
   - Precise Writing 255
   - Text Organization 272
   - Letter Writing and Composition 290
5. Listening Comprehension
   Passage I to Passage XV 311-351
6. Speaking (Optional) 353
7. General Language related Information (Optional) 353

Answer Keys 355
Appendix - I : Recommended Guidelines 385
Appendix - II : Addresses of Resource Persons 398

Reading Comprehension 1
పఠన సామర్థ్యం

Instruction : In this section a passage is given for comprehension and at the end of it four alternatives are given as answers for each question. Identify the correct answer, among these four, and encircle the letter preceding it.

సూచన : ఈ విభాగంలో చదివి అవగాహన చేసుకోవడానికి ఒక వ్యాసం ఇవ్వడమైంది. వ్యాసం పూర్తి అయిన తరువాత ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయాలను సమాధానాలుగా ఇవ్వడమైంది. వాటి నుంచి సరైన దానిని గుర్తించి, దానికి ముందున్న అక్షరానికి సున్న చుట్టండి.

I. సంస్కృతి, నాగరికత మనశ్శరీరాలు లాంటివి. నాగరికత బాహిరమైన జీవన సౌకర్యాలను సూచిస్తుంది. సంస్కృతి ఆంతరంగికమైన మానసిక పరిణామాన్ని సూచిస్తుంది. బుద్ధి శరీరాన్ని నియంత్రించినట్లే సంస్కృతి నాగరికతను నియంత్రిస్తుంది. ఈ కారణం చేతనే నాగరికత ఎంతగా అభివృద్ధి చెందితే సంస్కృతి ప్రబోధం అంతగా ఆవశ్యకమవుతుంది.

మానవుడు నిరంతరం శ్రమను తగ్గించుకోవడానికి, సుఖాన్ని పెంపొందించుకో-వడానికి ప్రయత్నిస్తుంటాడు. ఈ ప్రయత్నం వల్ల భౌతికశాస్త్రజ్ఞానం నిరంతరం అభివృద్ధి చెందుతుంటుంది. ఈ జ్ఞానాన్ని ఉపయోగించటంవల్ల యంత్రాలు వచ్చాయి, వస్తున్నాయి. అణుశక్తివల్ల కూడా ఎక్కువ శక్తిగల యంత్రాలు సృష్టింపబడుతున్నాయి. యంత్రాలవల్ల మానవులకు సౌకర్యాలు దినదినాభివృద్ధి చెందుతున్నాయి. ఈ సౌకర్యాభివృద్ధే గదా నాగరికత. ఈ కారణం చేతనే నడచిపోయే వాడికన్నా బండిలో పోయేవాడు, వాడికన్నా మోటారుకారులోగాని రైలులోగాని ప్రయాణం చేసేవాడు, వాడికన్నా విమానంలో పయనించేవాడు నాగరికత అభివృద్ధిచెందినవాడని చెప్పుతున్నాం. ఈ సాధన పరంపరాభివృద్ధి అంతా ప్రకృతిశాస్త్ర విజ్ఞానాభివృద్ధి చేతనే సంభవించిందనటం స్పష్టమైన విషయం.

ఈ దృష్టితో గమనిస్తే నాగరికతాభివృద్ధికి ప్రముఖ సాధనమవుతున్న ప్రకృతి శాస్త్రజ్ఞానం మానవులకు కేవలం వరప్రసాదం వంటిదని చెప్పవలసిఉంది. కాని ఈ ప్రకృతి శాస్త్రజ్ఞానం ఎల్లప్పుడూ నాగరికతాభివృద్ధికి సాధనమై మానవాభ్యుదయాన్నే

సాధిస్తున్నదని చెప్పలేం. ప్రకృతి శాస్త్రజ్ఞానం నిశితమైన ఖడ్గం వంటిది. అది అచేతనం, తన ఉపయోగాన్ని తాను నిశ్చయింపజాలదు. మానవులు ఎలా ఉపయోగిస్తే అలా ఉపయోగపడుతుంది. మానవ నాగరికతా చరిత్రలో ప్రకృతి శాస్త్రజ్ఞానం వల్ల సౌకర్యసాధనాలైన యంత్రాలేగాక మారణసాధనాలైన యంత్రాలు సైతం సృష్టింపబడుతూనే ఉన్నాయి. నాగలి, రాట్నం, మగ్గం, రథం మొదలైన వాటితో పాటు కత్తి, గండ్రగొడ్డలి, విల్లంబులు, తుపాకీ మొదలైనవి సైతం సృష్టింపబడుతూ ఉన్నాయి. కాబట్టి శాస్త్రజ్ఞానం చేతనమైన సాధనమై మానవ సంకల్పాధీనంగా ఉపయోగపడుతుంది. సాధారణంగా ప్రభుత్వాలు, ప్రజాసంస్థలు శాస్త్రజ్ఞానం వినియోగవిధానాన్ని నిశ్చయిస్తుంటాయి. ప్రభుత్వాధినేతలుగాని, సంఘనాయకులుగాని వివేకవంతులైతే వారివల్ల సద్వినియోగం పొంది శాస్త్రజ్ఞానం మానవులకు వరప్రసాదమే అవుతుంది. కాని, వాళ్లు వివేకరహితులైతే అదే మారణహోమానికి మహిత సాధనమవుతుంది. ప్రకృతి శాస్త్రజ్ఞాన దుర్వినియోగంవల్ల భయంకర ఫలితాలు నేడు మనకు ప్రత్యక్షమవుతూనే ఉన్నాయి. ఈ విషయం గురించి గూర్చి జగత్ప్రసిద్ధ శాస్త్రాచార్యుడైన శ్రీజగదీశచంద్రబోస్ ఇలా తెలిపిఉన్నాడు. "ప్రాశ్చాత్యదేశాలలో పదార్థ శాస్త్రవిజ్ఞానాన్ని ఉపయోగించే కార్యకలాపాల వల్ల శక్తి సంపన్నతలలో ఏర్పడింది. శాస్త్రజ్ఞానాన్ని దైనందిన జీవితాలకు ఉపయోగించాలన్న ఆతురత జ్వరంలాగా వేపిస్తున్నది. దీనిని నియంత్రించే శక్తి ఒకటి లేని కారణాన నాగరికత వినాశోన్ముఖమై అస్థిరమై కంపిస్తుంది. వినాశంతోనే అంతంకాగల యీ ఉన్మత్తవేగం నుండి మానవుని రక్షింపగల సహాయకమైన ఆదర్శం ఆవశ్యకమై ఉంది."

కాబట్టి శాస్త్రజ్ఞానం దుర్వినియోగం కాకుండటానికి దానిని ఉపయోగించే మానవులలో వివేకం ఆవశ్యకం. కాని ఏ ప్రకృతిశాస్త్రంలోను ధర్మాధర్మవిచారణకు, పుణ్యాపాప విచక్షణకు తావులేదు. అలాంటిది సంస్కృతి ప్రభోదాలవల్లనే సంభవిస్తుంది. ధర్మోధర్మి వివేకం, ఉదారత, పరోపకార భావం, సేవాభావం మొదలైనవి సంస్కృతి వల్లనే సంభవిస్తాయి. సంస్కృతిలేని శాస్త్రజ్ఞానం మానవుణ్ణి యంత్ర సమానునిగా జేస్తుంది. కాబట్టి శాస్త్రజ్ఞానం మానవ వినాశ సాధనం కాకుండా నాగరికతాభివృద్ధికి సాధనం కావడానికి మానవుడు యంత్రాధీనుడు, యంత్ర సమానుడు కాకుండటానికి సత్సంస్కృతి ఆవశ్యకం.

ప్రశ్నలు :

1. సంస్కృతి నాగరకతల మధ్య ముఖ్యమైన భేదం.

   అ. సంస్కారవంతమైంది సంస్కృతి; నాగరికుల జీవన విధానం నాగరకత.

   ఆ. సంస్కృతి జాతిపరమైంది ; నాగరికత దేశపరమైంది.

ఇ. సంస్కృతి లేకుండా నాగరికత ఉండదు ; నాగరికత లేకుండా సంస్కృతి ఉండదు.

ఈ. సంస్కృతి ఆంతరంగికమైన మానసిక ప్రవృత్తి ; నాగరకత బాహిరమైన జీవనసౌకర్య సూచకం.

2. ప్రకృతి శాస్త్ర జ్ఞానానికి నాగరికతకు ఉన్న సంబంధాన్ని బట్టి ప్రకృతి శాస్త్రజ్ఞానం.

అ. మానవజీవనానికి కావలసిన సౌకర్యాలను పెంపొందించటానికి తోడ్పడుతున్నది.

ఆ. మానవ మేధాశక్తిని పెంపొందిస్తుంది.

ఇ. ప్రకృతిని లొంగదీసుకోవటంలో మానవుడు సృష్టిలో సర్వోత్తముడు అని నిరూపిస్తున్నది.

ఈ. మానవ బుద్ధి వికాసానికి తోడ్పడుతుంది.

3. నాగరకత మానవజాతికి ఉపయోగకారి కావటానికి కావలసింది:

అ. ప్రకృతి శాస్త్రజ్ఞానం.

ఆ. సంస్కృతి.

ఇ. జీవన సౌకర్యాలు.

ఈ. పరిశోధనలు.

4. ప్రకృతిశాస్త్రం అభివృద్ధిచెందటానికి కారణం మానవునికి గల

అ. శాస్త్రజ్ఞానం పెంపొందించుకోవాలనే తపన.

ఆ. విజ్ఞాన దాహం తీర్చుకోవాలనే ఆరాటం.

ఇ. శ్రమను తగ్గించుకొని సౌఖ్యాన్ని పెంపొందించుకోవాలనే కోరిక.

ఈ. నాగరికతను పెంపొందించుకోవాలనే అభిలాష.

5. యంత్రం అంటే ఏమిటి?

అ. శాస్త్రవిజ్ఞాన సాధనం.

ఆ. నాగరకతను పెంచే సాధనం.

ఇ. మానవ జీవితానికి అవసరమైన సాధనం.

ఈ. అల్పశ్రమ చేత అధిక ఫలాన్నిచ్చే సాధనం.

6. శాస్త్రజ్ఞానం దుర్వినియోగం కాకుండా ఉండటానికి మానవునిలో ఉండవలసింది ఏమిటి?
   అ. నాగరకత.
   ఆ. సంస్కృతి.
   ఇ. వివేకం.
   ఈ. విజ్ఞానం.

7. వివేకం దేనివల్ల వస్తుంది?
   అ. నాగరకతావ్యాప్తి.
   ఆ. విజ్ఞానశాస్త్ర పరిశోధన.
   ఇ. సంస్కృతీ ప్రబోధం.
   ఈ. నూతన యంత్ర నిర్మాణం.

8. ప్రకృతి శాస్త్రజ్ఞానం ఖడ్గం వంటిది కావటం వల్ల కలిగే పరిణామాలు ఎలాంటివి?
   అ. నాగరకతా వ్యాప్తి.
   ఆ. సంస్కృతీ వికాసం.
   ఇ. సౌకర్య సాధనాలతో పాటు మారణసాధనాల నిర్మాణం.
   ఈ. దాని సద్వినియోగానికి వివేకం కావాలనే గుర్తింపు.

9. సంస్కృతి హీనమైన శాస్త్రజ్ఞానం మానవుణ్ణి ఎలా మారుస్తుంది?
   అ. అనాగరకునిగా.
   ఆ. శాస్త్రపరిశోధకునిగా.
   ఇ. నాగరకతా నిర్మాతగా.
   ఈ. యంత్ర సమానునిగా.

10. ఈ అనుచ్ఛేదం వల్ల తెలుసుకోదగిన ముఖ్య విషయం ఏమిటి?
   అ. నాగరికత భౌతికం; సంస్కృతి ఆంతరంగికం.
   ఆ. నాగరికత, సంస్కృతి మానవునికి అత్యంత ముఖ్యమైంది.
   ఇ. నాగరికత శాస్త్ర విజ్ఞానంపై ఆధారపడి అభివృద్ధిచెందుతుంది.
   ఈ. సంస్కృతి నాగరకతను పెంపొందించి కాపాడుతుంది.

11. ప్రకృతి శాస్త్రజ్ఞానం - నాగరికత - సంస్కృతుల పరస్పర సంబంధం
   అ. మొదటిది రెండవదానికి మూలం ; అవి రెండూ మూడవదానికి మూలం.
   ఆ. శాస్త్రజ్ఞానం లేక నాగరికత లేదు ; నాగరికత లేక సంస్కృతి లేదు.
   ఇ. శాస్త్రజ్ఞానానికి పరిశోధన మూలం ; నాగరికతకు సంస్కృతి మూలం.
   ఈ. శాస్త్రజ్ఞానం నాగరికతను అభివృద్ధిపరచగా, సంస్కృతి మానవజాతికి సుఖశాంతులను ఇచ్చేందుకు తోడ్పడుతుంది.

12. 'సేవాభావం' అంటే
   అ. సేవకుని భావం.
   ఆ. సేవకునికి ఉండవలసిన ధర్మం.
   ఇ. ఇతరులను సేవించాలనే భావం.
   ఈ. ఇతరులకు సేవ చెయ్యాలనే భావం.

II. ఒక పదార్థంలోని సూక్ష్మాతి సూక్ష్మమైన కణాన్ని అణువు అంటారు. సకల చరాచర ప్రపంచంలోని ప్రతిపదార్థం అణువుల కలయికవల్ల ఏర్పడుతుంది. పూర్వం కణాదుడు, గౌతముడు అనే శాస్త్రవేత్తలు అణువును గురించి చెప్పారు. అణు విషయమైన ప్రస్తావన మాత్రం చేశారుగాని విపులీకరించలేదు. ఆధునిక విజ్ఞాన శాస్త్రవేత్తలు అణువును గురించి క్షుణ్ణమైన పరిశోధనలు చేశారు. సూర్యమండలంలోని అణువులు విభజింపదగినవై అంతులేని శక్తిని ప్రసారం చేస్తున్నాయనే అంశాన్ని కనుక్కున్నారు. మొదట జర్మనీ దేశంలో ఓట్‌హాబర్ అనే శాస్త్రవేత్త అణువిచ్ఛేదనతో సౌరశక్తిని ఉత్పత్తి చేసి ఆటంబాంబును కనుక్కొన్నాడు. ఇతనికి 1645లో నోబెల్ బహుమతి వచ్చింది.

అణుబాంబును (అణు విచ్ఛేదనాన్ని) కనుగొనటంతో ప్రపంచంలో నూతన శకం ఆరంభమైంది. కృత్రిమ పద్ధతిలో అణువును విచ్ఛిన్నం చేస్తే దాని నుంచి మహత్తరమైన శక్తి పుడుతుంది. అణుశక్తితోనే ప్రపంచంలోని ఎన్నో రాజ్యాలు అగ్రరాజ్యాలుగా పరిగణింపబడుతున్నాయి. అణుశక్తి రంగంలో పలు పరిశోధనలు చేస్తున్న అగ్రరాజ్యాలు అమెరికా, రష్యా, ఫ్రాన్స్, జర్మనీ, భారతదేశం మొదలైనవి.

వినాశాన్ని కల్గించటానికి అణుశక్తి అపూర్వమైంది. రెండవ ప్రపంచ సంగ్రామ సమయంలో అమెరికా మెక్సికో అరణ్యంలో అణుశక్తిని ప్రయోగించింది. ఈ పాటవ పరీక్ష అనంతరం అమెరికా 1945లో జపాన్‌లోని 'హీరోషిమా' నగరం మీద అణు

(ఆటం) బాంబును ప్రయోగించింది. అదే సంవత్సరం `నాగసాకి' అనే నగరం పైన గూడా మరొక బాంబును ప్రయోగించింది. ఈ రెండు బాంబులతో రెండు పట్టణాలూ కాలి బూడిదయ్యాయి. ఎందరో మరణించగా మరెందరో వికలాంగులు అయ్యారు. అక్కడి భూతలంపై పచ్చిక సహితం మొలవటం కష్టమైపోయింది.

అణుశక్తి లోక కల్యాణానికి, లోక వినాశానానికీ పనికి వస్తుంది. అణుబాంబు జపాన్‌పై ప్రయోగింపబడిన తర్వాత అది ఎంత విధ్వంసకమయ్యిందో ప్రపంచం గుర్తించింది. అప్పటినుంచి యుద్ధరంగంలో అణుశక్తి ప్రాధాన్యం పెరిగింది. అణుశక్తి, అణ్వస్త్ర నిర్మాణంలో రష్యా అమెరికా దేశాలు ఒకదానితో ఒకటి పోటీపడుతున్నాయి. కోట్లకొలది ద్రవ్యాన్ని అందుకోసం వెచ్చిస్తున్నాయి. అణుశక్తిని కనుగొన్న శాస్త్రవేత్తలు తమ ప్రయోగ ఫలితాలు ఇలా ప్రపంచ వినాశనానికి హేతువులవుతాయని ఊహించి ఉండరు. ప్రసిద్ధ శాస్త్రజ్ఞుడు ఐన్‌స్టీన్ అణుశక్తి వాడకం గురించి ప్రపంచాన్ని హెచ్చరించాడు.

అణుశక్తి వల్ల ప్రపంచ రాజ్యాంగ విధానమే మారిపోయింది. సంపన్నరాజ్యాలు అణ్వస్త్రాలను తయారుచేసి ఇతర రాజ్యాలను తమ చెప్పుచేతుల్లో ఉంచుకోవాలన్న తాపత్రయం ఎక్కువైపోయింది. నిత్యం తృతీయ ప్రపంచ సంగ్రామం ఎప్పుడు వస్తుందో అనే భయంతో ప్రజలుంటున్నారు. అణుశక్తి ప్రయోగంతో వాతావరణంలో విపరీతమైన కాలుష్యం ఏర్పడుతుంది. రోగాలు ప్రబలిపోయి ధన ప్రాణనష్టం సంభవిస్తుంది. భూమి బీడుబారిపోతుంది. తరతరాల దాకా పుట్టుకతో వికలాంగులై మానవజాతి నిర్వీర్యమైపోతుంది.

పండిత నెహ్రూ అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు వినియోగించాలని ప్రపంచ దేశాలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నో దేశాలు అణుశక్తి నిర్మాణ కార్యక్రమాల కోసం వినియోగించటం ప్రారంభించాయి. అణుశక్తి నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు. మన దేశంలో మద్రాసు, తారాపూరు నగరాల్లో విద్యుదుత్పాదక కేంద్రాలు (అణురియాక్టర్) నెలకొల్పబడ్డాయి. మన మొదటి అణురియాక్టర్ పేరు అప్సర.

ఈనాడు ఐక్యరాజ్యసమితి అణుశక్తిని మానవ వినాశానికి ఉపయోగించరాదని నిబంధనలు చేసింది. ప్రపంచశాంతికి అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందాలు దేశదేశాల మధ్య జరుగుతున్నాయి. అలాంటి ఒడంబడికలు ప్రధానంగా రష్యా అమెరికా దేశాల మధ్య సామరస్యపూర్వకంగా జరగనున్నాయి. అణువిజ్ఞానం ప్రపంచ వినాశనానికి గాక మానవ కల్యాణానికి ఉపయోగించుదాం.

ప్రశ్నలు :

1. అణుశక్తి ఎంతో వినాశకారి అనే విషయం ప్రపంచానికి తెలిసింది -
   అ. ఓట్‌హాబర్ అణువిచ్ఛేదనతో సౌరశక్తిని సృష్టించినప్పుడు.
   ఆ. అమెరికా మెక్సికో అరణ్యంలో అణుశక్తిని ప్రయోగించినప్పుడు.
   ఇ. హిరోషిమా మీద అమెరికా అణ్వస్త్రాన్ని ప్రయోగించినప్పుడు.
   ఈ. హిరోషిమా నాగసాకీ నగరాలు అణుబాంబుల వల్ల ధ్వంసం అయినప్పుడు.

2. ఈ వాక్యాల్లో ఏది సమంజసమైంది?
   అ. అణుశక్తిని కనుగొన్నవారు ప్రపంచ వినాశాన్ని ఊహించలేదు.
   ఆ. అణుశక్తిని కనుగొన్న శాస్త్రజ్ఞులు తమ ప్రయోగాలవల్ల ప్రపంచ వినాశం జరిగే ప్రమాదాన్ని ఊహించలేదు.
   ఇ. అణుశక్తి ప్రపంచ వినాశకారి అని అణుశక్తిని కనుగొన్నవారికి తెలియలేదు.
   ఈ. అణుశక్తిని ప్రపంచ వినాశకమని వారు గుర్తించలేకపోయారు.

3. అణుబాంబు ప్రయోగం వల్ల కలిగే దుష్పరిణామం -
   అ. భూమిమీద పచ్చిక కూడా మొలవదు. మానవ నిర్మూలనం.
   ఆ. ఎందరో ప్రజల దుర్మరణం శాశ్వత అంగవైకల్యం, భూమి నిస్సారం కావటం.
   ఇ. భవనాలు ధ్వంసం కావటం, పైర్లు నాశనం కావటం.
   ఈ. కొన్ని తరాలపాటు భూమిమీద జీవరాశి ఉండకపోవటం.

4. దేశదేశాల మధ్య అణుశక్తి ఏ విధమైన పోటీని ప్రేరేపించింది?
   అ. అన్ని దేశాలు తమ రాజ్యాంగాలను మార్చుకొనేట్లు చేసింది.
   ఆ. పెద్ద రాజ్యాలు చిన్న రాజ్యాలను తమ చెప్పుచేతుల్లో ఉంచుకోవాలనే తాపత్రయాన్ని పెంచింది.
   ఇ. విద్యుత్, వ్యవసాయం రంగాల్లో అభివృద్ధి సాధించాలనే ధ్యేయాన్ని పెంచింది.
   ఈ. అణ్వస్త్ర నిర్మాణంలో ఒక దేశంతో ఇంకొకటి పోటీపడేలా చేసింది.

5. అణ్వస్త్రవ్యాప్తి విషయంలో ప్రజల భయాందోళనలు -
   అ. మూడవ ప్రపంచయుద్ధం ఎప్పుడైనా రావచ్చని.
   ఆ. వాతావరణ కాలుష్యం జరుగుతుందని.

ఇ. తరతరాల దాకా వికలాంగులైన పిల్లలు పుడతారని.

ఈ. రోగాలు వ్యాపించి విపరీతమైన ధన ప్రాణనష్టం సంభవిస్తుందని.

6. అణు విజ్ఞానానికి భారతీయులందించిన సేవ -

అ. అణు విజ్ఞానం శాంతియుత ప్రయోజనాలకే వాడాలనే విజ్ఞాపనం.

ఆ. అణువు విషయమై ప్రాచీనకాలంలోనే ప్రస్తావన చేసి ఉండటం.

ఇ. అణువు విభజింపదగినదని చెప్పటం.

ఈ. అణువులు అంతులేని శక్తిని ప్రసారం చేస్తున్నాయని ప్రతిపాదించటం.

7. అణుశక్తి ఉద్భవిస్తుందని గ్రహించటానికి ప్రాతిపదిక -

అ. సూక్ష్మాతి సూక్ష్మ మైన కణాన్ని అణువు అని పిలవటం.

ఆ. సకల చరాచర ప్రపంచంలోని ప్రతిపదార్థం అణువుల కలయిక కావటం.

ఇ. సూర్యమండలంలోని అణువులు విభజింపదగినవై అంతులేని శక్తిని ప్రసారం చేస్తున్నాయనే అంశాన్ని గ్రహించటం.

ఈ. అణువిచ్ఛేదనంతో సూర్యశక్తిని ఉత్పత్తి చేయగలగటం.

8. కింది వాక్యాల్లో ఏ వాక్యం సరైనది కాదు.

అ. దేశదేశాలమధ్య అణ్వస్త్ర వ్యాప్తికి పోటీ విపరీతంగా పెరుగుతుంది.

ఆ. దేశదేశాల మధ్య అణ్వస్త్ర నిరోధక ఒప్పందాలు సామరస్య పూర్వకంగా జరుగుతున్నాయి.

ఇ. అమెరికా, రష్యాల మధ్య అణ్వస్త్రనిరోధక ఒప్పందాలు సామరస్య పూర్వకంగా జరుగుతున్నాయి.

ఈ. అణ్వస్త్ర నిరోధక ఒడంబడికలు ప్రపంచ శాంతికోసం ఉద్దేశించబడ్డాయి.

9. కింది వాక్యాల్లో ఏది సరైనది?

అ. కృత్రిమ పద్ధతిలో అణువును విచ్ఛిన్నం చేస్తే అంత శక్తి ఉద్భవించదు.

ఆ. అణుశక్తిలోక వినాశానికి పనికి వస్తుంది.

ఇ. అణుశక్తి రంగంలో పలు పరిశోధనలు చేస్తున్నది అమెరికా, రష్యాలు మాత్రమే.

ఈ. అణుశక్తిని కనుగొన్న శాస్త్రవేత్తలు అణుశక్తి వినాశహేతువు అవుతుందని అప్పుడే ఊహించారు.

10. 'సామరస్య పూర్వకంగా' అంటే -
    అ. ఇచ్చిపుచ్చుకొనే ధోరణిలో.
    ఆ. తనను తాము తగ్గించుకొంటూ.
    ఇ. ఒకరిని ఒకరు గౌరవించుకొంటూ.
    ఈ. ఒకరినొకరు అర్థం చేసుకొనే ధోరణిలో.

III. బొంబాయిలో కుట్టించుకున్న నా దుస్తులు ఆంగ్ల సమాజానికి అనర్హాలని తలచి ఆర్మీ అండ్ నేవీ స్టోర్సులో కొత్త బట్టలు కొన్నాను. ఆ రోజులలో విపరీతమైన వెలయిచ్చి 19 షిల్లింగులకొక `చిమ్నీపాట్' టోపీ కొన్నాను. దాంతో తృప్తిపడక లండన్‌లో నాగరక జనావాసమైన బాండు వీధిలో తయారుచేసిన రాత్రి ఉడుపులకై పది పౌనులు పాడుచేశాను. దాక్షిణ్యశీలి సజ్జనుడైన మా అన్న దగ్గర నుండి రెండు పేటల పైడి గొలుసును గడియారం కోసమై తెప్పించాను. తయారుచేసిన కంఠబంధం (Neck-tie) ధరించడం మర్యాదలోపం కాబట్టి దానిని స్వయంగా ముడివేయడం నేర్చుకొన్నాను. స్వదేశంలో మాయింటి క్షురకుడు క్షురకర్మ చేసేటపుడు మాత్రమే నాకు దర్పణ భోగం లభించేది. ఇక్కడ ప్రతిదినం నిలువుటద్దం ముందు నిలిచి కంఠబంధం సర్దుకోవటానికి, పాపట చక్కదిద్దుకోవటానికి పదినిముషాల సేపు అవకాశం దొరికింది. నావి గరుకు వెంట్రుకలవ్వటంచేత అవి చెప్పినట్లు వినవు. వాటిని దువ్వెనతో అణగదువ్వటానికి ఎప్పటికప్పుడు సతమతమవుతుంటాను. టోపీ తీసినపుడు, ధరించినపుడంతా చేయి తనంత తానుగా జుట్టును సర్దుకొంటుంటుంది. సభ్యజనుల మధ్య మాటిమాటికీ చేతికి ఆ పని తగులుతుండడం సభ్యతగా అన్పించేది కాదు. నాగరక ముద్రపడడానికి ఇవి అన్నీ చాలవన్నట్లు ఆంగ్ల శిష్ట పంక్తికి నన్ను అర్హుని చేయటానికి కావలసిన ఇతర లక్షణాలపై దృష్టి సారించాను. నాట్యాన్ని, పరాసు భాషను, వక్తృత్వాన్ని నేర్చుకోవటం తప్పదని కొందరన్నారు. పొరుగునన్న పరాసం దేశంలోనే కాక పరాసు భాష యూరపు ఖండంలో అంతా వాడుకలో ఉంది. యూరపు దేశమంతా సవరించాలనే అభిలాష నాకు ఉంది. నాట్యం నేర్పే బడిలో చేరి మొదటి వాయిదా మూడు పౌనులు చెల్లించాను. మూడు వారాలలో ఆరు పాఠాలు కాబోలు నేర్చుకొన్నాను. కాని తాళం తప్పకుండా అడుగులు వేయటం నా తలకు మించిన భారం అని తేలిపోయింది. పియానోతో అభ్యాసం లేకపోవటం చేత తాళగతి నాకు అసాధ్యమయింది. ఇక నాకేమి గతి? వెనుకటి ఒక యోగి గోచిపాతను ఎలుక తినకుండా పిల్లిని పెంచాడట. ఆ పిల్లిపాలకై ఆవుని పెంచాడట. "కౌపీన సంరక్షణార్థ పటాటోపం" అన్నట్లు ఆ యోగికి ఇట్లా సంసారం పెరిగిపోయిందట. నాకూ ఆ గతే పట్టింది. పాశ్చాత్య సంగీత రసజ్ఞతకై ఫిడేలు వాద్యం

అభ్యసించాలని నాకు తోచింది. వెంటనే మూడు పౌనులకొక ఫిడేలు కొన్నాను. దాని అభ్యాసానికై ఇంచు మించు మరి అంత సొమ్ము వ్యయమొనర్చాను. వక్తృత్వం అభ్యసించటానికై మూడవ గురువుని ఆశ్రయించి అత్యవసరంగా దక్షిణగా ఆయనకొక గినీ అర్పించాను. బెల్ రచించిన `స్టాండర్డు ఎలోక్యూషనిస్టు' అనే గ్రంథంలోని పిట్టు ఉపన్యాసం వల్లింపసాగాను.

అంతట నాకీశ్రమంతా దేనికి అనే ఆలోచన వచ్చింది. నా బతుకంతా ఈ సీమలోనే తెల్లవారదుకదా! అన్పించింది. ఆంగ్ల భాషా వాచాలతతో నాకేమిపని? నాట్యం నన్ను సభ్యజనుని చేస్తుందా? ఫిడేలు స్వదేశంలో నేర్వవచ్చునే? నేను విద్యార్జనకు గదా ఇచటికి వచ్చాను? ముందు బారిస్టరు కావడం నా కర్తవ్యం. నన్ను శిష్టుని చేసే చదువే లెస్స. ఆ రోజు నేను ఆ ఆశ వదలుకోవటం మేలు అనుకొన్నాను.

ఇలాంటి ఆలోచనలు పరంపరగా రావడంతో వక్తృత్వోపాధ్యాయునికి నా తలపు దెలుపుతూ ఒక లేఖ రాసి `నాకింక ఆ పాఠాలు వద్దు, నన్ను క్షమించు అన్నాను. ఆయన దగ్గర నేను రెండో, మూడో పాఠాలు మాత్రమే నేర్చాను. నాట్యాచారునికి కూడా ఇలాగే లేఖ పంపాను. ఫిడేలు గురువు దగ్గరకు వెళ్లి నా ఫిడేలును వచ్చినంతకు అమ్మిపెట్టాలని చెప్పాను. ఆమె దగ్గర చనువుండడంచేత నేను ఎండమావుల వెంటాడుతున్నానని తెలిసి వచ్చిందన్నాను. కొత్త దారి తొక్కాలన్న నా నిశ్చయాన్ని ఆమె ప్రోత్సహించింది.

ఆ వెర్రిలో మూడు నెలలు కాబోలు వృథాచేశాను. నటించాలన్న పట్టింపు కొన్ని సంవత్సరాలకు గాని వదలలేదు. అప్పటి నుంచి విద్యార్థినయ్యాను.

ప్రశ్నలు :

1. నేను కొత్త కొత్త దుస్తులు కోవటానికీ, పరాసుభాష, నాట్యం నేర్చుకొనటానికి కారణం -
   - అ. నాకు వాటిపై గల మోజు.
   - ఆ. అందరూ అలా చేస్తున్నారు కాబట్టి.
   - ఇ. ఆంగ్లేయులను అనుకరించాలనే ఉద్దేశం.
   - ఈ. కావలసినంత డబ్బు చేతిలో ఉండటం.

2. నాట్యం, వక్తృత్వం, ఫిడేలు మొదలైనవి నేర్చుకోవటం వృథాశ్రమ అనిపించటానికి హేతువు -
   - అ. నాకు అవి నేర్చుకోవటం సాధ్యపడలేదు.
   - ఆ. నా కర్తవ్యం నాకు గుర్తుకు రావటం.
   - ఇ. వాటికి కావలసిన సొమ్ము అయిపోవటం.
   - ఈ. ఫిడేలు గురువు ప్రోత్సాహం.

3. మా అన్న నుంచి బంగారు గొలుసు దేనికి తెప్పించాను?
   అ. అన్య దుస్తులు కొనటానికి.
   ఆ. ఫిడేలు కొనటానికి.
   ఇ. నాట్యాచార్యునికి ఇవ్వటానికి.
   ఈ. గడియారం కోసం.

4. పరాసు భాష ప్రాముఖ్యం ఎటువంటిది?
   అ. ఇంగ్లాడులో పరాసు భాషనే మాట్లాడ్తారు.
   ఆ. ఇంగ్లీషు రావాలంటే పరాసు భాష రావాలి.
   ఇ. పరాసు దేశంలోనే కాక యూరపు ఖండం అంతటా వాడుకలో ఉంది.
   ఈ. పరాసు భాష మాట్లాడితే అందరూ గౌరవిస్తారు.

5. నాట్యం నేర్చుకోవటం ప్రారంభించిన మూడు వారాలలో నాకు తెలియవచ్చిన సంగతి -
   అ. నేను ఆరు పాఠాలే నేర్చుకున్నానని.
   ఆ. తాళం తప్పకుండా అడుగులు వేయటం నాకు సాధ్యమని.
   ఇ. నాట్యం నేర్చుకోవటానికి నాకు చాలా రోజులు పడుతుందని.
   ఈ. నాట్యాచార్యుడు నాకు నాట్యం బాగా నేర్పటం లేదని.

6. తయారుచేసిన కంఠబంధం ధరించటం మర్యాదకు లోపమని తెలిసి ఏం చేశారు?
   అ. ధరించటం మానేశారు.
   ఆ. ముడి వేసుకోవటం నేర్చుకున్నారు.
   ఇ. దాని గురించి పట్టించుకోలేదు.
   ఈ. చాలా బాధపడ్డారు.

7. వెంట్రుకలను దువ్వెనతో అణగ దువ్వటానికి ఎంతో కష్టపడేవాడు; ఎందువల్ల?
   అ. దువ్వుకునే అలవాటు లేదు.
   ఆ. ఇండియాలో లాగా నూనె దొరికేది కాదు.
   ఇ. టోపీ పెట్టుకోవటం వల్ల.
   ఈ. గరుకు వెంట్రుకలు కావటంవల్ల.

8. పరాసు భాష నేర్చుకోవాలనే కోరికకు కారణం -
   అ. ఆ భాష అంటే ఇష్టం.
   ఆ. పరాసుదేశం చూడాలనే కోరిక.
   ఇ. ఇతరుల బలత్కారం.
   ఈ. యూరప్ అంతటా సంచరించాలనే కోరిక.

9. కర్తవ్యం నాకు తెలిసిరాగానే ఏం చేశాడు?
   అ. నాగరికతా లక్షణాలను శ్రద్ధగా నేర్చుకున్నాడు.
   ఆ. వక్తృత్వం, నాట్యం నేర్పేవారికి నాకింక ఆ పాఠాలు వద్దు అని లేఖలు రాశాడు.
   ఇ. ఉపాధ్యాయులను వక్తృత్వం, నాట్యం మరింత వేగంగా నేర్పమని ప్రార్థించాడు.
   ఈ. ఆంగ్ల శిష్ట పంక్తిలో అర్హత సంపాదించాలని భావించాడు.

10. "అప్పటినుంచి నేను విద్యార్థినయ్యాను" అంతకుముందు నేను ఎవరిని?
   అ. విద్యార్థినే ; కాని విద్యాభ్యాసంపై దృష్టిలేదు. కనుక నిజమైన విద్యార్థిని కాను.
   ఆ. కాలేజీలో చేరలేదు. అందువల్ల విద్యార్థిని కాను.
   ఇ. భారతదేశంనుంచి ఇంగ్లాండు వెళ్లిన విదేశీయుడను.
   ఈ. పరాసుభాష, వక్తృత్వం, నాట్యం, ఫిడేలు మొదలైనవి నేర్చుకొనే వ్యక్తిని.

11. 'దర్పణభాగ్యం' అంటే
   అ. ఒక విధమైన సుఖం.
   ఆ. అద్దం చూసే అవకాశం.
   ఇ. అద్దంలో ముఖం చూసుకునే అవకాశం.
   ఈ. అద్దం కొనే అవకాశం.

12. 'చందం' అంటే :
   అ. అందం
   ఆ. చందా
   ఇ. పద్ధతి
   ఈ. చందమామ

IV. ప్రస్తుత ప్రపంచంలో 600 కోట్లమంది మానవులు నివసిస్తున్నారు. ప్రపంచంలో పెద్దవి చిన్నవి కలిపి 200 దేశాలున్నాయి. ప్రపంచంలో వాడుకలో ఉన్న భాషలు 3000 పైచిలుకు. వీటిలో కొన్నింటికి మాత్రమే లిపి ఉంది. రెండవ ప్రపంచ యుద్ధ కాలానికి ముందు ఆంగ్లేయులు, ఫ్రెంచివాళ్లు ఇతర దేశాల మీద వలసాధిపత్యాన్ని చెలాయిస్తూ ఉండేవారు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో భూగోళంపై శాంతి సామరస్యాలను కాపాడాలనే ఉద్దేశంతో 1945 లో 50 దేశాల కూటమితో ఐకరాజ్యసమితి ఏర్పడింది. 1947 లో తెల్లజాతి నుంచి భారతదేశం స్వాతంత్ర్యం తెచ్చుకొన్నది మొదలు 1961 నాటికి అనేక దేశాలు వలసాధిపత్యం నుంచి విముక్తి పొంది స్వేచ్ఛా వాయువుల్ని పీల్చాయి. ఆ తర్వాత ఐక్యరాజ్యసమితిలో అనేక ప్రపంచదేశాలు సభ్యత్వం సంపాదించుకొన్నాయి. మానవ స్వేచ్ఛను 20వ శతాబ్దంలో పతాక స్థాయికి తీసుకెళ్లిన ఘనత ఆఫ్రికా దేశానికి దక్కింది.

భారతదేశ జనాభా 100 కోట్లు దాటింది. ప్రపంచ వైద్యరంగం పరిణతి చెందిన దశలో మరణించే వారి సంఖ్య కంటే జీవించేవారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుంది. వెనకబడిన దేశాల్లో కంటే అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రజల ఆయుస్సు ఎక్కువగా ఉంది. జపాన్ దేశస్థుల ఆయుర్దాయం 77 సంవత్సరాలు, యునైటెడ్‌స్టేట్స్, బ్రిటన్ దేశాలో 75 సంవత్సరాలు భారతదేశంలో 55 సంవత్సరాలు బడుగు దేశాలైన ఆఫ్ఘనిస్తాన్‌లో ఆయుర్దాయం 37 సంవత్సరాలు, ఆఫ్రికాలో 45 ఏళ్లు పురుషులకంటే స్త్రీలకే ఆయుర్దాయం ఎక్కువన్న సంగతిని ప్రపంచ జనాభా చరిత్ర తెలియజేస్తుంది.

సాధారణంగా ప్రపంచ ప్రజల్ని మూడు వర్ణ వర్గాలుగా విభజిస్తున్నారు. యూరప్‌లోను, పశ్చిమ ఆసియాలోను, మధ్య ఆసియాలోను ఉన్నవారు తెల్లవారు కాబట్టి కాకసాయిడ్ వర్గానికి చెందినవారు. ఆఫ్రికాలోని నల్లజాతివారిని నిగ్రోవారు అనీ తూర్పు ఆసియా దేశస్థులు పసుపు వర్ణంలో ఉంటారు కాబట్టి మంగోలాయిడ్స్ అని పేర్కొన్నారు.

వీళ్ల మధ్య వర్ణ సంబంధమైన భేదాన్ని ఏర్పరచి ఒక వర్ణం వారు మరో వర్ణం వారిని కించపరుచుకొనే తప్పిద భావం పెరిగింది. ఈ వర్ణ వైషమ్యం వెర్రితలలు వేసి రక్తపాతానికి దారి తీసిన ధాఖలాలు కూడా ఉన్నాయి. కాని ప్రసార సాధనాలు బాగా అభివృద్ధిచెందిన నేడు మానవుని ఆలోచనల్లో పరిపక్వత కన్పిస్తుంది. అమెరికా, బ్రిటన్‌వంటి దేశాలు బహుళ వర్గ సమాజాలుగా మారడం గమనించదగింది. ఈ దేశాల్లో నివసించే అన్ని వర్ణాల వారు ఒకే ఇరుగుపొరుగుగా సుఖశాంతులతో జీవిస్తున్నారు. విషమ పరిస్థితులలో ప్రపంచశాంతిని కాపాడటానికి ఐక్యరాజ్యసమితి నడుం కట్టుతుంది.

ప్రశ్నలు :

1. మానవజాతికి కావలసినవి ఏమిటి?
   అ. దేశం, భాష, ప్రశాంత వాతావరణం.
   ఆ. రంగు, మతం, దేశం.
   ఇ. స్వాతంత్ర్యం, ఐక్యరాజ్యసమితి, అమెరికా.
   ఈ. వైషమ్యాలు, వర్ణభేదాలు, రక్తపాతాలు.

2. ప్రపంచ శాంతికి పాటుపడే శక్తి -
   అ. బ్రిటీష్ సామ్రాజ్యం.
   ఆ. యునైటెడ్‌స్టేట్స్.
   ఇ. ఐక్యరాజ్యసమితి.
   ఈ. ప్రసార సాధనాలు.

3. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు ఏ దేశాలు వలసాధిపత్యం చెలాయించాయి.
   అ. బ్రిటన్, అమెరికా.
   ఆ. ఆఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్.
   ఇ. బ్రిటన్, ఫ్రాన్సు.
   ఈ. వారివారి ఇరుగు పొరుగు దేశాలు.

4. ప్రసార సాధనాల వల్ల పొందిన లాభం ఏమిటి?
   అ. వర్ణవైషమ్యాల ప్రేరేపణ.
   ఆ. మానవ ఆలోచనల్లో పరిపక్వత.
   ఇ. ఇరుగు పొరుగు సుఖశాంతులు.
   ఈ. వలసాధిపత్య నిర్మూలన.

5. భారతదేశ ప్రజల ఆయుర్దాయ కాలం ఎంత?
   అ. 77
   ఆ. 75
   ఇ. 45
   ఈ. 55

6. తూర్పు ఆసియా దేశస్థులను ఏమని పిలుస్తారు?
   అ. భారతీయులు
   ఆ. మంగోలాయిడ్స్
   ఇ. నిగ్రోవారు
   ఈ. యునైటెడ్‌స్టేట్స్

7. మరణించేవారి సంఖ్య కన్నా జీవించేవారి సంఖ్య పెరగడానికి కారణం -
   అ. వెనుకబడిన దేశాలు.
   ఆ. ఆయుర్దాయం పెరగడం.
   ఇ. వైద్యరంగ ప్రగతి.
   ఈ. స్వేచ్ఛావాయువులు పీల్చడం.

8. ప్రపంచశాంతికి నడుం కట్టిన సంస్థ -
   అ. యునైటెడ్‌స్టేట్స్.
   ఆ. ఐక్యరాజ్యసమితి.
   ఇ. ప్రసార సాధనాలు.
   ఈ. రెండవ ప్రపంచయుద్ధం.

9. ఐక్యరాజ్యసమితి ఉద్దేశ్యం -
   అ. వలసాధిపత్యాన్ని నిరోధించడం.
   ఆ. వర్గ వైషమ్యాలను నిర్మూలించడం.
   ఇ. భూగోళంపై స్వేచ్ఛావాయువులను ప్రసరించేలా చూడటం.
   ఈ. భూగోళం పై శాంతి సామరస్యాలను కాపాడటం.

10. మానవుని ఆలోచనలను ఏది పరిపక్వపరచింది?
   అ. వర్గ వైషమ్యం.
   ఆ. బహుళవర్గ సమాజాలు.
   ఇ. ప్రసార సాధనాలు.
   ఈ. ఐక్యరాజ్యసమితి.

11. స్వేచ్ఛా వాయువులు అంటే -
   అ. స్వాతంత్ర్యం పొందడం.

ఆ. యుద్ధ పరిణామం.
ఇ. మానవ స్వేచ్ఛ.
ఈ. శాంతి నాయకత్వం.

12. " వెర్రితలలు వేయడం అంటే -
అ. విపరీతంగా మారడం.
ఆ. విచ్చలవిడి కావడం.
ఇ. పిచ్చిపట్టి ఆల్లాడించడం.
ఈ. పిచ్చోడి చేతిలో రాయి కావడం.

V. ఒక శతాబ్దకాలం తీరాంధ్రప్రాంతాన్ని పరిపాలించిన రెడ్డిరాజులు ఆంధ్రదేశాధీశ్వరులనే బిరుదు పొందారు. వీళ్ళు 1350 ప్రాంతం నుండి 1450 ప్రాంతం వరకు తెలుగు ప్రాంతాన్ని పరిపాలించారు. వీళ్ల ఏలుబడిలో ఆంధ్రత్వానికి ప్రాతినిధ్యం వచ్చింది. రెడ్డిరాజులు ఆంధ్రభాషా సాహిత్య, సంస్కృతులకు ఎనలేని సేవచేశారు. రాజులలో చాలామంది విద్యావంతులు. నీతిశాస్త్ర విశారదులు. అగ్రహారాల్ని పునరుద్ధరించి, వాటిలోని విద్యా పీఠాల్ని పోషించి విద్యావ్యాప్తికి తోడ్పడ్డారు. ఆ విద్యాపీఠాలలో వేదాలు, తర్కం, వ్యాకరణం, జ్యోతిష్యం, గణితం, వైద్యశాస్త్రం, షడ్దర్శనాలు మొదలైనవి బోధించేవారు.

ధర్మశాస్త్రం, రాజనీతి, అశ్వశాస్త్రం, శస్త్రదారణలాంటి విద్యల్లో ప్రత్యేక శ్రద్ధ కనపరిచారు. రాజులు లలితకళలపై కూడా మనసు పెట్టారు. సంగీత నాట్య శాస్త్రాలలో రాజులు సైతం పాండిత్యం గడించారు. పెదకోమటి వేమారెడ్డికి `సర్వజ్ఞ' బిరుదు సార్థకమైంది. ఆనాడు జరిగే వసంతోత్సవాలలోనూ, రథోత్సవాలలోను నాటకాలు ఆడే ఆచారం ఉండింది. దీనిని బట్టి నాటక కళాభివృద్ధి తెలియవస్తుంది.

రాజులలో అనేకులు స్వయంగా కవులు. కుమారగిరి రెడ్డి `వసంతరాజీయ' మనే ఉత్తమ నాట్యశాస్త్రాన్ని రచించాడు. కాటమ వేమారెడ్డి కాళిదాసుని నాటక త్రయానికి `కుమారగిరి రాజీవమనే' వ్యాఖ్యానం రచించాడు. పెదకోమటి వేమారెడ్డి మహాకవి - సంగీత చింతామణి, సాహిత్య చింతామణి, వీరనారాయణచరితం, సప్తశతిసారటీక, శృంగారదీపిక అనే వ్యాఖ్యలు రచించిన గ్రంథాలు.

సంస్కృత పాండిత్యం గడించి ఆ భాషాకవులను ఆదరించి, గౌరవించి, పోషించటంలో రెడ్డిరాజులు శ్రద్ధ చూపినప్పటికీ తెలుగు భాషపైన వాళ్లు ప్రత్యేక అభిమానం చూపించారు. తెలుగు కవులను ఆదరించి గౌరవించడమేకాక, తమ ఆస్థాన

విద్యాధికులుగా చేశారు. వీరిలో శ్రీనాథుడు శ్రేష్ఠుడు. `దేశభాషలందు తెలుగు లెస్స' అని నిర్భయంగా పలికిన మొదటికవి అతను. ఈ మహాకవి రెడ్ల ఆస్థానంలోనే కాక, విజయనగర రాజుల ఆస్థానంలో కూడా తన ప్రతిభను చూపాడు. ప్రసిద్ధ సంస్కృత కవియైన గౌఢడిండిమభట్టు కంచు ఢక్కను పగులగొట్టి తన పాండిత్య ప్రకర్షను ప్రదర్శించి ఆంధ్రకవుల కీర్తిని దశదిశలా వ్యాపింపచేశాడు. తెలుగు భాషకు సంస్కృతంతో సమానమైన ప్రతిపత్తి కల్పించిన కవి శ్రీనాథుడు. రెండు భాషలలోను సమాన పాండిత్యమున్నదని చాటడమే నాటి కవుల లక్ష్యం.

తెలుగు సాహిత్యానికి ఎనలేని సేవచేసిన శ్రీనాథకవి రెడ్డిరాజులు అంతరించటం చూసి విలపించాడు.

రెడ్డిరాజుల కాలంలో శైవ వైష్ణవ మత ప్రచారాలు ఎక్కువగా ఉండేవి. వారివారి అభిరుచులను బట్టి ఆయా మతాల్ని, మతాలకు చెందిన మఠాల్ని ప్రభువులు పోషించారు. ప్రజా బాహుళ్యంలో మూఢవిశ్వాసాలు, ఆచారాలు ఎక్కువ. ప్రజల మూఢనమ్మకాలతో విసుగు చెందిన శ్రీనాథుడు వాళ్ల దేవుళ్లని `చిల్లరదేవుళ్ల'ను ఎద్దేవా చేశాడు. దైవచింతనతో పాటు దానధర్మాలు, వ్రతాలు, తీర్థసేవల్లో ప్రజలకు గాఢమైన విశ్వాసం ఉండేది. మతం వ్రతప్రధానాంశంగా మారడం హైందవ సంస్కృతిలో ఐకమత్యం ఏర్పడటానికి కారణమైంది.

ఆంధ్ర జాతీయులైన శాతవాహనుల తర్వాత తెలుగు ప్రజలకు వారసత్వ విలువలతో కూడిన ఐకమత్యాన్ని అందించిన తెలుగురాజులు రెడ్డిరాజులు.

ప్రశ్నలు :

1. రెడ్డిరాజులు ఏ భాషా సాహిత్యాలను పోషించారు?
   అ. తెలుగు భాషా సంస్కృతులను పోషించారు.
   ఆ. తెలుగు కవులను సంస్కృత కవులను పోషించారు.
   ఇ. తెలుగు, సంస్కృత సాహిత్యాలను పోషించారు.
   ఈ. తెలుగు, తమిళ, కన్నడ సాహిత్యాలను పోషించారు.

2. 'దేశభాషలందు తెలుగు లెస్స' అన్న కవి ఎవరు?
   అ. కాటమ వేమారెడ్డి
   ఆ. కుమారగిరి రెడ్డి
   ఇ. శ్రీనాథుడు
   ఈ. పోతన

3. రెడ్డిరాజుల కాలంనాటి విద్యాపీఠాలలో ఏ విద్యలు నేర్పించారు.
   అ. వేదం, తర్కం, వ్యాకరణం, జ్యోతిష్యం, గణితం, వైద్యం, షడ్దర్శనాలు.
   ఆ. ధర్మశాస్త్రం, రాజనీతిశాస్త్రం, అశ్వశాస్త్రం, సామజశిక్షలు, శస్త్రధారణ చర్యలు.
   ఇ. సంగీతం, నాటకం, సాహిత్యం, చిత్రలేఖనం.
   ఈ. సంస్కృతం, తెలుగు, ఇతర భాషలు.

4. శ్రీనాథుని సాహిత్య సమరానికి ప్రతీక ఏమిటి?
   అ. దేశభాషలందు తెలుగు లెస్స అని చాటడం.
   ఆ. గౌఢడిండిమభట్టు కంచు ఢక్కను పగులగొట్టడం.
   ఇ. తెలుగుభాషకు సంస్కృతం సమాన ప్రతిపత్తి ఏర్పరచడం.
   ఈ. రెండు భాషల్లోనూ సమాన పాండిత్యముందని నిరూపించడం.

5. రెడ్డిరాజుల కాలంలో నాటకాలు ఎపుడు వేసేవారు?
   అ. రాజుల కోరికపై రాజ సభలు జరిగేటపుడు.
   ఆ. కవులకు పాండిత్య ప్రకర్షపోటీ నిర్వహించినపుడు.
   ఇ. వ్రతాలు, తీర్థయాత్రలు చేసేటపుడు.
   ఈ. వసంతోత్సవాలు, రథోత్సవాలు జరిగేటపుడు.

6. 'చిల్లర దేవుళ్లని' శ్రీనాథుడు ఎందుకు ఎద్దేవా చేశాడు?
   అ. ప్రజలు భక్తి భావంతో మెలిగారని.
   ఆ. ప్రజలు మూఢనమ్మకాలతో ఆచారాలు ఎక్కువ ఆచరించారని.
   ఇ. ప్రజలు అతిగా దానధర్మాలు చేయడంవల్ల.
   ఈ. శైవ వైష్ణవ మతాలు రెండూ ప్రచారంలో ఉన్నాయని.

7. హైందవ సంస్కృతిలో ఐకమత్యం ఏర్పడడానికి ప్రధాన కారణం ఏమిటి?
   అ. ప్రజలు దైవచింతనతో మెలగడం.
   ఆ. మతంలో వ్రతం ప్రధానాంశం కావడం.
   ఇ. దానధర్మాలు, వ్రతాలు, తీర్థ యాత్రలు చేయడం.
   ఈ. ప్రభువులు మతాల్ని .ఆదరించడం.

8. ఆంధ్రకవుల కీర్తిని దశదిశలా వ్యాపింపజేసినదెవరు?
   అ. శ్రీనాథుడు.
   ఆ. గౌఢడిండిమభట్టు.
   ఇ. శ్రీకృష్ణదేవరాయలు.
   ఈ. రెడ్డిరాజులు.

9. రెడ్డిరాజులు -
   అ. శ్రీనాథుని చేత పాండిత్య ప్రకర్ష పోటీ పెట్టించి కంచుఢక్కను పగులగొట్టించారు.
   ఆ. తెలుగుభాషకు సంస్కృతంతో సమాన ప్రతిపత్తి కల్గించారు.
   ఇ. తెలుగు భాష, సంస్కృతం, సాహిత్యం, కళలను పోషించారు.
   ఈ. విద్యాపీఠాలు ఏర్పరచి అన్ని విద్యలలో శిక్షణ ఇచ్చారు.

10. రెడ్డిరాజులు రచించిన గ్రంథాలు -
   అ. వ్యాకరణ గ్రంథాలు, నాట్యశాస్త్ర గ్రంథాలు, వ్యాఖ్యాన గ్రంథాలు, శిక్షణ గ్రంథాలు.
   ఆ. అశ్వశాస్త్రం, వైద్యశాస్త్రం, తర్కశాస్త్రం, ధర్మశాస్త్ర గ్రంథాలు.
   ఇ. తెలుగు సాహిత్య గ్రంథాలు, సంస్కృత సాహిత్య గ్రంథాలు, ఇతర భాషా గ్రంథాలు.
   ఈ. వసంతరాజీవం, సంగీత చింతామణి, సాహిత్య చింతామణి, శృంగారదీపిక అనే గ్రంథాలు.

11. లలిత కళలు -
   అ. కవిత్వం, సంగీతం, శిల్పం, చిత్రలేఖనం, నాట్యం.
   ఆ. రథోత్సవం, వసంతోత్సవం, వ్రతోత్సవం, సంగీతోత్సవం, నాటకోత్సవం.
   ఇ. సాహిత్యం, నాటకం, కవిత్వం, వచనం, కావ్యం.
   ఈ. రచనం, పఠనం, వాదం, శిక్షణ, ఆచరణం.

12. సర్వజ్ఞుడు
   అ. శ్రేష్ఠుడు
   ఆ. ప్రకర్ష
   ఇ. అన్నీ తెలిసినవాడు
   ఈ. సుందరమైనవాడు

VI. భారత స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా భాషోద్యమం కూడా జరిగింది. దీనికి ఆంధ్రావని ప్రజలు వైతాళికులు. అలాగే భారత స్వాతంత్ర్యానంతర భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సాధనలో కూడా ప్రథములయ్యారు.

లార్డుకర్జన్ ఏనాడు భాషా ప్రాతిపదికగా కాకుండా, హిందూ ముస్లిం మత ప్రాతిపదికగా బెంగాలు ప్రజలను చీల్చి రాష్ట్రాల్ని నిర్మించాడో, ఆనాడే భారత ప్రజానీకం జాగృతమైంది. భారత రాజకీయరంగంలో స్వాతంత్ర్య ప్రజ్వలనతో పరాయిపాలన అంతమొందించాలన్న ఆవేశం కలిగింది. బెంగాల్ అవిభాజ్యమని బెంగాల్ ప్రజలు సింహగర్జన చేశారు. పరాయిభాషకు వ్యతిరేకంగా బెంగాల్‌లో బెంగాల్‌భాష, మహారాష్ట్రంలో స్వదేశీ, ఆంధ్రాలో జాతీయోద్యమ బీజాలు నవజీవనోద్యమంగా సాగాయి. వందేమాతరం ఉద్యమం అయింది. 1906 లో విభజనకు గురైన బెంగాల్ 1912 లో సమైక్యమయ్యింది.

స్వాతంత్ర్యానికీ, జాతీయతకూ భాషాప్రయుక్త రాష్ట్రాలు ప్రాతిపదిక అని, పరిపాలన ప్రజలభాషలోనూ విద్యాబోధన మాతృభాషలోనూ జరగాలని ఆంధ్రోద్యమం ప్రారంభమైంది. 1913 లో బాపట్లలో ప్రథమాంధ్ర మహాసభ జరిగింది. ప్రథమాంధ్ర మహాసభలో పరిపాలన, విద్యాబోధన మాతృభాషలోనే జరిగాలే తప్ప, పరభాషలో జరగరాదనీ దేశభక్త కొండావెంకటప్పయ్య పంతులు అన్నారు. విద్యార్జన మాతృభాషలో కాకుండా పరభాషలో జరగితే తల్లిపాలతో పెరిగిన బిడ్డకు, పోతపాలతో పెరిగిన బిడ్డకు ఉన్నంత తేడా ఉంటుందని ఘంటాపథంగా చెప్పారు. ఆంధ్రోద్యమం జాతీయోద్యమానికి పునాది అయింది.

ప్రజాస్వామ్యంలో పరిపాలననూ, బోధననూ తమ మాతృభాషలోనే సాగించాలనడం సహజం. ఈ సహజవాంఛతోనే భాషాప్రయుక్తరాష్ట్ర ఉద్యమాలు కొనసాగాయి. ఆంధ్రోద్యమ ఆశయాల్లో ఒకటైన ఆంధ్ర-విశ్వవిద్యాయం 1926 లో ఏర్పడినప్పుడు తెలుగులో బోధన, పరీక్షలు నిర్వహించాలని నిర్దేశించడం ఇందుకు నిదర్శనం. ఆశయంగా నిర్దేశించడమే జరిగింది కాని అమలు జరపడం మాత్రం జరగలేదు.

భాషా ప్రాతిపదికపైన ఏర్పడిన జాతీయోద్యమమే స్థిరమైన పునాదులమీద నిలబడగలదని, మత ప్రాతిపదిక మీద ఏర్పడిన స్వాతంత్ర్యం తాత్కాలికమేనని పాకిస్తాన్ ఇరవైఅయిదు సంవత్సరాల చరిత్ర రుజువుచేసింది. మతావేశంలో పుట్టి నామరూపాలు కలిగించుకుంది పాకిస్తాన్. కానీ మతం కన్నా భాష ప్రధానమని ముజిబుర్‌రహమాన్ నాయకత్వాన ప్రారంభమైన బెంగాల్ ఉద్యమం ఫలితంగా 1971 లో బంగ్లాదేశ్‌గా ఏర్పడింది. బెంగాలీ భాషను రాజభాషగా, బోధనా భాషగా నిర్ణయించుకుంది.

1950 భారత రిపబ్లిక్ అవతరణ అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మత్యాగ ఫలితంగా కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం 1953 అక్టోబరు 1 వ తేదీన ఏర్పడింది. నిజానికి ఆనాడే తెలుగును అధికారభాషగా ప్రకటించవలసింది. ప్రభుత్వం ఏర్పడగానే తమ అధికార భాష బెంగాలీ అని అతిసాహసంతో ప్రకటించిన కీర్తి బంగ్లాదేశ్‌కే చెందుతుంది. అయినా వావిలాల గోపాలకృష్ణయ్య ప్రతిపాదించిన "ప్రభుత్వ వ్యవహారాలను తెలుగులోనే నిర్వహించాలనే తీర్మానం" అయ్యదేవర కాళేశ్వరరావుగారి " సాధ్యమైనంత త్వరలో అనే సవరణలో 1955 సెప్టెంబరు 29వ తేదీన ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

ప్రశ్నలు :

1. ఆంధ్రోద్యమం ఎందుకు ప్రారంభమయింది?
   అ. భాషోద్యమాలను ప్రారంభించటానికి.
   ఆ. పాలన, బోధన మాతృభాషలో జరగాలని.
   ఇ. బ్రిటిష్‌వారిని తరిమివేయటానికి.
   ఈ. ప్రజలలో జాతీయభావాలు పెంపొందించాలని.

2. జాతీయోద్యమం భాషా ప్రాతిపదిక మీద ఏర్పడితే కలిగే ప్రయోజనం ఏమిటి?
   అ. మత ప్రాతిపదికకు తావుండదు.
   ఆ. ప్రజలకు సన్నిహితమై స్థిరమై నిలబడుతుంది.
   ఇ. పరదేశపాలకులను పారదోలటానికి తోడ్పడుతుంది.
   ఈ. పాలనాభాష, బోధనా భాష నిర్ణయించటం సులభమవుతుంది.

3. విద్యాబోధన మాతృభాషలో జరగటానికీ పరభాషలో జరగటానికీ ఉన్న తేడా ఏమిటి?
   అ. జాతీయతకు మాతృభాష పునాది ; పరభాష జాతీయత సాధించ లేదు.
   ఆ. ప్రజలకు పరభాషపై మోజు పెరిగి జాతీయత దెబ్బతింటుంది.
   ఇ. తల్లిపాలతో పెరిగిన బిడ్డకూ, పోతపాలతో పెరిగిన బిడ్డకూ ఉన్న తేడా వంటిది.
   ఈ. మాతృభాషలు ఎన్నో ఉండటంవల్ల బోధన వేరువేరు భాషలలో సాగించాలి. పరభాషలో బోధన జరిగితే ఈ ఇబ్బంది ఉండదు.

4. పాకిస్తాన్ 25 సంవత్సరాల చరిత్ర ఏం రుజువు చేసింది?
   అ. మత ప్రాతిపదిక స్వాతంత్ర్యానికి స్థిరత్వాన్ని చేకూరుస్తుందని.
   ఆ. భాషా ప్రాతిపదిక స్వాతంత్ర్యానికి స్థిరత్వాన్ని చేకూరుస్తుందని.
   ఇ. మత ప్రాతిపదిక స్వాతంత్ర్యానికి అస్థిరతను చేకూరుస్తుందని.
   ఈ. భాషా ప్రాతిపదిక స్వాతంత్ర్యానికి అస్థిరతను చేకూరుస్తుందని.

5. బెంగాల్‌ను హిందూముస్లిమ్ మత ప్రాతిపదికగా చీల్చి రెండు రాష్ట్రాలుగా ఏర్పరచినపుడు ఏం జరిగింది?
   అ. హిందువుల కోసం తూర్పుబెంగాల్, ముస్లింలకు పశ్చిమ బెంగాల్ ఏర్పడ్డాయి.
   ఆ. ప్రజలు స్వాతంత్ర్యం పట్ల జాగృతమై జాతీయోద్యమ స్ఫూర్తి పొందారు.
   ఇ. ప్రజలు వేరు చేయబడి స్వాతంత్ర్యోద్యమం బలహీనపడింది.
   ఈ. మత ప్రాతిపదికపై పాకిస్థాన్ ఏర్పరచమని ఉద్యమం ప్రారంభమైంది.

6. ఆంధ్రోద్యమం ఎలా పరిణమించింది?
   అ. జాతీయోద్యమానికి పునాదిగా.
   ఆ. భాషా రాష్ట్రాలు సాధించుకోవటానికి మూలమై.
   ఇ. మతద్వేషాలను రెచ్చగొట్టే శక్తులకు వ్యతిరేకంగా.
   ఈ. బ్రిటిష్ పాలకులకు సింహస్వప్నంగా.

7. పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్ విడివడిపోవటానికి కారణం -
   అ. పాకిస్థాన్ బెంగాల్‌లోని ముస్లింలకు మతపరమైన స్వేచ్ఛ ఇవ్వలేదు.
   ఆ. పాకిస్థాన్ మత ప్రాతిపదికపై ఏర్పడింది. భాషలకు ప్రాధాన్యం ఇవ్వలేదు.
   ఇ. పాకిస్థాన్ భాషా ప్రాతిపదికపై ఏర్పడి మతాన్ని తిరస్కరించింది.
   ఈ. బంగ్లాదేశ్‌లోని ప్రజల మత విశ్వాసాలు పాకిస్తాన్‌లోని ప్రజల మత విశ్వాసాల కంటే భిన్నమైనవి.

8. ఆంధ్రరాష్ట్రం ఏర్పడటానికి కారణం ఏమిటి?
   అ. భారతదేశం స్వతంత్రం కావటం.
   ఆ. భాషా రాష్ట్రాలు ఏర్పడటం.
   ఇ. పొట్టి శ్రీరాముల ఆత్మ త్యాగం.
   ఈ. ఆంధ్రోద్యమం.

9. " సాధ్యమైనంత త్వరలో " ప్రభుత్వ వ్యవహారాలు తెలుగులో నిర్వహించాలన్న ప్రతిపాదనకు ఎప్పుడు ఆమోదం లభించింది?
   అ. 1955 లో.
   ఆ. 1965 లో.
   ఇ. 1945 లో.
   ఈ. 1935 లో.

10. ఘంటాపథంగా చెప్పారు అంటే -
   అ. నొక్కివక్కాణించారు.
   ఆ. గంట కొట్టినట్లు చెప్పారు.
   ఇ. స్పష్టంగా చెప్పారు.
   ఈ. ఉద్రేక పూరితంగా చెప్పారు.

11. 'జాతీయోద్యమ బీజాలు' అనే పదబంధంలో 'బీజాలు' అంటే -
   అ. మూలకారణాలు.
   ఆ. విత్తనాలు.
   ఇ. ఫలితాలు.
   ఈ. విశేషాలు.

12. 'స్వాతంత్ర్య ప్రజ్వలనతో పరాయి పాలనను అంతమొందించాలి ' అనే వాక్యంలో `ప్రజ్వలన' అంటే -
   అ. మండటం.
   ఆ. ప్రజాపాలన.
   ఇ. భావోద్రేకం.
   ఈ. ప్రస్ఫుటన.

VII. భారతదేశాన్ని పాలించిన రాజులందరికీ గతంలో పతాకాలుండేవి. అవన్నీ మన జాతి వైభవాలను చాటాయి. ఒక దేశ గౌరవాన్ని ఆదేశ జాతీయపతాకం ప్రతిబింబిస్తుంది. భారతదేశ జాతీయ పతాకం పవిత్రతకు చిహ్నం. భారతమాతకు ప్రతీక.

పురాణ చరిత్రను తిరిగదోడితే దేవతలందరూ కేతమంతులు. కేతన చిహ్నం వీరుల ఉత్సాహాది గుణశీల ప్రతిష్ఠకు నిదర్శనం. జెండా ధరించడం మన పరంపరాగతమైన సంప్రదాయం.

దేశచరిత్రలో అశోకుని `గౌరవ జెండా' ధర్మ ప్రబోధానికి గురు స్థాయిలో ఏర్పడింది. గుప్తుల పతాకం గరుడధ్వజం. రాణాప్రతాపునిది ఎరుపురంగుతో సింహం బొమ్మ గల కేతనం. ఛత్రపతిశివాజీ ఖడ్గప్రతిమ ఉన్న భగవాజెండా కలిగి ఉండేవాడు.

స్వతంత్ర సమర పోరాటకాలంలో భారతీయులు పతాకం విషయంలో నిర్ణయం చేశారు. 7-8-1906వ సంవత్సరం కలకత్తాలోని గ్రీన్‌పార్కులో ఎరుపు, పసుపు, పచ్చవర్ణాలతో అడ్డచారలు గలిగిన పతాకాన్ని ఎగరవేశారు. ఈ జెండాలో ఎరుపు పట్టీపై తెల్లరంగులో 8 పద్మాలుండేవి. పసుపుపట్టీలో ముదురునీలిరంగుతో దేవనాగరి లిపిలో `వందేమాతరం' అని రాసి ఉండేది. ఆకుపచ్చచారలో సూర్యచంద్ర ప్రతిమలతోపాటు పంచకోణాలలో నక్షత్రం ఉండేది. ఆధునిక యుగ ప్రారంభంలో మన జాతివైభవాన్ని చాటింది ఈ పతాకమే.

ప్రఖ్యాతిగాంచిన పింగళివెంకయ్య బందరు నివాసి. గాంధీమహాత్మునికి పరిచితుడు. ఇతను ఇరవైకి పైగా పతాకాల్ని వివిధ భావాలు స్ఫురించేటట్లు తయారుచేశాడు. 1921 లో బెజవాడలో అఖిలభారత కాంగ్రెస్ మహాసభ జరిగింది. ఆ సభలో పతాక ప్రస్తావన రాగా గాంధిమహాత్ముడు మూడుగంటల లోపు పతాకాన్ని తయారుచేసి తెమ్మని చెప్పారు. వెంకయ్య ఎరుపు ఆకుపచ్చ రంగులు అడ్డంగా ఉండేట్లు ఒక పతాకాన్ని తయారుచేశాడు. దీనిని మహాత్ముడు స్వీకరించి పై రెండు రంగుల మధ్య తెలుపురంగును ఆ రంగు మధ్యలో రాట్నం చిహ్నాన్ని చేర్చమని చెప్పారు. స్వాతంత్ర్యసమర కాలంలో తయారైన ఈ పతాకం 1947 వరకు కాంగ్రెసు పతాకంగా వర్ధిల్లింది.

స్వరాజ్యానంతరం విజ్ఞులందరూ నేటి జాతీయ జెండాను తీర్చిదిద్దారు. దీనిలో ఉన్న కాషాయవర్ణం స్ఫూర్తిని ధైర్యాన్ని, త్యాగాన్ని తెలిపేవిగా గుర్తించారు. మధ్యలోనున్న తెలుపురంగు స్వచ్ఛత, సత్యం, శాంతి గుణాలను తెలుపుతుంది. ఆకుపచ్చరంగు సుభిక్షాన్ని, సస్యశ్యామలతను తెలుపుతుంది. తెలుపురంగు మధ్యలో రాట్నానికి బదులు 24 ఆకులతో అశోకచక్రాన్ని ముదురునీలం రంగుతో ఏర్పరిచారు. జాతీయపతాకంలోని అశోకచక్రం ధర్మచక్రంగా ధర్మబద్ధతను తెలుపుతుంది.

ఈ రకంగా తయారుచేసిన పతాకాన్ని 26-1-1950న జాతీయ పతాకంగా స్వీకరించడం జరిగింది. దీని ఉపయోగాన్ని గురించి ప్రభుత్వం శాసనబద్ధమైన `ఫ్లాగ్‌కోడ్ ' అనే పేరుతో నిర్ణయించింది.

ఈ జెండాను వ్యక్తిగత గౌరవానికి ఎగరవేయకూడదు. మరే పతాకం కూడా దీనికన్నా ఎత్తుగా ప్రదర్శించకూడదు. మరే ఇతర జెండాను ఎగురవేయవలసి వచ్చినా జాతీయ పతాకానికి ఎడమవైపున దానికన్నా తక్కువ ఎత్తులో ప్రదర్శించాలి అంటే

అన్నిటికంటే జాతీయ పతాకమే ఎత్తుగా ఉండాలి. జాతీయ పతాకాన్ని ఎగరవేసేటప్పుడు కాషాయంరంగు పైన ఉండాలి. జాతీయోత్సవాల ప్రదర్శనల సమయంలో జెండా దండం కుడివైపు ఉండేటట్లు పట్టుకోవాలి.

భారత స్వాతంత్ర్యదినోత్సవం, గణతంత్రదినోత్సవంవంటి ప్రభుత్వ నిర్ణయ పర్వదినాలలో ప్రభుత్వ కార్యాలయాలన్నింటి పైనా జాతీయ జెండాను ఎగరెయ్యాలి.

ఈ పతాకం చాలా పవిత్రమైంది. సర్వమానవ ప్రపంచశాంతి దూతలాగా భావించాలి. భక్తి శ్రద్ధలతో దీనిని దేశంలో ప్రతీకగా తలచాలి. ప్రభుత్వం సంకట సమయమని నిర్ణయించినపుడు జెండాను ధ్వజానికి మధ్య భాగంలోకి అవనతం చేయాలి. ఇది సంతాప సూచకం.

జెండా ఎగరవేసి జాతీయగీతం పాడే సమయంలో ప్రతి భారతీయుడు జాతీయగీతం పూర్తి అయ్యేంతవరకు నిశ్శబ్దంగా నిలుచుని నమ్రత పాటించాలి.

మనదేశ జాతీయ పతాకం లౌకిక తత్వాన్ని స్ఫురింపచేస్తుంది.

ప్రశ్నలు :

1. భారత జాతీయ పతాక రూపకల్పన చేసినదెవరు?
   అ. గాంధీమహాత్ముడు.
   ఆ. పింగళివెంకయ్య.
   ఇ. జవహర్‌లాల్ నెహ్రూ.
   ఈ. వీరెవరు కాదు.

2. మనదేశ జాతీయ పతాకం ఏ అర్థాన్ని ప్రపంచానికి స్ఫురింపచేస్తుంది.
   అ. లౌకిక తత్వం.
   ఆ. ఆధ్యాత్మిక తత్వం.
   ఇ. జాతీయ తత్వం.
   ఈ. ఐకమత్యం.

3. 'కేతన చిహ్నం' దేనికి నిదర్శనం?
   అ. వీరత్వానికి చిహ్నం.
   ఆ. వీరుల యుద్ధ ప్రీతికి చిహ్నం.
   ఇ. వీరుల గుణశీల ప్రతిష్ఠకు చిహ్నం.
   ఈ. సమరనాద చిహ్నం.

4. భారత స్వాతంత్ర్య సమర కాలంలోని భారత కాంగ్రెస్ జెండా రూపం ఏమిటి?
   అ. పసుపు, ఎరుపు, పచ్చ వర్ణాల అడ్డసారలు కలిగినది.
   ఆ. పసుపు, ఎరుపు వర్ణాలతో సూర్యచంద్ర నక్షత్రాలు కలిగినది.
   ఇ. ఎరుపు, తెలుపు, పచ్చరంగులతో రాట్నం చిహ్నం కలిగినది.
   ఈ. ఎరుపు, తెలుపు పచ్చరంగులతో అశోకచక్రం కలిగినది.

5. భగవాజెండాలోని చిహ్నం ఏమిటి?
   అ. సింహం బొమ్మ.
   ఆ. పావురం బొమ్మ.
   ఇ. ఖడ్గ ప్రతిమ.
   ఈ. గరుడధ్వజం.

6. జాతీయ జెండా రూపం ఎలాంటిది?
   అ. ఎరుపు, తెలుపు, పచ్చలతో కూడిన అశోకచక్రం.
   ఆ. పచ్చ, ఎరుపు, తెలుపులతో కూడిన అశోక చక్రం.
   ఇ. ఎరుపు, తెలుపు, పచ్చలతో తెలుపు మధ్య నీలిరంగులో అశోకచక్రం
   ఈ. ఎరుపు, పచ్చ, తెలుపులో తెలుపు మధ్య ఎరుపురంగులో అశోకచక్రం

7. జాతీయపతాక ఆవిష్కరణ విధులను దీనిలో పొందుపరిచారు.
   అ. ప్రభుత్వ కార్యాలయాలల్లో.
   ఆ. ఫ్లాగ్ కోడ్‌లో.
   ఇ. పార్లమెంటులో.
   ఈ. ఫ్లాగ్ మార్చిలో.

8. జాతీయజెండా ఎగరవేసి జాతీయగీతం పాడేటపుడు భారతీయుడు ఎలా ప్రవర్తించాలి?
   అ. జాతీయగీతం పూర్తి అయ్యేంతవరకు నిశ్శబ్దంగా పాటపాడాలి.
   ఆ. జాతీయగీతం పూర్తయ్యేంతవరకు గట్టిగా వంత పాడాలి.
   ఇ. జాతీయగీతం పూర్తయ్యేంత వరకు నమ్రతతో నిశ్శబ్దంగా నిలబడాలి.
   ఈ. జాతీయగీతం పూర్తయ్యేంతవరకు ఫ్లాగ్ మార్చి చేయాలి.

9. జాతీయ పతాకవిష్కరణ సమయంలో జెండాలోని ఏరంగు పైన ఉండాలి?
   అ. కాషాయం.
   ఆ. పచ్చ.
   ఇ. తెలుపు.
   ఈ. నీలం.

10. జెండాను ఎప్పుడు అవనతం చేస్తారు?
   అ. వ్యక్తిగత ప్రయోజనాల కోసం.
   ఆ. మరేదన్నా జెండాను దీనికన్నా ఎత్తుగా ప్రదర్శించినపుడు.
   ఇ. ప్రభుత్వం సంకట సమయమని నిర్ణయించినపుడు.
   ఈ. ప్రభుత్వ విధానాలకు అవరోధం కల్గినపుడు.

11. కేతుమంతులు అంటే -
   అ. పతాకావిష్కరణ.
   ఆ. పతాక ప్రియులు.
   ఇ. జెండా కలిగినవారు.
   ఈ. జెండా పట్టినవారు.

12. సస్యశ్యామలం అంటే -
   అ. పచ్చగా ఉండడం.
   ఆ. శ్యామలంగా ఉండడం.
   ఇ. పాడిపంటలతో తులతూగడం.
   ఈ. అష్టైశ్వర్యాలతో తులతూగడం.

VIII. `విద్' అంటే తెలుసుకోవటం. `విద్' అనే ధాతువు నుంచి `విద్య' అనే పదం పుట్టింది. మానవుడు విజ్ఞానాన్ని సంపాదించటానికి విద్య అవసరం. విద్యవల్ల వివేకం, వివేకంవల్ల జ్ఞానం కలిగి బతుకు తెరువుకు విద్య సాధనమవుతుంది. విద్యాజ్ఞాన సంపన్నులు తమను తాము పోషించుకోవటమేగాక సమాజాన్ని కూడా సంస్కరించుకోగలుగుతారు.

శతాబ్దాలుగా దాస్య శృంఖలాలలో మగ్గిన మనదేశంలో ఇప్పటికీ చదువుకున్నవారి సంఖ్య పరిమితమే. ఇరుగుపొరుగు దేశాలవారితో సమానంగా తులతూగాలంటే విద్యారంగాన్ని అభివృద్ధి చేసి అసంఖ్యాకంగా కళాశాలలు స్థాపించాలి.

విద్యాలయాలను చక్కగా నిర్వహించటానికి అర్హులైన ఉపాధ్యాయులను నియమించాలి. పాఠశాలలకు తగిన పాఠ్యగ్రంథాలను, బోధన సామగ్రిని సమకూర్చాలి. విద్యతో పాటు వినయాన్ని పెంచే శిక్షణను కల్పించాలి. విద్యా ప్రణాళికలు తయారుచెయ్యాలి.

సాధారణ పాఠశాలతోపాటు వయోజన విద్యాకేంద్రాలను సైతం నెలకొల్పి దేశంలోని ప్రతిపౌరుణ్ణి అక్షరాస్యునిగా చేయాలి. ఈ విధంగా అక్షరజ్ఞానం కల్పిస్తే ప్రతివ్యక్తికి తాను చేపట్టిన పని స్వయంగా నిర్వర్తించుకొనే అవకాశాలేర్పడతాయి.

ఈ నాడు మనదేశంలో నిరక్షరాస్యుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ప్రాథమిక పాఠశాలలు సైతం లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. కొన్ని పాఠశాలలకు భవనాలు లేవు. తగిన వసతులు లేవు. ఒక వేళ వసతులున్నా పాఠశాలల్లో ఉపాధ్యాయులుండరు. ఉపాధ్యాయులున్న చోట విద్యార్థులుండరు. వీటికి తోడు ఉపాధ్యాయులకు ఆరునెలలకు ఒక్కసారైనా జీతాలురాని దుర్భర పరిస్థితులున్నాయి. ఆ పైన పాఠశాల విద్యార్థులకు సరైన సమయానికి పాఠ్యగ్రంథాలందకపోవటం శోచనీయమైన అంశం. ఇన్ని లోసుగుల్తో మన ప్రాథమిక విద్య అస్తవ్యస్తంగా తయారైంది. ఉన్నత విద్యకు పునాది వంటి ప్రాథమిక విద్య బలహీనమైతే జాతి బలహీనమవుతుందనటంలో సందేహం లేదు. మన విద్యారంగంలోని మరొక దురదృష్టకరమైన అంశం పరీక్షలు లేకుండానే విద్యార్థులను పై తరగతులకు పంపటం. ఈ పద్ధతి వల్ల విద్యార్థుల్లో ఉపేక్షాభావం కలుగుతుంది. ఇది నేటి విద్యావిధానంలో బాగా విచారించదగిన విషయం.

ప్రాథమికరంగానికి పట్టిన గతే ఉన్నత విద్యారంగానికీ పట్టింది. ఉన్నత విద్యా సంస్థల్లో కొన్నింటిని ప్రభుత్వం గుర్తించింది. మరి కొన్నింటిని గుర్తించలేదు. ఈ సంస్థల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధించేవి, మాతృభాషలో బోధించేవి ఉన్నాయి. ఈ పద్ధతివల్ల ఉన్నత విద్యారంగంలో అనేక సమస్యలు తలెత్తాయి అనటం నిర్వివాదాంశం.

ఈ విద్యా సంస్థల్లో కొన్ని విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నాయి. కొన్ని ఫీజులు వసూలు చేస్తున్నాయి. మాతృభాషా మాధ్యమం ఉన్న పాఠశాలల్లో కంటే ఇంగ్లీషు మాధ్యమం ఉన్న పాఠశాలల్లో విద్యాబోధన సంక్రమంగా జరుగుతున్నదనే భావం విద్యార్థుల్లోనూ, తల్లిదండ్రుల్లోనూ బాగా నాటుకుపోయి ఇంగ్లీషు మీడియం పాఠశాలలకు రద్దీ పెరిగిపోయింది. ఏడో తరగతికి పబ్లిక్ పరీక్షలు జరుపుతున్నారు. ఈ పద్ధతి వల్ల ప్రయోజనం లేకపోవటమే కాదు కొన్ని నష్టాలు కూడా జరుగుతున్నాయి. ఈ పరీక్షలు మంచి వేసవికాలంలో ఎండల్లో జరగటం శోచనీయమైన అంశం. స్పాట్ వాల్యుయేషన్ ఏర్పాటు చేసి ఒక్క రోజులో ఎక్కువ పేపర్లు దిద్దించటం నేటి విద్యావిధానంలోని లోపాల్లో ప్రధానమైంది. ఈ విధమైన దోషాలను సవరించి టీచర్లకు నెలనెలా జీతం వచ్చేటట్లు చేసి లోపాల్ని సవరిస్తే విద్యారంగం అభివృద్ధిచెందటానికి అవకాశాలు ఉన్నాయి.

ఈ నాటి ఈ అసాధారణ విద్యావిధానం స్థానంలో సాంకేతిక విద్యను, వృత్తి విద్యను ఉన్నత ప్రమాణాలతో భావి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రవేశపెట్టాలి. విద్యారంగంమీద రాజకీయరంగ ప్రభావం పడని రీతిలో విధానాలు ఉండాలి. ప్రభుత్వం విద్యారంగాన్ని కూలంకషంగా పరిశీలించి ప్రత్యేక శ్రద్ధతో సంస్కరణలు చేయాలి.

ప్రశ్నలు :

1. ఈనాటి పరీక్షల్లో ఏది శోచనీయమైన అంశం?
   - అ. ఉపాధ్యాయులకు నెలల తరబడి జీతాలివ్వక పోవటం.
   - ఆ. భాషా మాధ్యమం విషయంలో ప్రభుత్వ ఉపేక్ష.
   - ఇ. పరీక్షలు లేకుండా పదవతరగతి వరకూ ఉత్తీర్ణత.
   - ఈ. ఎండాకాలంలో పరీక్షలు జరపటం.

2. దేశంలో నిరక్షరాస్యతకు ఏ కారణం బలవత్తరమైందిగా కనిపిస్తుంది?
   - అ. ఎన్నో గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలలు సైతం లేకపోవటం.
   - ఆ. విద్యార్థుల్లో చదువుపట్ల శ్రద్ధ లేకపోవటం.
   - ఇ. ఉపాధ్యాయులు పాఠశాలకు రాకపోవటం.
   - ఈ. పాఠశాలల్లో కనీస సదుపాయాలు లేకపోవటం..

3. ఈ వ్యాసం ప్రధానంగా ప్రస్తావించే విషయం -
   - అ. ప్రాథమిక విద్యావిధానంలోని లోపాలు.
   - ఆ. ప్రభుత్వ విధాన వైఫల్యాలు.
   - ఇ. విద్యావిధానంలో ఉన్న లొసుగులు.
   - ఈ. బోధన మాధ్యమం.

4. విద్యార్థుల్లో చదువుపట్ల ఉపేక్ష కలగటానికి కారణం -
   - అ. పాఠశాలల్లో కనీస వసతులు లేకపోవటం.
   - ఆ. ఉత్తీర్ణతకు పరీక్షలు అనివార్యం .
   - ఇ. పాఠ్యగ్రంథాలు సకాలంలో రాకపోవటం.
   - ఈ. ఉపాధ్యాయులు పాఠశాలల్లో ఉండకపోవటం.

5. ఉన్నత విద్యారంగంలో సమస్యలకు కారణం -
   అ. కొన్ని విద్యా సంస్థలు జీతం కట్టించుకొని, కొన్ని తీసుకోకుండా విద్య నేర్పటం.
   ఆ. కొన్ని విద్యా సంస్థలను ప్రభుత్వం గుర్తించకపోవటం.
   ఇ. ప్రభుత్వం కొన్ని విద్యా సంస్థలను మాత్రమే గుర్తించటం.
   ఈ. మాతృభాషా మాధ్యమంలో బోధించే సంస్థలు, ఇగ్లీషు మీడియంలో బోధించే సంస్థలు ఉండటం.

6. విద్యావిధానంలో ప్రధానమైన లోపం ఏమిటి?
   అ. పరీక్షాపత్రాలు ముందుగా బయటపడటం.
   ఆ. చాలాపేపర్లు ఒక్కరోజులో దిద్దటం.
   ఇ. ఇంగ్లీషు మాధ్యమం వైపు విద్యార్థుల తల్లిదండ్రులు మొగ్గు చూపటం.
   ఈ. ఉపాధ్యాయులకు ఆరునెలలకొకసారయినా జీతాలు రాకపోవటం.

7. వ్యాసం ప్రకారం `శోచనీయం' అంటే
   అ. ఆలోచించదగింది.
   ఆ. విచారించవలసింది.
   ఇ. ఊహించదగింది.
   ఈ. తెలుసుకోవలసింది.

8. 'ఈ నాటి అసాధారణ విద్యావిధానం' అంటే
   అ. విచిత్రమైన విద్యావిధానం.
   ఆ. ప్రామాణికం గాని విద్యావిధానం.
   ఇ. అస్తవ్యస్తమైన విద్యావిధానం.
   ఈ. ఒడుదుడుకులున్న న్న విద్యావిధానం.

9. 'కూలంకషంగా' అంటే
   అ. దీర్ఘంగా.
   ఆ. సంగ్రహంగా.
   ఇ. సంపూర్ణంగా.
   ఈ. గంభీరంగా.

10. 'నిర్వివాదాంశం' - అంటే
    అ. శక్తి లేనిది.
    ఆ. భిన్నాభిప్రాయం లేనిది.
    ఇ. మాటలున్న అంశం.
    ఈ. భావంలేని అంశం.

IX. సూర్యుడి చుట్టూ తిరుగుతున్న గ్రహ కుటుంబాన్ని సౌరమండలం అంటారు. దీనిలో 9 గ్రహాలు ఉన్నాయి. ఈ గ్రహాల చుట్టూ మరో 33 ఉపగ్రహాలు ఉన్నాయి. భూమి సౌరమండలంలోని ఒక గ్రహం.

విశ్వం సౌరమండలానికి మాత్రమే పరిమితం కాదు. విశ్వం అనంతం గ్రహాలు చలిస్తూ ఉంటాయి. వీటి చలనం ఒక పరిమిత పథంలోనే ఉంటుంది. శుక్రుడు తప్ప మిగిలిన గ్రహాలు సూర్యుడి చుట్టూ పశ్చిమం నుండి తూర్పుకు అపసవ్య దిశలో తిరుగుతాయి. సూర్యుడి నుంచి గ్రహాల దూరం ఎక్కువ అవుతున్నకొద్దీ వాటి కక్షకు ఎక్కువ సమయం పడుతుంది. ఈ గ్రహాలలో వెలుతురు ఉండదు. సూర్యగ్రహం నుంచి ప్రతిబింబితమయ్యే వెలుతురువల్ల ఇవి ప్రకాశిస్తాయి.

సూర్యుడికి చాలా దూరంలో ఉన్న గ్రహం ప్లూటో. వీటిమధ్య దూరం 5,600 మిలియన్ కిలోమీటర్లు. ఇదే సౌరమండల వ్యాసార్థం. గ్రహాలు సూర్యుడి నుంచి ఉన్న వాటి దూరాల ఆధారంగా కింది క్రమంలో ఉంటాయి. బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు, గురువు, శని, యురేనస్, నెప్ట్యూన్, ప్లూటో అనేవి. మొదటి రెండింటిని అల్ప గ్రహాలని తక్కిన వాటిని శ్రేష్ఠ గ్రహాలని అంటారు. అలాగే మొదటి నాలుగింటిని అంతర్ గ్రహాలనీ తక్కినవి బాహ్య గ్రహాలనీ అంటారు.

బుధగ్రహం : సూర్యుడికి చాలా దగ్గరగా ఉంటుంది. పరిమాణంలో చాలా చిన్నది. సూర్యుడి నుంచి దీని సరాసరి దూరం 58 మిలియన్ కిలోమీటర్లు. దీనికి ఉపగ్రహాలు లేవు. ఇది తన చుట్టూ తాను తిరగడానికి 88 రోజులు పడుతుంది. సూర్యరశ్మి తగిలే దిక్కులో ఉష్ణోగ్రత 3400 ఉంటుంది.

శుక్ర గ్రహం : మిక్కిలి కాంతివంతమైన గ్రహం. సూర్యుడికిది 107 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఉంది. దీనిపై పడే సూర్యరశ్మి మిగిలిన గ్రహాలకంటే ఎక్కువ కాంతికలిగి ఉంటుంది. ఇది పశ్చిమదిక్కులో కనపడేటపుడు సంధ్య తారగానూ తూర్పు దిక్కులో కనబడేటపుడు ఉదయతారగానూ పిలుస్తారు. ఇది తన అక్షంపై తూర్పునుంచి పశ్చిమానికి తిరుగుతుంది. ఇది సూర్యుని చుట్టు ఒకసారి తిరగడానికి 224.25 రోజులు పడుతుంది. దీనికి ఉపగ్రహాలు లేవు. సూర్యరశ్మి తగిలే వైపు సరాసరి ఉష్ణోగ్రత 1000.

భూమి : అన్ని గోళాలకన్నా అందమైంది. దీనికి ఉన్న ఒకే ఒక ఉపగ్రహం చంద్రుడు సూర్యుని దగ్గరనుంచి 149 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఇది ఉంది. దీని చుట్టుకొలత 40,000 మిలియన్ కిలోమీటర్లు. తన అక్షంపై చుట్టడానికి 23 గంటల 56 నిమిషాలు పడుతుంది. సూర్యుణ్ణి చుట్టి వచ్చేందుకు 365.25 రోజులు పడుతుంది. సరాసరి ఉష్ణోగ్రత 220. సౌరమండలంలో భూమికి ఒక విశిష్టస్థానం ఉంది. ఇది ప్రాణులున్న గ్రహం.

అంగారకగ్రహం : దీనిని ఎర్రగ్రహం అని కూడా అంటారు. సూర్యుడి నుంచి దీని దూరం 227 మిలియన్ కిలోమీటర్లు. తన అక్షంపై చుట్టు తిరగడానికి 24 గంటల 37 నిమిషాలు పడుతుంది. సూర్యుణ్ణి చుట్టడానికి 687 రోజులు పడుతుంది. ఉష్ణోగ్రత 130. అంగారక గ్రహానికి డైమోస్, ఫోబోస్ అనే రెండు ఉపగ్రహాలున్నాయి.

గురు గ్రహం : ఇది సౌరమండలంలో అతిపెద్ద గ్రహం. సూర్యుడి నుంచి గురుగ్రహానికి గల దూరం 773 మిలియన్ కిలోమీటర్లు. తన అక్షంపై ఇది తిరగడానికి 9గంటల 55 నిమిషాలు పడుతుంది. ఇది సూర్యుణ్ణి చుట్టడానికి 11.86 సంవత్సరాలు పడుతుంది. దీనికి 13 ఉపగ్రహాలున్నాయి.

శనిగ్రహం : గురు గ్రహం తరువాత శని గ్రహం పెద్దది. సూర్యుడి నుంచి దీని దూరం1,418 మిలియన్ కిలోమీటర్లు. తన అక్షంపై అది చుట్టడానికి 10 గంటల 40 నిమిషాలు పడుతుంది. సూర్యుడి చుట్టు తిరగడానికి 29.46

సంవత్సరాలు పడుతుంది. దీనికి 10 ఉపగ్రహాలున్నాయి. ఉష్ణోగ్రత 1530. దీని సాపేక్ష సాంద్రత 1 కంటే తక్కువ. అంటే దీనికి సరిపడే సముద్రముంటే ఆ గ్రహం అందులో తేలుతుంది. ఈ గ్రహం ఆకాశంలో చాలా అందమైంది. దీని చుట్టూ మూడు వలయాలుంటాయి.

యురేనస్ : ఇది సూర్యుడికి 2,853 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఉంది. దీని అక్షంపై తిరగడానికి 10గంటల 45 నిమిషాలు పడుతుంది. సూర్యుడి చుట్టూ తిరగడానికి 84.01 సంవత్సరాలు పడుతుంది. ఈ గ్రహం పక్కకు వాలినట్లు సూర్యుణ్ణి చుట్టుతుంది. దీనికి ఐదు ఉపగ్రహాలున్నాయి.

నెప్ట్యూన్ : ఇది సూర్యుడి నుంచి 4469 మిలియన్ కిలోమీటర్ల దూరంలో ఉంది. తన అక్షంపై తిరగడానికి 15గంటల 48 నిమిషాలు పడుతుంది. సూర్యుణ్ణి చుట్టడానికి 164.79 సంవత్సరాలు పడుతుంది. దీనికి రెండు ఉపగ్రహాలున్నాయి. ఇది నీలి రంగులో ఉంటుంది. దీని శీతోష్ణస్థితి 1650c.

ప్లూటో : ఇది సౌరమండలంలో ఆఖరిది, అతి చిన్నది. దీని అక్షంపై తిరగడానికి 6 రోజుల 9 గంటలు పడుతుంది. సూర్యుణ్ణి చుట్టడానికి 248.43 సంవత్సరాలు పడుతుంది. దీనికి ఉపగ్రహాలు లేవు. సూర్యుడి నుంచి 5872 మిలియన్ కిలోమీటర్లు.

ప్రశ్నలు :

1. సౌర మండలంలోని ప్రధాన గ్రహాలు.
   అ. సూర్యుడు, చంద్రుడు, రాహువు, కేతువు, బుధుడు, శుక్రుడు, శని, అంగారకుడు, గురువు.
   ఆ. బుధుడు, గురువు, శని, యురేనస్, ప్లూటో, శుక్రుడు, అంగారకుడు, భూమి, నెప్ట్యూన్.
   ఇ. తోకచుక్కలు, ఉల్కలు, నక్షత్రాలు, ధ్రువాలు, ఖండాలు, సముద్రాలు, బ్లాక్ హోల్స్ ఉపగ్రహాలు, గ్రహం.
   ఈ. డైమోస్, ఫోబోస్, చంద్రుడు, సెరీస్, హెర్మీస్, గానిమీడ్, టైటాన్, నక్షత్రాలు, ఉల్కలు.

2. బాహ్య గ్రహాలు ఏవి?
   అ. సూర్యుడు, చంద్రుడు, నక్షత్రాలు, ఉల్కలు.
   ఆ. సూర్యుడు, చంద్రుడు, భూమి, ఆకాశం.
   ఇ. గురువు, శని, యురేనస్, నెప్ట్యూన్, ప్లూటో.
   ఈ. ఎర్రగ్రహం, సూర్యగ్రహణం, చంద్రగ్రహణం, తోకచుక్క.

3. చంద్రుడిని ఉపగ్రహంగా కలిగిన గ్రహంలోని విశేషాలేవి?
   అ. విశిష్టస్థానంకలది, అందమైంది, ప్రాణులున్నది.
   ఆ. విశిష్టమైంది, ఎర్ర గ్రహం అని పేరున్నది, పెద్దగ్రహం.
   ఇ. విశిష్టమైంది, అతిచిన్నది, నీలిరంగుగలది.
   ఈ. విశిష్టమైంది, వలయాలున్నది, ఆకాశంలో అందమైంది.

4. అపసవ్య దిశలో తిరగని గ్రహం -
   అ. సూర్యుడు.
   ఆ. చంద్రుడు.
   ఇ. శని.
   ఈ. శుక్రుడు.

5. సూర్యుడికి దూరంగా ఉన్న నాలుగు గ్రహాల క్రమం -
   అ. అంగారకుడు, శని, యురేనస్, చంద్రుడు.
   ఆ. నెప్ట్యూన్, ప్లూటో, బుధుడు, శుక్రుడు.

ఇ. బుధుడు, శుక్రుడు, భూమి, అంగారకుడు.
ఈ. అంతర్గ్రహాలు, సూర్యుడు, చంద్రుడు.

6. సాపేక్ష సాంద్రత 1 కంటే తక్కువ ఉంటే గ్రహం ఏమవుతుంది?
అ. వలయాలు ఏర్పడతాయి.
ఆ. నీళ్లలో తేలుతుంది.
ఇ. ఆకాశంలో అందంగా కనిపిస్తుంది.
ఈ. ఇవేవీ కావు.

7. సూర్యుడి నుంచి ఎక్కువ దూరంలో ఉన్న గ్రహాల క్రమం -
అ. ప్లూటో, శుక్రుడు, యురేనస్, శని.
ఆ. ప్లూటో, నెప్ట్యూన్, శుక్రుడు, భూమి.
ఇ. ప్లూటో, బుధుడు, నెప్ట్యూన్, యురేనస్.
ఈ. నెప్ట్యూన్, యురేనస్, శని, గురువు.

8. శని గ్రహం ఎందుకు సముద్రంలో తేలుతుంది?
అ. చాలా పెద్ద గ్రహం కాబట్టి.
ఆ. దీని సాపేక్ష సాంద్రత 1 కంటే తక్కువ కాబట్టి.
ఇ. దీని చుట్టూ మూడు వలయాలుండి కాపాడుతాయి కాబట్టి.
ఈ. ఇది శని గ్రహం కాబట్టి.

9. సౌరమండలలోని గ్రహాలు దీని చుట్టూ తిరుగుతాయి.
అ. ఉపగ్రహాల చుట్టూ.
ఆ. విశ్వం చుట్టూ.
ఇ. భూమి చుట్టూ.
ఈ. సూర్యుడి చుట్టూ.

10. శ్రేష్ఠ గ్రహాలు కానివి అని పిలవబడతాయి.
అ. సూర్యచంద్రగ్రహణాలు.
ఆ. నక్షత్ర ఉల్కాపాతాలు.
ఇ. భూమ్యాకాశ మండలాలు.
ఈ. బుధ, శుక్ర గ్రహాలు.

11. ప్లూటో గ్రహం సూర్యుడి చుట్టూ తిరగడానికి ఎంతసమయం పడుతుంది?
    అ. 248.43
    ఆ. 482.43
    ఇ. 284.43
    ఈ. 243.48

12. సౌరమండలం -
    అ. అంతరిక్షం.
    ఆ. సూర్యకుటుంబం.
    ఇ. కక్ష.
    ఈ. ఉపగ్రహమండలం.

X. చారుదత్తుడు ఒక సార్థవాహ పుత్రుడు. అతను ఉదారాశయుడు. అధికంగా దానాలు చేసి దరిద్రుడయ్యాడు. అతను ఉజ్జయినీ పట్టణంలోని శ్రేష్ఠిచత్వరంలో నివసించాడు. వసంతసేన అనే ఒక వేశ్య చారుదత్తుణ్ణి గాఢంగా ప్రేమించింది. ఒకనాడు వసంతసేన రాజవీధిలో వెళుతుండగా విటునితోపాటు పోతున్న శకారుడు ఆమెను వెంబడించాడు. శకారుడు ఒక రాజ స్యాలకుడు. అతన్ని చూసి వసంతసేన సంభ్రాంతి చెందింది. ఆ ప్రదోషాంధకారంలో దైవవశాన ఆమె చారుదత్తు భవనంలోకి పారిపోయింది. అప్పుడే గృహంనుంచి దీపం తీసుకొని నిష్క్రమిస్తున్న చారుదత్తుడి దాసి అయిన రదనికను చూసి వస్త్రాంతంతో దీపాన్ని ఆర్పి భవనంలోకి ప్రవేశించింది. వెంబడించి వస్తున్న రాజస్యాలకుని ప్రోత్సాహంతో విటుడు చీకటిలో వసంతసేన అనుకొని రదనికను పట్టి లాగడానికి ఉద్యమించాడు. అంతలో చారుదత్తుడి వయస్యుడైన మైత్రేయుడు దీపం తీసుకొని అక్కడికి వచ్చాడు. అక్కడ రదనిక పరిస్థితి చూశాడు. అక్కడే ఉన్న శకారుడు "మీ ఇంట్లో దూరిన వసంతసేనను తప్పకుండా నాకు రేపటిలోగా అప్పగించాలి" అని చారుదత్తుడికి వార్త పంపి, అక్కడి నుంచి నిష్క్రమించాడు. పరిచారికా భ్రాంతితో చారుదత్తుడు అభ్యంతర ప్రదేశంలో పుష్ప సుగంధభరితమైన ఒక ప్రావారకాన్ని వసంతసేనకు ఇచ్చాడు. దానిని వసంతసేన స్వీకరించి, వివర్థిత మదన అయింది. ఆ సమయంలోనే విదూష రదనికలు లోపల ప్రవేశించారు. అప్పుడు చారుదత్తుడు తాను చేసిన ప్రమాదాన్ని గుర్తించాడు. వసంతసేన కూడా చారుదత్తుడి తప్పును క్షమించింది. అప్పుడు తన సువర్ణాలంకారాలను తీసి చారుదత్తుడి హస్తంలో ఉంచి తన భవనానికి బయలుదేరింది.

ప్రశ్నలు :

1. వసంతసేన ఎవరిని ప్రేమించింది?
   అ. శకారుడు.
   ఆ. మైత్రేయుడు.
   ఇ. చారుదత్తుడు.
   ఈ. విటుడు.

2. శకారుడు ఎవరిని వెంబడించాడు?
   అ. వసంతసేన.
   ఆ. రదనిక.
   ఇ. దాసి.
   ఈ. ఈ ముగ్గురినీ కాదు.

3. శకారుని వెంట వచ్చింది ఎవరు?
   అ. మైత్రేయుడు.
   ఆ. విటుడు.
   ఇ. శ్రేష్ఠి.
   ఈ. చారుదత్తుడు.

4. వసంతసేనకు చారుదత్తుడు ఎలాంటి ప్రావారకాన్ని ఇచ్చాడు?
   అ. కర్పూర చందనభరిత.
   ఆ. పుష్ప చందనభరిత.
   ఇ. పుష్ప సుగంధభరిత.
   ఈ. కర్పూర సుగంధభరిత.

5. ఇంటినుంచి నిష్క్రమిస్తున్న రదనికను చూసి వసంతసేన ఏం చేసింది?
   అ. రదనికను కొట్టింది.
   ఆ. దీపాన్ని ఆర్పింది.
   ఇ. తీసుకొని వెళ్లింది.
   ఈ. ఉరిమి చూసింది.

6. అధికంగా దానాలు చేయడంవల్ల చారుదత్తుడు ఏమయ్యాడు?
   అ. పుణ్యాత్ముడు.
   ఆ. దానకర్ణుడు.
   ఇ. దరిద్రుడు.
   ఈ. రాజు.

7. శకారుడు వెంటపడగా వసంతసేన ఏం చేసింది?
   అ. రదనికను తోడు తెచ్చుకుంది.
   ఆ. మైత్రేయుని వెనక దాగింది.
   ఇ. సువర్ణాలంకారాలను తీసి ఇచ్చింది.
   ఈ. చారుదత్తుని ఇంట్లోకి పోయింది.

8. ప్రావారకాన్ని స్వీకరించిన వసంతసేన మనసు ఏ విధంగా మారింది?
   అ. వివర్ధిత మదన.
   ఆ. అర్థిత మదన.
   ఇ. స్వార్థ మదన.
   ఈ. వివర్ధిత వేదన.

9. శకారుడంటే వసంతసేనకు ____________.
   అ. ఇష్టం.
   ఆ. ఇష్టం లేదు.
   ఇ. ప్రేమ.
   ఈ. ఏ భావం లేదు.

10. చారుదత్తుడు తన ప్రావారకాన్ని వసంతసేనకు ఎందుకిచ్చాడు?
   అ. రదనిక అనుకొని.
   ఆ. ప్రేమించడంవల్ల.
   ఇ. మాసిపోయినందువల్ల.
   ఈ. దాచిపెట్టమని.

11. ప్రదోషాంధకారం అంటే ఏమిటి?
   అ. మునిమాపు చీకటి.
   ఆ. దోషంతో అంధుడుకావడం.

ఇ. వేకువజాము.
ఈ. కారుచీకటి.

12. సార్ధవాహుడు అంటే అర్థం.
అ. వాహనాలు మోసేవాడు.
ఆ. స్వార్థపరుడు.
ఇ. వ్యాపారస్థుడు.
ఈ. సార్థక నామధేయుడు.

XI. ఖాండిక్య కేశిధ్వజులు అన్నదమ్ముల కొడుకులు. ఖాండిక్యుడు శ్రౌతస్మార్థ కర్మలలో ప్రసిద్ధుడు. కేశిధ్వజుడు గొప్ప బ్రహ్మజ్ఞాని. చదువూ జ్ఞానం ఉండి ఏం ప్రయోజనం? ప్రాయంలో పాండిత్యం పనికిరానిది. దాయాదులు ఇద్దరూ రాజ్యకాంక్షతో పరస్పరం యుద్ధానికి దిగారు. వాళ్లలో బ్రహ్మజ్ఞానియైన కేశిధ్వజుడు గెలిచాడు. కర్మఠుడు అయిన ఖాండిక్యుడు ఓడిపోయి తన అనుచరులతో అడవికి పారిపోయాడు. మనుషులకు సహజగుణాలైన లోభ మత్సరాలవల్ల యుద్ధానికి దిగి అందులో గెలిచినప్పటికీ కేశిధ్వజుడు రాజభోగాల పట్ల ఆసక్తుడు కాలేదు. యోగనిష్ఠుడై భగవత్ ప్రీతికోసం ఒక యజ్ఞం మొదలుపెట్టాడు. గ్రహచారంవల్ల అతని యాగపశువును ఒక పులి చంపివేసింది. కేశిధ్వజుడు యాగపశువు మరణానికి ప్రాయశ్చిత్తం కోసం విజ్ఞులను సంప్రదించాడు. వాళ్లు `నువ్వు ఓడించి రాజ్యం గుంజుకొని అడవులకు వెడలగొట్టిన ఖాండిక్యుడు మాత్రమే దీనికి పరిష్కారం చూపగలడు' అని సలహా ఇచ్చారు. అపుడు కేశిధ్వజుడు ఆత్మాభిమాన రహితుడై నిర్భయంగా నిరాయుధుడై అడవికి బయలుదేరాడు. `తనను తన సోదరుడు పట్టుకొని చంపినప్పటికీ యజ్ఞం కోసం చనిపోయినట్లవుతుంది. అలాగయినా కూడా యజ్ఞఫలం దక్కుతుంది. అలాగాక ఉదారబుద్ధితో అతను ప్రాయశ్చిత్తం తెలిపినా మేలే' అనుకున్నాడు. కేశిధ్వజుని అభిప్రాయం ఖాండిక్యునికి తెలియదు. అందుచేత తనని చంపడానికి వస్తున్నాడని భ్రమపడి యుద్ధానికి సమాయత్తమయ్యాడు. అసలు విషయం గ్రహించిన తర్వాత మనఃపూర్వకంగా తన సోదరునికి యజ్ఞపశుమరణ ప్రాయశ్చిత్తాన్ని తెలిపి, సంతోషంతో నగరానికి సాగనంపాడు. కేశిధ్వజుడు కూడా సంతుష్టమనస్కుడై నిజరాజ్యానికి చేరుకున్నాడు.

ప్రశ్నలు :

1. మనుషులకు ఉన్న సహజగుణాలు ఏమిటి?
   అ. లోభమత్సరాలు.
   ఆ. లోభప్రేమలు.
   ఇ. అష్టకష్టాలు.
   ఈ. కరుణ.

2. తెలియని విషయాలు తెలుసుకోవాలనుకొనే వ్యక్తికి ఏమి ఉండకూడదు?
   అ. గౌరవం.
   ఆ. ఆత్మాభిమానం.
   ఇ. ద్వేషం.
   ఈ. వైరం.

3. గెలిచిన కేశిధ్వజుడు ఎందులో ఆసక్తుడు కాలేదు?
   అ. భార్యాపిల్లల పట్ల.
   ఆ. అన్నదమ్ముల పట్ల.
   ఇ. రాజభోగాల పట్ల.
   ఈ. అధికారం పట్ల.

4. కేశిధ్వజుడు ఏ విధంగా అడవికి బయలుదేరాడు?
   అ. సైన్య సమేతుడై.
   ఆ. అస్త్రశస్త్రాలతో.
   ఇ. దుర్బుద్ధితో.
   ఈ. నిరాయుధుడై.

5. ఓడిపోయిన ఖాండిక్యుడు ఎక్కడికి పారిపోయాడు?
   అ. అంతఃపురానికి.
   ఆ. రాజ్యానికి.
   ఇ. అడవికి.
   ఈ. ఆశ్రమానికి.

6. తనను తన సోదరుడు చంపితే ఏమి దక్కుతుందని కేశిధ్వజుడు అనుకొన్నాడు?
   అ. శాపఫలం.
   ఆ. యజ్ఞఫలం.
   ఇ. యుద్ధఫలం.
   ఈ. రాజ్యఫలం.

7. వయస్సులో ఉన్నవాళ్లకు ఏది పనికి రాకుండా పోతుంది?
   అ. పాండిత్యం.
   ఆ. బలం.
   ఇ. గౌరవం.
   ఈ. భోజనం.

8. శత్రువు అర్థి అయినపుడు బుద్ధిమంతుడైనవాడు ఎలా ప్రవర్తించాలి?
   అ. ఈర్ష్యతో.
   ఆ. ద్వేషంతో.
   ఇ. అలక్ష్యంగా.
   ఈ. ఉదారంగా.

9. కేశిధ్వజుడు ఎందుకోసం యజ్ఞం మొదలుపెట్టాడు?
   అ. సంపద కోసం.
   ఆ. భగవత్ప్రీతి కోసం.
   ఇ. ఆరోగ్యం కోసం.
   ఈ. రాజ్యం కోసం.

10. యాగపశువు మరణానంతరం విజ్ఞులను ఎందుకు సంప్రదించాడు?
   అ. ప్రాయశ్చిత్తం కోసం.
   ఆ. మరో యాగం కోసం.
   ఇ. డబ్బు కోసం.
   ఈ. పుణ్యం కోసం.

11. ప్రాయశ్చిత్తం అంటే -
    అ. చంచల స్వభావం.
    ఆ. అప్పుడే పుట్టిన బుద్ధి.
    ఇ. మొదటి బుద్ధి.
    ఈ. పాపపరిహారం.

12. నిజరాజ్యం అంటే -
    అ. తనదైన రాజ్యం.
    ఆ. తనదికాని రాజ్యం.
    ఇ. ఇతరుల రాజ్యం.
    ఈ. నిజమైన రాజ్యం.

XII. కాకతీయుల కాలంలో తెలుగు ప్రాంతమంతా ఏకఛత్రాధిపత్యం కిందకి వచ్చింది. ఈ కాలంలో తెలుగు ప్రాంతంలో ప్రధాన మతం పాశుపతశైవం. గోళకీ మఠానికి చెందిన పాశుపత శివాచార్యులు గుంటూరు, కర్నూలు, కడప మండలాల్లోనే గాక ఇంకా అనేక స్థలాల్లో శైవ పీఠాలు స్థాపించారు. మందడంలోని గోళకీ మఠంలో ప్రసూతి ఆరోగ్యశాల కూడా ఉండేదని శాసనాల వల్ల తెలుస్తోంది. కాకతీయులు శిల్పాన్నే కాకుండా వాస్తుశిల్పాన్ని కూడా పోషించారు. నాట్యకళ కూడా ఆ కాలంలో వర్ధిల్లింది. గణపతి దేవుని సేనాని అయిన జాయపుడు సంగీత నాట్యశాస్త్రాల గురించి రెండు గొప్ప గ్రంథాలు రాశాడు. అయితే ఇప్పుడు వాటిలో నృత్తరత్నావళి మాత్రమే లభిస్తుంది. శ్రీశైలంలో అరవై నాట్యకూటాలు ఉండేవని చెప్పుకొనేవారు. ఆ కాలంలో సంస్కృత ఆంధ్రభాషలు సమానంగా వర్ధిల్లాయి. ఉభయ భాషల్లోనూ శాసనాలు వేయించారు. వీళ్ల కాలంలో మహాతటాకాలు నిర్మించడంవల్ల పాడిపంటలతో తులతూగుతూ దేశం సుభిక్షంగా విరాజిల్లింది. గణపతిదేవుడు తక్కిన మహాకవుల కృషివల్ల తెలుగు ప్రజలలో సమైక్యతా భావానికి ఆ కాలంలోనే స్థిరమైన పునాదులు ఏర్పడ్డాయి. కాకతీయ సామ్రాజ్యం అంతరించినప్పటికీ ఆనాటి యుగ వైభవాన్ని తెలుగు భాషలో శైవ వాఙ్మయం గణనీయంగా ప్రస్తుతించింది. పండితారాధ్యుని శివతత్త్వసారం, పాల్కురికి సోమనాథుని బసవపురాణం, పండితారాధ్య చరిత్ర, నన్నెచోడుని కుమారసంభవం, విద్యానాథుని ప్రతాపరుద్రీయం ఆనాటి సాంఘిక పరిస్థితులకు దర్పణం పట్టిన అత్యుత్తమ గ్రంథాలు. మారన విరచితమైన మార్కండేయ పురాణం కూడా కాకతీయ యుగం నాటిదే.

ప్రశ్నలు :

1. కాకతీయుల యుగంలో ఏ మతం ప్రాముఖ్యం వహించింది?
   అ. వైష్ణవం.
   ఆ. వీరశైవం.
   ఇ. బౌద్ధం.
   ఈ. పాశుపతశైవం.

2. కాకతీయుల యుగంలో గొప్ప కావ్యాలు ____________
   అ. వచ్చాయి.
   ఆ. రాలేదు.
   ఇ. రాయలేకపోయారు.
   ఈ. రాయదలిచారు.

3. మందడంలో ఏ మతం ఉండేది?
   అ. శంకర మఠం.
   ఆ. గోళకీ మఠం.
   ఇ. శృంగేరి మఠం.
   ఈ. వ్యాస మఠం.

4. విద్యానాథుడు రాసిన గ్రంథం
   అ. బసవోదాహరణ.
   ఆ. పండితారాధ్యచరిత్ర.
   ఇ. ప్రతాపరుద్రీయం.
   ఈ. భారతం.

5. కాకతీయ సామ్రాజ్యం అంతరించినప్పటికీ ఆయుగ వైభవాన్ని ఏ సాహిత్యం ప్రస్తుతించింది?
   అ. శైవ సాహిత్యం.
   ఆ. అద్వైత సాహిత్యం.
   ఇ. అనువాద సాహిత్యం.
   ఈ. పురాణ సాహిత్యం.

6. కాకతీయులు శిల్పకళనే కాకుండా మరే కళను పోషించారు?
   అ. గానకళ.
   ఆ. నాట్యకళ .
   ఇ. చోరకళ.
   ఈ. చిత్రకళ.

7. కాకతీయ సామ్రాజ్యం సుభిక్షంగా ఉండటానికి కారణం ఏమిటి?
   అ. దానాలు చేయడం .
   ఆ. ధర్మం ఆచరించడం.
   ఇ. మహాతటాకాలు నిర్మించడం.
   ఈ. కావ్యాలు రాయడం.

8. గణపతిదేవుడు తక్కిన మహాకవుల కృషివల్ల తెలుగు ప్రజల్లో దేనికి పునాదులు ఏర్పడ్డాయి ?
   అ. భవనాలకు.
   ఆ. సమైక్యతకు.
   ఇ. ఆనకట్టలకు.
   ఈ. విరోధాలకు.

9. కాకతీయ రాజులు ___________ .
   అ. కళాభిమానులు.
   ఆ. యుద్ధాభిమానులు.
   ఇ. రాజ్యాభిమానులు.
   ఈ. దురభిమానులు.

10. నృత్తరత్నావళి దేనికి సంబంధించింది?
   అ. వాస్తుశాస్త్రం.
   ఆ. ఖగోళశాస్త్రం.
   ఇ. వైద్యశాస్త్రం.
   ఈ. నాట్యశాస్త్రం.

11. ఏకఛత్రాధిపత్యం అంటే -
    అ. ఒక గొడుగులో ఉండడం.
    ఆ. ఒకే అధికారి కావడం.
    ఇ. ఒకే గొడుగు పైన రావడం.
    ఈ. ఒకేరాజు పరిపాలన.

12. మహాతటాకం అంటే -
    అ. దెబ్బ.
    ఆ. పెద్ద చెరువు.
    ఇ. గొప్ప తడబాటు.
    ఈ. సన్న కాలవ.

XIII. ధృతరాష్ట్రుడు, పాండురాజు ఇద్దరూ కూడా పెండ్లిచేసుకొని సుఖంగా ఉన్నారు. కొన్నాళ్ళ తర్వాత పాండురాజు మిక్కిలి పరాక్రమవంతుడై జైత్రయాత్ర చేసి రాజ్యాన్ని విస్తరింపజేశాడు. భీష్ముడు దీనికి ఎక్కువ ఆనందించాడు. కానీ ఆ సంతోషం ఎంతోకాలం నిలవలేదు. ఒకరోజు పాండురాజు మృగయారతుడై అడవులకు వెళ్ళి, క్రూరమృగాలు ఎక్కడా కనబడకపోగా, చివరికి రెండు జింకలను బాణాలతో కొట్టాడు. అయితే జింకల రూపంలో సంచరిస్తున్న కిందమ ముని దంపతులే రెండు జింకలని పాండురాజుకు తెలియదు. ఆడజింక రూపంలో ఉన్న మునిభార్య తక్షణమే చనిపోయింది. కిందమ ముని క్రుద్ధుడై `పత్నీ సమాగమం సలిపితే మరణిస్తావు నువ్వు' అని పాండురాజును శపించాడు. పాండురాజు పశ్చాత్తాపపడి మునివృత్తి చేపట్టి శతశృంగ పర్వతాన్ని చేరాడు. కొంత కాలానికి యమవాయుమహేంద్రుల వరంతో పాండురాజు ప్రథమపత్ని అయిన కుంతికి ధర్మజ భీమార్జునులు, అశ్వినీ దేవతల వరంతో రెండవ భార్య అయిన మాద్రికి నకుల సహదేవులూ జన్మించారు. హస్తినాపురంలో ధృతరాష్ట్రుడి సతి గాంధారికి దుర్యోధనుడితో సహా నూరుగురు పుత్రులు, దుస్సల అనే ఒక పుత్రిక కలిగారు.

విధి బలీయమైంది. పాండురాజు ముని వృత్తిని పూనినప్పటికీ కోరికలను జయింపలేకపోయాడు. వసంతరుతు శోభలో మాద్రి ప్రేరణతో ఆమెతో రమించి ముని శాప కారణంగా గతించాడు. మాద్రి తన భర్తను అనుగమించింది. అపుడు కుంతి పసికందులతో హస్తినాపురానికి తిరిగి వెళ్ళింది. భీష్మ ధృతరాష్ట్రాదులు ఆమెనూ, శిశువులనూ చేరదీసి కాపాడారు.

తొలుత కౌరవపాండవులకు భీష్ముడే విద్యాగురువు. తమ సత్ప్రవర్తన ద్వారా పాండవులు అందరికీ ప్రీతిపాత్రులయ్యారు. కానీ ఇది కౌరవులకు మాత్రం కన్నెర్ర అయ్యింది. కృపాచార్యుడు కూడా కౌరవ పాండవులకు కొంతకాలం గురువే. తర్వాత ద్రోణుడు వారికి విద్యాగురువై వాళ్ళ అభివృద్ధికే కాకుండా వాళ్ళ నడుమ ఈర్ష్యాద్వేషాలు జనించడానికి కూడా కారకుడయ్యాడు.

కొంతకాలం తర్వాత పౌరమహాజనుల సమక్షంలో కురుపాండవుల అస్త్ర విద్యా ప్రదర్శనం ఏర్పాటు చేశారు. ఆ సందర్భంలో పాండువుల శౌర్య సాహసాలను, బల సంపదను చూసి దుర్యోధనుడు అసూయపడ్డాడు. ఆ సమయంలో తన అస్త్ర విద్యా ప్రావీణ్యాన్ని చూపించిన కర్ణునికి బాసటగా నిలిచాడు. ఈ సంఘటన కూడా పాండవులపై ద్వేషాన్ని దుర్యోధనుడిలో ఇనుమడింపజేసింది.

ధృతరాష్ట్రుడు పుట్టుగుడ్డి కావటంవల్ల, పాండురాజే రాజకార్యాలను చూసుకుంటూ రాజ్యాన్ని విస్తరింపజేయడంవల్ల, కౌరవపాండవుల్లో ధర్మరాజు వయస్సు చేత, మంచి మనస్సు చేత పెద్దవాడు కావటంవల్ల ధృతరాష్ట్రుడు అతనికి యువరాజ్య పట్టం కట్టాడు. అది సహించలేక దుర్యోధనుడు పాండవులనందర్నీ మట్టుపెట్టడానికి మాయోపాయాలు ఆలోచించసాగాడు. తన దాయాదులు బతికి ఉన్నంతకాలం తన మనస్సుకు శాంతి లేదని తలచి, కపటంతో పాండవులను `వారణావతా'నికి పంపించాడు. అక్కడ లక్క ఇంటిలో వాళ్ళను భస్మం చేయటానికి సన్నాహం చేశాడు. అయితే పాండవులు ఆ లక్క ఇంటినుంచి తప్పించుకోగలిగారు.

ప్రశ్నలు :

1. `కిందమ ముని పత్ని మృతికి ప్రధాన కారణమేమిటి?
   అ. జింక.
   ఆ. బాణం.
   ఇ. వార్ధక్యం.
   ఈ. వ్యాధి.

2. పాండురాజు శతశృంగం చేరటానికి హేతువేమిటి?
   అ. తపస్సు చేయాలి అన్న కోరిక.
   ఆ. రాజ్యస్థాపన.
   ఇ. కిందమ ముని పత్ని మరణం.
   ఈ. విషాదం.

3. పాండురాజు కోరికలను జయింపలేకపోవటానికి కారణం?
   అ. జింక.
   ఆ. మునివృత్తి.
   ఇ. మునిశాపం.
   ఈ. వసంతశోభ.

4. పాండురాజు మరణానికి కారణం?
   అ. కిందమ ముని శాపం.
   ఆ. కుంతి.
   ఇ. సంపద.
   ఈ. మృగయావినోదం.

5. కౌరవపాండవుల అస్త్ర విద్యా ప్రదర్శనం ఎందుకు ఏర్పాటు చేశారు?
   అ. పాండవుల ఆధిక్య నిరూపణకు.
   ఆ. వారి శక్తి సామర్థ్యాల పరిశీలనకు.
   ఇ. ద్రోణ కృపుల సామర్థ్య నిరూపణకు.
   ఈ. కర్ణుని శౌర్య ప్రకటనకు.

6. దుర్యోధనుడు పాండవుల్ని ఏ విధంగా చంపాలని ప్రయత్నించాడు?
   అ. దుర్యోధనుని గదాయుద్ధంతో.
   ఆ. పాండవుల అమాయకత్వం ద్వారా.
   ఇ. లక్క ఇంటిలో పెట్టి కాల్చటం ద్వారా.
   ఈ. ధృతరాష్ట్రుని సంకల్పం వల్ల.

7. ధృతరాష్ట్రుడు ధర్మరాజుకు యువరాజ్య పట్టం కట్టడానికి కారణమేమిటి?
   అ. ధర్మజుడు ధర్మాత్ముడు.
   ఆ. పాండురాజు జ్యేష్ఠతనయుడు కావడం వల్ల.
   ఇ. కౌరవపాండవులలో పెద్దవాడు, బుద్ధిమంతుడు.
   ఈ. ధృతరాష్ట్రుడికి అతనిపై ప్రీతి ఎక్కువ.

8. కౌరవులకు పాండవులపై ఈర్ష్యాద్వేషాలకు ప్రధానకారణం ఏది?
   అ. కౌరవులు పాండవులకంటే గొప్పవారు.

అ. పాండవులు ధర్మ పురుషులు.
ఇ. కౌరవుల కంటే పాండవులు శౌర్యవంతులు.
ఈ. కౌరవులకు పాండవులు దాయాదులు.

9. దుర్యోధనుడు పాండవులను మట్టుపెట్టాలని యోచించటానికి ప్రబల కారణమేమిటి?
   అ. దుర్యోధనాదుల కంటే పాండవులు శౌర్య పరాక్రమవంతులు కాబట్టి.
   ఆ. ధర్మజుడు యువరాజ్య పట్టాభిషిక్తుడయ్యాడు కాబట్టి.
   ఇ. పాండవులకు కృపద్రోణులు ఎక్కువగా అస్త్ర విద్యలు నేర్పారు కాబట్టి.
   ఈ. పాండవులు కౌరవుల కంటే మిన్నగా తమ అస్త్ర విద్యా ప్రావీణ్యాన్ని చూపించారు కాబట్టి.

10. మాద్రి పాండురాజును అనుగమించడానికి హేతువేమిటి?
    అ. తన మూలాన పాండురాజు మరణించాడు కాబట్టి.
    ఆ. మాద్రికి పాండురాజు పట్ల ప్రేమ ఎక్కువ కాబట్టి.
    ఇ. పాండురాజు గతించిన తర్వాత బతకలేదు కాబట్టి.
    ఈ. ముని శాపాన పాండురాజు మరణించాడు కాబట్టి.

11. మృగయారతుడు అంటే -
    అ. వేటాడాలన్న కోరిక కలవాడు.
    ఆ. మృగాల పట్ల కోరిక కలవాడు.
    ఇ. మృగ సంరక్షకుడు.
    ఈ. జింకల్ని ప్రేమించేవాడు.

12. అనుగమించు అంటే -
    అ. ముందు నడుచు.
    ఆ. అనుసరించు.
    ఇ. తొక్కు.
    ఈ. తిరుగు.

XIV. నరేంద్రుడికి తల్లే మొదటి గురువు. ఆమె నిత్యం రామాయణ మహాభారతాలను పారాయణం చేస్తూ, తన తనయుడికి ఉగ్గు పాలతో పాటు సనాతన భారతీయ ధర్మసారాన్ని అందించింది.

పూవు పుట్టగానే పరిమళిస్తుంది గదా! నరేంద్రుడు కూడా చిన్నప్పటినుంచే వినయ సౌశీల్యాలతో విరాజిల్లుతూ, దినదిన ప్రవర్ధమానుడై తోటి బాలురకు నాయకుడై ప్రేమ, ధైర్యం అనే సద్గుణాలతో కుశాగ్రబుద్ధిని అలవరచుకొన్నాడు. బుద్ధిబలానికి దేహబలం తోడు కాగా, వ్యాయామం, ఈత, సాము గరిడీ, మల్ల యుద్ధాలలో కూడా ప్రావీణ్యుడయ్యాడు. శారీరక మానసిక వికాసానికి ఉపకరించే విద్యే గదా విద్యార్థులకు అవసరం.

నరేంద్రుడికి గానమంటే ప్రాణం. ధ్యానం అతని బాల్యక్రీడల్లో ఒకటి. పిన్న వయస్సులోనే దేవతా విగ్రహాలతో ఆడుకొంటూ మైమరచిపోయేవాడట! ఎక్కడైనా యోగులు, సన్యాసులు కనపడితే వాళ్ళతోనే తిరిగేవాడట! ఒకప్పుడు తన గుర్రపుబండిని నడిపేవాడితో "నేను కూడా నీలాగా ఉన్నతాసనంపై కూర్చొని, బండి తోలేవాడిని కావాలని ఉంది" అనేవాడట. నిజమే! ధర్మమనే దండాన్ని ధరించి, జ్ఞానమనే పర్వతశిఖరాన్ని అధిరోహించి, భావికాలంలో మానవులనే అశ్వాలను నడిపిన మహనీయుడు బాల్యంలోనే అలా భావించటం సముచితమేగదా!

ఆజన్మ బ్రహ్మచారి, సతత రామనామ ధ్యాన తత్పరుడు అయిన ఆంజనేయుడిపైన నరేంద్రుడికి ఎనలేని భక్తి. ఒక పౌరాణికుడు ప్రస్తావన వశాన కదళీవనంలో ఆంజనేయుడు ఉంటాడని అంటే, బాలనరేంద్రుడు ఒకనాటి రాత్రి పట్టుదలతో అరటి తోటలన్నీ తిరిగి, ఆంజనేయుడు కనపడలేదని నిస్పృహతో ఇంటికి తిరిగివచ్చాడట! తండ్రి అయిన విశ్వనాథుడు అది తెలుసుకొని రాముడి పనిమీద ఆంజనేయుడు ఎక్కడికైనా పోయి ఉంటాడని ఆ పసి హృదయాన్ని ఓదార్చాడట! సంకల్పించిన కార్యాన్ని సాధించాలన్న పట్టుదల అతనికి బాల్యంలోనే అలవడింది.

చిన్ననాటి నుంచి నరేంద్రుడు కటిక నేలమీద గాని, ఒక కంబళిమీద గాని పడుకుని తీవ్ర బ్రహ్మచర్యాదీక్షను పాటించాడు. అంచేత మాంసాహారాన్ని వదలి, శాకాహారాన్ని స్వీకరించాడు. సంస్కృతాంగ్ల భాషలను ఆకళింపుచేసుకొని, దేశచరిత్రను, తర్కతత్త్వశాస్త్రాలను అభిమానంతో అభ్యసించాడు. సంస్కృతంలోని సర్వ వేదాంతసారాన్ని గ్రహించడానికి సంస్కృత భాషా పరిజ్ఞానమూ పాశ్చాత్య తత్త్వ సంపదను జీర్ణం చేసుకోవడానికి అంగ్ల భాషా పాండిత్యమూ ఎంతగానో ఉపకరించాయి. అతని తండ్రి కూడా అనేక ప్రశ్నలడుగుతూ అతనిలో విమర్శనాత్మక దృష్టిని పెంపొందింపజేశాడు.

ప్రశ్నలు :

1. నరేంద్రుడికి తల్లే మొదటి గురువు ఎందుకైంది?
   అ. రామాయణ మహాభారతాలను పారాయణం చేయటం వల్ల.
   ఆ. కుమారునకు ఉగ్గు పాలు ఇవ్వటంవల్ల.
   ఇ. పొతాలు దగ్గర కూర్చొపెట్టి పాఠాలు చదివించటం వల్ల.
   ఈ. సనాతన భారతీయ ధర్మాన్ని బోధించటం వల్ల.

2. నరేంద్రుడి బుద్ధి బలానికి శారీరక బలం తోడైనందువల్ల కలిగిన ఫలితమేమిటి?
   అ. బాలురకు నాయకుడయ్యాడు.
   ఆ. ధైర్యం, ప్రేమ అలవరచుకొన్నాడు.
   ఇ. సమగ్ర విద్యా ప్రవీణుడయ్యాడు.
   ఈ. మల్లయుద్ధం వంటి వాటిలో కూడా ప్రవీణుడయ్యాడు.

3. నరేంద్రుడికి ప్రాణ ప్రదమైన అంశమేది?
   అ. గానం.
   ఆ. ధ్యానం.
   ఇ. ఈత.
   ఈ. మల్లయుద్ధం.

4. నరేంద్రుడు అరటితోటలో ఆంజనేయుని వెదకి ఎందుకు విఫలుడయ్యాడు?
   అ. ఆంజనేయుడు అక్కడ కనిపించలేదని.
   ఆ. ఆంజనేయుడు ఎక్కడనో దాగి ఉండి అతనికి కనిపించలేదు.
   ఇ. ఆంజనేయుడు అతన్ని పరీక్షించదలచి కనపడలేదు.
   ఈ. ఆంజనేయుడు రామకార్యానికి ఎక్కడికో పోయాడు.

5. ఆంజనేయుడిని కోసం నరేంద్రుడు అరటితోటలన్నీ తిరగడం ద్వారా మనకు ఏమి తెలుస్తుంది?
   అ. అతని పట్టుదల.
   ఆ. బాల్య చాపల్యం.
   ఇ. పౌరాణికుడి ప్రసంగం.
   ఈ. నరేంద్రుడికి అరటితోటలంటే ఇష్టం.

6. నరేంద్రుడు శాకాహారి కావటానికి కారణమేమిటి?
   అ. అతనికి మాంసాహారమంటే ఇష్టం లేదు.
   ఆ. అతను కఠోర బ్రహ్మచర్య దీక్ష పాటించటం వల్ల.
   ఇ. అతని తల్లిదండ్రులు మాంసాహారాన్ని వదలడం వల్ల.
   ఈ. అతనికి శాకాహారామంటే ఇష్టమవటం వల్ల.

7. ఈ గద్య భాగాన్ని చదివిన తర్వాత నరేంద్రుడి స్వభావం ఎలాంటిదో చెప్పండి?
   అ. నరేంద్రుడు సన్యాసి కావాలనుకున్నాడు.
   ఆ. నరేంద్రుడు బ్రహ్మచర్య దీక్ష పాటించాడు.
   ఇ. నరేంద్రుడి పరిశోధనాసక్తి పెంపొందింది.
   ఈ. నరేంద్రుడికి ఆంజనేయుడిపై భక్తి ఎక్కువ.

8. నరేంద్రుడు చిన్నతనంలో మైమరచిపోవడానికి గల కారణమేమిటి?
   అ. దేవతా విగ్రహాలతో ఆడుకోవడం.
   ఆ. గాన పరవశత్వం.
   ఇ. ఆడుకొని ఆడుకొని అలసిపోవడం.
   ఈ. యోగులు, సన్యాసులు కనపడడం.

9. విశ్వనాథుడు తన కుమారుడైన నరేంద్రుడి అభివృద్ధికి ఎలా తోడ్పడ్డాడు.
   అ. విశ్వనాథుడు నరేంద్రుడికి సంస్కృతాంగ్ల భాషలను చక్కగా నేర్పాడు.
   ఆ. విశ్వనాథుడు నరేంద్రుణ్ణి చాలా ప్రశ్నలడిగి అతనిలో విమర్శనాత్మక దృష్టి పెంపొందించాడు.
   ఇ. ఆంజనేయుడు రాముడి పనిమీద ఎక్కడికో పోయాడని చెప్పి, అతని భక్తిని పెంపొందించాడు.
   ఈ. నరేంద్రుడి దేహ బలాభివృద్ధికోసం వ్యాయామం, ఈత, సాము గరిడీలను నేర్పించాడు.

10. సంస్కృత భాషా పరిజ్ఞానం నరేంద్రుడికి ఎలా సహాయపడింది.
   అ. సంస్కృతంలోని సర్వ వేదాంత సారాన్ని గ్రహించడానికి.
   ఆ. సంస్కృత పాఠాలు చెప్పడానికి.
   ఇ. సంస్కృత భాషలో పరిశోధన చెయ్యడానికి.
   ఈ. సంస్కృత కావ్యాలు రాయడానికి.

11. ఆజన్మ బ్రహ్మచారి అంటే -
    అ. పెండ్లి కాని కాముకుడు.
    ఆ. బ్రహ్మచర్య వ్రతం పాటించేవాడు.
    ఇ. తత్వజ్ఞానం తెలిసినవాడు.
    ఈ. పెండ్లి చేసుకొన్న సన్యాసి.

12. విమర్శనాత్మక దృష్టి అంటే -
    అ. పాఠాన్ని ఆకళింపు చేసుకోవడం.
    ఆ. పాఠాన్ని పరిశీలించి విశ్లేషించడం.
    ఇ. పాఠాన్ని తిరిగి అప్పజెప్పడం.
    ఈ. పాఠాన్ని కంఠోపాఠం చేయడం.

XV. తెలుగుప్రాంత పల్లెపట్టుల రామణీయకతను జనజీవితాలను కండ్లకు కట్టినట్లుగా చిత్రించి, తెలుగు కథానిక చెరిగిపోని దేశీయతా ముద్రను వేసుకొన్నది. ప్రకృతి సౌందర్యం, జనుల ఆచార వ్యవహారాలు, బడుగుజీవుల కడగండ్లు మొదలైనవన్నీ మన కథానికా సాహిత్యంలో ప్రస్ఫుటంగా చిత్రించడం జరుగుతూనే ఉంది.

కథానికకు తరిగిపోని ముడి వస్తువు మానవ మనస్తత్వం. పిల్లికి బిక్షం పెట్టని లోభి ఒకప్పుడు అనన్య సామాన్యమైన త్యాగాన్ని చేయవచ్చు. తన నీడను చూసి తానే భయపడే పిరికివాడు ఉన్నట్లుండి గొప్ప సాహసికుడుగా మారిపోవచ్చు. పరమ నైష్ఠికుడైన భక్తుడు ఆకస్మికంగా భ్రష్టుడైపోవచ్చు. ఇలాంటి అద్భుతాలను మనం కథానికలలో గమనించవచ్చు. సామాన్య మానవ జీవనంలో సంభవించే కొన్ని విచిత్ర సంఘటనలు, సన్నివేశాలు మనకు కథలలో కన్పిస్తాయి. కొన్ని మహిమలూ, మంత్ర తంత్ర విశేషాలు కూడా ఇప్పటికీ కొన్ని కథలలో ప్రధాన భూమికను వహిస్తుండటం శోచనీయం.

ఐశ్వర్యాలన్నీ అందుబాటులో ఉన్నప్పటికీ కొందరికి అవి సుఖశాంతులను ప్రసాదించవు. మంచి - చెడు; నీతి - అవినీతి ; రక్తి - విరక్తి మొదలైన వ్యతిరేక భావాల పడుగు పేకలు మానవుని అంతరంగం. ఇలాంటి భావాలే స్త్రీలపైన పురుషులకు, పురుషులపైన స్త్రీలకూ ఉండటం సర్వసాధారణం.

తెలుగువాళ్ళ కుటుంబజీవనంలో స్త్రీకి గల స్థానం రకరకాల పరిణామాలకు లోనవుతూ వచ్చింది. ఒక్కో సందర్భంలో స్త్రీకి పురుషులకంటే స్త్రీలే ఎక్కువ హాని కలిగిస్తుంటారు. అత్తగారి అదుపు, ఆడపడుచుల ఆరడి, ఇరుగు పొరుగు అమ్మలక్కల అహిష్టత, తోడికోడళ్ళ సూటిపోటి మాటలవల్లే కాకుండా పురుషుని దౌష్ట్యం,

ఆకతాయిల అల్లరిమాటల వల్ల కూడా స్త్రీ బతుకు నలిగి పోతుంటుంది. ఇంటిలో చాకిరీ చేసే బానిసగా, బిడ్డలను కనే యంత్రంగా, వ్యక్తిత్వంలేని ప్రాణిగా స్త్రీని చూడటం జరుగుతున్నది. అలాంటి పతన స్థితి నుంచి పైకి లేచి, తనకు ప్రతిబంధకాలుగా ఉన్న సనాతన మూఢవిశ్వాసాల శృంఖలాలను ఛేదించుకొని, స్త్రీ ఈనాడు అన్ని రంగాలలోనూ పురుషుడికి ధీటై నిలవగలగడం ఎంతైనా ప్రశంసనీయం. కథానికా సాహిత్యం స్త్రీ అభ్యుదయం గురించిన చిత్రణకు అవకాశం కల్పించింది.

సమకాలీన సమాజంలో కథానిక తెస్తున్న ప్రధానమైన మార్పు వర్గ విద్వేష నిర్మూలనం. ఒకానొకప్పుడు జాతిని పట్టి పీడించిన వర్గ వైషమ్య మహమ్మారిపై నవతరం కథానికా రచయితలు కత్తి నూరారు. కొంతవరకు మంచి ఫలితాలే మనకు లభించాయి. అంత మాత్రమే చాలదు. కులమతవర్గాతీతమైన జగత్తులో జీవించడానికి ప్రతి మానవుడూ త్రికరణశుద్ధిగా కృషి చేయాలి. దీనిపై రచయితల బాధ్యత ఎంతో ఉంది.

ప్రశ్నలు :

1. తెలుగు కథల్లో దేశీయతా ముద్రను తెలియజేసే అంశాలు.
   అ. దేశభక్తిని ప్రభోదించే కథావస్తువు.
   ఆ. జాతీయాలు, సామెతలు ప్రయోగించడం.
   ఇ. పట్టణ ప్రాంతాల నాగరిక జీవన విధాన చిత్రణ.
   ఈ. పల్లెల ప్రకృతి సౌందర్యం, జనజీవన చిత్రణ.

2. కథానికా సాహిత్యం దేనికి అవకాశం కలిగించింది?
   అ. సమాజంలో స్త్రీ అభ్యుదయానికి.
   ఆ. శ్రామికుల జీవిత విధాన చిత్రణకు.
   ఇ. సంఘంలోని దురాచారాల విశ్లేషణకు.
   ఈ. అసాంఘిక శక్తుల దౌర్జన్యాల వివరణలకు.

3. ఐశ్వర్యం ఉన్నా అది దేన్ని అందుబాటులో లేకుండా చేస్తుంది.
   అ. భార్యాభర్తల మధ్య అవగాహన.
   ఆ. జీవితంలో సుఖశాంతులు.
   ఇ. ఆకలి దప్పులు.
   ఈ. తీరిక సమయం.

4. ఇప్పటికీ ఏ అంశం కొన్ని కథల్లో ప్రధాన భూమికగా వహిస్తుంది?
   అ. విలాసవంతమైన జీవిత చిత్రణ.
   ఆ. కులాల మధ్య జరిగే సంఘర్షణల చిత్రణ.
   ఇ. మహిమలు, మంత్ర తంత్రాలు.
   ఈ. యువతీ యువకుల మధ్య ప్రేమానురాగాలు.

5. కథానిక తెస్తున్న ప్రధానమైన మార్పు ఏమిటి?
   అ. తెలుగు రచయితల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడం.
   ఆ. తెలుగులో పుస్తకాలు ఎక్కువ కావడం.
   ఇ. సమకాలీన సమాజంలో వర్గ విద్వేష నిర్మూలనం.
   ఈ. వారపత్రికలు అసంఖ్యాకంగా పెరిగిపోవడం.

6. కులమతాతీత జగత్తు కోసం మానవుడు ఎలాంటి కృషి చెయ్యాలి?
   అ. కులమతాల్ని వదులుకోవాలి.
   ఆ. కులమతాల్ని వదులుకోమని అందరికీ చెప్పాలి.
   ఇ. కులమతాల కోసం ప్రచారం చేసే వాళ్ళను ఎదిరించాలి.
   ఈ. మనసా వాచా కర్మణా ప్రయత్నం చెయ్యాలి.

7. మూఢ విశ్వాసాల శృంఖలాలు ఛేదించుకొని స్త్రీ ఎవరితో దీటుగా నిలబడగలిగింది?
   అ. అధికారులతో.
   ఆ. రచయితలతో.
   ఇ. పురుషులతో.
   ఈ. పండితులతో.

8. ఒకానొకప్పుడు జాతిని పట్టి పీడించిన మహమ్మారి ఏది?
   అ. స్త్రీపురుష భేదం.
   ఆ. వర్గ విద్వేషం.
   ఇ. స్త్రీల మధ్య కొట్లాట.
   ఈ. ఆడపడుచుల ఆరడి.

9. కథానికకు ముడిసరుకు ఏమిటి?
   అ. ఏవో కొన్ని విషయాలు మాత్రమే.

ఆ. ప్రేమ సంబంధ విషయాలు.
ఇ. మానవ మనస్తత్వం.
ఈ. స్త్రీ సంబంధ విషయాలు.

10. శృంఖలాలు అంటే -
అ. సంకెళ్ళు.
ఆ. శృంగారాలు.
ఇ. శృంగాలు.
ఈ. సుంకాలు.

11. దౌష్ట్యం అంటే -
అ. ఇష్టం.
ఆ. దుర్మార్గత్వం.
ఇ. దౌడు.
ఈ. దోషం.

12. అసహిష్ణత అంటే -
అ. అసహ్యం.
ఆ. అసౌకర్యం.
ఇ. ఓర్వలేని తనం.
ఈ. ఉష్ణం.

XVI. పశ్చిమ బెంగాల్లో చూడచక్కని పర్యాటక ప్రదేశం డార్జిలింగ్. ఇది ఈ రాష్ట్రంలో ఉత్తరం వైపున ఉంది. దీనికి పశ్చిమ సరిహద్దుల్లో నేపాల్ దేశముంది. హిమాలయాలు ఇక్కడ ఉండటంవల్ల చలి ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఉన్ని వస్త్రాలు లేకుండా ఉండటానికి వీలుపడదు. డార్జిలింగ్‌లో టైగర్ కొండనుంచి మాత్రమే సూర్యోదయం కనిపిస్తుంది. తెల్లని మంచుని కప్పుకున్న పర్వతాలు ఆకాశాన్నంటుతుంటాయి. అరుణ వర్ణంతో వెచ్చని కిరణాలను ప్రసరింపజేస్తూ పర్వతాల మధ్యలో సూర్యుడు ఉదయిస్తాడు. అప్పటి ఆ సౌందర్యాన్ని చూసి అనుభవించాల్సిందేగాని మాటల్లో చెప్పటం సాధ్యంకాదు. కొండల్లో, లోయల్లో సెలయేర్ల గలగలలు మధురమైన సంగీతాన్ని వినిపిస్తుంటాయి. చల్లగా, తేటగా ప్రవహించే నీళ్లు సూర్యకిరణాలు పడి మిలమిలా మెరుస్తుంటాయి.

ముషీరాబాద్‌కు పశ్చిమ బెంగాల్లో ఒక ప్రాముఖ్యత ఉంది. అక్కడ వెయ్యి ద్వారాల భవనం ఒకటి ఉంది. ఇదొక ప్రసిద్ధమైన చారిత్రక కట్టడం. సిరాజుద్దౌలా అనే సుల్తాను దీన్ని కట్టించాడు. దీన్ని చూసినవారంతా ఆశ్చర్యపోతారు. ఇరవై, ముప్పై ద్వారాలున్న భవనంలోకి వెళితేనే తిరిగి వెలుపలికి రావడానికి తికమక పుడుతుంది. ఇక వెయ్యి ద్వారాలున్న భవనంలోకి వెళ్లడం అక్కడి నుంచి వెలుపలికి రావడం ఎంత కష్టంగా ఉంటుందో ఆలోచించుకోవలసిందే! టూరిస్టుగైడ్ గానీ, ఆ భవనాన్ని బాగా తెలిసిన వ్యక్తి గానీ మనతోపాటు ఉంటే సులభంగా కాలం వృధా కాకుండా భవనమంతా చూసి తిరిగిరావచ్చు.

పశ్చిమబెంగాల్ అనగానే రవీంద్రనాథ్ టాగూర్, ఆయన స్థాపించిన శాంతినికేతన్ తప్పకుండా గుర్తొస్తాయి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన `విశ్వభారతి' విశ్వవిద్యాలయం ఇక్కడే ఉంది. భారత సంప్రదాయ సంస్కృతులను ఈ విద్యాలయంలో ప్రధానంగా బోధిస్తారు.

టాగూర్ బెంగాలీ భాషలో గొప్పకవి. ఇతని గీతాంజలి కావ్యానికి నోబెల్ బహుమతి లభించింది. ఇది ప్రపంచ ప్రసిద్ధి చెందిన కావ్యం. మన జాతీయ గీతమైన `జనగణమన'ను రాసింది కూడా టాగూరే.

`వందేమాతరం' అనే దేశభక్తి గేయాన్ని రచించిన బకించంద్ర చటర్జీ, తన రచనా విధానంతో భారతీయ నవలా సాహిత్య యుగపురుషుడనిపించుకొన్న శరత్, చెట్లు శ్వాసిస్తాయని కనుగొన్న జగదీష్ చంద్రబోస్ ఇక్కడి వాళ్లే.

భారతీయ సంస్కృతిని దశదిశలా వ్యాపింపజేసిన రామకృష్ణ పరమహంస, అతని భార్య శారదాదేవి, శిష్యుడు వివేకానందుడు ఇక్కడి వారే. బాల్యవివాహ నిర్మూలనాకృషిలో ఆద్యుడయిన రాజారామ్ మోహనరాయ్ బెంగాల్లో పుట్టి దేశాభ్యుదయానికి పాటు పడ్డాడు. చలన చిత్రరంగంలో ప్రపంచ ఖ్యాతినార్జించిన సత్యజిత్‌రాయ్ బెంగాలీ.

బెంగాలీ భాషలో వచ్చిన భాషా సాహిత్యాలు చాలా మంది ఇతర భాషా కవులను, రచయితలను ప్రభావితం చేశాయి.

ప్రశ్నలు :

1. డార్జిలింగ్ సెలయేర్లు ఏమి వినిపిస్తాయి?
   అ. అద్భుతమైన సౌందర్యాలను.
   ఆ. ఉధృతంగా నీరు పారే శబ్దాన్ని.
   ఇ. మధురమైన సంగీతాన్ని.
   ఈ. మిలమిల మెరుపులను.

2. బెంగాల్లో పుట్టి దేశాభ్యుదయానికి పాటుపడిన వ్యక్తి చేసిన మరో గొప్ప కృషి ఏమిటి?
   అ. భారత సంస్కృతీ సంప్రదాయ పరిరక్షణకు కృషిచేయడం.
   ఆ. బాల్యవివాహ నిర్మూలనకు కృషి చేయడం.
   ఇ. చెట్లు శ్వాసిస్తాయని కనుక్కొనే కృషి చేయడం.
   ఈ. దేశభక్తి గేయ రచనలకు కృషిచేయడం.

3. విశ్వభారతీ విశ్వవిద్యాలయంలో ప్రధానంగా నేర్పించే విద్య ఏమిటి?
   అ. భారతీయశాస్త్ర సాంకేతిక విద్య.
   ఆ. భారతీయ సంగీత సాహిత్యాలు.
   ఇ. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలు.
   ఈ. భారతీయ భాషా సాహిత్యాలు.

4. 'భారత నవలా సాహిత్య యుగపురుషుడు శరత్' అనడంలో అర్థం
   అ. చాలా భాషల్లో ఈయన రచనలు చేశాడు.
   ఆ. ఇతని రచనలు అనేక భాషల్లోకి అనువదించడం జరిగింది.
   ఇ. ఇతని రచనా విధానం ప్రసిద్ధి చెందింది.
   ఈ. ఎక్కువ బహుమతులు బిరుదులు పొందారు.

5. భారతీయ సంస్కృతిని దశదిశలా వ్యాపింపచేసినవారు
   అ. శరత్, రవీంద్రనాథ్ ఠాగూర్, వివేకానందుడు.
   ఆ. వివేకానందుడు, రామకృష్ణ పరమహంస, సత్యజిత్‌రాయ్.
   ఇ. రామకృష్ణ పరమహంస, శారదాదేవి, బకించంద్రబట్టాచార్య.
   ఈ. రామకృష్ణ పరమహంస, శారదాదేవి, వివేకానందుడు.

6. జగదీశ్ చంద్రబోస్ -
   అ. చెట్లు శ్వాసిస్తాయని కనుక్కొన్నవాడు.
   ఆ. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఖగోళశాస్త్రవేత్త.
   ఇ. వందేమాతరం గేయం రాసినవాడు.
   ఈ. విశ్వభారతి విద్యాలయ స్థాపకుడు.

7. వెయ్యి ద్వారాల భవనంలోకి వెళితే ఎందుకు తికమక పుడుతుంది?
   అ. వెయ్యిద్వారాలున్నాయి అని తెలిశాక.
   ఆ. ఆ భవనం ప్రణాళిక తెలియక.
   ఇ. అన్ని ద్వారాలలోనూ నడవాలనే కోరిక తీరక.
   ఈ. లోపలికి వెళ్లాక ఎలా బయటపడాలో తెలియక.

8. గీతాంజలి ఒక -
   అ. సినిమా పేరు.
   ఆ. కావ్యం పేరు.
   ఇ. వ్యక్తి పేరు.
   ఈ. టాగూర్ బిరుదు.

9. డార్జిలింగ్ ప్రత్యేకత ఏమిటి?
   అ. వెయ్యి ద్వారాల భవనం.
   ఆ. పర్యాటక ప్రదేశం.
   ఇ. విద్యాలయాల నిలయం.
   ఈ. సెలయేర్ల గలగలలు.

10. వివేకానందుడు ఏ ప్రాంతం వాడు?
   అ. డార్జిలింగ్ నివాసి.
   ఆ. వంగదేశీయుడు.
   ఇ. బెంగాలీయుడు.
   ఈ. చికాగో దేశస్థుడు.

11. డార్జిలింగ్‌లో సూర్యోదయం ఎక్కడ కనిపిస్తుంది.
   అ. పడమటి కనుమల్లో.
   ఆ. తూర్పు సముద్రంలో.
   ఇ. టైగర్ కొండ దగ్గర.
   ఈ. తూర్పు దిక్కులో.

12. దేశాభ్యుదయం అంటే -
    అ. దేశంవల్ల పురోభివృద్ధి.
    ఆ. దేశాన్ని పురోభివృద్ధి.
    ఇ. దేశం కంటే పురోభివృద్ధి.
    ఈ. దేశ పురోభివృద్ధి.

XVII. మనదేశాన్ని ఆంగ్లేయులు పరిపాలిస్తున్న రోజులవి. వాళ్ల నుంచి మన రాజ్యాన్ని మనమే పరిపాలించుకోవడం కోసం స్వరాజ్య ఉద్యమం దేశమంతా వ్యాపించింది. ఎందరో దేశభక్తులు ప్రజల్ని కూడగట్టుకొని ఉద్యమంలో పాల్గొన్నారు.

ఉద్యమ వ్యాప్తికోసం 1920లో మహాత్మాగాంధీ రాజమండ్రికి వచ్చారు. అక్కడ ఆయన ఉపన్యాసం వినడానికి ఇసుక వేస్తే రాలనంత జనం వచ్చారు. అపుడు కొందరు డబ్బాలు పట్టుకొని జనం మధ్య విరాళాలు వసూలు చేయడం ఒక బాలిక చూసింది. ఆ పాప కూడా ఖద్దరు టోపీ తీసుకొని విరాళాలు సేకరించసాగింది. ఆ టోపీ డబ్బు నిండగానే వేదిక దగ్గరికెళ్ళి గాంధీజీకి అందజేసింది. గాంధీ ఆ పాపనుంచి డబ్బులు తీసుకుంటూ "నీచేతికున్న బంగారు గాజులు కూడా ఇస్తావా" అని నవ్వుతూ అడిగారు. ఆ పాప వెంటనే గాజుల్ని తీసి ఆయన చేతుల్లో పెట్టి తన ఉదారగుణాన్ని ప్రదర్శించింది. ఆ పాప వేరే ఎవరో కాదు. భారత స్త్రీ రత్నాలలో ఒకరైన దుర్గాబాయి.

దుర్గాబాయి క్రీ.శ. 1909 జులై, 15వ తేదీన రాజమండ్రిలో జన్మించింది. తండ్రి రామారావు, తల్లి కృష్ణవేణమ్మ. ఆమె పుట్టిన వెంటనే గోదావరినది ఉప్పొంగిందట. దానిలాగానే చిన్నతనంలోనే దుర్గాబాయిలో కూడా ఆవేశం పొంగి పొర్లేది. ఆమె పదకొండు సంవత్సరాల వయస్సులోనే భారత, రామాయణాలు చదివింది. తెలుగు భాషతోపాటు ఉర్దూ, హిందీ భాషలు కూడా నేర్చుకుంది. పసితనంలోనే బాపూజీ బోధనలకు ప్రభావితురాలైంది. మిల్లుబట్టల్ని అగ్నికి ఆహుతి చేసి, ఖాదీ దుస్తుల్ని ధరించింది. ప్రత్యేకంగా బాలికలకు ఒక పాఠశాలను స్థాపించి చిన్నారి పంతులమ్మగా పన్నెండేళ్ల ప్రాయంలోనే స్వయంగా పాఠాలు నేర్పింది.

కాకినాడలో జాతీయ కాంగ్రెసు మహాసభలు జరుగుతున్న సందర్భంలో వస్తుప్రదర్శనశాలను ఏర్పాటుచేశారు. అక్కడ ప్రవేశ ద్వారం దగ్గర దుర్గబాయిని నియమించారు. అపుడు మల్లెపువ్వులాంటి తెల్లని దుస్తులు ధరించిన ఒక వ్యక్తి టికెట్టు లేకుండా సరాసరి లోపలికి వెళ్లబోయాడు. దుర్గాబాయి వెంటనే చేతులు అడ్డంపెట్టి టికెట్ అడిగింది. అంతలో ఒక నాయకుడు వచ్చి `ఏమిటి అమ్మాయ్! ఆయన ఎవరనుకున్నావు? జవహర్‌లాల్ నెహ్రూ! ఆయన్నే లోపలికి పోనివ్వవా? అని అన్నాడు. ఆయననెవరో నాకు తెలుసు. టికెట్ లేనివాళ్లెవరూ లోనికి వెళ్లడానికి వీల్లేదు అంది.

ఆమెకున్న ధైర్యం, క్రమశిక్షణలను నెహ్రూ గమనించి `నీవంటివాళ్లే దేశానికి చాలా అవసరం' అని మెచ్చుకొని టికెట్ కొనుక్కొని లోపలికి వెళ్లాడు.

బ్రిటీష్ ప్రభుత్వం నిత్యావసర వస్తువైన ఉప్పుమీద పన్నువేస్తూ శాసనం చేసింది. ప్రభుత్వ శాసనాన్ని ధిక్కరించి `ఉప్పుసత్యాగ్రహానికి" పిలుపునిచ్చారు గాంధీజీ. ఈ ఉద్యమం దేశమంతటా దావానలంలా వ్యాపించింది.

మద్రాసు నగరంలో ఉప్పు సత్యాగ్రహానికి దుర్గాబాయ్ నాయకత్వం వహించింది. సత్యాగ్రహం చేసేవాళ్లని శిక్షిస్తామని ప్రభుత్వం హెచ్చరించినప్పటికీ భయపడకుండా కాంగ్రెసు జెండా చేతపట్టుకొని సత్యాగ్రహం మొదలుపెట్టింది. ప్రజలు ఆ ఉద్యమంలో పాల్గొనడానికి తండోపతండాలుగా వచ్చారు. పోలీసులు `వెళ్లిపొమ్మని' హెచ్చరించారు. అక్కడి నుంచి ఒక్కరు కూడా కదల్లేదు. అపుడు గవర్నరు స్వయంగా వచ్చి అందర్నీ వెళ్లమని, లేకుంటే సైనికచర్య తప్పదనీ బెదిరించాడు. అప్పటికి కూడా ఎవరూ కదల్లేదు. `సత్యాగ్రహం మానుకోండి లేదా శిక్షకు సిద్ధంకండి' అని దుర్గాబాయి దగ్గరకు వచ్చి గద్దించాడు గవర్నరు. కాని గుండెనిబ్బరంతో సత్యాగ్రహాన్ని విడనాడకుండా కొనసాగించింది. సైనికులు విజృంభించి అక్కడి ప్రజలు చల్లాచెదురై పరిగెత్తేట్లు చేశారు. అయినప్పటికీ గుండెనిబ్బరంతో దుర్గాబాయి కదలలేదు. ఒక చేత్తో ఉప్పును మరో చేత్తో జెండాను పట్టుకొని మరింత పట్టుదలతో నిలబడింది. ఉప్పును కింద పడవెయ్యమని లాఠీలతో కొట్టారు. గాయాలతో రక్తసిక్తమైంది ఆమె శరీరం. అయినా చేతిలోని ఉప్పును మాత్రం వదలలేదు. చేసేదిలేక ఆమెను బంధించారు.

దుర్గాబాయి ధైర్యసాహసాలు, పట్టుదల, దేశభక్తి ఎందరో ప్రజలకు ముఖ్యంగా స్త్రీలకు ఆదర్శమైంది. స్వాతంత్ర్య సమర పోరాటంలో చురుకుగా పాల్గొంటూనే బి.ఏ.,బి.ఎల్. పూర్తి చేసింది.

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దుర్గాబాయి రాజ్యాంగ నిర్మాణ సంఘంలో సభ్యురాలైంది. భారత జాతీయ ప్రభుత్వంలో అనేక ఉన్నత పదవులు నిర్వహించింది. మహిళాభ్యుదయం కోసం మద్రాసు, హైదరాబాదు నగరాలలో ఆంధ్రమహిళాసభలను స్థాపించి సమాజసేవ చేసింది.

తెలుగింటి ఆడపడచు అయిన దుర్గాబాయి చింతామణి దేశ్‌ముఖ్ అనే మరాఠి అతన్ని పెండ్లాడింది. ఆనాటి నుంచి ఆమె పేరు దుర్గాబాయ్ దేశ్‌ముఖ్‌గా మారింది. ఆమె సేవల్ని గుర్తించి ఆంధ్ర విశ్వవిద్యాలయం 1963 లో గౌరవ డాక్టరేట్ పట్టానిచ్చింది. 1975లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ బిరుదునిచ్చి సత్కరించింది.

ప్రశ్నలు :

1. దుర్గాబాయ్ తన ఉదారగుణాన్ని చిన్నప్పుడే ఎలా ప్రదర్శించింది?
   అ. ఖద్దరు టోపీతో విరాళాలు సేకరించడం ద్వారా.
   ఆ. చిన్నారి పంతులమ్మగా పాఠశాల నిర్వహించడం ద్వారా.
   ఇ. ధైర్య క్రమశిక్షణలు ప్రదర్శించడం ద్వారా.
   ఈ. చేతి గాజుల్ని స్వాతంత్ర్య పోరాటానికి సమర్పించడం ద్వారా.

2. ఉప్పు సత్యాగ్రహ సమయంలో ఆమె వీరోచిత పట్టుదల ఏమిటి?
   అ. గుండె నిబ్బరంతో సత్యాగ్రహాన్ని వదలకుండా సాగించడం.
   ఆ. సైనికుల చేత లాఠీదెబ్బలు తిన్నప్పటికీ సత్యాగ్రహం వదలకపోవడం.
   ఇ. గాయాలతో రక్తసిక్తమైనా చేతిలోని ఉప్పును పడెయ్యకపోవడం.
   ఈ. గవర్నరు హెచ్చరికల్ని పట్టించుకోకుండా శిక్షలకు గురికావడం.

3. దుర్గాబాయ్ పుట్టగానే గోదావరి ఎందుకు ఉప్పొంగింది?
   అ. రామారావు కృష్ణవేణమ్మలకు కూతురైనందుకు.
   ఆ. భవిష్యత్‌లో గొప్ప నాయకురాలు కానున్నందుకు.
   ఇ. తెలుగింటి ఆడపడుచుగా పుట్టినందుకు.
   ఈ. స్వాతంత్ర్య సమర పోరాటంలో పాల్గొన్నందుకు.

4. ఉప్పుసత్యాగ్రహ సమయంలో దుర్గాబాయ్ ఉప్పుని చేతిలో నుంచి ఎందుకు వదలలేదు?
   అ. గుండెనిబ్బరం ఎక్కువైనందువల్ల.
   ఆ. సైనికచర్య వరకు వదలకూడదని.
   ఇ. కారాగారవాస శిక్ష పొందాలని.
   ఈ. స్వాతంత్ర్య సమర పోరాటంలో పట్టుదల ఉండటంవల్ల.

5. మహాత్మాగాంధీ ఉపన్యాసంలో దుర్గాబాయ్ ఏం చేసింది?
   అ. గాంధీగారి ఉపన్యాసాన్ని శ్రద్ధగా వినింది.
   ఆ. ఖద్దరు టోపీ పట్టుకొని విరాళాలు సేకరించింది.
   ఇ. భారత స్త్రీరత్నం అనే పేరు తెచ్చుకొంది.
   ఈ. ఇసుకవేస్తే రాలనంత జనాన్ని చూసి ఆశ్చర్యపోయింది.

6. దుర్గాబాయ్ మహిళా సమాజ సేవకు నిదర్శనం ఏమిటి?
   అ. ఆంధ్రమహిళా సభలను స్థాపించడం.
   ఆ. దేశభక్తితో స్వాతంత్ర్య సమర పోరాటంతో నిలబడడం.
   ఇ. పోలీసులచేత లాఠీదెబ్బలు తినడం.
   ఈ. ఆమెకున్న ధైర్యసాహసాలు ప్రదర్శించడం.

7. ఆంధ్ర విశ్వవిద్యాలయం దుర్గాభాయ్‌కి ఎందుకు గౌరవ డాక్టరేట్ ఇచ్చింది?
   అ. గౌరవ సాహసాల్ని గుర్తించి.
   ఆ. పోరాట పటిమను గుర్తించి.
   ఇ. సేవా తత్పరతను గుర్తించి.
   ఈ. ఉప్పుని వదలలేదని.

8. ఉప్పుసత్యాగ్రహం ఎందుకు చేశారు?
   అ. బ్రిటీష్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవాలని.
   ఆ. ఉప్పుమీద పన్నువేయనందుకు.
   ఇ. ఉప్పు పన్ను శాసనాన్ని ఉపసంహరించమని.
   ఈ. స్వాతంత్ర్య సమర పోరాటాన్ని ఉధృతం చేయాలని.

9. 'దుర్గాబాయ్' దుర్గాబాయ్‌దేశ్‌ముఖ్‌గా పేరు రావడంలోని భావమేమిటి?
   అ. చింతామణి దేశముఖ్‌ని పెండ్లాడడం.
   ఆ. మరాఠీ దేశస్థుడిని పెండ్లాడడం.
   ఇ. పెండ్లి కావడం వల్ల ఇంటిపేరు మారడం.
   ఈ. పుట్టినిల్లు నుంచి మెట్టినింటికి పోయినందుకు.

10. దుర్గాబాయ్ చిన్నతనంలోనే మిల్లుబట్టల్ని అగ్నికి ఆహుతి చేయడంలోని ఉద్దేశం ఏమిటి?
   అ. విదేశీ వస్తువులంటే కలిగిన చిరాకు.
   ఆ. భారత స్వాతంత్ర్య సమరానికి అవి అడ్డు వస్తున్నాయని.
   ఇ. స్వదేశీ వస్తువులకు గిరాకి లేకుండా పోతున్నదని.
   ఈ. స్వదేశీ వస్తువుల్ని ఆదరించడం.

11. ఇసుక వేస్తే రాలనంత జనం -
    అ. చాలా తక్కువ మంది ఉన్న సభ.
    ఆ. ఇసుక నేలలో పెట్టిన సభకు వచ్చిన జనం.
    ఇ. ఎక్కువ మందితో కిక్కిరిసి ఉన్న సభ.
    ఈ. గాంధీజీని చూడడానికి వచ్చిన జనం.

12. ఉద్యమం -
    అ. సత్యాగ్రహం.
    ఆ. పోరాటం .
    ఇ. సమరం.
    ఈ. ప్రదర్శనం.

XVIII. తెలుగు వాగ్గేయకారులలో అన్నమయ్య, త్యాగయ్య, క్షేత్రయ్యలు `పద కవితా త్రిమూర్తులు' గా కొనియాడబడుతున్నారు. వాగ్గేయకారుల రచనలు ఎంతో సహజంగా ఉండటమే కాకుండా భావానికి, రాగానికి అన్యోన్యతను కలిగిస్తుంటాయి. పురందరదాసుకు సమకాలీనుడైన తాళ్లపాక అన్నమయ్య చేసిన రచనలు పరిమాణంలోనూ, వైవిధ్యంలోనూ సాటిలేనివనిపించుకున్నాయి. ఈయన 32 వేల సంకీర్తనలు రచించారని ప్రతీతి. ఇతని రచనలో దేశి ప్రబంధ స్వరూపం కళ్లకు కట్టినట్లు చిత్రితమై ఉంది. ఈయన తన సంకీర్తనలలోని శృంగార, భక్తి వైరాగ్యాలకు సమాన దక్షత నిర్వహించాడు. అన్నమయ్య సంకీర్తనలు కొన్నింటిని రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ స్వరపరచి ప్రకటించారు. అన్నమయ్య సంకీర్తనల్లోని వ్యావహారిక పదాలు పండిత పామరులకు ఆహ్లాదం కల్గిస్తున్నాయి. తెలుగు నుడికారం, స్వచ్ఛమైన భావసంపద అతని పదాల్లో ప్రతిబింబిస్తుంది. మామూలు మాటలలో గంభీరమైన వేదాంత విషయాలు చెప్పారు. మొట్టమొదటి వాగ్గేయకారుడిగా కీర్తి గడించిన అన్నమయ్యకు సంకీర్తనాచార్యుడు అనే బిరుదు సార్థకనామధేయంగా భాసిస్తున్నది. నేటికీ అన్నమయ్య సంకీర్తనలు సంగీత సాహిత్య విభావరులుగా తెలుగువారి ఇంట వినిపిస్తూనే ఉన్నాయి.

వాగ్గేయకారులలో త్యాగయ్య నాయకమణి. ఇతని రచనలు కర్ణాటక సంగీతానికి ప్రాణ సహితాలయ్యాయి. అనేక అపూర్వ రాగాలలో కీర్తనలను రచించారు. కీర్తనను పాడటంలో `నెరవు చెయ్యడం' అనే పద్ధతిని ప్రవేశపెట్టారు. గానకళావతారమూర్తిగా `పుంభావ సరస్వతి', `సంగీత భారతి' అనే ప్రశంసలను అందుకొన్నవారు త్యాగయ్య. వీరు 24 వేల కీర్తనలను రచించినట్లు తెలుస్తుంది. శరభోజి మహారాజు తన ఆస్థానంలో ఉండమని కోరగా త్యాగయ్య అంగీకరించలేదు. మానవాశ్రయం,

మానవస్తుతి గిట్టని త్యాగయ్య రాముడినే సర్వస్వంగా భావించాడు. రాగభావ రసోచితంగా దాదాపు రెండువందల రాగాలు పేర్కొన్నాడు. ఇతని కీర్తనల్లో ఆత్మాశ్రయ కవిత్వధోరణి ఉంది. ఇతను తన ఆనందాన్ని, అనుభూతిని, ఆవేదనను మానవసంబంధంగా మలచటంవల్ల కీర్తనలు జనరంజకంగా పేరుపొందాయి.

త్యాగయ్య పాండిత్య ప్రకర్షకి ఘనరాగ పంచరత్నాలు, తిరువైయారు పంచరత్నాలు, కోవూరు పంచరత్నాలు ప్రతిబింబాలు. ఇతని రచనలోని తెలుగు నుడికారపు సొంపు మరొకరికి లేదేమో అన్పిస్తుంది. `ఎందరో మహానుభావులు అందరికీ వందనములు' అనే కీర్తన తెలుగు ప్రజలు ఆబాలగోపాలం పాడిపరవశిస్తున్నారు.

స్వయంగా నాదోపాసుడై అమరగాయకుడై మానవ సమాజానికి రాజమార్గం చూపడానికి కీర్తనలను రచించాడు. త్యాగయ్య పదాలకు పాతదనం లేదు. అవి నిత్యనూతనాలు.

పదకవిత చక్రవర్తిగా పేరుగాంచిన క్షేత్రయ్య `మువ్వగోపాల' అనే మకుటంతో నాలుగువేల పదాలు రచించాడు. క్షేత్రయ్య పదాలు శృంగారపదాలు ఇతని పదాలు. శృంగార భావాల్ని, అల్పాల్ప భేదాలను నిశితంగా విశేషించి చూపిస్తున్నాయి భావానుగుణంగా రాగాన్ని ఉపయోగించడంలో ఇతను సిద్ధహస్తుడు. ఇతని పదాల్లో కల్పనా చమత్కారం అడుగడుగునా కన్పిస్తుంది. ధాతుకల్పనలో ఇతను వేసిన మార్గం సంకీర్తనకారులెందరికో మార్గదర్శకమైంది. ఇప్పటి కర్ణాటక సంగీతపు రాగాలకు చాలా వాటికి స్పష్టమైన రూపం కల్పించిన పండితుడు క్షేత్రయ్య. ఇతని పదాల్లో లాలిత్యం అపూర్వం. జిగిబిగిగల కూర్పు ఇతని ప్రత్యేకత.

మధురభక్తి ఉపాసకుడిగా, అభినయకళకు మార్గదర్శకుడిగా విశిష్ట స్థానం సంపాదించుకొన్న పదసంగీత పితామహుడు క్షేత్రయ్య.

ఈ విధంగా అన్నమయ్య, త్యాగయ్య, క్షేత్రయ్యలు సంకీర్తనం, కృతి, పదం అనే మూడు పదాల మూర్తిమత్వంగా తెలుగువారి హృదయాల్లో చోటుచేసుకొన్నారు.

ప్రశ్నలు :

1. తెలుగు సాహిత్య వాగ్గేయకారుల రచనా వైశిష్ట్య మూర్తిమత్వం.
   అ. వచనం, రచనం, భజన -
   ఆ. సంకీర్తనం, కృతి , పదం.
   ఇ. పదం, పాట , గేయం.
   ఈ. సంకీర్తనం, పాట , వచనం.

2. అన్నమయ్య, త్యాగయ్య క్షేత్రయ్యలు రచించిన కీర్తనల క్రమసంఖ్య.
   అ. 24,000, 4000, 32, 000.
   ఆ. 4000, 24,000, 32,000.
   ఇ. 24,000, 32,000, 4,000.
   ఈ. 32,000, 24,000, 4,000.

3. వాగ్గేయకారులలో కేవలం శృంగార రచనలు చేసిన వారెవరు?
   అ. త్యాగయ్య.
   ఆ. అన్నమయ్య.
   ఇ. క్షేత్రయ్య.
   ఈ. ముగ్గురూ కాదు.

4. వాగ్గేయకారుల రచనల్లోని భాష -
   అ. వ్యావహారికం.
   ఆ. గ్రాంధికం.
   ఇ. సాహిత్యకం.
   ఈ. సంకీర్తనాత్మకం.

5. అన్నమయ్య సంకీర్తనలను స్వరపరచినదెవరు?
   అ. సంగీత విభావరులు.
   ఆ. పుంభావ సరస్వతి.
   ఇ. రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ.
   ఈ. సంకీర్తనాకారులు.

6. త్యాగయ్య పాండిత్య ప్రకర్షకి నిదర్శనాలు -
   అ. పంచరత్న కీర్తనలు.
   ఆ. మువ్వగోపాల మకుటం.
   ఇ. రాగభావ రసోచిత కీర్తనలు.
   ఈ. ఆత్మాశ్రయ కవిత్వధోరణి.

7. శరభోజి మహారాజు ఆస్థానంలో ఉండడానికి త్యాగయ్య ఎందుకు నిరాకరించాడు?
   అ. మానవాశ్రయం, మానవస్తుతి అంటేనే అయిష్టం కావడం వల్ల.
   ఆ. రామభక్తుడై రాముడినే సర్వస్వంగా భావించడం వల్ల.

ఇ. తన సంకీర్తనా రచనకు రాజ్యసభ ఆటంకం అనుకోవడం వల్ల.
ఈ. రాజులను కీర్తించాల్సిన అవసరం ఏర్పడుతుండడం వల్ల.

8. 'ఎందరో మహానుభావులు అందరికీ వందనములు' అనే కీర్తన ప్రాశస్త్యం ఏమిటి?
అ. త్యాగయ్య పదాలకు పాతదనం లేదు, నిత్యనూతనం అన్పిస్తాయి.
ఆ. త్యాగయ్యను అమరగాయకుని చేసిన కీర్తన ఇది.
ఇ. తెలుగు సమాజంలోని ఆబాలగోపాలం ఆ పాటను పాడుకొని పరవశిస్తారు.
ఈ. తెలుగు నుడికారపు సొంపుకు నిదర్శనంగా నిలిచింది.

9. కీర్తనను గానం చేయడంలో త్యాగయ్య ప్రవేశపెట్టిన పద్ధతి -
అ. వేదాంత విషయాల్ని గానంలో చొప్పించే పద్ధతి.
ఆ. పాడడంలో `నెరవుచెయ్యడం' అనే పద్ధతి.
ఇ. ఆత్మాశ్రయ కవిత్వ ధోరణిలో రచించే పద్ధతి.
ఈ. నాదోపాసనలో అమరగాయకుడయ్యే పద్ధతి.

10. క్షేత్రయ్య సంకీర్తనల్లో కల్పించిన నూతన మార్గం -
అ. భావానుగుణం.
ఆ. కల్పనా చమత్కారం.
ఇ. ధాతు కల్పన.
ఈ. జిగిజిగి కూర్పు.

11. వాగ్గేయకారుడు అంటే -
అ. రచన గేయం ఒకరిదిగా ఉండడం.
ఆ. ఆట పాట ఒకరిదిగా ఉండడం.
ఇ. గేయ రచయిత గేయ గాయకుడు ఒకరై ఉండడం.
ఈ. గేయ రచయిత అభినవ కర్త ఒకరై ఉండడం.

12. మకుటం అంటే -
అ. శతకకారుల పద్య రచనా విధానం.
ఆ. ప్రతి గేయాంతంలో ఒకేలా ఉండే భాగం.
ఇ. ప్రతి పదంలోని శృంగార భాగం.
ఈ. అభినయ సంకీర్తనల చివరి భాగం.

XIX. తెలుగు సాహిత్యంలో ప్రాచీన దశనుంచి నేటివరకూ చెక్కు చెదరకుండా ఉన్న ప్రక్రియ శతకం. పన్నెండో శతాబ్దంలో తెలుగులో శతక రచన ప్రారంభమైంది. ఇది స్వరూపంలోనూ, స్వభావంలోనూ, మార్పులు పొందుతూ విస్తరిల్లింది. తెలుగు శతకంలో నూరు, నూటఎనిమిది, నూటపదహారు పద్యాలుండాలనే నియమాన్ని ఎక్కువమంది రచయితలు పాటించారు. వేమన మాత్రం దీనిని పాటించలేదు. పద్యాంతంలో సంబోధన రూపంలో మకుటం ఉండటం, ఏక ఛందోబద్ధంగా ఉండటం శతక లక్షణం. ఒక పద్యానికి మరో పద్యంతో సంబంధం లేకుండా వేటికవి స్వతంత్రంగా ఉంటాయి. ఇవి భావ ప్రధానాలు.

శతకాలను భక్తి, అధిక్షేప, నీతి, హాస్య, శృంగార, కథాత్మక, అనువాద శతకాలుగా వర్గీకరించవచ్చు.

పాల్కురికి సోమన, వేమన, బద్దెన, ధూర్జటి, అన్నమయ్య, ఏనుగు లక్ష్మణకవి వంటి ప్రాచీన శతక రచయితలు; దాశరథి, సెట్టిలక్ష్మీనరసింహ, మల్లాదిశివరాం, చల్లా లక్ష్మీనారాయణశాస్త్రి, బోయిభీమన్న మొదలైనవారు ఆధునికులు.

శతక సాహిత్యంలో వేమన పద్యాలకున్నంత ఆదరణ మరే పద్యాలకీ దక్కలేదనే చెప్పవచ్చు. వేమన తర్వాత సుమతీ శతక పద్యాలే ద్వితీయస్థానం పొందుతాయి.

మానవజీవన విధానంలోని అనుభవాల్ని, అనుభూతుల్ని నిత్యాన్వేషణ చేస్తూ గ్రహించిన ద్రష్ట వేమన. ఈయన `విశ్వదాభిరామ వినురవేమ' అనే ఏకపాద మకుటంతో కొన్ని వేల పద్యాల్ని రచించినట్లు ప్రతీతి. మొట్టమొదటిసారిగా వేమన పద్యాల్ని సేకరించి ప్రచురించిన ఘనత సి.పి. బ్రౌన్‌కు దక్కుతుంది. 1829లో 1200 వేమన పద్యాలతో ఒక గ్రంథాన్ని ముద్రించారు బ్రౌన్. అంతేకాక 700 పద్యాల వరకు ఆంగ్లంలోకి అనువాదం చేసి పాశ్చాత్యులకు పరిచయం చేశాడు. పాశ్చాత్య ప్రపంచానికి తెలిసిన తొలి తెలుగుకవి వేమన. వేమన పద్యాలు సంస్కృత, తమిళ, మలయాళ భాషల్లోకి కూడా అనువదించబడ్డాయి.

వేమన శతకంలోని పద్యాలను పరిశీలిస్తే వేమనను ప్రజాకవి అని చెప్పవచ్చు. మానవ విలువలను, మానవ సంబంధాలను మెరుగుపరచడానికి తిరుగుబాటు చేసినట్లు కన్పిస్తాడు. వర్గ వ్యత్యాసాలతో మానవత్వం ఏ విధంగా అడుగంటిపోతుందో స్పష్టంగా కళ్లకు కట్టినట్లు తెలిపాడు. సంఘ సంస్కరణాభిలాష అతని పద్యాలలో ప్రతి అక్షరంలో కన్పిస్తుంది. జీవన సత్యాలను ప్రజల భాషలో, ప్రజల కోసం వినిపించిన మహాకవి వేమన.

రాజవంశంలో పుట్టి, భోగభాగ్యాలను అనుభవించి, జీవితంపై విరక్తిపుట్టి, సామాన్య మానవుడిగా, యోగిగా మారాడు. వేదాంతసారాన్ని తాత్త్విక అంశాలను జీవన ముక్తికి సాధనం చేసి పద్యాలను చెప్పాడు.

అమానుషత్వంలోని క్రూరత్వాన్ని, కుశ్చిత బుద్ధుల అనర్థాల్ని నిరసిస్తూ మానవత్వంలోని దైవత్వాన్ని ప్రతిబింబింపచేస్తూ మానవుడు పాటించాల్సిన ఉన్నత ధర్మాలను పద్యాలుగా కూర్చాడు.

ప్రశ్నలు :

1. తెలుగులో నేటికీ చెక్కు చెదరక నిలిచిన సాహితీ ప్రక్రియ.
   అ. నవల.
   ఆ. శతకం.
   ఇ. నాటకం.
   ఈ. వ్యాసం.

2. శతకంలో పద్యాంతంలో సంబోధన రూపంలో ఉండేదాన్ని ఏమంటారు?
   అ. మకుటం.
   ఆ. దండకం.
   ఇ. చంధస్సు.
   ఈ. అలంకారం.

3. వేమన ఎటువంటి కవి?
   అ. దిగంబర కవి
   ఆ. విప్లవ కవి.
   ఇ. ప్రజా కవి.
   ఈ. అజ్ఞాత కవి.

4. వేమన పద్యాలను సేకరించిన పాశ్చాత్యులెవరు?
   అ. మెకంజి.
   ఆ. కిట్టెల్.
   ఇ. కాల్డ్వెల్.
   ఈ. బ్రౌన్.

5. వేమన శతకం తరువాత ప్రాముఖ్యత పొందిన శకతం.
   అ. సుమతి శతకం.
   ఆ. దాశరథి శతకం.

ఇ. కుమార శతకం.
ఈ. కవిచౌడప్ప శతకం.

6. వేమనకు భోగభాగ్యాల అనుభవించిన తరువాత ఏమైంది?
అ. జీవితంపైన అనురక్తి పుట్టింది.
ఆ. జీవితంపైన విరక్తి పుట్టింది.
ఇ. జీవితంపైన ఆసక్తి పుట్టింది.
ఈ. ఏమీ కాలేదు.

7. వేమన మానవత్వంలో దేనిని ప్రతిబింబించాడు?
అ. అమానుషత్వం.
ఆ. దైవత్వం.
ఇ. దానవత్వం.
ఈ. పురుషత్వం.

8. వేమన తన పద్యాలలో వేటిని కూర్చాడు?
అ. మానవుడు పాటించాల్సిన అధర్మాలను.
ఆ. మానవుడు పాడాల్సిన తత్వాలు.
ఇ. మానవుడు సాధించిన విజయాలు.
ఈ. మానవుడు పాటించాల్సిన ఉన్నత ధర్మాలు.

9. ద్రష్ట అంటే -
అ. దృష్టి కలిగినవాడు.
ఆ. దృష్టిలేనివాడు.
ఇ. దుష్టత్వం కలవాడు.
ఈ. భవిష్యత్ దర్శనం కలవాడు.

10. పాశ్చాత్య ప్రపంచానికి పరిచయమైన తొలి తెలుగు కవి -
అ. అన్నమయ్య.
ఆ. సి.పి. బ్రౌన్.
ఇ. వేమన.
ఈ. బడ్డెన్.

11. వేమన పద్యాలలో ఉండే అంశాలు -
  అ. వేదాంతసారం, దైవ సంబంధం, క్రూరత్వం.
  ఆ. మానవ సంబంధం, పిసినారితనం, తాత్విక బోధ.
  ఇ. వేదాంత సారం, దైవ సంబంధం, తాత్విక బోధ.
  ఈ. వేదాంత సారం, తాత్విక బోధ, మానవ సంబంధం.

12. విరక్తి అంటే -
  అ. ఒకవిధమైన భక్తి.
  ఆ. వైరాగ్యం.
  ఇ. అనురక్తి.
  ఈ. సరాసరి.

XX. దక్షిణాపథంలో రక్షావతి అనే పట్టణం ఉంది. దానిలో వర్ధమానుడు అనే సార్థవాహుడు నివాసం ఉన్నాడు. అతను తనకంటే సంపన్నులైన తన బంధువులను చూసి వారికంటే ఎక్కువ ధనం సంపాదించాలని చింతించాడు.

"అర్థం పురుషార్థంలో ఉత్తమం డబ్బున్నవారికి లోకంలో సాధ్యం కానిది ఏదీ లేదు. కాబట్టి పురుషుడు న్యాయం తప్పక ఏ ఉపాయం చేత అయినా ద్రవ్యం సంపాదించాలి. ఇంత సంపాదించాం, ఇంక ఎందుకని సంతృప్తి పడరాదు. బుద్ధిమంతుడు జరామరణాలు లేని వానివలె విద్యా ధనాన్ని గడించాలని పెద్దలు చెప్తారు. ధనార్జనకు సాధనాలు చాలా ఉన్నాయి. వాటిలో వాణిజ్యం అన్ని సభలలో మేలైనదిగా కనబడుతుంది" అని విచారించాడు. తన దేశంలోని మేలురకం సరుకులు సేకరించుకొని బండ్లమీద, గుర్రాలమీద, వేసడాల మీద ఎత్తించాడు. కొన్నిటికి భారవాహనాలను నియమించి, ఒక మంచి కంచరాన్ని సిద్ధం చేసుకొని, దానికి సంజీవక నందకాలనే నర్రలను పూన్చి సముచిత పరివారంతో ఉత్తరదేశానికి పయనమయ్యాడు. చాలా దూరం ప్రయాణం చేశాక సుదుర్గమనే పర్వతం చేరువలో కాంతారంలో పోతూ ఉన్నపుడు సంజీవకమనే కంచరం లాగలేక జారి మోకాలు విరిగి నేలపై పడింది. అంత ఆ వర్తకుడు కంచరం నుంచి దిగి శీఘ్రంగా సంజీవకం మెడపైన కాడి కట్టును వదిలించి, రెండవ ఎద్దును విడిచి ఈ విధంగా చింతించాడు. "ఈ పాటిది కంచరపు ఎద్దులలో ఒకటి కూడా లేదు. ఇది మంచి నర్ర. ఇక్కడ నిలిచి చికిత్స చేయించుకొని పోదామనుకుంటే ఇది మహారణ్య మధ్యభాగం. నిలిచిపోవడానికి అనువైన చోటుగాదు. దీనికి ఈ అడవి పాలు కావలసిన గతి బట్టింది కావచ్చు. దైవగతి విపరీతమైనప్పుడు ఎటువంటి పౌరుషం పనికి రాదు. జరగాల్సిన కీడో మేలో జరగక మానదు. కాబట్టి కష్టం

వచ్చినప్పుడు భయపడరాదు. భయపడిపోతే ఏం సాధించగలం" అని ఆలోచించాడు. సరకు బళ్లు, కావళ్ళు మొదలైన వాటిని దారి సాగిపొమ్మన్నాడు. కొంత పరివారాన్ని కంచరానికి కాపలాఉంచి అక్కడికి సమీపంలో ఉన్న ధర్మపురమనే గ్రామానికి పోయి బలిష్ఠమైన ఎద్దును తెచ్చి కంచరానికి గట్టించుకొని తన ప్రయాణం సాగించాడు.

ప్రశ్నలు :

1. పురుషార్థాలలో ఉత్తమమైంది అర్థం, కాని వర్ధమానుడు -
   అ. దీనిని అన్యాయం తప్పక ఉపాయంగా సంపాదించాలి అనుకొన్నాడు.
   ఆ. న్యాయం తప్పిఅయినా ఉపాయంగా సంపాయించి తృప్తి జెందాలి అనుకున్నాడు.
   ఇ. దానిని ఏ విధంగానైనా సంపాదించి దానితో తృప్తి పడాలి అని తలచాడు.
   ఈ. దానిని ఏవిధంగానైనా న్యాయమార్గంలో సంపాదించాలి. ఇంత సంపాదించాను కదా అని తృప్తి పడకూడదు అని ఆలోచించాడు.

2. పెద్దలు ఏమి చెపుతారు?
   అ. విద్యాధనాలు ఉత్తమమైనవి కాబట్టి వాటిని సంపాయించాలి.
   ఆ. వివేకవంతులు జరామరణాలు లేని వాళ్ళులాగా విద్యా ధనాలు సంపాదించాలి.
   ఇ. జరామరణాలకన్నా విద్యా ధనాలు ముఖ్యం.
   ఈ. జరామరణాలు వచ్చే లోపల విద్యా ధనాలు సంపాదించాలి.

3. వర్ధమానుడు -
   అ. ధనార్జనకు మేలైన వివిధ పద్ధతులున్నా వాణిజ్యాన్ని ఎన్నుకొన్నాడు.
   ఆ. వాణిజ్యం కూడా ధనార్జనకు సంబంధించిన మేలైన పద్ధతులలో ఒకటి అనుకున్నాడు.
   ఇ. ధనార్జనకు గల వివిధ పద్ధతులలో ముందు వాణిజ్యాన్ని ఎన్నుకోదలచాడు.
   ఈ. ధనార్జనకున్న మార్గాల్లో వాణిజ్యం మేలనుకున్నాడు.

4. వర్ధమానుడు ఉత్తర దేశానికి ఎలా వెళ్ళాడు?
   అ. తన దేశంలో లభించే సరకులు పరదేశానికి కావలిసిన వాటిని, గుర్రాలను భార వాహనాలను తీసుకొని వెళ్ళాడు.

ఆ. తన దేశంలోని మేలు సరకులను పరదేశానికి కావలసిన వాటిని బళ్లమీద, గుర్రాలమీద, భార వాహలమీద ఎత్తించుకొని వెళ్ళాడు.

ఇ. తన దేశంలోని మేలు సరకులతో పరివారంతో బండిమీద వెళ్ళాడు.

ఈ. సంజీవక, నందకాలను బూన్చిన కంచరం మీద సరకులతో ఉత్తరదేశానికి వెళ్ళాడు.

5. వర్ధమానుడు సుదుర్గపర్వతం దగ్గర కాంతారంలో పోతూ ఉండగా -

అ. కంచరం కాలు విరిగి నేలబడింది.

ఆ. సంజీవకం కాలు విరిగి నేల గూలింది.

ఇ. నందకం కాలు విరిగి నేల గూలింది.

ఈ. సంజీవకం మోకాలు విరిగి నేల బడింది.

6. కాలు విరిగిన ఎద్దును చూసి వర్ధమానుడు ఏమని చింతించాడు?

అ. ఈ పాటి ఎద్దు నా కంచారపుటెద్దులలో ఒకటి కూడా లేదు. దీనికి ఈ అడవిలో చికిత్స చేయించటం ఎట్లా?

ఆ. ఇటువంటి మంచి ఎద్దులకన్నిటికీ చికిత్స చేయించాలంటే అడవిలో వీలవుతుందా?

ఇ. ఇటువంటి ఎద్దులకు చికిత్స చేయించటం చాలా అవసరం, మంచిది కాని ఈ మహారణ్య మధ్యలో ఎలా అవుతుంది?

ఈ. ఈపాటి మంచి ఎద్దులకు చికిత్స చేయించటం చాలా అవసరమే కాని అరణ్యం మధ్యలో ఎలా చేయించటం?

7. వర్ధమానుడెలా తర్జన భర్జన పడ్డాడు?

అ. దైవగతి విపరీతమైనప్పుడు మనం ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి.

ఆ. దైవగతి విపరీతమైనప్పుడు మనం దానిని మనకు అనుకూలంగా మార్చుకోవాలి.

ఇ. కీడునుగాని, మేలునుగాని మనం అంగీకరించాలి.

ఈ. దైవగతి విపరీతమైనప్పుడు ఎటువంటి పౌరుషం పనికిరాదు. జరగాల్సిన కీడో మేలో జరగక మానదు.

8. 'కంచరం' అంటే-
   అ. కంచరగాడిద.
   ఆ. గుర్రం.
   ఇ. బండి.
   ఈ. దున్నపోతు.

9. పై విషయంలో 'అర్థం' అంటే-
   అ. వాక్యార్థం.
   ఆ. పదార్థం.
   ఇ. నిమిత్తం.
   ఈ. ధనం.

10. 'సార్థవాహుడు' అంటే -
   అ. వర్తకుడు.
   ఆ. సరుకులు మోసేవాడు.
   ఇ. బాటసారి.
   ఈ. యాత్రికుడు.

11. "వేసడాలు" అంటే-
   అ. ఎనుబోతులు.
   ఆ. ఎద్దులు.
   ఇ. కంచరగాడిదలు.
   ఈ. పశువులు.

12. భార వాహులు అంటే -
   అ. కావడీలతో వస్తువులు మోసేవారు.
   ఆ. బండ్ల మీద సరుకులు మోసేవారు.
   ఇ. ఎద్దులపై వేసేవారు.
   ఈ. గాడిదల మీద సరుకులు మోసేవారు.

Lexical Skill 2
శబ్ద నైపుణ్యం

A. Word meaning
పదాల అర్థం

Instruction : *In this section, four alternative words are given as answers for every question. Identify the meaning, among these four, and encircle the letter preceding it.*

సూచన : *ఈ విభాగంలోని ప్రతి ప్రశ్నకు నాలుగు పదాలను అర్థాలుగా ఇవ్వడమైంది. వాటి నుంచి సరైన అర్థాన్ని గుర్తించి, ఆ పదానికి ముందున్న అక్షరానికి సున్న చుట్టండి.*

1. సారస్వతం
   అ. సాహిత్యం
   ఆ. సరస్వతి
   ఇ. రచన
   ఈ. చరిత్ర

2. సుధ
   అ. విషం
   ఆ. బురద
   ఇ. మట్టి
   ఈ. అమృతం

3. ఉపమ
   అ. ఒక తిను బండారం
   ఆ. ఒక అమ్మాయి పేరు
   ఇ. ఒక అలంకారం
   ఈ. ఒక ఊరిపేరు

4. తిమిరం
   అ. దట్టం
   ఆ. గట్టి
   ఇ. చీకటి
   ఈ. పగలు

5. వన్యప్రాణి
   అ. ప్రదర్శనశాలలోని జంతువు
   ఆ. రంగురంగుల జంతువు
   ఇ. ఇంట్లో పెంచుకొనే జంతువు
   ఈ. అడవి జంతువు

6. జంగమం
   అ. తిరిగేది
   ఆ. స్థిరమైంది
   ఇ. కదలనిది
   ఈ. నిలకడ గలది

7. ఆరోహణ
   అ. దిగటం
   .ఆ. ఎక్కటం
   ఇ. పాకడం
   ఈ. దూకడం

8. పయోధి
   అ. పాలు
   ఆ. సముద్రం
   ఇ. నీళ్లు
   ఈ. చెరువు

9. మార్కొను
   అ. వంగు

ఆ. వందనం చేయు
ఇ. వాసనచూచు
ఈ. ఎదుర్కొను

10. త్రికరణం
అ. మనస్సు, మాట, అభిప్రాయం
ఆ. మనస్సు, కర్మ, నిద్ర
ఇ. మనస్సు, వాక్కు, కర్మ
ఈ. కూడు, ఇల్లు, గుడ్డ

11. శరం
అ. సిగ్గు
ఆ. బాణం చివర
ఇ. బాణం
ఈ. అణకువ

12. భృత్యులు
అ. మృతులు
ఆ. సేవకులు
ఇ. అధికారులు
ఈ. అహంకారులు

13. ప్రచ్ఛన్నం
అ. స్వచ్ఛమైంది
ఆ. అందరికీ తెలిసింది
ఇ. రహస్యమైంది
ఈ. దట్టమైంది

14. పర్ణశాల
అ. పెంకుటిల్లు
ఆ. అంతఃపురం

ఇ. చిన్న యిల్లు
ఈ. ఆకులతో కప్పిన కుటీరం

15. ప్రమాదం
అ. ప్రమోదం
ఆ. అపాయం
ఇ. ప్రయోగం
ఈ. అంగీకారం

16. భూజం
అ. భుజం
ఆ. భూతం
ఇ. జంబుకం
ఈ. చెట్టు

17. వాచాలత
అ. ఒక రకమైన లత
ఆ. మాట్లాడకుండా ఉండటం
ఇ. వదరుబోతుతనం
ఈ. ఉపన్యాసం

18. విధాయకం
అ. అలవాటు
ఆ. ఆజ్ఞ
ఇ. విధించనిది
ఈ. విధానం

19. నిర్ణీతం
అ. నిరీక్షించబడింది
ఆ. నిర్ణయించబడింది
ఇ. నిరూపించబడింది
ఈ. నిర్వహించబడింది

20. నిశ్శ్రేష్ఠుడు
    అ. నిశ్చయించినవాడు
    ఆ. నిశ్చలమైనవాడు
    ఇ. నిశ్చింతగలవాడు
    ఈ. నిర్ఘాంతపోయినవాడు

21. అధునాతనం
    అ. చాలా పాతది
    ఆ. చాలా ఇటీవలిది
    ఇ. అద్భుతం
    ఈ. అత్యంత గొప్పది

22. కర్షకుడు
    అ. క్షురకుడు
    ఆ. వ్యవసాయదారుడు
    ఇ. పురజనుడు
    ఈ. కఠిన హృదయుడు

23. నిగ్రహం
    అ. ఒక గ్రహం
    ఆ. నింద
    ఇ. ఓర్పు
    ఈ. ఆగ్రహం

24. అభిమతం
    అ. ఇష్టం
    ఆ. అభ్యర్థన
    ఇ. ఒక మతం
    ఈ. ఆలోచన

25. పాషాణం
    అ. రుచికరమైంది

ఆ. కఠిన శిల
ఇ. కంటకమార్గం
ఈ. ఒకరకమైన మణి

26. విశ్వజనీనం
అ. విశ్వజనజీవనం
ఆ. అందరికీ తల్లివంటిది
ఇ. అందరికీ సంబంధించినది
ఈ. విశ్వాన్ని గురించి జ్ఞానం

27. నిర్వేదం
అ. ఒక వేదం
ఆ. వేదానికి వ్యతిరేకం
ఇ. విముఖత్వం
ఈ. వివాదం

28. సౌహార్దం
అ. శత్రుత్వం
ఆ. బంధుత్వం
ఇ. సంబంధం
ఈ. స్నేహం

29. త్యాగధనులు
అ. త్యాగమే ధనంగా కలవాళ్లు
ఆ. ధనాన్ని త్యాగం చేసేవాళ్లు
ఇ. అన్నీ విడచిపెట్టినవాళ్లు
ఈ. దేశభక్తి కలవాళ్లు

30. వసుధ
అ. మేలిమి బంగారం
ఆ. భూమి

ఇ. అమృతం
ఈ. బంగారుకొండ

31. మారుతం
అ. గాలి
ఆ. ఆంజనేయుడు
ఇ. భీమసేనుడు
ఈ. నీరు

32. చదలేరు
అ. చెదలపుట్ట
ఆ. చలించే ఏరు
ఇ. చెదలు ఏరడం
ఈ. ఆకాశగంగ

33. కుడ్యం
అ. గోడ
ఆ. అద్దం
ఇ. దీపం
ఈ. కిటికీ

34. క్షోణిజం
అ. సీత
ఆ. బావినీరు
ఇ. కొండ
ఈ. చెట్టు

35. చంచరీకం
అ. తుమ్మెద
ఆ. నల్లజడ
ఇ. చపలత్వం
ఈ. కారుమేఘం

36. అర్వాచీనం
    అ. రాబోయేది
    ఆ. ఇటీవలిది
    ఇ. ప్రాచీనం
    ఈ. ఆర్యులకాలం

37. ధోరణి
    అ. అతివాగుడు
    ఆ. ఉపన్యాసం
    ఇ. పద్ధతి
    ఈ. ధరణి

38. కేశాలు
    అ. మీసాలు
    ఆ. వెంట్రుకలు
    ఇ. చెమట బిందువులు
    ఈ. కోశాలు

39. మేలం
    అ. మేళం
    ఆ. పరిహాసం
    ఇ. చిరునవ్వు
    ఈ. శ్రేష్ఠం

40. కుటిలుడు
    అ. కుట్టేవాడు
    ఆ. కుంటివాడు
    ఇ. మోసగాడు
    ఈ. కుటీరం గలవాడు

41. బడబాగ్ని
    అ. బడవ అనే తిట్టు

ఆ. క్షుధాగ్ని
ఇ. కార్చిచ్చు
ఈ. సముద్రంలోని అగ్ని

42. కెరటం
అ. అల
ఆ. నురుగు
ఇ. కిరీటం
ఈ. కేరింత

43. రసాలసాలం
అ. ఒక లోకం
ఆ. సరస కావ్యం
ఇ. మామిడి చెట్టు
ఈ. రస హీనం

44. చంచువు
అ. చెంచెత
ఆ. నెమలి
ఇ. చుంచెలుక
ఈ. పక్షి ముక్కు

45. ఆమిషం
అ. మాంసం
ఆ. ఆ నెపం
ఇ. అకారణం
ఈ. ఆ నిమిషం

46. గోమాయువు
అ. ఆవులమంద
ఆ. నక్క

ఇ. గోవు మాయ
ఈ. ఆవు పేడ

47. కాలుష్యం
అ. చెడ్డగుణం
ఆ. కషాయం
ఇ. కలుపుగోలుతనం
ఈ. మాలిన్యం

48. ఉష్ణోగ్రత
అ. సూర్యుడు
ఆ. వాతావరణంలోని ఉష్ణం
ఇ. వేడిగా ఉండటం
ఈ. మధ్యాహ్నం ఎండ

49. జలవిద్యుత్తు
అ. నీటిలోని విద్యుత్తు
ఆ. జలగనుంచి పుట్టే విద్యుత్తు
ఇ. నీటిలోకి పోయే విద్యుత్తు
ఈ. జలంద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్తు

50. వాగ్గేయకారుడు
అ. గేయ రచయిత, మాటల రచయిత
ఆ. గేయ పాఠకుడు, పద్య గాయకుడు
ఇ. గేయ రచయిత, గాయకుడు
ఈ. కచేరీ చేసేవాడు , గేయ రచయిత

51. పురుషకారం
అ. పురుషుడుగా పుట్టడం
ఆ. పురుషాహంకారం
ఇ. మానవ ప్రయత్నం
ఈ. స్త్రీ స్వభావం లేకుండటం

52. జాత్యంధుడు
    అ. జన్మ లేనివాడు
    ఆ. జాతివల్ల అంధుడు
    ఇ. జనులను లెక్కించనివాడు
    ఈ. పుట్టుగుడ్డి

53. ఈర్ష్యాళువు
    అ. అసూయాపరుడు
    ఆ. ఈర్ష్య లేనివాడు
    ఇ. ద్వేషించేవాడు
    ఈ. ఈర్ష్యను పెంచేవాడు

54. పరభాగ్యోప జీవి
    అ. పరులకు భాగ్యాన్ని కల్గించేవాడు
    ఆ. పరుల భాగ్యాన్నపహరించేవాడు
    ఇ. ఇతరులపై ఆధారపడి జీవించేవాడు
    ఈ. పరుల భాగ్యాన్ని కోరేవాడు

55. కపోతం
    అ. పావురం
    ఆ. గద్ద
    ఇ. పిల్లి
    ఈ. చిలుక

56. వ్యాధుడు
    అ. వ్యాధికలవాడు
    ఆ. వ్యాధిచికిత్సకుడు
    ఇ. వ్యాధికారకుడు
    ఈ. కిరాతుడు

57. భాగీరథి
    అ. భగీరథుని భార్య

ఆ. గంగానది
ఇ. భగీరథుని పట్టణం
ఈ. కావేరీనది

58. వైదుష్యం
అ. పాండిత్యం
ఆ. వైద్యం
ఇ. విద్యుత్తు
ఈ. వేదసంబంధం

59. ఉద్యోగం
అ. యోగాసనం
ఆ. ప్రయత్నం
ఇ. గొప్పయోగం
ఈ. ఇతరుల కోసం పనిచేయడం

60. కళత్రం
అ. మూడుకళలు
ఆ. కళంకం
ఇ. లలితకళ
ఈ. భార్య

61. ద్విపద
అ. రెండు పాదాల మనిషి
ఆ. రెండు పదులు
ఇ. రెండు ఆపదలు
ఈ. రెండు పాదాలున్న కవిత్వం

62. వ్యాఘ్రం
అ. మిక్కిలి ఉగ్రమైంది
ఆ. సింహం

ఇ. పులి
ఈ. ఖడ్గమృగం

63. శీతాంశుడు
అ. సూర్యుడు
ఆ. చంద్రుడు
ఇ. రాముడు
ఈ. సీతాంశుడు

64. సనాతనం
అ. ప్రాచీనం
ఆ. నవీనం
ఇ. సంతానం
ఈ. సన్నదనం

65. పాంచజన్యం
అ. పంచజన్మలు
ఆ. విష్ణు శంఖు
ఇ. పంచాంగం
ఈ. పాండవులు

66. విజయం
అ. గెలుపు
ఆ. వ్యక్తి పేరు
ఇ. పత్రిక
ఈ. పరాజయం

67. సమర్థుడు
అ. సమానుడు
ఆ. బాగా మర్దన చేసేవారు
ఇ. మోసగాడు
ఈ. మొనగాడు

68. కేతనం
 అ. పతాకం
 ఆ. పథకం
 ఇ. కేతువు
 ఈ. పథం

69. ప్రస్తుతించు
 అ. అప్రస్తుతం
 ఆ. ప్రసూతినిలయం
 ఇ. పొగడు
 ఈ. పొగరు

70. పీతలు
 అ. సన్నటి పాము
 ఆ. నీళ్లలో ఈదే కప్పలు
 ఇ. ఎండ్రకాయలు
 ఈ. ఒక రకం చేపలు

71. భాష్యం
 అ. వితరణ
 ఆ. వివరణ
 ఇ. భాషితం
 ఈ. మాట్లాడటం

72. ఋణదాత
 అ. అప్పు ఇప్పించేవాడు
 ఆ. అప్పు తీర్చేవాడు
 ఇ. అప్పు అడిగేవాడు
 ఈ. అప్పు ఇచ్చేవాడు

73. జాతర
 అ. తిరునాళ్ల

ఆ. పండుగ
ఇ. తద్దినం
ఈ. పుట్టినరోజు

74. వేగులవాడు
అ. పనివాడు
ఆ. చారుడు
ఇ. బానిస
ఈ. వేగువాడు

75. తైలం
అ. నువ్వులు
ఆ. మందు
ఇ. నూనె
ఈ. నీళ్లు

76. ధేనువు
అ. దేవుడు
ఆ. ఆవు
ఇ. ఆలకాపరి
ఈ. విష్ణువు

77. కృషీవలుడు
అ. వ్యవసాయదారుడు
ఆ. ఏరువాక
ఇ. క్షేత్రజ్ఞుడు
ఈ. క్షేత్రపరిశీలకుడు

78. ప్రసిద్ధి
అ. సిద్ధిపొందిన
ఆ. పరిస్థితి

ఇ. వాసి
ఈ. వాసవి

79. సడలించు
అ. వదులు
ఆ. తగ్గించు
ఇ. బద్ధకించు
ఈ. సకిలించు

80. విశారదుడు
అ. విశాల హృదయుడు
ఆ. ప్రతిభాశాలి
ఇ. విషయ పరిజ్ఞాని
ఈ. విశారద రాణి

81. మంచం పట్టు
అ. మంచాలు పట్టి తిరుగు
ఆ. అనారోగ్యంతో ఉండు
ఇ. ఆరోగ్యంగా నిద్రించు
ఈ. మంచం పట్టుకొను

82. అగడ్త
అ. ఒక వంట పాత్ర
ఆ. కోట
ఇ. అగత్యం
ఈ. కందకం

83. సారథ్యం
అ. మార్గదర్శకం
ఆ. గుర్రాలు తోలేవాడు
ఇ. రథ చోరకుడు
ఈ. మార్గ దేశి

84. చరమదశ
    అ. అనారోగ్యదశ
    ఆ. ప్రారంభదశ
    ఇ. అవసానదశ
    ఈ. మధ్యదశ

85. మితవ్యయం
    అ. దుబారా
    ఆ. దుర్వినియోగం
    ఇ. తక్కువ ఖర్చు చేయటం
    ఈ. మితమైన అయం

86. రంగవల్లికలు
    అ. అలంకారాలు
    ఆ. తీగలు
    ఇ. ముగ్గులు
    ఈ. పూలగుత్తులు

87. కటాక్షం
    అ. నవగ్రహం
    ఆ. అనుగ్రహం
    ఇ. చంద్రగ్రహం
    ఈ. పరగ్రహం

88. ప్రణవనాదం
    అ. నాదస్వరం
    ఆ. అనుస్వరం
    ఇ. ఓంకారనాదం
    ఈ. శంఖనాదం

89. రవ్వచేయకు
    అ. విలువైనది

ఆ. విలువలేనిది
ఇ. అల్లరి చేయకు
ఈ. అల్లరి పెట్టడం

90. తనుత్రాణం
అ. విల్లంబులు
ఆ. అమ్ములపొది
ఇ. నగలు సొమ్ములు
ఈ. కవచం

91. నిగమాలు
అ. కావ్యాలు
ఆ. ఇతిహాసాలు
ఇ. వేదాలు
ఈ. రచనలు

92. పట్టుకొమ్మ
అ. చెట్టుకొమ్మ
ఆ. ఆశ్రమం
ఇ. కోట కొమ్మ
ఈ. ఆశ్రయం

93. ఎకసక్కెం
అ. దరహాసం
ఆ. పరిహాసం
ఇ. పరిహారం
ఈ. ఎక్కెం సక్కెం

94. పేరోలగం
అ. రాజ్యసభ
ఆ. నిండుసభ

ఇ. రాజదర్బారు
ఈ. రాజాంతఃపురం

95. గ్రక్కున
అ. గమ్మగా
ఆ. నిదానంగా
ఇ. తర్వాత
ఈ. వెంటనే

96. శిరోధార్యం
అ. తలపైన ధరించేది
ఆ. తప్పక అనుసరించదగింది
ఇ. శిరసులో దారుఢ్యం
ఈ. తప్పక ఎక్కించుకొనేది

97. శైశవ క్రీడ
అ. లాలి పాట
ఆ. పిల్లల ఆట
ఇ. పిల్లల పాట
ఈ. అమ్మ మాట

98. జాప్యం
అ. తొందర
ఆ. వేగం
ఇ. శీఘ్రం
ఈ. ఆలస్యం

99. తృణీకరించు
అ. తిరస్కరించు
ఆ. ఆదరించు
ఇ. తృణప్రాయం
ఈ. పలకరించు

100. ఆజానుబాహుడు
    అ. పొట్టివాడు
    ఆ. పొడుగువాడు
    ఇ. పొడుగు చొక్కాచేతులు గలవాడు
    ఈ. మోకాళ్ళవరకు చేతులు గలవాడు

B. Contextual meaning
సందర్భార్థాలు

Instruction : In this section, a word or phrase is underlined and four alternatives are given as answer for every question. Identify the correct answer, among the alternatives, and encircle the letter preceding it.

సూచన : ఈ విభాగంలో ప్రతి ప్రశ్నలో గీతగీసిన పదానికో, పదబంధానికో అర్థంగా నాలుగు ప్రత్యామ్నాయాలను ఇవ్వడమైంది. వాటి నుంచి సరైన దానిని గుర్తించి, దానికి ముందున్న అక్షరానికి సున్న చుట్టండి.

1. మీ రాక మాకు కరము సంతోషకరము.
   అ. చేయి
   ఆ. పన్ను
   ఇ. మిక్కిలి
   ఈ. తొండం

2. సైనికుడి కాయమున గాయము గాయము కానివారు లేరు.
   అ. శరీరం
   ఆ. దెబ్బ
   ఇ. నెత్తురు
   ఈ. పేగు

3. రామకృష్ణులు సాందీపని దగ్గర విద్యను అభ్యసించారు.
   అ. శ్రీరాముడు
   ఆ. బలరాముడు
   ఇ. పరశురాముడు
   ఈ. ఆత్మారాముడు

4. గంధమాదనంలో మారుతి మారుతిని చూసి ప్రణమిల్లాడు
   అ. వాయువు

ఆ. భీముడు
ఇ. హనుమంతుడు
ఈ. భీమసేనుడు

5. అర్కపుత్రుడు కృష్ణుని అధిక్షేపించి మాట్లాడాడు.
అ. సుగ్రీవుడు
ఆ. కర్ణుడు
ఇ. అర్జునుడు
ఈ. వాలి

6. నాగము బిలంలోకి దూరగా నాగము అరణ్యంలోకి పరుగెత్తింది.
అ. సర్పం
ఆ. నాగలోకం
ఇ. స్వర్గం
ఈ. ఏనుగు

7. ఈ వర్షం భరతవర్షంలో వానలు తక్కువ.
అ. వాన
ఆ. దేశం
ఇ. సంవత్సరం
ఈ. ఖండం

8. వారు స్టేషనుకు వెళ్ళి ఉపన్యాసం రికార్డుచేసి వచ్చారు.
అ. పోలీసు స్టేషను
ఆ. రేడియో స్టేషను
ఇ. బస్ స్టేషను
ఈ. రైల్వే స్టేషను

9. నేను రాజమండ్రిలో కాకుండా గోదావరిలో దిగుతాను.
అ. గోదావరి నది
ఆ. ఆత్మహత్యా ప్రయత్నం
ఇ. గోదావరి స్టేషన్
ఈ. గోదావరి రేవు

10. వాడు గౌతమిలో వచ్చాడు.
    అ. గౌతమీ నది
    ఆ. గౌతమి ఎక్స్‌ప్రెస్ రైలు
    ఇ. గౌతమీ లాడ్జి
    ఈ. గౌతమి నివాసం

11. కన్యాశుల్కం రచయిత అప్పారావు.
    అ. ఎమ్.ఆర్. అప్పారావు
    ఆ. బసవరాజు అప్పారావు
    ఇ. గురజాడ అప్పారావు
    ఈ. గంధం అప్పారావు

12. మహాప్రస్థానం అంటూనే జ్ఞాపకం వచ్చేది.
    అ. వ్యాసుడు
    ఆ. శ్రీశ్రీ
    ఇ. తిక్కన
    ఈ. విశ్వనాథ

13. తెలుగు అంటే ఆయనకు ప్రాణం.
    అ. ప్రాణాధారం
    ఆ. ప్రాణవాయువు
    ఇ. జీవనం
    ఈ. చాలా ఇష్టం

14. ధనుర్విద్యలో దక్షుడు.
    అ. సమర్థుడు
    ఆ. దక్షుడనే రాజు
    ఇ. ధనుర్విద్య నేర్పేవాడు
    ఈ. మంచి చారుడు

15. మునికుమారుడు ఎర్రని చీరలు కట్టాడు.
    అ. స్త్రీల కోకలు

ఆ. బట్టలు
ఇ. నారలు
ఈ. తల పాగాలు

16. "అతని కీహమానెహరులందు కరులందు ఆలియందు సంపదాలియందు"
అ. వరుస
ఆ. సమూహం
ఇ. భార్య
ఈ. తుమ్మెద

17. సహకారం సహకారం తో 'మాధవీలత పెరిగింది'
అ. సహాయం
ఆ. విరోధం
ఇ. మామిడిచెట్టు
ఈ. ఐకమత్యం

18. 'సర్వార్థాలకు అర్థం ముఖ్యం'.
అ. పదార్థం
ఆ. ధనం
ఇ. సగం
ఈ. కోరిక

19. 'శరధులు యుగాంతవేళా శరధులు అయ్యాయి'.
అ. సారధులు
ఆ. శరత్కాలాలు
ఇ. సముద్రాలు
ఈ. బాణ సమూహాలు

20. మూడుగంటల ప్రాంతంలో ఆయన పరమపదించారు.
అ. ముందు
ఆ. ప్రదేశం

ఇ. తర్వాత
ఈ. సమయంలో

21. ఆ అవసరంలో వారికేమీ అవసరం లేదు.
అ. సమయం
ఆ. ఆవశ్యకత
ఇ. సమీపం
ఈ. కాంక్ష

22. ధర్మాన్ని రక్షించడమే వాళ్ల ముఖ్య ధర్మం.
అ. మతం
ఆ. భిక్ష
ఇ. కర్తవ్యం
ఆ. న్యాయం

23. కామంతో అంధుడైన ఆ దుర్మార్గుడు నీ కామం ఎలా తీరుస్తాడు?
అ. ఇంద్రియ చాపల్యం
ఆ. కోరిక
ఇ. కష్టం
ఈ. అభిప్రాయం

24. ఆ విషయాన్ని నేను విచారించిన తర్వాత ఆయన విచారిస్తూ కూర్చొన్నాడు.
అ. బాధపడిన
ఆ. అడిగి తెలుసుకొన్న
ఇ. ఆలోచించిన
ఈ. చింతించిన

25. సుహృద్భావ సందర్శనల వల్ల మారిషస్ తెలుగువారితో మనకు మరింత సన్నిహిత సంబంధాలు నెలకొన్నాయి.
అ. ఏర్పడ్డాయి
ఆ. సంభవించాయి

ఇ. నాటాయి
ఈ. నేల రాలాయి

26. మనదేశంపైన ఎన్ని దాడులు జరిగినా మన సంప్రదాయం అవిచ్ఛిన్నంగా కొనసాగుతూనే ఉంది.
అ. ఆగి ఆగి
ఆ. ఛిన్నాభిన్నంగా
ఇ. చెడిపోకుండా
ఈ. ఎడతెగకుండా

27. సాహిత్యరంగంలో గణనీయమైన కృషి చేసినవారికి 'జ్ఞానపీఠ' బహుమతిని ఇస్తారు.
అ. గణితంలో
ఆ. లెక్కించడంలో
ఇ. చెప్పుకోదగిన
ఈ. వినదగిన

28. అంతర్జాతీయ అవగాహనకు కృషి చేసినవారికి నెహ్రూ బహుమానాన్ని ఇస్తారు.
అ. అర్థం చేసుకోవడానికి
ఆ. పరిశోధనకు
ఇ. భద్రతకు
ఈ. విశ్లేషణకు

29. తిలక్ భారత జాతీయ కాంగ్రెస్‌లో అతివాద వర్గానికి చెందిన నాయకుడు.
అ. ఎక్కువ వాదించే వర్గం
ఆ. అసంతృప్తి వర్గం
ఇ. శాంతిని కోరే వర్గం
ఈ. విప్లవ ధోరణిగల వర్గం

30. 'పనికి ఆహారపథకం' కింద ఎన్నో చెరువులు తవ్వారు.
అ. పనిచేస్తే లభించే ఆహార పథకం.
ఆ. పనికి ప్రతిఫలంగా తిండిగింజలిచ్చే పథకం.

ఇ. పనికోసం ఆహారం పథకం.
ఈ. పనికి తగని ఆహారమిచ్చే పథకం.

31. లంచగొండుల ఉనికి దేశానికి ప్రమాదం.
అ. అస్తిత్వం
ఆ. స్వభావం
ఇ. పరిస్థితి
ఈ. పీడ

32. సంస్కర్తలు సమాజాన్ని సంఘటితం చేస్తారు.
అ. బాగు
ఆ. పటిష్ఠం
ఇ. మార్పు
ఈ. అభివృద్ధి

33. స్వాతిశయం వల్ల అల్లుడు నవ్వులపాలయ్యాడు.
అ. దూకుడు స్వభావం
ఆ. తాను గొప్ప అనే భావం
ఇ. ఇతరులపట్ల చిన్నచూపు
ఈ. స్వాతికున్న అతిశయం

34. ప్రభుత్వ విధానాల్ని ధిక్కరిస్తూ కవిత్వం రాయటం విప్లవ కవిత్వం అని కొందరంటారు.
అ. విమర్శిస్తూ
ఆ. పరిహసిస్తూ
ఇ. పొగుడుతూ
ఈ. వ్యతిరేకిస్తూ

35. కాలదోషం పట్టిన పదాలను వాడుకభాషలో వాడకూడదు.
అ. ప్రస్తుతం వాడుకలో లేని పదాలు
ఆ. తప్పుడు పదాలు

ఇ. పాత కాలానికి చెందిన పదాలు
ఈ. నేటి సమాజం గర్హించే పదాలు

36. అతనికి ఈ విషయంలో మంచి పరిజ్ఞానం ఉంది
అ. అజ్ఞానం
ఆ. అవగాహన
ఇ. ఆంతర్యం
ఈ. ఆలోచన

37. అతను ఆఫీసర్ల చేతులు తడిపినా ఉద్యోగం సంపాయించలేకపోయాడు.
అ. చేతుల మీద నీరుపోసి
ఆ. చేతులు పట్టుకొని
ఇ. బతిమాలుకొని
ఈ. లంచం ఇచ్చినా

38. వాడికి ఇప్పుడు కొమ్ములు మొలిచాయి.
అ. జబ్బు చేసింది
ఆ. గర్వం పెరిగింది
ఇ. మాటలు పెరిగాయి
ఈ. తెలివి పెరిగింది

39. ఆయనకు అన్నగారి మాట సుగ్రీవాజ్ఞ.
అ. మెత్తని మాట
ఆ. మీరరానిది
ఇ. నీతివాక్యం
ఈ. సందేశం

40. డబ్బాలో బియ్యం నిండుకున్నాయి.
అ. అయిపోయాయి
ఆ. ఎక్కువయ్యాయి
ఇ. నిండుగా ఉన్నాయి
ఈ. పాతవయ్యాయి

41. 'ఈ వర్షంలో వర్షం తక్కువ'
   అ. వాన
   ఆ. సంవత్సరం
   ఇ. భూమి
   ఈ. దేశం

42. దేశంలో నీతి నిజాయితీలు చాలావరకు ఎండమావులయ్యాయి.
   అ. ఎలమావి
   ఆ. ఎండిన మామిడి
   ఇ. ఉన్నట్లు భ్రమించడం
   ఈ. లేనట్లు భ్రమించడం

43. హరిణాన్ని పుండరీకం చంపింది.
   అ. ఏనుగు
   ఆ. నక్క
   ఇ. పెద్దపులి
   ఈ. గ్రామ సింహం

44. గజరాజు తన కరముతో అడవిలోని చెట్లను కూల్చివేశాడు.
   అ. చేయి
   ఆ. తొండం
   ఇ. కాలు
   ఈ. మిక్కిలి

45. "శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యం' కావ్యంలో శ్రీ శివసాయుజ్యం పొందింది.
   అ. లక్ష్మి
   ఆ. పార్వతి
   ఇ. సాలెపురుగు
   ఈ. స్త్రీ

46. మత్తేభంలో సభరనమయవ ఉంటాయి.
   అ. ఎద్దు

ఆ. ఏనుగు
ఇ. మదం
ఈ. రాగం

47. రుషి ధరించిన అంబరాలు సాయంకాలం అంబరంలా ప్రకాశించాయి.
అ. ఇంద్రధనస్సు
ఆ. సూర్యుడు
ఇ. నక్షత్రం
ఈ. ఆకాశం

48. పాడి పరిశ్రమను మూసివేయడం పాడి కాదు.
అ. న్యాయం
ఆ. తగవు
ఇ. పాడైన
ఈ. పాలు

49. నన్నయభట్టారకుడు 'ఉభయ భాషాప్రవీణుడు' అంటే -
అ. తమిళం - తెలుగు
ఆ. సంస్కృతం - తెలుగు
ఇ. సంస్కృతం - తమిళం
ఈ. తెలుగు - కన్నడం

50. గీతకార్మికుల గీత మారలేదు.
అ. సరళరేఖ
ఆ. భగవద్గీత
ఇ. లక్ష్మణరేఖ
ఈ. ప్రారబ్ధం

51. గోరువంకా గోదావరి వంకకు నీళ్లకు వెళదాం వస్తావా?
అ. లోటు
ఆ. లంక

ఇ. సముద్రం
ఈ. వాగు

52. పెళ్లిలో పంతులు మంత్రాలు చదివారు.
అ. అధ్యాపకుడు
ఆ. బ్రహ్మచారి
ఇ. పురోహితుడు
ఈ. ఉపాధ్యాయుడు

53. మీ మాటలు ఒళ్లు మండిస్తున్నాయి.
అ. కోపం తెప్పిస్తున్నాయి.
ఆ. సంతోషం కలిగిస్తాయి.
ఇ. కుతూహలం పెంచుతాయి.
ఈ. ఉత్సాహం పుట్టిస్తాయి.

54. పరీక్ష ల్లో తక్కువ మార్కులొచ్చినందుకు గోపీకి అక్షింతలు పడ్డాయి.
అ. ఆశీస్సులు
ఆ. తిట్లు
ఇ. పొగడ్తలు
ఈ. దీవెనలు

55. సంగీతంలో రాగంతో పాటు తాళం అవసరం.
అ. సంగీతంలో చేతి చరుపు
ఆ. సంగీతంలో రాగాలాపన
ఇ. సంగీతంలోని లయ
ఈ. సంగీత సాధన విధానం

56. కొండపల్లి బొమ్మలు అందంగా ఉంటాయి.
అ. అమ్మాయిలు
ఆ. కొయ్య బొమ్మలు
ఇ. మట్టి బొమ్మలు
ఈ. కొండపల్లి బ్రహ్మలు

57. శార్దూలంలో మసజసతతగ ఉంటాయి.
అ. పులి
ఆ. పద్యం
ఇ. సింహం
ఈ. పాట

58. హరివిల్లులో ఏడు వర్ణాలున్నాయి.
అ. కులాలు
ఆ. జాతులు
ఇ. రంగులు
ఈ. వ్రణాలు

59. కృష్ణుణ్ణి రుక్మిణి ఒక దళంతో గెలుచుకొంది.
అ. దండు
ఆ. భాగం
ఇ. పత్రం
ఈ. అధికం

60. కౌటిల్యుడు అర్థశాస్త్రం ద్వారా ప్రసిద్ధి గ్రహించాడు .
అ. ప్రతిపదార్థం
ఆ. తాత్పర్యం
ఇ. ఆర్థికశాస్త్రం
ఈ. సగంశాస్త్రం

61. మనస్సు అద్దం వంటిది.
అ. దర్పణం
ఆ. సున్నితం
ఇ. ప్రతిబింబం
ఈ. ప్రతిఫలం

62. మా ఆయన వ్యవసాయం మా ఆయనది. నా వ్యవసాయం నాది.
అ. తోట పని

ఆ. పొలం పని
ఇ. ఇంటిపని
ఈ. కృషి

63. రమణ మంచి వాడేనా!
అ. అవునో కాదు
ఆ. అవును కాదు
ఇ. కాదనలేం
ఈ. అవుననలేం

64. అక్కడ ఎవరున్నారో నాకు తెలియదు.
అ. ఉన్నవారు
ఆ. ఉండినవారు
ఇ. ఉన్నారు
ఈ. ఉండిన

65. శ్రీశ్రీ అగ్గిపుల్ల మీద కవిత అల్లవచ్చునన్నాడు.
అ. పైన
ఆ. వైపు
ఇ. గురించి
ఈ. పొగుడుతూ

66. రవి కూడా వాళ్ల నాన్నతో పనికిపోతేగాని కుటుంబం సాగదు.
అ. ఇంటిపని
ఆ. తోటపని
ఇ. కూలిపని
ఈ. పొలంపని

67. అబద్ధాలు చెప్పకపోతే నిద్రపట్టదు.
అ. పొద్దుగడుస్తుంది
ఆ. పొద్దు పొడుస్తుంది
ఇ. పొద్దు పోతుంది
ఈ. పొద్దు గడవదు

68. పంటలు దెబ్బతినడంతో రైతు బలహీనపడిపోయాడు.
   అ. దిగాలు పడిపోయాడు
   ఆ. బలం లేకుండా పోయాడు
   ఇ. బక్కచిక్కిపోయాడు
   ఈ. నీరసించిపోయాడు

69. మా ఇంట్లో తిష్ఠవేశాడు.
   అ. తినిపోవడం
   ఆ. వెళ్లిపోవడం
   ఇ. కూర్చోవడం
   ఈ. నివసించడం

70. నరేంద్రునికి రచనలపై తాపత్రయం ఎక్కువ.
   అ. తనుకులాట
   ఆ. అయిష్టం
   ఇ. ప్రమోదం
   ఈ. ఉత్సుకత

C. Synonyms
పర్యాయ పదాలు

Instructions: *In this section, four alternative words or phrases are given as answers for every question. Identify, among these four, which is exactly similar in meaning to the question and encircle the letter preceding it.*

సూచన : ఈ విభాగంలో ప్రతి ప్రశ్నకు సమాధానంగా నాలుగు పదాలను గానీ, పద బంధాలను గానీ పర్యాయ పదాలుగా ఇవ్వడమైంది. వాటి నుంచి సరైన దానిని గుర్తించి, ఆ పదానికి ముందున్న అక్షరానికి సున్న చుట్టండి.

1. అభిలాష
   అ. అలవాటు
   ఆ. విధి
   ఇ. కోరిక
   ఈ. ఊహ

2. పుచ్ఛం
   అ. పుష్పం
   ఆ. తోక
   ఇ. వృత్తం
   ఈ. పూర్వం

3. ఓష్ఠం
   అ. పెదవి
   ఆ. గొంతుక
   ఇ. కంధరం
   ఈ. నాలుక

4. దంతి
   అ. దోమ
   ఆ. దంతం

ఇ. కొమ్ము
ఈ. ఏనుగు

5. అసురులు
అ. యక్షులు
ఆ. కిన్నరులు
ఇ. రాక్షసులు
ఈ. గంధర్వులు

6. అనిమిషులు
అ. దైత్యులు
ఆ. దేవతలు
ఇ. మనుజులు
ఈ. అజేయులు

7. ఫాలం
అ. పార్శ్వం
ఆ. బొమముడి
ఇ. నాసికాగ్రం
ఈ. నుదురు

8. అలకలు
అ. ముంగురులు
ఆ. అలలు
ఇ. లుకలుకలు
ఈ. తరంగాలు

9. భ్రమరం
అ. జంగమం
ఆ. విభ్రమం
ఇ. తుమ్మెద
ఈ. ఆశ్చర్యం

10. మందహాసం
    అ. మందగమనం
    ఆ. చిరునవ్వు
    ఇ. మంద్రహాస్యం
    ఈ. పిల్లగాలి

11. కోమలం
    అ. కాష్ఠం
    ఆ. కోలాహలం
    ఇ. సుకుమారం
    ఈ. ఆమ్లం

12. కోదండం
    అ. కర్ణుని విల్లు
    ఆ. అర్జునుని విల్లు
    ఇ. రాముని విల్లు
    ఈ. భీష్ముని విల్లు

13. మంగళం
    అ. గ్రామం
    ఆ. యుగళం
    ఇ. మాంగల్యం
    ఈ. శుభం

14. అర్ణవం
    అ. కర్ణం
    ఆ. చామరం
    ఇ. చెరువు
    ఈ. సాగరం

15. జ్ఞాతులు
    అ. తెలిసినవారు
    ఆ. తెలివైనవారు
    ఇ. దాయాదులు
    ఈ. జ్ఞానులు

16. మార్తాండుడు
    అ. చంద్రుడు
    ఆ. సూర్యుడు
    ఇ. మేఘుడు
    ఈ. వాయుదేవుడు

17. పయస్సు
    అ. వయస్సు
    ఆ. నీరు
    ఇ. పయనం
    ఈ. పాయసం

18. సుధాంశుడు
    అ. చంద్రుడు
    ఆ. అమరుడు
    ఇ. రాక్షసుడు
    ఈ. సూర్యుడు

19. సంయమనం
    అ. సంగమం
    ఆ. సందర్భం
    ఇ. సమన్వయం
    ఈ. నిగ్రహం

20. సరాసరి
    అ. నిడివి
    ఆ. సగటు

ఇ. వక్రత
ఈ. విరివి

21. పూనటం
అ. ఆవహించటం
ఆ. ఆగ్రహించటం
ఇ. ఆరోహించటం
ఈ. నిగ్రహించటం

22. మార్దవం
అ. మొద్దుతనం
ఆ. మందగొండితనం
ఇ. గట్టితనం
ఈ. సౌకుమార్యం

23. నిర్మూలించు
అ. నిరాకరించు
ఆ. నాశనంచేయు
ఇ. లాలించు
ఈ. బంధించు

24. సహనం
అ. దయ
ఆ. మంచితనం
ఇ. నేర్పు
ఈ. ఓర్పు

25. ద్వేషించు
అ. దయతోచూచు
ఆ. ప్రేమించు
ఇ. నిందించు
ఈ. కుళ్లిపోవు

26. ప్రారంభం
    అ. ఆరంభం
    ఆ. ప్రారబ్ధం
    ఇ. సహాయం
    ఈ. ప్రోత్సాహం

27. నటించు
    అ. అభినయించు
    ఆ. మోసంచేయు
    ఇ. గర్వించు
    ఈ. పాడు

28. క్షమాపణ
    అ. ఆరోపించుటం
    ఆ. తప్పుచేయటం
    ఇ. విలపించటం
    ఈ. మన్నించటం

29. కోరిక
    అ. ప్రయత్నం
    ఆ. గమ్యం
    ఇ. లక్ష్యం
    ఈ. ఆకాంక్ష

30. సమీకరణం
    అ. కూడిక
    ఆ. సమాలోచన
    ఇ. విషయసేకరణ
    ఈ. ఎంపిక

31. అలీనం
    అ. విలీనం

ఆ. అడ్డగించటం
ఇ. జోక్యం
ఈ. తటస్థం

32. నిర్యాణం
అ. నిర్వహణం
ఆ. నిర్మాణం
ఇ. మరణం
ఈ. హత్య

33. బద్ధకం
అ. సోమరితనం
ఆ. నిబద్ధత
ఇ. అబద్ధం
ఈ. అద్దకం

34. పర్యవసానం
అ. తీర్పు
ఆ. ఫలితం
ఇ. విమర్శ
ఈ. సారాంశం

35. పోషణ
అ. ఫలసాయం
ఆ. పెంపకం
ఇ. పెరుగుదల
ఈ. శోషణ

36. విసుగు
అ. అలసట
ఆ. చికాకు
ఇ. కోపం
ఈ. నీరసం

37. నిషేధించు
    అ. శాసించు
    ఆ. నిరాకరించు
    ఇ. వద్దనడం
    ఈ. మన్నించు

38. పికం
    అ. కోయిల
    ఆ. కోవెల
    ఇ. నెమలి
    ఈ. కోడి

39. పసిడి
    అ. బంగారం
    ఆ. వెండి
    ఇ. వర్ణం
    ఈ. కన్ను

40. ముఖం
    అ. మొగం
    ఆ. మెకం
    ఇ. యజ్ఞం
    ఈ. ముఖ్యం

41. ధాత్రి
    అ. దాసి
    ఆ. ధరణి
    ఇ. తల్లి
    ఈ. ధాత

42. ఘృతం
    అ. పాలు

ఆ. నీరు
ఇ. నెయ్యి
ఈ. అమృతం

43. పృథ్వి
అ. గొప్పది
ఆ. విశాలం
ఇ. భూధరం
ఈ. పుడమి

44. దుర్యోధనుడు
అ. సుయోధనుడు
ఆ. ధర్మరాజు
ఇ. కర్ణుడు
ఈ. దుశ్శాసనుడు

45. ఆముక్తమాల్యద
అ. మనుచరిత్ర
ఆ. వసుచరిత్ర
ఇ. విష్ణుచిత్తీయం
ఈ. బిల్హణీయం

46. పంచాననుడు
అ. శివుడు
ఆ. బ్రహ్మ
ఇ. రావణుడు
ఈ. వినాయకుడు

47. ధర్మజ్ఞుడు
అ. ధర్మరాజు
ఆ. యమధర్మరాజు
ఇ. నీతికోవిదుడు
ఈ. ధర్మవిరోధి

48. పారావతం
    అ. పరువం
    ఆ. పర్వతం
    ఇ. ఐరావతం
    ఈ. పావురం

49. మృగయుడు
    అ. మృగరక్షకుడు
    ఆ. మృగరాజు
    ఇ. వేటగాడు
    ఈ. మూర్ఖుడు

50. మాణిక్యం
    అ. ఎర్ర పద్మం
    ఆ. పగడం
    ఇ. ముత్యం
    ఈ. కెంపు

51. మూషికం
    అ. మార్జాలం
    ఆ. వ్యాఘ్రం
    ఇ. ఎలుక
    ఈ. కుక్క

52. బిడాలం
    అ. పెద్దపులి
    ఆ. చిరుతపులి
    ఇ. బిడారు
    ఈ. పిల్లి

53. శరణాగతుడు
    అ. శరణు కోరినవాడు
    ఆ. శరణు ఇచ్చినవాడు

ఇ. శరణు లేకపోయినవాడు

ఈ. శరణు ఇవ్వనివాడు

54. కౌటిల్యం

అ. వైకల్యం

ఆ. మోసం

ఇ. అతి తెలివి

ఈ. మూర్ఖత్వం

55. సవితృడు

అ. నక్షత్రం

ఆ. చంద్రుడు

ఇ. సూర్యుడు

ఈ. ఆకాశం

56. దంతాళం

అ. పలు వరుస

ఆ. ఏనుగు

ఇ. దంతాభరణం

ఈ. దంతపుబరిణె

57. పండితమ్మన్యుడు

అ. మూర్ఖుడు

ఆ. పండితుడు

ఇ. పండిత శ్రేష్ఠుడు

ఈ. వాచాలుడు

58. కమలాకరం

అ. లక్ష్మీదేవి

ఆ. సముద్రం

ఇ. సరస్సు

ఈ. నది

59. పయోదం
    అ. పాలు
    ఆ. నీరు
    ఇ. మేఘం
    ఈ. సముద్రం

60. గగనం
    అ. ఆకాశం
    ఆ. అందుబాటు
    ఇ. ఆకాశ ప్రయాణం
    ఈ. సూర్యకాంతి

61. విపణి
    అ. విప్రులుండు చోటు
    ఆ. విపత్తు
    ఇ. బజారు
    ఈ. ఏకాంత స్థలం

62. తృణప్రాయం
    అ. గడ్డిమోపు
    ఆ. నిర్లక్ష్యం
    ఇ. నిరుపయోగం
    ఈ. రెల్లు

63. వాహిని
    అ. సేన
    ఆ. వాహనం
    ఇ. సముద్రం
    ఈ. సమూహం

64. వజ్రపాణి
    అ. రాముడు
    ఆ. ఇంద్రుడు

ఇ విష్ణువు
ఈ. రుద్రుడు

65. లేడి
అ. హిరణ్యం
ఆ. హరిణం
ఇ. అరణ్యం
ఈ. స్త్రీ

66. వేల్పు
అ. తెలుగు
ఆ. దయ్యం
ఇ. దేవుడు
ఈ. రాక్షసుడు

67. నాడు
అ. తమిళనాడు
ఆ. మహానాడు
ఇ. ఈనాడు
ఈ. దేశం

68. కీర్తన
అ. వచనం
ఆ. పాట
ఇ. గేయం
ఈ. పద్యం

69. సాయుజ్యం
అ. సన్నిహితత్వం
ఆ. స్నేహితులు
ఇ. భగవంతుడు
ఈ. మోక్షం

70. సంగరం
    అ. సాగరం
    ఆ. సహనం
    ఇ. యుద్ధం
    ఈ. గొడవ

71. ప్రత్యర్థులు
    అ. ప్రతి ఒక్కరిని ఆర్థించేవారు
    ఆ. అఖిలపక్షం
    ఇ. మిత్రపక్షం
    ఈ. శత్రువులు

72. తుహినం
    అ. మంచు
    ఆ. విపినం
    ఇ. కంచు
    ఈ. కదనం

73. శోణితం
    అ. శుక్లం
    ఆ. రక్తం
    ఈ. ప్రవాహం
    ఈ. ఎరుపు

74. పాణిగ్రహణం
    అ. చేయి కలుపు
    ఆ. చేతివాటం
    ఇ. వివాహ తంతు
    ఈ. వివాహం

75. సరం
    అ. బాణం
    ఆ. హారం

ఇ. సర్పం
ఈ. శరీరం

76. పత్రం
అ. చెట్టు
ఆ. ఉత్తరం
ఇ. దస్తావేజు
ఈ. తమలపాకు

77. వాఙ్మయం
అ. వాగ్వివాదం
ఆ. వాంగ్మూలం
ఇ. సారస్వతం
ఈ. వాచాలత

78. ధోరణి
అ. ధరణి
ఆ. నైజం
ఇ. ద్రాణి
ఈ. నమ్మకం

79. శౌచం
అ. ఎంగిలి
ఆ. అపచారం
ఇ. శుభ్రత
ఈ. మిగిలినది

80. శల్యం
అ. శీలం
ఆ. శల్యుడు
ఇ. ఎముక
ఈ. శలాక

81. లచ్చి
    అ. సంపద
    ఆ. నిధి
    ఇ. పిచ్చి
    ఈ. తట్ట

82. భూస్వామి
    అ. వ్యవసాయదారుడు
    ఆ. రాజకీయనాయకుడు
    ఇ. చక్రవర్తి
    ఈ. భూమిమీద తిరిగేవాడు

83. గత్తర
    అ. బిత్తర
    ఆ. గడుసుతనం
    ఇ. పారిపోవడం
    ఈ. ధైర్యంగా ఉండడం

84. ఛత్రం
    అ. తలపై ఉండేది
    ఆ. గొడుగు
    ఇ. కాళ్లకు వేసుకొనేది
    ఈ. నీడ

85. కౌంతేయుడు
    అ. నకులుడు
    ఆ. సహదేవుడు
    ఇ. అభిమన్యుడు
    ఈ. కర్ణుడు

86. కౌతూహలం
    అ. సంతోషం
    ఆ. కౌతుకం

ఇ. ఆసక్తి

ఈ. ప్రసక్తి

87. పాంచాలి

అ. పాండవులు

ఆ. పాండురాజు

ఇ. కర్ణుడు

ఈ. ద్రౌపది

88. పాశుపతుడు

అ. అర్జునుడు

ఆ. కృష్ణుడు

ఇ. శివుడు

ఈ. పరశురాముడు

89. భూమిజ

అ. పార్వతి

ఆ. సీత

ఇ. ద్రౌపది

ఈ. సరస్వతి

90. మహర్షి

అ. ఒకరి పేరు

ఆ. బృహస్పతి

ఇ. రుషి

ఈ. ఇంద్రుడు

91. మేనా

అ. మేర

ఆ. పరుపు

ఇ. పల్లకీ

ఈ. వాహనం

92. లలితం
    అ. అందం
    ఆ. సున్నితం
    ఇ. ప్రమోదం
    ఈ. ఆకర్షణ

93. తులాదండం
    అ. తులాబారం
    ఆ. తులమెత్తు పూలమాల
    ఇ. తక్కెడ
    ఈ. ఎక్కాలు

94. కవ్వడి
    అ. అర్జునుడు
    ఆ. భీముడు
    ఇ. ధర్మరాజు
    ఈ. నకులుడు

95. యుధిష్ఠిరుడు
    అ. కర్ణుడు
    ఆ. దుర్యోధనుడు
    ఇ. భీష్ముడు
    ఈ. ధర్మరాజు

96. తొడవులు
    అ. తొడలు
    ఆ. తోడేళ్లు
    ఇ. ఆభరణాలు
    ఈ. సంపదలు

97. అర్థం
    అ. సగం
    ఆ. డబ్బు

ఇ. వ్యర్థం
ఈ. అపార్థం

98. అపరాహ్నం
అ. పొద్దున
ఆ. మధ్యాహ్నం
ఇ. రాత్రి
ఈ. అర్థరాత్రి

99. తమాలం
అ. వెలుగు
ఆ. నీడ
ఇ. చీకటి
ఈ. నిప్పు

100. నిగమం
అ. గమ్యం
ఆ. గమనం
ఇ. నికాయం
ఈ. వేదం

101. తామ్రం
అ. వెండి
ఆ. బంగారం
ఇ. రాగి
ఈ. ఇత్తడి

D. Antonyms
వ్యతిరేక పదాలు

Instructions : In this section, four alternative words or phrases are given as answers for every question. Identify among these four, which is exactly opposite in meaning to the question and encircle the letter preceding it.

సూచన : ఈ విభాగంలో ప్రతి ప్రశ్నకు సమాధానంగా నాలుగు పదాలనుగాని పద బంధలనుగాని వ్యతిరేక పదాలుగా ఇవ్వడమైంది. వాటి నుంచి సరైన దానిని గుర్తించి, ఆ పదానికి ముందున్న అక్షరానికి సున్న చుట్టండి.

1. ఉన్నతం
   అ. లోతు
   ఆ. ఎత్తు
   ఇ. నిమ్నం
   ఈ. విశాలం

2. వ్యాకీర్ణం
   అ. వ్యాప్తం
   ఆ. సంకీర్ణం
   ఇ. వికీర్ణం
   ఈ. ప్రకీర్ణం

3. త్వరితగతి
   అ. శీఘ్రగతి
   ఆ. వేగం
   ఇ. తొందరపాటు
   ఈ. మందగతి

4. బలవంతుడు
   అ. దౌర్బలుడు
   ఆ. శక్తిమంతుడు

ఇ. దుర్బలుడు
ఈ. పరాక్రమశాలి

5. శత్రువు
అ. క్రతువు
ఆ. మిత్రుడు
ఇ అవరోధం
ఈ. రోధించేవాడు

6. అవరోహణం
అ. పతనం
ఆ. ఆరోహణం
ఇ. అభివృద్ధి
ఈ. ఆరోపం

7. సన్మానం
అ. అనుమానం
ఆ. నిర్మాణం
ఇ. గౌరవం
ఈ అవమానం

8. మిక్కుటం
అ. ఎక్కువ
ఆ. అల్పం
ఇ. ఆధిక్యం
ఈ. మొక్కటం

9. ప్రశాంతం
అ. విశ్రాంతం
ఆ. నిశాంతం
ఇ. నిబ్బరం
ఈ. కల్లోలం

10. రంజనం
    అ. నిమజ్జనం
    ఆ. సంతోషం
    ఇ. భంజనం
    ఈ. సంతాపం

11. ఆగమనం
    అ. నిర్గమనం
    ఆ. ఆమంత్రణం
    ఇ. ఆహ్వానం
    ఈ. నియంత్రణం

12. బాహ్యం
    అ. బైట
    ఆ. వెలుపల
    ఇ మధ్యమం
    ఈ. అంతరం

13. దుఃఖించు
    అ. సంతోషించు
    ఆ. విశ్వసించు
    ఇ. ఆశ్వాసించు
    ఈ. నిశ్వసించు

14. అదుపు
    అ. విలాసం
    ఆ. విచ్చలవిడి
    ఇ. నిరోధం
    ఈ. విడివడటం

15. అరుదు
    అ. బరువు
    ఆ. విరుగుడు

ఇ. తరచు
ఈ. ఎల్లప్పుడు

16. పురస్కారం
 అ. సంస్కారం
 ఆ. ఆస్కారం
 ఇ. తిరస్కారం
 ఈ. నమస్కారం

17. పరుషం
 అ. స్త్రీత్వం
 ఆ. సరళం
 ఇ. పథ్యం
 ఈ. మర్యాద

18. వ్యర్థం
 అ. అర్థం
 ఆ. అనర్థం
 ఇ. స్వార్థం
 ఈ. సార్థకం

19. వైరం
 అ. పిరికితనం
 ఆ. మెత్తన
 ఇ. బంధుత్వం
 ఈ. మైత్రి

20. అనురాగం
 అ. వ్యామోహం
 ఆ. విరక్తి
 ఇ. బంధం
 ఈ. వియోగం

21. సంధించు
    అ. ఛేదించు
    ఆ. విరోధించు
    ఇ. నిరోధించు
    ఈ. ఆరోహించు

22. ఆర్జించు
    అ. వర్జించు
    ఆ. త్యజించు
    ఇ. ప్రకటించు
    ఈ. పూజించు

23. గ్రహించు
    అ. విసర్జించు
    ఆ. ఆగ్రహించు
    ఇ. నిగ్రహించు
    ఈ. భజించు

24. వికటించు
    అ. ప్రకటించు
    ఆ. సంధించు
    ఇ. సమాధానపడు
    ఈ. సరిపడు

25. ఖేదం
    అ. దుఃఖం
    ఆ. మనస్తాపం
    ఇ. మోదం
    ఈ. విచారం

26. మందగమనం
    అ. నిదానం
    ఆ. శీఘ్రగమనం
    ఇ. గుంపుగమకం
    ఈ. మదగమనం

27. అంత్యం
    అ. చివర
    ఆ. ఆది
    ఇ. కొట్టకొన
    ఈ. శరీరం

28. హ్రస్వం
    అ. పొట్టి
    ఆ. దీర్ఘం
    ఇ. కూడిక
    ఈ. హాస్యం

29. అలరించు
    అ. సంతోషించు
    ఆ. మెచ్చుకొను
    ఇ. నిందించు
    ఈ. బాధించు

30. కనిష్ఠుడు
    అ. చిన్నవాడు
    ఆ. జ్యేష్ఠుడు
    ఇ. వరిష్ఠుడు
    ఈ. శ్రేష్ఠుడు

31. అంతర్ధానం
    అ. సాక్షాత్కారం
    ఆ. తిరోధానం

ఇ. అధ్యానం
ఈ. పరిధానం

32. సనాతనం
అ. ప్రాచీనం
ఆ. నవీనం
ఇ. పురాతనం
ఈ. భూతం

33. ధీరత్వం
అ. ధైర్యం
ఆ. భీరత్వం
ఇ. వీరత్వం
ఈ. స్థైర్యం

34. అదృష్టం
అ. దురదృష్టం
ఆ. అధరం
ఇ. దష్టం
ఈ. అకృత్యం

35. మృదులం
అ. కఠినం
ఆ. మృదుత్వం
ఇ. అల్పం
ఈ. స్వల్పం

36. సూటిగా
అ. నిలువుగా
ఆ. నేరుగా
ఇ. పొడవుగా
ఈ. వంకరగా

37. వేడిగా
    అ. ఎండగా
    ఆ. ఎడంగా
    ఇ. చల్లగా
    ఈ. వాడిగా

38. స్ప్రృహ
    అ. నిస్ప్రృహ
    ఆ. నిస్సత్తువ
    ఇ. భ్రమ
    ఈ. ఆశ

39. పొదుపు
    అ. దుబారా
    ఆ. ఉద్యమం
    ఇ. పొదగటం
    ఈ. ఔదార్యం

40. నిదానం
    అ. ఆదానం
    ఆ. తొందర
    ఇ. నెమ్మది
    ఈ. ప్రదానం

41. ఉదాసీనం
    అ. కఠినం
    ఆ. అస్తవ్యస్తం
    ఇ. సోమరితనం
    ఈ. నిర్లక్ష్యం

42. సౌందర్యం
    అ. గాంభీర్యం
    ఆ. సొగసు

ఇ. అనాకారితనం
ఈ. సౌమ్యం

43. దార్ఢ్యం
అ. దృఢత్వం
ఆ. దుర్బలత్వం
ఇ. సన్నదనం
ఈ. పలచదనం

44. శీతలం
అ. ఉష్ణం
ఆ. చలివేంద్రం
ఇ. ఉత్తేజం
ఈ. చల్లదనం

45. అప్రమత్తం
అ. జాగ్రత్త
ఆ. అజాగ్రత్త
ఇ. ఉదాసీనం
ఈ. నిర్లక్ష్యం

46. బానిసత్వం
అ. అంకుశం
ఆ. స్వేచ్ఛ
ఇ. నిర్బంధం
ఈ. నిగ్రహం

47. సౌలభ్యం
అ. సుకరం
ఆ. సులభం
ఇ. దౌర్లభ్యం
ఈ. క్లిష్టం

48. విశేషజ్ఞుడు
    అ. జ్ఞాని
    ఆ. అల్పజ్ఞుడు
    ఇ. విజ్ఞాని
    ఈ. విద్వాంసుడు

49. అనుక్రమం
    అ. అక్రమం
    ఆ. క్రమక్రమం
    ఇ. అపక్రమం
    ఈ. వక్రం

50. ప్రయత్నం
    అ. యత్నం
    ఆ. కృషి
    ఇ. అప్రయత్నం
    ఈ. సప్రయత్నం

51. ఆచంద్రార్కం
    అ. నిత్యం
    ఆ. శాశ్వతం
    ఇ. బుద్బుదం
    ఈ. అజరామరం

52. ప్రముఖం
    అ. శిఖరం
    ఆ. హీనం
    ఇ. అగ్రం
    ఈ. అప్రముఖం

53. వైదుష్యం
    అ. పామరత్వం
    ఆ. తెలివి

ఇ. పాండిత్యం
ఈ. జ్ఞానం

54. కలిమి
అ. సంపద
ఆ. భాగ్యం
ఇ. ఐశ్వర్యం
ఈ. లేమి

55. దేవుడు
అ. మానవుడు
ఆ. దెయ్యం
ఇ. దైత్యుడు
ఈ. గంధర్వుడు

56. ఇంకిపోవు
అ. నానిపోవు
ఆ. ఊరిపోవు
ఇ. పొర్లిపోవు
ఈ. తడిచిపోవు

57. మత్తు
అ. గమ్మత్తు
ఆ. నిద్ర
ఇ. చురుకు
ఈ. మైకం

58. శిఖరం
అ. కొండ కొన
ఆ. జుట్టు
ఇ. తల
ఈ. లోయ

59. బీడుభూమి
 అ. మిట్టనేల
 ఆ. పంటభూమి
 ఇ. ఇసుకనేల
 ఈ. చౌడునేల

60. వృద్ధి
 అ. ముసలి
 ఆ. వడ్డీ
 ఇ. నాశనం
 ఈ. అభివృద్ధి

61. మందహాసం
 అ. చిరునవ్వు
 ఆ. దరహాసం
 ఇ. అపహాసం
 ఈ. వికటాట్టహాసం

62. ఆదాయం
 అ. వ్యయం
 ఆ. జమ
 ఇ. సంపాదన
 ఈ. ఆ దానం

63. మందం
 అ. నిదానం
 ఆ. పలచన
 ఇ. గుంపు
 ఈ. ఔషధం

64. గుణించు
 అ. హెచ్చించు
 ఆ. లెక్కించు

ఇ. భాగించు
ఈ. గణించు

65. భాగ్యం
అ. భోగ్యం
ఆ. దరిద్రం
ఇ. భోగం
ఈ. భాగం

66. వెలుగు
అ. చీకటి
ఆ. జిలుగు
ఇ. వెలుతురు
ఈ. ప్రకాశం

67. రేయి
అ. రాత్రి
ఆ. పగలు
ఇ. సాయంత్రం
ఈ. ఉదయం

68. వెన్నెల
అ. రాత్రి
ఆ. సూర్యుడు
ఇ. చీకటి
ఈ. వెలుతురు

69. కృతజ్ఞత
అ. ధన్యవాదం
ఆ. కృతఘ్నత
ఇ. అనుకృతి
ఈ. జ్ఞాపకం

70. సఫలం
    అ. ఫలితం
    ఆ. విపులం
    ఇ. సమత
    ఈ. విఫలం

71. రా
    అ. తే
    ఆ. నడు
    ఇ. లే
    ఈ. పో

72. పారతంత్ర్యం
    అ. సమరపోరాటం
    ఆ. స్వాతంత్ర్యం
    ఇ. బానిసబతుకు
    ఈ. స్వతంత్రుడు

73. అజ్ఞానం
    అ. విజ్ఞానం
    ఆ. విన్నానం
    ఇ. జ్ఞానవంతుడు
    ఈ. విజ్ఞానవేత్త

74. గర్వి
    అ. సగర్వి
    ఆ. అపగర్వి
    ఇ. సుగర్వి
    ఈ. నిగర్వి

75. కల్లోలం
    అ. ప్రశాంతం
    ఆ. అలజడి

ఇ. కలవరం
ఈ. ప్రమత్తం

76. మిట్ట
అ. చుట్టు
ఆ. పల్లం
ఇ. గుల్లం
ఈ. పట్ట

77. నిజం
అ. సత్యం
ఆ. కల్ల
ఇ. ప్రజ్ఞ
ఈ. ప్రతిష్ట

78. సుమతి
అ. మంచిది
ఆ. దుర్మతి
ఇ. సుగుణవతి
ఈ. దురాగతి

79. ప్రియం
అ. ఇష్టత
ఆ. ప్రీతి
ఇ. అప్రియం
ఈ. ప్రేమం

80. అపరాధి
అ. అపరాధం
ఆ. నిరపరాధి
ఈ. దొంగ
ఈ. అధర్మవాది

81. ఖరీదు
    అ. ధర
    ఆ. తర్పీదు
    ఇ. ప్రియం
    ఈ. చౌక

82. ప్రత్యక్షం
    అ. ఎదురు
    ఆ. దూరం
    ఇ. పరోక్షం
    ఈ. కలసిమెలసి

83. బహిర్గతం
    అ. బయట
    ఆ. అంతర్గతం
    ఇ. బహిరంగం
    ఈ. భద్రత

84. స్వప్నం
    అ. కల
    ఆ. వాస్తవం
    ఇ. అబద్ధం
    ఈ. ప్రకృతి

85. పూర్వీకులు
    అ. పాశ్చాత్యులు
    ఆ. ఆర్యులు
    ఇ. రాజులు
    ఈ. ద్రావిడులు

86. సరసం
    అ. అరసం
    ఆ. హర్షం

ఇ. మురిపెం
ఈ. విరసం

87. ఆస్తికుడు
అ. నాస్తికుడు
ఆ. ఆస్థిపరుడు
ఇ. సొంతదారుడు
ఈ. పరాయివాడు

88. చిట్టచివర
అ. చిటారుకొమ్మ
ఆ. మొట్టికాయ
ఇ. చివరికొమ్మ
ఈ. మొట్టమొదట

89. శోకం
అ. దుఃఖం
ఆ. కష్టం
ఇ. ఇష్టం
ఈ. మోదం

90. ఆదరించు
అ. చిగురించు
ఆ. చిరాకుపడు
ఇ. చీదరించు
ఈ. ఆమోదించు

91. అనుగమించు
అ. తిరగబడు
ఆ. అనుగ్రహించు
ఇ. గమనించు
ఈ. ప్రస్తుతించు

92. స్థితప్రజ్ఞుడు
    అ. స్థిరబుద్ధిగలవాడు
    ఆ. చంచలస్వభావుడు
    ఇ. అభిమాని
    ఈ. స్థిరత్వం పాటించేవాడు

93. క్షమించు
    అ. అవమానించు
    ఆ. వదలిపెట్టు
    ఇ. క్షమాపణ
    ఈ. శిక్షించు

94. అస్తమించు
    అ. సాయంత్రం
    ఆ. ఉదయించు
    ఇ. ఉదయం
    ఈ. సూర్యగమనం

95. రహస్యంగా
    ఇ. చాటుకొనగా
    ఆ. దాచుకొనగా
    ఇ. బహిర్గతంగా
    ఈ. విశాలంగా

96. అశాంతి
    అ. గొడవ
    ఆ. కల్లోలం
    ఇ. శాంతి
    ఈ. జుగుప్స

97. చురుకుదనం
    అ. మందకొడి
    ఆ. దిమ్మరితనం

ఇ. సోమరితనం
ఈ. సోమరిపోతు

98. అమృతం
అ. చంద్రుడు
ఆ. సూనృతం
ఇ. తీయదనం
ఈ. విషం

99. సహజం
అ. కృత్రిమం
ఆ. అసహ్యం
ఇ. ప్రకృతి
ఈ. సహజత్వం

100. సులక్షణం
అ. లక్షణం
ఆ. అలక్ష్యం
ఇ. అవలక్షణం
ఈ. సవ్యం

Structure of Language 3
భాషా నిర్మాణం

A. Sentence Completion
వాక్యాలను పూరించడం

Instruction : *In this section, there is a blank to be filled in every question. Choose the most appropriate one among the four alternate words, phrases given below the questions and encircle the letter preceding it or mark in the answer booklet.*

సూచన : *ఈ విభాగంలోని ప్రతి వాక్యంలో ఒక ఖాళీ ఉంది. ఆ వాక్యం కింద ఇచ్చిన నాలుగు ప్రత్యామ్నాయ పదాలు, పదబంధాల నుంచి సరైన సమాధానాన్ని గుర్తించి, ఆ పదం ముందున్న అక్షరానికి సున్నచుట్టండి లేదా సమాధాన పత్రంలో గుర్తుపెట్టండి.*

1. ప్రపంచంలో నీరు లంభించకపోతే ప్రాణికోటికి __________ .
   అ. జీవించలేదు
   ఆ. జీవనం సాగదు
   ఇ. జీవనం ఉంది
   ఈ. జీవనం సాగుతుంది

2. పరుగుపందెంలో విజేత __________ నాకు తెలియదు
   అ. ఎవరెవరు
   ఆ. ఎవరూ కాదు
   ఇ. ఎవరో అన్నారు
   ఈ. ఎవరైంది

3. ఎదురు చూసి చూసి, చివరకు వర్షం __________ రైతులు నాట్లు వేశారు.
   అ. కురవలేదని

ఆ. కురవటంతో
ఇ. కురిసి
ఈ. కురవకపోయినా

4. దేశంలోని రాజకీయపక్షాల ఉపసంఘం కరువు ప్రాంతాలను ___________ .
   అ. సందర్శించాం
   ఆ. సందర్శించింది
   ఇ. సందర్శించాయి
   ఈ. సందర్శించాడు

5. మొన్న జరిగిన సాంస్కృతిక కార్యక్రమానికి ___________
   అ. ఎంతోమంది వచ్చారు.
   ఆ. ఎంతమంది వచ్చారా.
   ఇ. ఎంతమందీ రాకూడదా.
   ఈ. ఎంతమందైనా వచ్చారా.

6. తానురాసిన కథను _________ బాధపడుతున్నాడు.
   అ. ఎవరయినా చదవలేదని
   ఆ. ఎవరూ చదవలేదని
   ఇ. ఎవరయినా చదవలేదేమోనని
   ఈ. ఎవరూ చదివారా అని

7. ఆలోచించకుండా చేసిన పనులవల్ల కలిగిన ________
   అ. ఏర్పడిన పరిణామాలను అనుభవించక తప్పదు.
   ఆ. ఫలితాలకు బాధపడి ప్రయోజనం లేదు.
   ఇ. పరిణామాలతో చింతించి ఏం ప్రయోజనం?
   ఈ. కష్టాలు విచారించటం ఎందుకు?

8. తప్పుచేస్తే అది ఏనాడయినా బయట ___________ తెలుసుకోవాలి.
   అ. పడుతూ తప్పదని
   ఆ. పడితప్పదని
   ఇ. పడక తప్పదని
   ఈ. పడలేక తప్పదని

9. కష్టపడి చేసిన ____________
   అ. పనికి ఫలితం ఉండితీరుతుంది.
   ఆ. చేతలకు ఫలితం ఉండి తప్పదు.
   ఇ. వాడు ఫలితం ఉండకుండా ఉండదు.
   ఈ. చేస్తే ఫలితం ఉండి తీరుతుంది.

10. అతను చెప్పింది బొత్తిగా అర్థంకాదు. ఎందుకంటే అతను ఏ విషయమైనా __________ మాట్లాడతాడు.
   అ. తెలిసీ తెలియకుండా
   ఆ. ఏమీ తెలిసినట్లు
   ఇ. తెలిసి తెలిసి
   ఈ. ఏమీ తెలియకుండా

11. నువ్వు వెంకటేశ్వర్లు గురించి అన్నమాటలు అతనికి ________ అతను చాలా బాధ పడతాడు.
   అ. తెలిసినప్పటికీ
   ఆ. తెలియటం కోసం
   ఇ. తెలిస్తే
   ఈ. తెలుస్తూ

12. ఈ సంవత్సరం కావలసినంత వర్షం కురిసింది, ___________ పంటలు పండలేదు.
   అ. అయితే
   ఆ. అయినా
   ఇ. కాబట్టి
   ఈ. ఫలితంగా

13. సుబ్బారావు ఇప్పుడు ఎక్కడ _____________
   అ. ఉన్నాడేమో?
   ఆ. ఉన్నాడోలేడో?
   ఇ. ఉన్నాడో?
   ఈ. ఉండవచ్చునేమో?

14. ఏమిటి, నీలో నువ్వే ఏదో ________
    అ. మాట్లాడుతున్నావు.
    ఆ. మాట్లాడుకుంటున్నావు.
    ఇ. మాట్లాడిస్తున్నావు.
    ఈ. మాట్లాడబడుతున్నది.

15. _______ ఇద్దరూ దేవాలయాన్ని సందర్శించారు.
    అ. సీతరాములు
    ఆ. సీతారాములు
    ఇ. సీతరాముడు
    ఈ. సీతారాముడు

16. పరీక్ష రాసిన తరువాత మిత్రులందరూ __________వెళ్లారు.
    అ. తన ఇంటికి
    ఆ. తమతమ ఇళ్లకు
    ఇ. వారి ఇంటికి
    ఈ. తన ఇళ్లకు

17. __________తో చేసిన ప్రతిపని సఫలమవుతుంది.
    అ. ప్రమత్తత
    ఆ. నిష్ఫలం
    ఇ. నైపుణ్యం
    ఈ. అశ్రద్ధ

18. చెప్పిన సమయానికి ________ పనిచెయ్యకపోతే మాట పోతుంది.
    అ. ఒప్పిన
    ఆ. ఒప్పుకున్న
    ఇ. చెప్పించుకున్న
    ఈ. తప్పుకున్న

19. భారతదేశం ____________ వ్యవసాయ దేశం.
 అ. ప్రధానంగా
 ఆ. ముఖ్యంగా
 ఇ. ప్రసిద్ధంగా
 ఈ. సామాన్యంగా

20. ____________ కోల్పోయిన హరిశ్చంద్రుడు పరమ సత్యవ్రతుడు.
 అ. నిజ దారాసుతులను
 ఆ. నిజ దారాసుతుణ్ణి
 ఇ. నిజ దారసుతుడుని
 ఈ. నిజ దారసుతులను

21. వాహనాలను అతివేగంగా నడపడం ____________
 అ. ప్రమాదకరమైనవాళ్ళు.
 ఆ. ప్రమాదకరులు.
 ఇ. ప్రమాదకరం.
 ఈ. ప్రమాదకరమైన ప్రజలు.

22. తూర్పుసముద్ర తీరం ____________ మద్రాసు నుంచి కలకత్తా వరకు ట్రంక్‌రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది.
 అ. నుంచి
 ఆ. ద్వారా
 ఇ. వెంట
 ఈ. గుండా

23. ____________ లేని ఆసుపత్రులెందుకు?
 అ. ఏ ఒక్క సౌకర్యమున్నా
 ఆ. ఏ ఒక్క సౌకర్యమూ
 ఇ. ఏ ఒక్క సౌకర్యమో
 ఈ. ఏ ఒక్క సౌకర్యాలో

24. తట్టు వ్యాధి __________ ప్రజలు భయపడి పోతున్నారు.
    అ. సోకుతారని
    ఆ. సోకుతుందని
    ఇ. సోకవద్దని
    ఈ. సోకకూడదని

25. నిరంతర యోగసాధన ___________ ఎన్నో రోగాలు బాగవుతాయి.
    అ. వల్ల
    ఆ. నుంచి
    ఇ. బట్టి
    ఈ. కు

26. మేము ____________ మాట్లాడుకొని ఐదేళ్ళవుతోంది.
    అ. ఒకరితో ఒకరు
    ఆ. ఒకర్నొకరు
    ఇ. ఒకర్నొకరం
    ఈ. ఒకరికొకరు

27. అతను హత్య చేయటం __________ శిక్షకు గురి అయ్యాడు.
    అ. వల్ల
    ఆ. కు
    ఇ. లో
    ఈ. కోసం

28. నాకు ఎర్ర సిరా __________ నల్ల సిరా అంటేనే ఇష్టం.
    అ. కు
    ఆ. వల్ల
    ఇ. కంటే
    ఈ. తో

29. దైవ నిర్ణయం _____________ నువ్వు తప్పించుకోలేవు.
    అ. కన్నా

ఆ. వలన
ఇ. ని
ఈ. తో

30. అతను రైలు పట్టాల __________ నడచి స్టేషన్ చేరుకున్నాడు.
అ. వెంట
ఆ. కింద
ఇ. వైపు
ఈ. ద్వారా

31. నాలుగు రోడ్ల కూడలి ____________ నిల్చున్న పోలీసు చలికి వణుకుతున్నాడు.
అ. పక్కన
ఆ. కింద
ఇ. మూల
ఈ. లో

32. స్నేహితులు నలుగురూ సముద్రం ఒడ్డు ____________ కూర్చున్నారు.
అ. లో
ఆ. మీద
ఇ. కు
ఈ. వైపు

33. నువ్వు కష్టపడి చదివి ________ పరీక్షలో తప్పక పాసవుతావు.
అ. పై
ఆ. తే
ఇ. యుండి
ఈ. నా

34. అమ్మ ఊరి నుంచి వచ్చే __________ టి.వి. కొంటాను.
అ. లోగా
ఆ. లో

ఇ. ఇప్పుడు
ఈ. మునుపు

35. దొంగలు దోచుకొన్న ధనాన్ని పంచుకోవడానికి గుడి ఆవరణ __________ వెళ్లారు.
అ. తో
ఆ. చేత
ఇ. లోకి
ఈ. కోసం

36. స్కూటరు మీద __________ జారి పడ్డాడు.
అ. ను
ఆ. కు
ఇ. వైపు
ఈ. నుంచి

37. తమ్ముడెక్కడికి __________ ఎప్పుడు వస్తాడో? నాకు తెలియదు.
అ. పోయాడో?
ఆ. పోతుందో?
ఇ. పోడో?
ఈ. పోనుందో?

38. ఎందరో రాజులు ఈ పుడమిని పాలించి అనామకులై __________
అ. ప్రఖ్యాతి గాంచారు.
ఆ. ప్రసిద్ధినొందారు.
ఇ. నశించారు.
ఈ. వర్ధిల్లారు.

39. భార్యాభర్తల మధ్య __________ ఉండటం మంచిదికాదు.
అ. అంతఃకలహాలు
అ. సయోధ్య
ఆ. సఖ్యత
ఇ. ప్రేమ

40. అన్ని రకాలుగా విచారించకుండా ఏ పని అయినా __________
అ. చేయవచ్చు.
ఆ. చేయకూడదు.
ఇ. చేయబడును.
ఈ. చేయవచ్చు.

41. ఇప్పటికి __________ తోస్తున్నది.
అ. నాకేమి
ఆ. నాకొకటి
ఇ. నాకేమియు
ఈ. నాకెన్నో

42. మిత్రలాభం __________ మించిన లాభం లేదు.
అ. తో
ఆ. వల్ల
ఇ. కన్నా
ఈ. అందు

43. పక్షులు తాము తెచ్చుకొన్న మేతలో ________ ముసలి గద్దకు పంచియిచ్చాయి.
అ. అంతా
ఆ. కొంత
ఇ. ఏమీ
ఈ. కొన్ని

44. అరణ్యంలో జింక, కాకి మిక్కిలి __________ నివసించాయి.
అ. వైరంతో
ఆ. కోపంతో
ఇ. సఖ్యతతో
ఈ. భయంతో

45. మూర్ఖుడైన పుత్రుడు కలకాలం తల్లిదండ్రుల ________దుఃఖం కలిగిస్తాడు.
  అ. చే
  ఆ. కై
  ఇ. తో
  ఈ. కు

46. ఎటువంటి రత్నమైనా __________ ప్రకాశించదు.
  అ. సానబెట్టకపోతే
  ఆ. సానబెట్టినంతనే
  ఇ. సానబెట్టటంతో
  ఈ. సానబెట్టి

47. సాధు సాంగత్యం ____________ మూలం అని కొందరంటారు.
  అ. సర్వానర్థాలకు
  ఆ. సర్వరోగాలకు
  ఇ. సర్వసంపదలకు
  ఈ. సర్వదుఃఖాలకు

48. తెలివైనవారికి అసాధ్యమైంది ఏదీ __________
  అ. వినదు.
  ఆ. పోదు.
  ఇ. లేదు.
  ఈ. ఉంది.

49. ఎంతటివారికైనా దైవం _________ అయినపుడు సత్ఫలితం ఉండదు.
  అ. ప్రతికూలం
  ఆ. అనుకూలం
  ఇ. తటస్థం
  ఈ. ఆమోదం

50. __________ స్నేహం ఎప్పుడూ చేయరాదు.
   అ. మిత్రుని నుంచి
   ఆ. చపలునితో
   ఇ. దుష్టునికి
   ఈ. రాజుకోసం

51. నీతి నిజాయితి __________ మనిషికి కష్టాలు తప్పవు.
   అ. పడిన
   ఆ. నడిచిన
   ఇ. విరిగిన
   ఈ. లేని

52. __________ సినిమాకు వెళ్లారు.
   అ. బార్యాభర్తలు
   ఆ. భార్య భర్తలు
   ఇ. భార్యా భర్త
   ఈ. భర్త భార్య

53. మామిడిచెట్టు __________ పక్షులున్నాయి.
   అ. కోసం
   ఆ. పైన
   ఇ. కు
   ఈ. వల్ల

54. నా బంధువులు __________ నన్ను ఒంటరివాణ్ణి చేశారు.
   అ. కొందరు
   ఆ. కొన్ని
   ఇ. అందరూ
   ఈ. ఎందరో

55. __________ వలలో తగులుకొంటినే, నేనిప్పుడు ఏం చేయాలి?
   అ. ఆహా!
   ఆ. కుయ్యో!

ఇ. అన్నా!
ఈ. అయ్యో!

56. ఆఫ్రికా ____________ చీకటి ఖండమని కొందరు అంటారు.
అ. ను
ఆ. కు
ఇ. తో
ఈ. లో

57. సింహం ______________ మృగాలు తాముగా వచ్చి ప్రవేశించవు.
అ. నోటిలోకి
ఆ. నోటికోసం
ఇ. నోటిపైన
ఈ. నోటి చేత

58. నగరాల్లో భవనాల స్థానంలో బహుళ అంతస్తులు ____________
అ. వెలిశాయి.
ఆ. దొర్లాయి.
ఇ. కూలాయి.
ఈ. నడిచాయి.

59. అన్ని ప్రాణుల __________ దయగలవానికి స్వర్గం కరతలామలకమని నమ్ముతారు.
అ. కింద
ఆ. కు
ఇ. పట్ల
ఈ. ను

60. చెట్లను నరికేస్తే వాటిపైనున్న పక్షులు దిక్కులు ___________ పోతాయి.
అ. కోసం
ఆ. పట్టి
ఇ. లోపల
ఈ. చే

61. 'భూతబలి' అనే పదానికి భూతం __________ బలి అని అర్థం.
 అ. కోసం
 ఆ. చేత
 ఇ. అందు
 ఈ. తో

62. స్నేహితుడు అంటే కష్టసుఖాలలో __________
 అ. తోడుగా నిలిచేవాడే స్నేహితుడు.
 ఆ. తోడుగా నిలిచేవాడు.
 ఇ. తోడుగా నిలిచేవారే స్నేహితులు.
 ఈ. తోడుగా నిలిచేవారు.

63. ప్రస్తుత విద్యాబోధనలో మౌలికమైన మార్పులు చేస్తేగాని విద్యారంగం ________
 అ. బాగుపడుతుంది.
 ఆ. బాగుపడదు.
 ఇ. బాగుపడాలి.
 ఈ. బాగుపడవచ్చు.

64. ఇలాంటి పరిస్థితిలో నేను చెప్పినా కూడా అంతగా ప్రయోజనం __________
 అ. ఉంటుంది.
 ఆ. ఉండాలి.
 ఇ. ఉండకపోదు.
 ఈ. ఉండదు.

65. ఆ వాతావరణం నీ ఆరోగ్యానికి బొత్తిగా __________.
 అ. సరిపడుతుంది.
 ఆ. సరిపడదు.
 ఇ. సరిపడవచ్చు.
 ఈ. సరిపడాలి.

66. 'అహింస అనేది ఉత్తమ ధర్మం' __________ లోకోక్తి.
 అ. అనేవాడు

ఆ. అనే ఆమె
ఇ. అనేది
ఈ. అనేవారు

67. నేనూ నా స్నేహితుడు సినిమాకు కలసి __________.
అ. వెళ్ళాం.
ఆ. వెళ్ళారు.
ఇ. వెళ్ళాను.
ఈ. వెళ్ళాయి.

68. దేవుడు ________ పూజారి వరమియ్యాడు.
అ. వరమిచ్చిన
ఆ. వరమివ్వక
ఇ. వరమిచ్చినా
ఈ. వరమివ్వబోతే

69. ఎదుటివారు _________ కాదనడం కొందరికి అలవాటు.
అ. చెప్పనిది
ఆ. చెప్పబోయేది
ఇ. చెప్పదలచింది
ఈ. చెప్పింది

70. సత్కార్యాన్ని __________ సంఘీభావం పెంపొందుతుంది.
అ. తలపెడితే తప్ప
ఆ. తలపెడితేనే
ఇ. తలపెట్టకపోతే
ఈ. తలపెట్టనప్పుడే

71. మునులు సంసార __________ అతీతులు.
అ. బంధాలకు
ఆ. బంధాలతో
ఇ. బంధాలను
ఈ. బంధాల గురించి

72. అతను __________ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.
  అ. ఉద్యోగులకు
  ఆ. ఉద్యోగులతో
  ఇ. ఉద్యోగుల మీద
  ఈ. ఉద్యోగులను

73. జాత్యహంకార ప్రభుత్వాల మీద ఆంక్షలు __________ తీర్మానం ప్రవేశపెట్టారు.
  అ. విధించారని
  ఆ. విధించామని
  ఇ. విధించి
  ఈ. విధించాలని

74. తన అర ఎకరం నేల పిల్లల చదువుకోసం తనఖా __________.
  అ. పెట్టదలచుకున్నాడు.
  ఆ. చేయాలనుకున్నాడు.
  ఇ. ప్రారంభించాడు.
  ఈ. పెంచదలచుకున్నాడు.

75. ఎందరో రాజకీయనాయకులు విదేశీ బాంకుల్లో నల్లధనాన్ని __________ వార్త.
  అ. దాస్తామని
  ఆ. దాచుకొన్నారని
  ఇ. పూడ్చిపెట్టారని
  ఈ. నాటిపెట్టారని

76. ఈ పనులు ప్రభుత్వం __________ ప్రతిపాదనలలో లేవు.
  అ. చేయతలపెట్టిన
  ఆ. చేయబోతే
  ఇ. చేయగానే
  ఈ. చేయగోరతలచుకొన్న

77. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు విద్యార్థులకు కనీస సదుపాయాలు __________ లేదు.
  అ. కలిగిస్తూ

ఆ. కలిగించటం
ఇ. కలిగిస్తున్నది
ఈ. కలిగించాలని

78. శిష్యులు తమకంటే గొప్పవారైనపుడు గురువులకు ________
అ. విపరీతమైన ఈర్ష్య కలుగుతుంది.
ఆ. ఎనలేని ఆనందం కలుగుతుంది.
ఇ. శిష్యులతో విరోధం కలుగుతుంది.
ఈ. శిష్యులపై కష్టం కలుగుతుంది.

79. వీరుడైనవాడు రణరంగంలో విజయం పొందాలి, లేదా ________
అ. రణరంగం నుంచి వైదొలగాలి.
ఆ. సైనికులను పురికొల్పాలి.
ఇ. విద్రోహానికి పాల్పడాలి.
ఈ. వీరస్వర్గాన్ని అలంకరించాలి.

80. రాజ్యం వీరభోజ్యం అంటే ________
అ. వీరులు భుజించాలి.
ఆ. వీరులు నశించాలి.
ఇ. వీరులు అనుభవించాలి.
ఈ. వీరులతో నిండి ఉండాలి.

81. ఆంగ్లభాషా సంపర్కంతో తెలుగుభాషకు కలిగిన మేలు ________
అ. తెలుగులో విమర్శనాత్మక రచనలు ప్రారంభమయ్యాయి.
ఆ. అనేకాంగ్ల పదాలు తెలుగులో చేరాయి.
ఇ. ఆంగ్లేయులకు తెలుగు అర్థమైంది.
ఈ. ఆంగ్లభాషను తెలుగు మించిపోయింది.

82. రామరాజ్యం అంటే ________
అ. అన్నం దొరకనిది.
ఆ. ప్రజాస్వామ్యం.

ఇ. సుభిక్ష మైంది.
ఈ. అంతః కలహాలున్నది.

83. రాయలేలిన సీమ __________
అ. రాయలు వెళ్ళిన సీమ.
ఆ. రాయలు పోగొట్టుకున్న సీమ.
ఇ. రతనాల సీమ.
ఈ. రాష్ట్ర సీమ.

84. అష్టదిక్పాలకులు ఎందరు?
అ. ఏడుగురు
ఆ. ఎనమండుగురు
ఇ. తొమ్మండుగురు
ఈ. నలుగురు

85. కాళీయుని సంహరించటం వల్ల కృష్ణుడికి ________ అనే పేరు వచ్చింది.
అ. కాళీయహారకుడు
ఆ. కాళీయ హింసకుడు
ఇ. కాళీ వర్ధనుడు
ఈ. కాళీయమర్దనుడు

86. అజాతశత్రువు అంటే ____________
అ. శత్రువులను జయించినవాడు.
ఆ. శత్రువులు లేనివాడు.
ఇ. శత్రువులను సంహరించినవాడు.
ఈ. మేకలవంటి శత్రువులు కలవాడు.

87. లోక కల్యాణానికి నిస్వార్థంగా సేవచేసిన వారిని ___________ అంటారు.
అ. మహోపాధ్యాయులు
ఆ. మహానుభావులు
ఇ. పరోపకారులు
ఈ. మహాపురుషులు

88. జనని, జన్మభూమి స్వర్గం కంటే __________
    అ. పెద్దవి.
    ఆ. చిన్నవి.
    ఇ. శ్రేష్ఠమైనవి.
    ఈ. పొడవైంది.

89. చిన్నవాడైఉండి కూడా పెద్దపెద్ద మాటలు చెప్పేవాడి గురించి ________అని అంటారు.
    అ. పిట్టపిడికెడు మూతి చారెడు
    ఆ. పిట్టకొంచెం కూత ఘనం
    ఇ. పిట్ట తిండి పిల్లకూడు
    ఈ. పొట్టివానికి పుట్టెడు బుద్ధులు

90. రథగజతురగపదాతి దళాలను ____________అంటారు.
    అ. చతురంగ బలాలు
    ఆ. భుజరంగ బలాలు
    ఇ. క్రమభుజ బలాలు
    ఈ. విజయరంగ బలాలు

91. ప్రాచీనకాలంలో రాజ్యపాలనలో రాజులకు సర్వవిధాల సలహా ఇచ్చేవారిని ________ అని పిలిచేవారు.
    అ. రాజోద్యోగులు
    ఆ. రాజరక్షకులు
    ఇ. సేనాధిపతులు
    ఈ. అమాత్యులు

92. ఈ నాడు దూరదర్శన్ యంత్రాలు విరివిగా __________
    అ. వాడబడుతున్నాయి.
    ఆ. అమ్మబడుతున్నాయి.
    ఇ. వాడుకలోకి వచ్చాయి.
    ఈ. స్థాపింపబడ్డాయి.

93. చిన్నవారికి పెద్దవారు లేఖ రాసినపుడు _________ అని సంబోధిస్తారు.
   అ. మహారాజశ్రీ
   ఆ. మాన్యశ్రీ
   ఇ. బుద్ధిమంతుడైన
   ఈ. చిరంజీవి

94. కుశాగ్రబుద్ధి అంటే మంచి _________ గలవాడు.
   అ. తెలివితేటలు
   ఆ. అతితెలివి
   ఇ. తెలివి తక్కువ
   ఈ. తెలివి మీరిన

95. రాజ్యాధినేతలు విపత్కర పరిస్థితులలో ___________ పరిపాలన సాగించాలి.
   అ. గుండె దిగులుతో
   ఆ. గుండె దిటవుతో
   ఇ. గుండె జబ్బుతో
   ఈ. గుండెకాయతో

96. మాతృభాషను మాతృ దేశాన్ని ____________ అభిమానించాలి.
   అ. సమతలంగా
   ఆ. సమభావంగా
   ఇ. సమానంగా
   ఈ. సమృద్ధిగా

97. భారతజాతి ___________ ప్రపంచ ప్రజలకు ఆదర్శం.
   అ. ఏకతాభావం
   ఆ. ఏకత్వంలో భిన్నత్వం
   ఇ. సమతాభావం
   ఈ. సమైక్యత

98. భారతదేశంలో హిందీ తర్వాత ఎక్కువమంది ________ తెలుగుభాష.
   అ. వ్యవహరించేది

ఆ. మాట్లాడేది
ఇ. నివసించేది
ఈ. తలచేది

99. ప్రజలచేత, ప్రజల కోసం, ప్రజలకు ప్రభుత్వ ఏర్పాటును __________ అంటారు.
అ. నిరంకుశపాలన
ఆ. రిపబ్లిక్ పాలన
ఇ. ప్రజాస్వామ్యపాలన
ఈ. రాజ్యపాలన

100. "కాకి పిల్ల కాకికి ముద్దు" అనేది
అ. జాతీయం
ఆ. సామెత
ఇ. అలంకారం
ఈ. రసం

B. Error detection
తప్పులను గుర్తించండి

Instruction : In each of the sentences given below four words are underlined. From them, choose the underlined form which does not suit to the context in the sentence.

సూచన : కింద ఇచ్చిన ప్రతి వాక్యంలోను నాలుగు పదాల కింద గీతలు గీయడమైంది. వాక్యార్థంలో ఇమడని పదాన్ని గుర్తించి దాని కిందున్న అక్షరానికి సున్న చుట్టండి.

1. మూడు గొప్ప క్షేత్రాల (అ) మధ్య ఉన్నందువల్ల ఆంధ్రదేశం (ఆ) త్రిలింగదేశమని (ఇ) పేరు వచ్చింది (ఈ).

2. తాము ఏమీ చెయ్యకుండానే (అ) ఎన్నో ఘనకార్యం (ఆ) చేశామని చెప్పుకునే వాళ్లంతా (ఇ) కోతలరాయుళ్లు (ఈ).

3. నువ్వు (అ) అంగడికిపోయి (ఆ) కావలసిన (ఇ) సరకులు (ఈ) పట్టుకొనిరండి అని అమ్మ తమ్ముళ్లతో అంది.

4. వరకట్నం (అ) తరతరాల (ఆ) నుంచి మానవ సమాజంలో (ఇ) ఉన్న ప్రచారం (ఈ).

5. అణ్వస్త్రాల తయారీలో (అ) మానవమేధాశక్తి (ఆ) అంతా (ఇ) ధ్వంసమయ్యాయి (ఈ).

6. బాబూ! నేను ఈ రోజు (అ) ఊరికి పోవడం లేదని (ఆ) అమ్మను (ఇ) చెప్పరా (ఈ).

7. పూర్వం శ్రీకృష్ణదేవరాయలు విజయనగర సామ్రాట్టుకు పాలకుడుగా పేరుపొందారు.
అ ఆ ఇ ఈ

8. కురుక్షేత్ర సంగ్రామంచేత 18 అక్షౌహిణుల సైన్యం 18 రోజుల్లో నాశనమైంది.
అ ఆ ఇ ఈ

9. తరతరాలుగా విజయదశమి పండుగనాడు శమీపూజ చేస్తాయి.
అ ఆ ఇ ఈ

10. ఒకప్పుడు విజయనగర వీధుల్లో ముత్యాలు రాసులకు పోసి అమ్మేవాళ్లట.
అ ఆ ఇ ఈ

11. జాతీయ సమైక్యత అంటే అనేక జాతుల కులాల మతాల సమాజాల
అ ఆ ఇ
మధ్య పోరాటం.
ఈ

12. అవధాన విద్యను ఈ నాడు ఎందరూ అవలీలగా చేస్తున్నారు.
అ ఆ ఇ ఈ

13. సీతారామలక్ష్మణులు అరణ్యవాసానికి పోయి పంచవటిలో ఉన్నాడు.
అ ఆ ఇ ఈ

14. రాజ్యాలేలే రావుగారూ, దండాలు పెట్టే దాసయ్యా, తపస్సు చేసే మునీ
అ ఆ
కాయకష్టం చేసే కామయ్యా అంతా ఒకటవుతాడా!
ఇ ఈ

15. రైలుబండి గంటలో ఆలస్యంగా వచ్చింది.
అ ఆ ఇ ఈ

16. అతడిచ్చిన సంజాయిషీ మాకు నచ్చలేదు.
అ ఆ ఇ ఈ

17. జామచెట్లు మామిడి తీగ పూలమొక్కలు మాతోటలో సమృద్ధిగా ఉన్నాయి.
అ ఆ ఇ ఈ

18. మృచ్ఛకటిక నాటకంలో ముఖ్య నాయకుడు వసంతసేన.
అ ఆ ఇ ఈ

19. ఇంతటి విచారభూతమైన విషయాన్ని నేను ఎన్నడూ వినలేదు.
అ ఆ ఇ ఈ

20. ఈ వంతెన కూలిపోగా మళ్లీ 1985లో పునర్నిర్మించారు.
అ ఆ ఇ ఈ

21. సమస్యల నుంచి పరిగెత్తిపోకూడదు ; ఎదుర్కొని పరిష్కారం కావాలి.
అ ఆ ఇ ఈ

22. ఆయన తన ముఖాన్ని అద్దంలో చూస్తున్నావు.
అ ఆ ఇ ఈ

23. నేను చాలా డబ్బులు వెచ్చించి మందులు వాడుతున్నాడు.
అ ఆ ఇ ఈ

24. పిల్లలందరికీ చెరి రెండు మామిడిపళ్లు పంచారు.
అ ఆ ఇ ఈ

25. తెలుగులో మహాభారతాన్ని కవిత్రయం రచించబడింది.
అ ఆ ఇ ఈ

26. తాను ప్రజాసేవకే అంకితం చేస్తాననీ ఆయన నొక్కివక్కాణించారు.
అ ఆ ఇ ఈ

27. ఒత్తిడి వచ్చినప్పుడు మాత్రమే ప్రజా సమస్యను పరిష్కరించటం
అ ఆ ఇ
ప్రభుత్వం పూనుకుంటుంది.
ఈ

28. తన ఉద్యోగకాలంలో ఆయన ఒకసారి అవినీతివల్ల పాల్పడ్డాడు అని
అ ఆ ఇ
తెలియవచ్చింది.
ఈ

29. నేడు స్వార్థపరులైన రాజకీయవేత్తలు కొందరు నేతలుగా పరిగణించ బడుతున్నాయి.
అ ఆ ఇ ఈ

30. అతను బొత్తిగా డబ్బును మంచినీళ్లలా ఖర్చుచేస్తాడు అని అతని తండ్రి
అ ఆ ఇ ఈ
విచారిస్తున్నాడు.

31. సుబ్బారావు హాయిగా అన్నం తింటూ రామారావు ఏదో ఆలోచిస్తున్నాడు.
అ ఆ ఇ ఈ

32. సుగుణ బాగా చదివీ, సుశీల అస్సలు చదవకా పాసు అయింది.
అ ఆ ఇ ఈ

33. ప్రభుత్వ విధానాలవల్ల ప్రజలకు ఎటువంటి మేలు కలగటం లేదని
అ ఆ ఇ
ప్రతిపక్షాలు జరుగుతున్నది.
ఈ

34. తెలిసీ తెలియక మాటలు పనికిరావు అని మనం గుర్తించాలి.
అ ఆ ఇ ఈ

35. మనం అందరికీ మనదేశంపట్ల గౌరవభావం కల్గి ఉండాలనీ మంత్రి
అ ఆ ఇ ఈ
అభిభాషించారు.

36. మనం మొదట ఇద్దరం. ఇప్పుడు వీరిద్దరూ చేరారు కదా! మరి ఇప్పుడు
అ ఆ ఇ
మనం మొత్తం ఎంతోమంది?
ఈ

37. మొన్నటి దాకా నువ్వు విద్యార్థివి. ఇప్పుడు ఉద్యోగివి. నేను అప్పుడూ
అ ఆ ఇ
ఇప్పుడూ విద్యార్థివే.
ఈ

38. నిజాన్ని స్వయంగా తెలుసుకోవటానికి గర్హించాలనీ ఆయన విద్యార్థులకు
అ ఆ ఇ
హితవు చెప్పారు.
ఈ

39. ఇలాంటి ఆనందకరమైన విషయాలతో నేను వినటమే కాదు ఎన్నో సార్లు
అ ఆ ఇ
చూశాను కూడా.
ఈ

40. పిల్లలు పరీక్షలకు వెళ్లటానికి పేపరు కాగితాలు, పెన్సిళ్లు, రబ్బర్లు
అ ఆ ఇ
మొదలైనవి సిద్ధం చేసుకోవాలి.
ఈ.

41. లక్షాధిపతి, శీలవతి అయిన వరుడికి వధువు దొరకడం కష్టమా?
అ ఆ ఇ ఈ

61. మీరు మా ఇంటికి వచ్చి ఒక్కసారైనా భోజనం చేస్తే గాని నేను ఒప్పుకుంటాను.
అ ఆ ఇ ఈ

62. పెద్ద పెద్ద నాయకులు తమ ఉపన్యాసాలలో చెప్పేది ఒకటి, ఆచరణలో
అ ఆ ఇ
చేసేది ఒకటే.
ఈ

63. మీరందరూ మీమీ పనులు చేసుకుంటున్నారు. నేను కూడా తన పని
అ ఆ ఇ ఈ
చేసుకుంటాను.

64. మీరు స్టేషనుకు వెళ్లడానికి ఆటోగాని టాక్సీగాని కూడా కావాలా?
అ ఆ ఇ ఈ

65. కొంత సమయాలలో కొందర్ని మోసగించవచ్చు.
అ ఆ ఇ ఈ

66. ఆయన కోపం బట్టి ఇరుగుపొరుగు వారితో విరోధం తెచ్చుకొన్నాడు.
అ ఆ ఇ ఈ

67. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడం భాషలో దక్షిణ భారత భాషలు.
అ ఆ ఇ ఈ

68. ఇవాళ గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో తప్పకుండా మానాన్నగారో మా బాబాయో
అ ఆ ఇ
వస్తాడు.
ఈ

69. సాహిత్యం బాగా చదివినంత మాత్రాన ఎవరూ పండితుడు కాగలడు?
అ ఆ ఇ ఈ

51. నాగుపాము ప్రాణాంతకమైందే, అందువల్ల దాని విషం మందుల్లో వాడతారు.
(అ) నాగుపాము (ఆ) ప్రాణాంతకమైందే, (ఇ) అందువల్ల (ఈ) మందుల్లో

52. ఈ విషయాలను ఒకర్ని అడిగి తెలిసికొనేవి కావని ఆయనకు చెప్పండి.
(అ) ఈ విషయాలను (ఆ) తెలిసికొనేవి (ఇ) ఆయనకు (ఈ) చెప్పండి.

53. తాజ్‌మహల్‌ను పాలరాతితో కట్టారు. కానీ తెల్లగా ఉంది.
(అ) తాజ్‌మహల్‌ను (ఆ) పాలరాతితో (ఇ) కానీ (ఈ) తెల్లగా ఉంది.

54. రాజుగారు సపరివార సమేతంగా అడివితో వేటకు బయలుదేరారు.
(అ) రాజుగారు (ఆ) సపరివార సమేతంగా (ఇ) అడివితో (ఈ) బయలుదేరారు.

55. విత్తనాల ఎంపికలో రైతులు అణకువ కనపరచటం అవసరం.
(అ) విత్తనాల (ఆ) ఎంపికలో (ఇ) అణకువ (ఈ) అవసరం.

56. సూర్యుడి బరువు, అన్ని గ్రహాలు కలిపిన బరువు వల్ల కూడా చాలా ఎక్కువ.
(అ) సూర్యుడి (ఆ) గ్రహాలు (ఇ) కలిపిన (ఈ) వల్ల

57. మనం ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి కృషి ప్రారంభిస్తే ముప్ఫయ్యేడేళ్ళు గడిచాయి.
(అ) మనం (ఆ) అభివృద్ధికి (ఇ) ప్రారంభిస్తే (ఈ) ముప్ఫయ్యేడేళ్ళు

58. భారత దేశంలోని అలజడులకు పొరుగుదేశాల హస్తం కారణం ఉన్నదని రుజువులు దొరికాయట.
(అ) పొరుగుదేశాల (ఆ) హస్తం (ఇ) కారణం (ఈ) ఉన్నదని

59. మేమిద్దరం భార్యాభర్తలకు మాకు ఇద్దరు పిల్లలు.
(అ) భార్యాభర్తలకు (ఆ) మాకు (ఇ) ఇద్దరు (ఈ) పిల్లలు.

60. అతి త్వరలోనే మళ్ళీ మీ పునరాగమనం కోసం ఎదురు చూస్తూ ఉంటాం.
(అ) అతి త్వరలోనే (ఆ) మళ్ళీ (ఇ) పునరాగమనం (ఈ) చూస్తూ ఉంటాం.

42. ఇట్లా మనిషి నేనింతవరకు ఎక్కడా చూడలేదు.
అ ఆ ఇ ఈ

43. ఇక్ష్వాకుడు తన రాజ్య స్థిరత్వంకోసం ఇతర రాజుల నుంచి వైవాహిక సంబంధాలు ఏర్పరచుకున్నాడు.
అ ఆ ఇ ఈ

44. గంగానది కాలుష్య నివారణకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సత్వర నివారణచర్యలకు చేపట్టనుంది.
అ ఆ ఇ ఈ

45. ప్రైవేటు కంపెనీ తన ఉద్యోగులకు ఇల్లు, పాఠశాల, నీరు మొదలైన సౌకర్యాలను కల్పించారు.
అ ఆ ఇ ఈ

46. అతను పొలం అమ్మగా వచ్చిన డబ్బు పెట్టిన కొట్టు దీవాలా తీసింది.
అ ఆ ఇ ఈ

47. మన సరిహద్దుల నుంచి మిడతలదండు వచ్చిపడి పంటలకు నాశనం చేస్తున్నాయి.
అ ఆ ఇ ఈ

48. కాకి తన గుడ్లనే కాక కోయిల గుడ్లను కూడా పొదుగుతాయి.
అ ఆ ఇ ఈ

49. మేమంతా బిందెలతో నీళ్లు తెస్తాం, మీ అంతా గదులు శుభ్రం చేయండి.
అ ఆ ఇ ఈ

50. క్రమశిక్షణ, పరీక్ష ఫలితాలలో విద్యాలయాల ప్రతిష్ఠ ఆధారపడి ఉంటుంది.
అ ఆ ఇ ఈ

70. కన్యాశుల్కం దురాచారమని మన సంస్కర్తలు భావించాయి.
అ ఆ ఇ ఈ

71. కాలుష్యాన్ని అన్ని రోగాలు వస్తున్నాయంటూ వైద్యనిపుణులు చెబుతున్నారు.
అ ఆ ఇ ఈ

72. సూపర్‌బజారులో మీరు కావలసిన వస్తువులు దొరకుతాయని అనుకుంటాను.
అ ఆ ఇ ఈ

73. నా బజారు పని కాగానే నేను ఇంట్లో రాగలను.
అ ఆ ఇ ఈ

74. తమని వృద్ధిలోకి తెచ్చిన తలిదండ్రులను వృద్ధాప్యంలో చూడడం పిల్లలకు కర్తవ్యం.
అ ఆ ఇ ఈ

75. ఉపాధ్యాయుడు పిల్లలందరినీ ఆవుకోసం వ్యాసం రాయమని చెప్పారు.
అ ఆ ఇ ఈ

76. ఆ పుస్తకం అతనికి అడిగి తెమ్మన్నాను.
అ ఆ ఇ ఈ

77. గాలి చెట్టును కదిలించి ఊపేస్తున్నాడు.
అ ఆ ఇ ఈ

78. డా. సి. నారాయణరెడ్డి కొత్తపాతల కీడు కలయికగా కవితలల్లుతారు.
అ ఆ ఇ ఈ

79. గురజాడ అప్పారావు అయితేనే గుర్తుకొచ్చే నాటకం కన్యాశుల్కం.
అ ఆ ఇ ఈ

80. రుద్రమదేవి ప్రజల్లో దేశభక్తికి పెంపొందించింది.
అ ఆ ఇ ఈ

81. జీవిత సమస్యలను యధార్థంగా చిత్రిస్తున్నారు కథానికలు.
అ ఆ ఇ ఈ

82. ఆంగ్ల భాషను ప్రతిమాటకీ అక్షరక్రమం నేర్చుకోవాలి.
అ ఆ ఇ ఈ

83. భిన్నత్వంలో ఏకత్వంలో ప్రతీక భారతదేశం.
అ ఆ ఇ ఈ

84. జనజీవాల ప్రతిబింబం జానపద సాహిత్యం.
అ ఆ ఇ ఈ

85. క్షేత్ర పర్యటన వల్ల జానపద విజ్ఞానాన్ని సేకరించాలి.
అ ఆ ఇ ఈ

86. భాషలు వేరైనవి భావం ఒక్కటే.
అ ఆ ఇ ఈ

87. ప్రపంచంలో లాలిపాటను పాడే తల్లి ఉండదు.
అ ఆ ఇ ఈ

88. పోతన భాగవతాన్ని తెలుగుకు రాశాడు.
అ ఆ ఇ ఈ

89. ప్రపంచానికి మాతృత్వం ఇచ్చితే తొలి బహుమానం లాలిపాట.
అ ఆ ఇ ఈ

90. నేడు సామాన్యుడి జీవనం దినదిన గండం ఉంది.
అ ఆ ఇ ఈ

91. అయ్యా నీవు ఏడ్చినందువల్ల కన్నీరు వరదతో పొంగింది.
అ ఆ ఇ ఈ

92. పిల్లలు ఆడుకోకూడదని నేను బొమ్మలు కొనాలి.
అ ఆ ఇ ఈ

93. ప్రతి తల్లికీ తమరు బిడ్డ చాలా గొప్ప.
అ ఆ ఇ ఈ

94. దాన ధర్మం చేయడంలో ఘనుడు కర్ణుడు.
అ ఆ ఇ ఈ

95. కార్తీక సంవత్సరం వ్యవసాయదారులకు గడ్డు కాలం.
అ ఆ ఇ ఈ

96. చరిత్ర అధ్యయనం మానవ మనుగడకు తెలుపుతుంది.
అ ఆ ఇ ఈ

97. రాయలసీమలో ప్రధానంగా దొరకాలనే ఆహారం జొన్న రొట్టె.
అ ఆ ఇ ఈ

98. ఉన్నవాళ్లు లేనివాళ్లు అనే భేదం లేని ప్రవర్తించాలి.
అ ఆ ఇ ఈ

99. పిల్లలకు తల్లి మొదలు గురువు.
అ ఆ ఇ ఈ

100. హైదరాబాదు నగరం వివిధ సంస్కృతిలో గొప్ప నిలయం.
అ ఆ ఇ ఈ

C. Sentence Comprehension
వాక్య గ్రాహ్యత

Introduction : In this section, four alternatives are given for every statement. Select the exact statement similar to the meaning of the given statement and encircle the letter preceding it.

సూచన : *ఈ విభాగంలోని ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయ వాక్యాలు ఇవ్వడమైంది. వాటి నుంచి ప్రశ్నతో సమానమైన అర్థమున్న వాక్యాన్ని గుర్తించి, దాని ముందున్న అక్షరానికి సున్న చుట్టండి.*

1. మీరు చేసిన సాయానికి కృతజ్ఞతలు చెప్పడానికి నాకు మాటలు రావడం లేదు.
   అ. మీ సహాయానికి కృతజ్ఞత చెప్పటం నాకు చేతకాదు.
   ఆ. మీకు కృతజ్ఞతలు చెప్పడానికి నా మనస్సు ఉవ్విళ్లూరుతోంది.
   ఇ. మీ సాయానికి కృతజ్ఞతలు చెప్పడానికి నాకున్న భాషా పరిజ్ఞానం చాలడం లేదు.
   ఈ. మీకు నేను సర్వదా ఆనందంతో కృతజ్ఞుడనై ఉంటాను.

2. రాయలు తిమ్మరుసు చేసిన సాయాన్ని మరచి విశ్వాసఘాతకుడయ్యాడు.
   అ. రాయలకు తిమ్మరుసు అపచారం చేశాడు.
   ఆ. తిమ్మరుసు ఎంత సాయం చేసినా రాయలకు విశ్వాసం లేదు.
   ఇ. రాయలకు తిమ్మరుసు చేసిన సాయం అంతా వ్యర్థమైపోయింది.
   ఈ. తిమ్మరుసు తనకు చేసిన మేలు మరచి రాయలు దుష్కార్యానికి పాల్పడ్డాడు.

3. చికాగో మహాసభలో వివేకానందుడు సర్వమత సమానత్వమే హిందూ ధర్మమని చెప్పాడు.
   అ. హిందూ ధర్మం సర్వమత సమానత్వాన్ని ప్రబోధిస్తుందని వివేకానందుడు అన్నాడు.
   ఆ. వివేకానందుని దృష్టిలో మతాలన్నీ ఒకటే.

ఇ. విశ్వమత మహాసభకు వివేకానందుడు హిందూ మత ప్రచారం కోసం వెళ్ళాడు.

ఈ. హిందూ మతానికి ఏ మతమూ సాటిరాదని వివేకానందుడు విశ్వమత మహాసభలో ముచ్చటించాడు.

4. ఈనాటికి కూడా మన సమాజం నుంచి మూఢ విశ్వాసాలు తొలగి పోలేదు.
   అ. ఈ నాటికీ మూఢ విశ్వాసాలు మన సమాజాన్ని వర్ధిల్లజేస్తున్నాయి.
   ఆ. ఇప్పుడు కూడా మన సమాజాన్ని మూఢ విశ్వసాలు పట్టి పీడిస్తూనే న్నాయి.
   ఇ. ప్రస్తుత మన సమాజంలో మూఢ విశ్వాసాలు లేవు.
   ఈ. నేటికీ మనలో మూఢ విశ్వాసాలతో సంఘర్షణ జరుగుతోంది.

5. మన దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసినవారు కీర్తి గడిస్తారు.
   అ. మనదేశ రక్షణకోసం మనం మరణించాలి.
   ఆ. దేశ రక్షణ మన ప్రథమ కర్తవ్యం.
   ఇ. దేశ రక్షణలో ప్రాణాలు పోగొట్టుకున్నవారు కీర్తి గడిస్తారు.
   ఈ. మనం కీర్తి కోసం దేశ రక్షణ చెయ్యాలి.

6. విఘ్నాలు సంభవించినా మనం ప్రారంభించిన పని విడవకూడదు.
   అ. మనం ప్రారంభించిన పనికి విఘ్నాలు రానే వస్తాయి.
   ఆ. ఎన్ని అడ్డంకులు వచ్చినా మనం మొదలు పెట్టిన పనిని మానకూడదు.
   ఇ. విఘ్నాలు సంభవించిన తర్వాత మనం పని ప్రారంభించాలి.
   ఈ. విఘ్నాలు సంభవించకపోయినా మనం పని ప్రారంభించాలి.

7. తనకు ఎన్ని కష్టాలు వచ్చినా మానవుడు స్వధర్మాన్ని వదలకూడదు.
   అ. మానవుడు స్వధర్మంతోపాటు కష్టాలను కూడా పాటించాలి.
   ఆ. మానవుడు తనకు కష్టాలు కలుగకుండా స్వధర్మాన్ని పాటించాలి.
   ఇ. ఎన్ని బాధలు కలిగినా మానవుడు స్వధర్మాన్ని పాటించాలి.
   ఈ. మానవుడు తనకు కష్టాలు రాకపోతే స్వధర్మాన్ని పాటించాలి.

8. సింధునాగరకతలోని కొన్ని అంశాలు బాబిలోనియా నాగరకతతో పోలి ఉన్నాయి.
   అ. బాబిలోనియా నాగరికతకూ సింధునాగరకతకూ కొన్ని పోలికలున్నాయి.
   ఆ. సింధునాగరకతా బాబిలోనియా నగరకతా ఒకటే.

ఇ. సింధునాగరకతా బాబిలోనియా నాగరకతలు వేరు వేరు.

ఈ. సింధునాగరకత అన్ని విధాలుగానూ బాబిలోనియా నాగరకతను పోలి ఉందని చెప్పలేం.

9. విపరీతమైన ఆత్మవిశ్వాసం ఉండటంవల్ల అతను పొరపాట్లు చేసే అవకాశం ఉంది.

అ. ఆత్మవిశ్వాసం వల్ల అతను పొరపాట్లు చేసే అవకాశం లేదు.

ఆ. ఆత్మవిశ్వాసం లేనందువల్ల అతను పొరపాట్లు చేసే అవకాశం లేదు.

ఇ. విపరీతమైన ఆత్మవిశ్వాసం కలవాడు తప్పిదాలు చెయ్యవచ్చు.

ఈ. ఆత్మవిశ్వాసం లేనంత మాత్రాన పొరపాట్లు జరుగుతాయి అనడానికి వీలులేదు.

10. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత మనం శ్రేయోరాజ్యం వైపు కొంత పురోగమించాం.

అ. శ్రేయోరాజ్య స్థాపనకు, స్వాతంత్ర్యానికి అవినాభావ సంబంధం ఉంది.

ఆ. శ్రేయోరాజ్య స్థాపనలో మనం ముందడుగు వేయడం లేదు.

ఇ. శ్రేయోరాజ్య స్థాపన జరిగాక మన స్వాతంత్ర్యం వృద్ధిచెందింది.

ఈ. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత మనం శ్రేయోరాజ్య స్థాపనలో కొంత ముందడుగు వేశాం.

11. కౌటిల్యుడు రాసిన అర్థశాస్త్రం నేటికీ పరమ ప్రమాణ గ్రంథం.

అ. కౌటిల్యుని అర్థశాస్త్రం కోర్టులో ప్రమాణం చేసే గ్రంథాలలో ఒకటి.

ఆ. చాణుక్యుడు ప్రమాణమవడంవల్ల అతని అర్థశాస్త్రం ప్రాముఖ్యాన్ని వహించింది.

ఇ. కౌటిల్యుని అర్థ శాస్త్రం అత్యంత ప్రమాణ గ్రంథం.

ఈ. కౌటిల్యుడు ఏనాడో రాసిన అర్థశాస్త్రం ఇప్పటికి పరమ లక్ష్య గ్రంథం కాదు.

12. సత్య వాక్పాలనకు ఇప్పటికీ హరిశ్చంద్రుణ్ణే చెప్పుకుంటాం.

అ. సత్యనిష్ఠగల హరిశ్చంద్రుడే నేటికీ మనకు స్మరణీయుడు.

ఆ. సత్య వాక్పాలకులను హరిశ్చంద్రునితో పోల్చడం జరుగుతున్నది.

ఇ. హరిశ్చంద్రుని వల్ల సత్యాన్ని నేటికినీ స్మరిస్తున్నాం.

ఈ. సత్యానికి హరిశ్చంద్రునికీ సన్నిహిత సంబంధం ఉంది.

13. సిద్ధప్ప భరతశాస్త్రాన్ని నేర్చుకున్న తర్వాత సిద్ధేంద్రయోగి అయి కూచిపూడి నృత్య సంప్రదాయాన్ని నెలకొల్పాడు.

    అ. భరతుని నాట్యశాస్త్ర సారాన్ని గ్రహించిన సిద్ధప్ప సిద్ధేంద్రయోగి అయిన తర్వాత కూచిపూడినాట్య పద్ధతికి ఆద్యుడయ్యాడు.

    ఆ. సిద్ధేంద్రయోగి కూచిపూడి నాట్య సంప్రదాయాన్ని అనుసరించిన సంప్రదాయ నృత్యంగా భరతనాట్యాన్ని ప్రారంభించాడు.

    ఇ. సిద్ధప్పగా మారిన సిద్ధేంద్రయోగి భరతుని శాస్త్రాన్ని అధ్యయనం చేసి కూచిపూడినాట్య పద్ధతిని ప్రవేశపెట్టాడు.

    ఈ. కూచిపూడి భరతశాస్త్ర విద్య సిద్ధేంద్రయోగి వల్ల నాట్యశాస్త్రం ప్రచారంలోనికి వచ్చింది.

14. మహాత్ముని నాయకత్వంలో సాగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న వారెందరో కారాగారాల పాలయ్యారు.

    అ. క్విట్ ఇండియా ఉద్యమంలో ఎందరో కారాగార బద్ధులు అవడం వల్ల మహాత్ముని నాయకత్వాన్ని అంగీకరించారు.

    ఆ. మహాత్ముని నాయకత్వంలో ఎందరో కారాగార బద్ధులై క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు.

    ఇ. క్విట్ ఇండియా ఉద్యమంలో మహాత్ముని నాయకత్వంలో ఎందరో కారాగార బద్ధులై పాల్గొన్నారు.

    ఈ. మహాత్ముడు సాగించిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్న చాలామంది కారాగారబద్ధులయ్యారు.

15. రాయలసీమలో వజ్రకరూరు ప్రాంతంలో వజ్రాల గనులున్నాయని ప్రతీతి.

    అ. వజ్రాల గనులున్న వజ్రకరూరు రాయలసీమ ప్రాంతంలో ఉంది.

    ఆ. రాయలసీమకు చెందిన వజ్రకరూరు ప్రాంతంలో వజ్రాల గనులు ఉన్నాయని వాడుక.

    ఇ. వజ్రకరూరు రాయలసీమ ప్రాంతంలో వజ్రాల గనులతో నిండి ఉంది.

    ఈ. వజ్రాల గనులున్నట్లు ప్రతీతి బడసిన రాయలసీమ వజ్రకరూరు ప్రాంతంలోనిది.

16. ఎల్లోరా శిల్పాలు బుద్ధుడి జాతక కథలతో నిండి ఉన్నాయి.

    అ. ఎల్లోరా శిల్పాల్లోని అందానికి కారణం అంతా బుద్ధుని జాతక కథలే.

ఆ. బుద్ధుని జాతక కథల సౌందర్యమే ఎల్లోరా శిల్పాలు.

ఇ. బుద్ధుడి జాతక కథలతో కూడిన ఎల్లోరా శిల్పాలు చాలా అందంగా ఉన్నాయి.

ఈ. ఎల్లోరా శిల్ప జాతక కథలు బుద్ధుడి అందంతో నిండి ఉన్నాయి.

17. మన సమాజంలో కొందరు ఎదుటివారి మనస్సులను సూటిపోటి మాటల్తో గాయపరుస్తూ ఉంటారు.

అ. ఎదుటివారి మనస్సులను సూటిపోటి మాటల్తో గాయపరచడమే సమాజం పని.

ఆ. కొందరు సమాజాన్ని ఎప్పుడూ సూటిపోటి మాటల్తో గాయపరుస్తూ ఉంటారు.

ఇ. ఎదుటివారి మనస్సులను సూటిపోటి మాటల్తో గాయపరుస్తూ ఉండటమే మన సమాజంలో కొందరి పని.

ఈ. మన సమాజంలో కొందరు ఎప్పుడూ ఎదుటివారిని మాటలంటారు.

18. నవభారతంలో శాస్త్ర విజ్ఞానం బాగా వృద్ధిచెందినప్పటికీ మనశ్శాంతి కరువైంది.

అ. శాస్త్ర విజ్ఞానం ఎంతో వృద్ధిచెందటం వల్ల నవభారతంలో మనశ్శాంతి కరువైంది.

ఆ. శాస్త్ర విజ్ఞానం అభివృద్ధిచెందుతున్నప్పటికీ నవభారతంలో మనశ్శాంతి తగ్గిపోయింది.

ఇ. శాస్త్ర విజ్ఞానం కరువై నవభారతంలో మనశ్శాంతి వృద్ధిచెందింది.

ఈ. మనశ్శాంతి కోసం శాస్త్ర విజ్ఞానం తగ్గిపోయి నవభారతం వృద్ధిచెందింది.

19. శాంతి, సహనం, విచక్షణలో మానవ విజ్ఞాన వికాసానికి సోపానాలు.

అ. మానవ విజ్ఞానాభివృద్ధికి శాంతి, ఓర్పు, మంచిచెడుల పరిశీలనలు కొంత అవసరం.

ఆ. శాంతి, సహనం, విచక్షణా జ్ఞానాలు అంటేనే మానవ విజ్ఞాన వికాసం.

ఇ. శాంతి, సహనం, విచక్షణతో మానవ విజ్ఞానం ముడిపడి ఉంది.

ఈ. మానవ విజ్ఞాన వికాసానికి శాంతి, సహనం, విచక్షణలు అవసరం.

20. మంచిగా మాట్లాడే వారంతా మంచివారేనని అనుకోనక్కర్లేదు.

అ. మంచిగా మాట్లాడేవారంతా మంచివారు కాదని అనుకోవాలి.

ఆ. మంచిగా మాట్లాడని వారంతా మంచివారని అనుకోవాలి.

ఇ. మంచివారే మంచిగా మాట్లాడ్తారు అని అనుకోకూడదు.

ఈ. మంచివారే మంచిగా మాట్లాడతారని అనుకోవాలి.

21. ఆయనకు పదిమందితో మాట్లాడటం అంటే ఇష్టం.

అ. ఆయన పదిమందితోనే మాట్లాడతారు; అంతకుమించి మాట్లాడరు.

ఆ. ఆయనకు `పదిమందితో మాట్లాడటం ' అని ఎవరైనా అంటే ఇష్టం.

ఇ. ఆయనకు పదిమందితో ఇతరులు మాట్లాడటం ఇష్టం.

ఈ. ఆయనకు ఇతరులతో మాట్లాడటం ఇష్టం.

22. అతను పట్టిందల్లా బంగారమవుతుంది.

అ. అతను వస్తువులను పట్టుకుంటే అవి బంగారంలా మారుతున్నాయి.

ఆ. అతను తలపెట్టిన పనులు కలిసివస్తున్నాయి.

ఇ. అతను బంగారం తయారుచేస్తున్నాడు.

ఈ. అతనికేవో మహిమలున్నాయి.

23. "పాప ఇప్పటిదాకా నిద్రపోయినట్లున్నది" అని సుగుణ అన్నది.

అ. పాప ఇప్పటిదాకా నిద్రపోవటం సుగుణ చూసింది.

ఆ. పాప ఇప్పటిదాకా నిద్రపోయింది అని సుగుణకు ఎవరో చెప్పారు.

ఇ. పాప ఇప్పటిదాకా నిద్రపోయిందని సుగుణ అనుకుంటున్నది.

ఈ. పాప ఇప్పటిదాకా నిద్రపోయిందని సుగుణకు బాగా తెలుసు.

24. "ఎవరో వచ్చారు" అని గోపి అన్నాడు.

అ. వచ్చిన వ్యక్తి గోపికి తెలియదు.

ఆ. వచ్చిన వ్యక్తి గోపికి తెలుసు.

ఇ. వచ్చిన వ్యక్తికి గోపి తెలుసు.

ఈ. వచ్చిన వ్యక్తి గోపికి తెలుసో తెలియదో మనకు తెలియదు.

25. ఆయన ఇల్లు కొనబోతున్నాడు.

అ. అయన ఇల్లు కొనే పనిమీద వెళ్తున్నాడు.

ఆ. ఆయన ఇల్లు కొనే ప్రయత్నంలో ఉన్నాడు.

ఇ. ఆయన ఇల్లు కొనాలనుకున్నాడు.

ఈ. ఆయన ఇల్లు కొనవచ్చు ; కొనకపోవచ్చు.

26. రవి ఎప్పుడూ బెంగుళూరులో లేడు.
   అ. రవి కొన్ని రోజుల క్రితం బెంగుళూరులో లేడు.
   ఆ. రవి ఇప్పుడు బెంగుళూరులో లేడు.
   ఇ. బెంగుళూరులో రవి ఇంతకు ముందూ లేడు ; ఇప్పుడూ లేడు ; ఇకముందూ ఉండడు.
   ఈ. బెంగళూరులో రవి ఇంతకు మూందూ లేడు ; ఇప్పుడూ లేడు.

27. సుబ్బారావు బాగా మాట్లాడ్తాడు ; అలా ఎవరు మాట్లాడగలరు?
   అ. సుబ్బారావును ఎవరు బాగా మాట్లాడగలరు?
   ఆ. సుబ్బారావులాగా ఎవరు మాట్లాడగలరు?
   ఇ. సుబ్బారావుగా ఎవరు మాట్లాడగలరు?
   ఈ. సుబ్బారావుతో ఎవరు మాట్లాడగలరు?

28. నేను మాట్లాడిన కొద్దీ అతనికి కోపం వస్తుంది.
   అ. నేను మాట్లాడితే అతనికి కొంత కోపం వస్తుంది.
   ఆ. నేను మాట్లాడితేనే అతనికి కోపం వస్తుంది.
   ఇ. నేను కొద్దిగా మాట్లాడితే అతనికి కోపం వస్తుంది.
   ఈ. నేను మాట్లాడితే అతనికి కొద్దిగా కోపం వస్తుంది.

29. నేను వేణుకు ఒక పని చేసిపెట్టాను.
   అ. పని చేసింది నేను ; అది వేణు కోసం.
   ఆ. పని నేను చేశాను ; అది వేణు దగ్గర.
   ఇ. పని వేణు చేశాడు ; అలా చెయ్యమని నేనే చెప్పాను.
   ఈ. నేనూ వేణూ కలిశాం ; ఒక పని చేశాం.

30. గోపి నన్ను మాట్లాడనిచ్చాడు.
   అ. గోపి నన్ను మాట్లాడటానికిచ్చాడు.
   ఆ. గోపి నా చేత మాట్లాడించాడు.
   ఇ. నేను మాట్లాడటానికి గోపి వీలు కలిగించాడు.
   ఈ. నేను మాట్లాడటానికి గోపి ఒక విషయం ఇచ్చాడు.

31. శాతవాహన రాజుల్లో శ్రీముఖుడు ఒకడు.
    అ. శ్రీ ముఖుడు ఒక శాతవాహనుడు.
    ఆ. శాతవాహన సామ్రాజ్యాన్ని పరిపాలించిన రాజుల్లో శ్రీముఖుడు ఒకడు.
    ఇ. చాలామంది శాతవాహనులున్నారు, వారిలో శ్రీముఖుడు ఒకడు.
    ఈ. ఒకడు శ్రీముఖుడు ఒక ఆంధ్రరాజు.

32. రాజు సభలో ప్రవేశించినదే తడవుగా సభాసదులు జయజయ ధ్వానాలు చేశారు.
    అ. రాజుసభలో ప్రవేశించాడు, ఆ తర్వాత సభాసదులు జయజయ ధ్వానాలు సలిపారు.
    ఆ. రాజు సభలో ప్రవేశించిన తర్వాత సభికులు జయజయ ధ్వానాలు చేశారు.
    ఇ. రాజు సభలో ప్రవేశించిన వెంటనే ప్రజలు జయజయ ధ్వానాలు సలిపారు.
    ఈ. రాజు సభలో ప్రవేశించాడో లేదో సభికులు జయజయ ధ్వానాలు సలిపారు.

33. భారతదేశం బహుభాషా సంస్కృతీ మతాల నిలయం.
    అ. భారతదేశంలో బహుభాషల సంస్కృతులు, మతాలు ఉన్నాయి.
    ఆ. భారతదేశం చాలా భాషల సంస్కృతులను, మతాలను పొందినది.
    ఇ. భారతదేశం బహు భాషలకు, సంస్కృతులకు, మతాలకు నిలయం.
    ఈ. భారతదేశం చాలా భాషల సంస్కృతులకు, మతాలకు నిలయం.

34. వింధ్యపర్వతాల ఉత్తర భాగం ఆర్యావర్తం లేదా ఉత్తర భారతం అని, దక్షిణ భాగం దక్షిణ భారతం అని పిలవబడుతోంది.
    అ. వింధ్యపర్వతాలకు ఉత్తర భాగంలో ఆర్యావర్తముంది.
    ఆ. ఉత్తర భారతానికి ఉత్తర భాగంలో ఆర్యవర్తముంది.
    ఇ. దక్షిణ భారతానికి దక్షిణం ఉత్తర భారతముంది.
    ఈ. వింధ్యపర్వతాలు ఉత్తర దక్షిణాల్లో ఉన్నాయి.

35. ఆవులూ గేదెలే కాదు ఆకలి కూడా చచ్చింది ఆ జిల్లా ప్రజల్లో.
    అ. ఆవులూ, గేదెలతో పాటు ఆ జిల్లా ప్రజల ఆకలీ చచ్చింది.
    ఆ. ఆవూ గేదెలూ ఆ జిల్లా ఆకలి ప్రజలూ చచ్చారు.
    ఇ. ఆ జిల్లా ఆవులూ, గేదెలూ ఆకలీ ప్రజల్లో చచ్చాయి.
    ఈ. ఆవులూ గేదెలూ పోగా ఆ జిల్లా ప్రజలు ఆకలిని చంపారు.

36. గొడవలు జరగగానే స్థానికులైన రౌడీలందర్నీ అదుపులోకి తీసుకున్నారు.
    అ. గొడవలు జరగటానికి కారణం రౌడీలను అదుపులోకి తీసుకోవటం.
    ఆ. గొడవలు జరిగిన వెంటనే రౌడీలను అదుపులోకి తీసుకున్నారు.
    ఇ. గొడవలు జరిగిన వెంటనే రౌడీలు అదుపులోకి తీసుకున్నారు.
    ఈ. గొడవలు జరుగుతాయనగా రౌడీలను అదుపులోకి తీసుకున్నారు.

37. ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలాంటి వ్యాధినిరోధక ఔషధాలూ లేవట.
    అ. ఏ ఒక్క వ్యాధినిరోధక ఔషధమూ ఆ ప్రభుత్వ ఆస్పత్రిలో లేవన్నారు.
    ఆ. వ్యాధినిరోధక ఔషధాలు లేక అది ప్రభుత్వ ఆసుపత్రి.
    ఇ. అది ప్రభుత్వ ఆసుపత్రి కాబట్టి ఎలాంటి ఔషధాలూ లేవట.
    ఈ. ఎలాంటి ఔషధాలూ ఉండవు కాబట్టి అది ప్రభుత్వ ఆసుపత్రి.

38. ఆ దేశంతో మనకున్న సంబంధాలను బట్టి ఈ కాంట్రాక్టు మరొక దేశంతో కుదుర్చుకోలేని పరిస్థితి. ఈ సమస్య చాలా సున్నితమైంది!
    అ. రెండు దేశాలమధ్య సంబంధాలు అంతంత మాత్రంగా ఉన్నాయి.
    ఆ. ఇంకో దేశంతో కాంట్రాక్టు కుదుర్చుకుంటే పై దేశం చాలా తీవ్రంగా స్పందిస్తుందని స్పష్టంగా చెప్పొచ్చు.
    ఇ. కాంట్రాక్టు ఒక సున్నితాంశంమీద ఆధారపడి లేదు అని తెలుస్తుంది.
    ఈ. ఇంకో దేశంతో కాంట్రాక్టు కుదుర్చుకుంటే పై దేశం ఎలా స్పందిస్తుందో చెప్పటం కష్టం.

39. హిందీ చిత్రాలకు హిందీ ప్రేక్షకులకన్నా హిందీయేతర ప్రేక్షకుల నుంచే ఎక్కువ డబ్బు వసూలు అవుతుంది.
    అ. హిందీ ప్రేక్షకులు హిందీ చిత్రాలు సరిగా చూడరు.
    ఆ. హిందీ చిత్రాలను హిందీయేతర ప్రేక్షకులే చూస్తారు.
    ఇ. హిందీయేతర ప్రేక్షకుల సంఖ్య ఎక్కువ.
    ఈ. హిందీయేతర ప్రేక్షకులే అధిక సంఖ్యలో హిందీ చిత్రాలు చూస్తారు.

40. సందర్భోచితంగా మాట్లాడడం వాడికిరాదు.
    అ. సందర్భానికి తగినట్లు మాట్లాడటం వాడికి రాదు.
    ఆ. వాడు ఉచితానుచితాలు తెలిసి మాట్లాడతాడు.

ఇ. ఎప్పుడేం మాట్లాడతాడో వాడికే తెలుసు.
ఈ. వాడికి నోటికి వచ్చినట్టు మాట్లాడతాడు.

41. రాజ్యంలో సంక్షోభం ఏర్పడటంవల్ల , చాళుక్య రాజకుమారులు చోళరాజ్యంలో తలదాచుకున్నారు.
అ. చోళరాజ్యంలో చాళుక్య రాకుమారులు కాలం గడిపారు.
ఆ. చాళుక్య రాకుమారులు చోళరాజ్యంలో దాక్కొని ప్రాణాలు కాపాడుకున్నారు.
ఇ. చాళుక్య రాకుమారులు చోళరాజ్యంలో మారు వేషంలో ఉన్నారు.
ఈ. చాళుక్య రాకుమారులు చోళరాజ్యంలో అంతఃపురంలో దాక్కున్నారు.

42. నీరులేక పోతే ప్రపంచమే లేదు.
అ. ప్రపంచానికి నీరు ఆధారం.
ఆ. నీటికి ప్రపంచం ఆధారం.
ఇ. నీరూ ప్రపంచం కలిసి ఉన్నాయి.
ఈ. నీరు లేకపోతే జీవనం సాగదు.

43. `తెలుగు పలకడం ఎంత సులభమో నేర్చుకోవడం కూడా అంతే సులభం'
అ. తెలుగు పలకడంలో కొంత కష్టముంది. అలాగే నేర్చుకోవడంలో కూడా.
ఆ. తెలుగు పలకడం చాలా తేలిక అదేవిధంగా నేర్చుకోవడం కూడా.
ఇ. తెలుగు పలకడం, నేర్చుకోవడం క్లిష్టం.
ఈ. తెలుగు పలకడం, నేర్వడం అసాధ్యం.

44. వ్యాస భారతంలో గీతోపదేశం ఒక ముఖ్య ఘట్టం.
అ. వ్యాస భారతంలో గీతోపదేశం అన్నిటికన్నా ముఖ్యమైంది.
ఆ. వ్యాసుడి రచనలో గీతోపదేశం అతి ముఖ్యమైంది.
ఇ. గీతోపదేశం వ్యాస భారతంలో అత్యుత్తమమైంది.
ఈ. వ్యాస భారతంలో భగవద్గీతను బోధించటం ఒక ముఖ్యమైన సన్నివేశం.

45. నీలగిరి కొండలు తూర్పు పశ్చిమ కనుమల కూడలిలో ఉన్నాయి
అ. నీలగిరి కొండలు కొన్ని తూర్పు కనుమలలోను కొన్ని పశ్చిమ కనుమలలోను ఉన్నాయి.
ఆ. నీలగిరులు తూర్పు కనుమలలోని భాగాలు.

ఇ. నీలగిరులు తూర్పు పశ్చిమ కనుమలు కలిసే చోట ఉన్నాయి.

ఈ. నీలగిరి కొండలు తూర్పు పశ్చిమ కనుమల చివర ఉన్నాయి.

46. తెలుగు అధికార భాష కనుక ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ తెలుగులోనే జరగాలని ప్రభుత్వం ఆదేశించింది.

అ. తెలుగు అధికారభాష కాబట్టి అందరూ తెలుగులోనే మాట్లాడాలని ప్రభుత్వం ఆదేశించింది.

ఆ. రాష్ట్ర అధికార భాష తెలుగు కాబట్టి ప్రభుత్వ కార్యాలయ భాషగా తెలుగు ఉండాలని ప్రభుత్వ ఆదేశం.

ఇ. రాష్ట్రభాష తెలుగు కాబట్టి రాష్ట్రంలోని ప్రజలందరూ తెలుగులోనే మాట్లాడాలని ప్రభుత్వం ఆదేశం.

ఈ. తెలుగువారికి అధికార భాష తెలుగు, కనుక వాళ్ళు తెలుగులోనే పని చేయాలని ప్రభుత్వపు ఉద్దేశం.

47. వ్యాయామ కళాశాలలో చేరదలచుకొన్నవారికి శరీర దార్ఢ్యం అవసరం.

అ. వ్యాయామం చేయదలచుకుంటే శరీరంలో మంచి శక్తి ఉంటుంది.

ఆ. శరీర దార్ఢ్యం లేకపోతే వ్యాయామ కళాశాలలో చేరాలనుకోవటం వ్యర్థం.

ఇ. వ్యాయామ కళాశాలకు శరీర దార్ఢ్యం అవసరం.

ఈ. శరీర దార్ఢ్యానికి వ్యాయామ కళాశాలకు చాలా సంబంధం.

48. ప్రజలందరూ నిస్వార్థంగా పాటు పడితేనే దేశం ప్రగతిపథంలో పయనించగలదు.

అ. ప్రజలందరూ నిస్వార్థంగా పాటుపడితే తప్ప దేశం అభివృద్ధి చెందదు.

ఆ. దేశం ప్రగతిపథంలో కొనసాగడానికి ప్రజలలో స్వార్థం ఉండకూడదు.

ఇ. స్వార్థంతో ప్రజలు పని చేస్తేనే దేశం ప్రగతిని సాధిస్తుంది.

ఈ. నిస్వార్థంతో పనిచేసే ప్రజలుంటేనే దేశం ప్రగతిపథంలో పయనించదు.

49. కుమ్మి, గొబ్బి, బతుకమ్మ మొదలైన బృంద నృత్యాలు స్త్రీలచే మాత్రమే ప్రదర్శింపబడతాయి.

అ. కుమ్మి, గొబ్బి, బతుకమ్మ మొదలైన బృంద నృత్యాలు స్త్రీలు మాత్రమే ప్రదర్శింపబడతాయి.

ఆ. కుమ్మి, గొబ్బి, బతుకమ్మా మొదలైన బృంద నృత్యాలు స్త్రీలు మాత్రమే ప్రదర్శిస్తారు.

ఇ. కుమ్మి, గొబ్బి, బతుకమ్మ మొదలైన బృంద నృత్యాలు స్త్రీలచే మాత్రం ప్రదర్శిస్తారు.

ఈ. బృంద నృత్యాలైన కుమ్మి, గొబ్బి, బతుకమ్మపాటలు స్త్రీలచే మాత్రమే ప్రదర్శింపబడవు.

50. ఉత్తర రామాయణం వ్యావహారిక వచన శైలిలో రచింపబడిన పౌరాణిక గ్రంథం

అ. ఉత్తర రామాయణం చేత వ్యవహారిక శైలిలో రచింపబడిన పౌరాణిక గ్రంథం.

ఆ. ఉత్తర రామాయణంలో వ్యవహారిక శైలిచే రచింపబడిన పౌరాణిక గ్రంథం.

ఇ. పౌరాణిక శైలి చేత రచింపబడిన వ్యావహారిక ఉత్తర రామాయణ గ్రంథం.

ఈ. ఉత్తర రామాయణం వ్యావహారిక శైలిలో విరచితమైన పౌరాణిక గ్రంథం.

51. కాళిదాసు రచించిన కావ్యాల్లో అభిజ్ఞాన శాకుంతలం శ్రేష్ఠమైంది.

అ. కాళిదాసు కావ్యాలు ఏవీ శ్రేష్ఠమైనవి కావు.

ఆ. కాళిదాసు ఇతర కావ్యాలకంటే అభిజ్ఞాన శాకుంతలం గొప్పది.

ఇ. కాళిదాసు కావ్యాలకంటే ఏ ఇతర కావ్యం గొప్పది కాదు.

ఈ. కాళిదాసు అన్ని కావ్యాలూ గొప్పవే.

52. ప్రపంచంలో హిమాలయ పర్వతాలు ఎత్తైనవి.

అ. ప్రపంచంలో హిమాలయాలకంటే ఎత్తైన పర్వతాలున్నాయి.

ఆ. హిమాలయాలకంటే ఎత్తైన పర్వతాలు ప్రపంచంలో లేవు.

ఇ. హిమాలయాలంత ఎత్తైన పర్వతాలు చాలా ఉన్నాయి.

ఈ. హిమాలయాలు ప్రపంచంలోనే చిన్న పర్వతాలు.

53. దుర్యోధనునికంటే భీముడు బలమైనవాడు.

అ. దుర్యోధనుడు భీముని కంటే బలం కలవాడు.

ఆ. భీముడు దుర్యోధనుడంత బలమైనవాడు.

ఇ. దుర్యోధనుని కంటే భీముడు శక్తిమంతుడు.

ఈ. దుర్యోధనుని కంటే భీముడు బలహీనుడు.

54. ప్రపంచంలో అత్యంత సుందరమైన ప్రదేశం కాశ్మీరం.
    అ. ప్రపంచంలో కాశ్మీరు అందమైన ప్రదేశం కాదు.
    ఆ. ఏ ప్రదేశమూ కాశ్మీరం కంటే అందమైనదే.
    ఇ. కాశ్మీరం కంటే అందమైన ప్రదేశం ప్రపంచంలో లేదు.
    ఈ. కాశ్మీరం లాగా అందమైన ప్రదేశాలు ప్రపంచంలో చాలా ఉన్నాయి.

55. కాశ్మీరం లాగా అందమైన ప్రదేశాలు ప్రపంచంలో చాలా ఉన్నాయి.
    ఎవరి మాతృదేశం వాళ్ళకు పూజ్యమైంది.
    అ. ఇతరుల మాతృదేశం మనకు పూజ్యమైంది.
    ఆ. ఎవరు పుట్టిన దేశం వాళ్ళకు పవిత్రమైంది.
    ఇ. ఇతరుల దేశం మనకు పవిత్రమైంది.
    ఈ. మన మాతృదేశం మనకు పవిత్రమైంది కాదు.

56. ప్రతిదినం ఉత్త పెరుగన్నమే తిని బతకాలంటే ఎటువంటివాడికైనా కష్టమే.
    అ. పెరుగన్నమే తిని ఎవడైనా బతకగలడా!
    ఆ. పెరుగన్నమే ప్రతిదినం తినటం సాధ్యమే.
    ఇ. ప్రతిదినం పెరుగన్నమే తింటే ఏ మనిషీ బ్రతకడు.
    ఈ. ఎవ్వరికైనా రోజూ పెరుగన్నం తినాలంటే విసుగు.

57. రోజూ ధరలు పెరుగుతున్నప్పుడు జీతాలుపెంచి మాత్రం ఏమి ప్రయోజనం?
    అ. ధరలు పెరుగుతున్నాయి, జీతాలూ పెరుగుతున్నాయి. అదే ప్రయోజనం.
    ఆ. ధరలను అరికట్టలేనప్పుడు జీతాలను పెంచి ప్రయోజనం లేదు.
    ఇ. జీతాలు ధరలు పెరిగితే మంచిదే కదా?
    ఈ. జీతాలు, ధరలు రెండు ఒకేసారి పెరిగితే బాధలేదు.

58. వసంతకాలంలో ఎక్కువగా కూసే కోయిలలు మిగిలిన రోజుల్లో ఏమై పోతాయో!
    అ. వసంతకాలంలో కనిపించే కోయిలలు మిగతా కాలంలో ఎక్కడికో పోతాయి.
    ఆ. కోయిలలు వసంతకాలంలో మాత్రమే కన్పించి మిగతా రోజులలో వలస పోతాయి.

ఇ. కోయిలకు వసంతకాలం ప్రాణం. అందుచేత అప్పుడే అవి ప్రవాసంలోనుంచి బయటికి వస్తాయి.

ఈ. వసంతకాలంలో ఎక్కువగా కూసే కోయిలలు మిగతా కాలంలో కనిపించవెందుకో!

59. ప్రతిరోజు ఆకుకూరలు తినటం ఆరోగ్యానికి మంచిది.
- అ. ఆకుకూరలు తినటం ఆరోగ్యానికి మంచిది.
- ఆ. ఆకుకూరలు తినటమంటే ఆరోగ్యానికి మంచిదని అర్థం.
- ఇ. రోజూ ఆకుకూరలు తింటే ఆరోగ్యానికి మంచిది కాదు.
- ఈ. ఆరోగ్యం బాగుండాలంటే ప్రతిరోజు ఆహారంలో ఆకుకూరలు చేర్చాలి.

60. పిల్లలకు వయస్సు పెరిగేకొద్దీ మానసికాభివృద్ధి జరుగుతుంది.
- అ. పిల్లలకు వయస్సు మానసికాభివృద్ధి జరగటం సాధారణమే.
- ఆ. పిల్లలకు వయస్సుతో పాటు మానసికాభివృద్ధి జరుగుతుంది.
- ఇ. పిల్లలలో మానసికాభివృద్ధి జరిగితే వయస్సు వచ్చిందని అర్థం.
- ఈ. పిల్లలకు వయస్సు పెరిగితే మానసికాభివృద్ధి జరిగిందని అర్థం.

61. పాలల్లో కొన్ని నీళ్ళు కలిపినా అవి పాలుగానే ఉంటాయి.
- అ. పాలల్లో నీళ్ళు కలిపితే నీళ్ళు పాలవుతాయి.
- ఆ. పాలల్లో నీళ్ళు కలిపితే నీళ్ళ రంగు, రుచి, స్థాయి పెరుగుతాయి.
- ఇ. నీళ్ళలో పాలు కలిపితే పాలు నీళ్ళవుతాయి.
- ఈ. పాలల్లో కొన్ని నీళ్ళు కలిపినప్పటికీ తేడా కనిపించదు.

62. వాతావరణ పరిరక్షణకు వృక్ష సంపద చాలా అవసరం.
- అ. వాతావరణ పరిరక్షణ జరగాలంటే వృక్ష సంపద ఉండాలి.
- ఆ. వాతావరణ పరిరక్షణ వృక్ష సంపదను పెంపొందిస్తుంది.
- ఇ. వృక్ష సంపదను పరిరక్షించుకోవటమే వాతావరణ పరిరక్షణ.
- ఈ. వృక్ష సంపద వాతావరణ పరిరక్షణ అవినాభావాలు.

63. శ్రీనాథుని చాటువులు చాల ప్రచారంలోకి వచ్చాయి.
- అ. శ్రీనాథుని చాటువులు ఎంతో ప్రచారంలోకి వచ్చాయట!
- ఆ. శ్రీనాథుని చాటువులు ఎక్కువ ప్రచారమైనట్లు ప్రతీతి.

ఇ. శ్రీనాథుని చాటువులు చాలా ప్రసిద్ధిచెందాయి.

ఈ. శ్రీనాథుని చాటువులు ప్రచారంలోకి వచ్చాయా?

64. తుపాను వచ్చినప్పుడు నేను ఊళ్లో లేను.

అ. నేను ఊళ్లో ఉన్నప్పుడు తుపాను రాదు.

ఆ. నేను ఊళ్లో లేనప్పుడు తుపాను వచ్చింది.

ఇ. నేను ఊళ్లో ఉండగా తుపాను వచ్చింది.

ఈ. నేను ఊళ్లో లేనప్పుడు తుపాను రాలేదు.

65. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఆలస్యంగా రావటం వల్ల బెంగుళూరు మెయిలు ఆలస్యంగా బయలుదేరింది.

అ. బెంగుళూరు మెయిలు ఆలస్యంగా బయలుదేరటంవల్ల కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఆలస్యం కాలేదు.

ఆ. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ త్వరగా వచ్చినా బెంగుళూరు మెయిలు ఆలస్యంగా బయలుదేరింది.

ఇ. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఆలస్యంగా వచ్చింది బెంగుళూరు మెయిలూ ఆలస్యంగా బయలుదేరింది.

ఈ. బెంగుళూరు మెయిలు ఆలస్యంగా వచ్చింది అందువల్ల కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ ఆలస్యంగా బయలుదేరింది.

66. గత సంవత్సరం వానలు లేకపోవడంవల్లనూ ఈ సంవత్సరం వరదలు ఎక్కువైనందువల్లనూ పంటలు పాడైపోయాయి.

అ. వానలు తక్కువై వరదలు ఎక్కువ కావటంవల్ల ఈ సంవత్సరం పంటలు పోయాయి.

ఆ. ఈ సంవత్సరం వానలు ఎక్కువై గత సంవత్సరం వరదలు ఎక్కువై పంటలు పోయాయి.

ఇ. గత సంవత్సరం వానలు లేవు, ఈ సంవత్సరం వరదలు ఎక్కువయ్యాయి, అందువల్ల పంటలు నాశనమయ్యాయి.

ఈ. ఈ సంవత్సరం వానలు ఎక్కువై గత సంవత్సరం వరదలు ఎక్కువయ్యాయి.

67. నిరంతరం ప్రవహించే నదుల్ని జీవనదులు అంటారు.
    అ. ఎల్లప్పుడు ప్రవహించే నదులను జీవనదులు అంటారు.
    ఆ. వర్షాకాలంలో ప్రవహించే నదులన్నీ జీవనదులు అనబడతాయి.
    ఇ. నదులు ప్రవహిస్తాయి కాబట్టి వీటిని జీవనదులు అంటారు.
    ఈ. నదులలో ప్రవహించే నదులు జీవనదులు.

68. ప్రాయశ్చిత్తమే పాపాలకు పరిహారమంటారు.
    అ. ప్రాయశ్చిత్తం, పాపాలు పరిహారాలు.
    ఆ. ప్రాయశ్చిత్తం, పాపాలు పరిహార హేతువులు.
    ఇ. పాపాలకు ప్రాయశ్చిత్తమే పరిహారమని పెద్దల మతం.
    ఈ. పాపాలకు కారణం ప్రాయశ్చిత్తం అని అర్థం.

69. బుద్ధిమాంద్యానికీ బద్ధకానికీ సంబంధం ఉన్నదా అనిపిస్తుంది.
    అ. బుద్ధిమాంద్యానికీ బద్ధకానికీ సంబంధం లేదనిపిస్తుంది.
    ఆ. బుద్ధిమాంద్యానికీ బద్ధకానికీ సంబంధం ఉన్నదేమో అనిపిస్తుంది.
    ఇ. బద్ధకానికీ బుద్ధిమాంద్యం ఒక హేతువు అని తెలుస్తుంది.
    ఈ. బద్ధకానికీ బుద్ధిమాంద్యానికీ సంబంధం ఉంది.

70. వాతావరణ కాలుష్యానికి పారిశ్రామికీకరణ ఒక ప్రధాన కారణం.
    అ. పారిశ్రామికీకరణవల్ల వాతావరణం కలుషితమవుతుంది.
    ఆ. పారిశ్రామికీకరణ వల్లనే వాతావరణం కలుషితమవుతుంది.
    ఇ. వాతావరణ కాలుష్యానికి పారిశ్రామికీకరణ కూడా ఒక ముఖ్య కారణం.
    ఈ. వాతావరణ కాలుష్యం పారిశ్రామికీకరణలోని భాగమే.

71. మానసికారోగ్యం శారీరకారోగ్యాన్ని వృద్ధిచేస్తుంది.
    అ. శరీరం ఆరోగ్యవంతంగా ఉంటే మనసు కూడా ఆరోగ్యవంతంగా ఉంటుంది
    ఆ. మనసు ఆరోగ్యవంతంగా లేకపోయినా శరీరం ఆరోగ్యకరంగా ఉంటుంది.
    ఇ. శారీరకారోగ్యం మనసుకు ఆరోగ్యాన్ని కలిగిస్తుంది.
    ఈ. శారీరకారోగ్యానికి మానసికారోగ్యం అవసరం.

72. భాషాభిమానం కన్నా దేశాభిమానం ముఖ్యం అంటారు కొందరు.
    అ. భాషాభిమానం దేశాభిమానం రెండూ ముఖ్యమే అంటారు.
    ఆ. భాషను అభిమానించటం కంటే దేశాన్ని అభిమానించటం గొప్పది అంటారు.

సి. భాషను దేశాన్ని సమానంగా అభిమానించాలంటారు.
డి. దేశాభిమానం కంటే భాషాభిమానమే అవసరం అంటారు.

73. దేశ సమైక్యత ఏ దేశానికైనా అవసరం అని మనం గ్రహించాలి.
అ. దేశ సమైక్యత ప్రతిదేశానికీ ఆవశ్యకం.
ఆ. దేశానికి దేశ సమైక్యత ఉండాలా?
ఇ. దేశంలో సమైక్యత ఉంటే ఆ దేశంలో అవసరం ఉండదు.
ఈ. దేశ సమైక్యతను సాధించకపోతే ఆ దేశానికి అవసరం లేనట్లే అని మనం గ్రహించాలి.

74. బుద్ధిపెడదారి పట్టినవాడు చేసే పని వింతగా ఉంటుంది.
అ. మంచి మార్గాన్ని వదిలి పయనించేవాడు చేసే పనులు సంతోషంగా ఉంటాయి.
ఆ. పెడదారి పట్టినవాడికి ఇతరులు చేసే పనులు గమ్మత్తుగా ఉంటాయి.
ఇ. పెడమార్గం పట్టినవాడు చేసే పనులు సహజంగా ఉంటాయి.
ఈ. పెడమార్గం పట్టినవాడు ఏ పని చేసినా విచిత్రంగా ఉంటుంది.

75. త్రివర్ణపతాకాన్ని రూపొందించిన వ్యక్తి ఆంధ్రుడని దేశంలో చాలా మందికి తెలియదు.
అ. త్రివర్ణపతాకాన్ని రూపొందించిన వ్యక్తి ఆంధ్రుడని ఎవరికి తెలియదు?
ఆ. త్రివర్ణపతాకాన్ని రూపొందించిన వ్యక్తి ఎక్కడివాడో కూడా ఎవ్వరికీ తెలియదు.
ఇ. త్రివర్ణపతాకాన్ని రూపొందించిన వ్యక్తి గురించి ఎవ్వరికీ తెలియదు.
ఈ. త్రివర్ణపతాకాన్ని రూపొందించిన వ్యక్తి ఆంధ్రుడని అతితక్కువ మందికి తెలుసు.

76. విదేశాలవారు మాంసాహారులైనందువల్ల వారిలో శరీరదార్ఢ్యం ఎక్కువ అంటారు. ప్రపంచ ప్రఖ్యాతి చెందిన ఆంధ్రమల్లయోధుడు శాకాహారి కదా!
అ. శాకాహారం శరీర దార్ఢ్యానికి పనికిరాదనలేం.
ఆ. మాంసాహారమే శరీర దార్ఢ్యాన్ని పెంచుతుంది.

ఇ. శరీర దార్ఢ్యానికి ఆహారానికి సంబంధమే లేదు.
ఈ. ఆంధ్రమల్లయోదుడు శాకాహారి కావటంతోనే కదా ప్రపంచ ప్రసిద్ధి పొందాడు!

77. భారతదేశ చరిత్రలో ఔరంగజేబుకు వచ్చినంత దుష్కీర్తి మరే రాజుకూ రాలేదు.
అ. భారతదేశ చరిత్రలో ఔరంగజేబుకు ఘనకీర్తి ఉంది.
ఆ. ఔరంగజేబు చరిత్రలో భారతదేశ కీర్తి రాజులకు చేరింది.
ఇ. దుష్కీర్తి రాజుల్లో ఔరంగజేబు అప్రధానుడు.
ఈ. భారతదేశంలో చెడ్డపేరు సంపాయించిన రాజు ఔరంగజేబు.

78. బొగ్గు సాంద్రత నీటి సాంద్రతకన్న తక్కువ. అందుకే అది నీటిలో తేలుతుంది.
అ. నీటికన్న బొగ్గు బరువు తక్కువ.
ఆ. నీటి సాంద్రత కంటే బొగ్గు సాంద్రత ఎక్కువ.
ఇ. బొగ్గునీటి సాంద్రత నీటి సాంద్రతకు తక్కువ.
ఈ. బొగ్గు సాంద్రత నీటి సాంద్రతకు సమానం.

79. భిన్నజాతుల వారున్నప్పటికీ భారతజాతీయ సమైక్యత ప్రపంచ ప్రజలందరికీ ఆదర్శప్రాయం.
అ. భారత జాతీయ సమైక్యత ప్రపంచ ప్రజలందరూ ఆమోదించదగింది.
ఆ. ప్రపంచంలోని ప్రజలందరూ భారత జాతీయ సమైక్యతను ఆచరించదగింది.
ఇ. భారత జాతీయ సమైక్యత ప్రపంచ ప్రజలందరూ లక్ష్యంగా గ్రహించదగింది.
ఈ. భారత జాతీయ సమైక్యత ప్రపంచ ప్రజలు అసాధారణం అనుకునేటటువంటిది.

80. హిందీ తర్వాత తెలుగు మాట్లాడేవారే ఎక్కువ.
అ. హిందీ తర్వాత ఎక్కువ మంది మాట్లాడేది తెలుగుభాష.
ఆ. దేశంలో తెలుగు భాషా జనాభాయే ఎక్కువ.
ఇ. హిందీ తెలుగు భాషలు జనాభాయే ఎక్కువ.
ఈ. హిందీ కంటే తెలుగు భాష మాట్లాడేవారి జనాభా ఎక్కువ.

81. రాజ్యాంగంలోని అన్ని భాషలకు సమాన ఆదరణ లభించాలి.
అ. దేశ భాషలన్నిటికీ సమాన ఆదరణ లభించాలి.
ఆ. అన్ని భాషలకు రాజ్యాంగంవల్ల సమాన ఆదరణ పొందే హక్కు ఉంది.

ఇ. జనాభాను బట్టి అన్ని భాషలకు ఆదరణ లభించాలి.
ఈ. దేశ భాషల్లో తెలుగు లెస్స.

82. పూర్వం విద్య నేర్చిన తర్వాత దేశాటనం కూడా చేసేవారు.
అ. విద్య పూర్తికావటానికి దేశాటనం కూడా దోహదం చేస్తుంది.
ఆ. దేశాటన లేనిదే విద్య పూర్తి కాదు.
ఇ. విద్య కంటే దేశాటన ముఖ్యం.
ఈ. దేశాటనం చేస్తే విద్య కూడా లభిస్తుంది.

83. మీరు బజారుకు వెళ్లి నాలుగు పనులు చూసుకొని రండి.
అ. మీరు బజారులో నాలుగు పనులు మాత్రమే చూసుకొని రండి.
ఆ. మీరు బజారులో మీకు అవసరమైన పనులన్నీ చూసుకొని రండి.
ఇ. మీరు బజారులో నలుగురి పనులు చూసుకొని రండి.
ఈ. మీరు బజారులో నావి రెండు మీవి రెండు పనులు చూసుకొని రండి.

84. ఆయన ప్రతి కావ్యాన్ని బాగా విమర్శిస్తాడు.
అ. ఆయన ప్రతి కావ్యంలోని మంచి చెడ్డల్ని చూపించగలడు.
ఆ. ఆయన ప్రతి కావ్యంలో ఉన్న దోషాన్ని చూపిస్తాడు.
ఇ. ఆయన ప్రతి కావ్యాన్ని పొగడగలడు.
ఈ. ఆయన ప్రతి కావ్యాన్ని పట్టుకొని బాగా తిడతాడు.

85. టెన్సింగ్‌నార్కే హిమాలయ పర్వతాలను ఎక్కాడు
అ. హిమాలయ పర్వతాలు ఎక్కబడ్డాయి.
ఆ. హిమాలయపర్వతాల టెన్సింగు నార్కే చేత ఎక్కబడ్డాయి.
ఇ. టెన్సింగునార్కే హిమాలయ పర్వతాలు ఎక్కాడు.
ఈ. హిమాలయ పర్వతాలు ఎక్కాడు టెన్సింగు.

D. Sentence Transformations
వాక్య పరివర్తన

1. భారత జాతీయ పతాకంలో ఎరుపురంగు, తెలుపురంగు, పచ్చరంగులు ఉన్నాయి.

(ఈ వాక్యాన్ని కుదించి సరిచేయాలి)

   అ. భారత జాతీయ జెండాలో ఎరుపు, తెలుపు, పచ్చరంగులు ఉంది.
   ఆ. భారత జాతీయ జెండాలో రంగులున్నాయి ఎరుపు, పచ్చ తెలుపు.
   ఇ. భారత జాతీయపతాకంలో ఎరుపు, తెలుపు, పచ్చరంగులున్నాయి.
   ఈ. ఎరుపు, పచ్చ, తెలుపు రంగులతో జెండా ఉంది.

2. చిన్నపిల్లలకు ఆటలు ఆరోగ్యాన్నిస్తాయి. వారికి మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి. *(పై రెండు వాక్యాలను ఏకవాక్యంగా రాస్తే)*

   అ. చిన్నపిల్లలకు ఆటలు ఆరోగ్యాన్నిచ్చి మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి.
   ఆ. చిన్నపిల్లలకు ఆరోగ్యాన్ని, మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి.
   ఇ. ఆటలు చిన్నపిల్లలకు మానసిక ఆరోగ్యాన్ని, శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయి. .
   ఈ. చిన్నపిల్లలను ఆడుకోనివ్వడం వల్ల వారి అనారోగ్యాలు తొలగుతాయి.

3. నేను నిద్రలేచి స్నానం చేసి టిఫిన్ తిని కాలేజీకి వెళ్లాను.

(సరళ వాక్యాలను గుర్తించండి)

   అ. నేను నిద్రలేచాను. నేను స్నానం చేశాను. నేను టిఫిన్ తిన్నాను. నేను కాలేజీకి వెళ్లాను.
   ఆ. నేను కాలేజీకి వెళ్లేముందు స్నానంచేసి టిఫిన్ తిన్నాను.
   ఇ. నేను నిద్రలేచాను, నేను స్నానం చేశాను, నేను టిఫిన్ తిన్నాను.
   ఈ. నిద్రలేచాను, స్నానం చేశాను, టిఫిన్ తిన్నాను.

4. ఈ రోజు శ్రీనాథ్ బౌలింగ్‌లో భారతజాతి గౌరవం నిలబడింది.

(ఈ వాక్యాన్ని మరోలా రాయండి)

   అ. క్రికెట్ ఆటలో భారతజాతి గౌరవం నిండి ఉంది.
   ఆ. ఈ రోజు ఆటలో జట్టులోని శ్రీనాథ్ బాగా బ్యాట్ చేశాడు.
   ఇ. భారతజాతి గౌరవాన్ని నిలిపింది శ్రీనాథ్ ఒక్కడే.
   ఈ. శ్రీనాథ్ వరుసగా వికెట్లు తీసుకోవడం వల్ల భారత్ గెలిచింది.

5. సంఘంలో ఎంతోమంది అన్నం ఉన్నవాళ్లు లేనివాళ్లకు సహాయం చేస్తున్నారు.

(ఈ వాక్యంలోని సూక్ష్మార్థం)

అ. ఉన్నవాళ్ళంతా దానధర్మాలు చేస్తున్నారు.

ఆ. ఉన్నవాళ్లు లేనివాళ్లకు ఊడ్చిపెడుతున్నారు.

ఇ. ఉన్నవాళ్లల్లో కొందరు లేనివాళ్లకు సహాయం అందిస్తున్నారు.

ఈ. లేనివాళ్ల దగ్గర ఉన్నవాళ్లు అడుక్కొంటున్నారు.

6. *గిడుగు రామమూర్తి స్ఫూర్తితో గురజాడ వ్యావహారిక భాషలో రచనలు చేశాడు.*

(ప్రశ్నార్థక వాక్యం రాయండి)

అ. గురజాడ రామమూర్తి ఏ భాషలో రచనలు చేశాడు?

ఆ. గురజాడ ఎవరి స్ఫూర్తితో వ్యావహారిక భాషలో రచనలు చేశాడు?

ఇ. గురజాడకు గిడుగు మీద ఉన్న స్ఫూర్తి భావం ఏమిటి?

ఈ. గురజాడ గిడుగుల సంబంధాలు ఎలాంటివి?

7. `దారిద్ర్యంకన్నా మరణం మేలు' అని ఒక కవి సూక్తి. ఇది అక్షరాలా నిజం.

(ఈ ప్రశ్నను గుర్తించి పై వాక్యాన్ని జవాబుగా పొందాలి)

అ. దేనిని అక్షరాల నిజమని చెప్పాడు కవిసూక్తి?

ఆ. కవిసూక్తి తెలిపిన అక్షరాల నిజం ఎలాంటిది?

ఇ. కవిసూక్తిలో ఏది అక్షరాల నిజం?

ఈ. కవిసూక్తిలో మరణాన్ని ఏమన్నాడు?

8. కోరికలు మానవుణ్ణి మానసికంగా బలహీనుణ్ణి చేస్తాయి. కాబట్టి-

అ. కోరికలను పెంచుకోవాలి.

ఆ. కోరికోలను తీర్చుకోవాలి.

ఇ. కోరికలను కోరుకోవాలి.

ఈ. కోరికలను అణచివేయాలి.

9. `తిండికోసం పనిచేతగాని వాళ్లు దొంగలుగా మారుతున్నారు'

(దీనిపై ప్రశ్నను రూపొందిస్తే)

అ. తిండికోసం ఎందుకు దొంగలుగా మారుతున్నారు?

ఆ. తిండికోసం ఎప్పుడు దొంగలుగా మారుతారు?

ఇ. తిండికోసం ఎవరు దొంగలుగా మారుతున్నారు?

ఈ. తిండికోసం పనితెలిసినవాళ్లు ఎందుకు దొంగలవుతున్నారు?

10. "పొదుపు అంటే డబ్బుని తగిన విధంగా వాడటం. దుర్వినియోగం చెయ్యకపోవడం". (పై వాక్యంలో భావం)

అ. పొదుపు అంటే డబ్బుని దుర్వినియోగం చేయడం కాదు.
ఆ. పొదుపు అంటే డబ్బుని యథాలాపంగా ఖర్చు చేయడం.
ఇ. పొదుపు అంటే డబ్బుని దుర్వినియోగంగా ఖర్చు పెట్టడం.
ఈ. పొదుపు అంటే అవసరాలకు మాత్రమే డబ్బుని ఖర్చుపెట్టడం.

11. రుద్రమదేవి సార్వభౌమాధికారాన్ని అంబదేవుడనే రాజు ధిక్కరించాడు. ఒక స్త్రీకి సామంతునిగా ఉండడానికి అతను ఇష్టపడలేదు. అంటే దీని భావన -
అ. స్త్రీలు సార్వభౌమాధికారంలో ఉండకూడదు.
ఆ. స్త్రీలు ఎప్పుడూ తమ అధీనంలో ఉండాలనుకుంటారు పురుషులు.
ఇ. స్త్రీలు రాజ్యపాలనకు పనికిరారు.
ఈ. స్త్రీల రాజ్యపాలనలో సామంతత్వం ఇష్టం లేదు.

12. మానవులు చెట్లను పెంచాలి. జీవులు హాయిగా బతుకుతాయి.

(ఏక వాక్యంగా మార్చడం)

అ. జీవులు హాయిగా బతకాలంటే మానవులు జీవులను సంరక్షించాలి.
ఆ. మానవులు చెట్లను పెంచడమేకాదు జీవులనూ సంరక్షించాలి.
ఇ. జీవులు హాయిగా బతకడానికి మానవుడు చెట్లను పెంచాలి.
ఈ. చెట్లను జీవులు పెంచడంవల్ల మానవులు బతకలేరు.

13. మానవుడు చెట్లను నరుకుతున్నాడు.

(కర్మణి ప్రయోగంలోకి మార్చాలి)

అ. చెట్లు నరుకుతున్నాడు మానవుడు.
ఆ. మానవుడు నరుకుతున్నాడు చెట్లను.
ఇ. నరుకుతున్నాడు చెట్లను మానవుడు.
ఈ. చెట్లు మానవుని చేత నరకబడుతున్నాయి.

14. తెలుగుభాషలో ఆదికవి నన్నయ.

(ప్రశ్నార్థక వాక్యం చేయడం)

అ. ఆదికవి తెలుగులో ఎన్నో కవి?

ఆ. తెలుగులో ఆదికవి ఎవరు?

ఇ. తెలుగు నన్నయ ఆదికవి కదా!

ఈ. నన్నయ తెలుగుకన్నా ముందు కవి అవునా?

15. పరవస్తు చిన్నయసూరి పంచతంత్ర కథలను అనువదించాడు.

(ప్రశ్నార్థక వాక్యంగా మార్చడం)

అ. పరవస్తు చిన్నయసూరి పంచతంత్ర కథలను అనువదించాడా?

ఆ. పరవస్తు చిన్నయసూరినేనా పంచతంత్ర కథలను అనువదించింది?

ఇ. పంచతంత్ర కథలు చిన్నయసూరిచే అనువాదానికి గురయ్యాయి.

ఈ. పంచతంత్ర కథలను తెలుగులో ఎవరు అనువదించారు?

16. `పునాదివేయు' ఈ పదబంధాన్ని జాతీయంగా వాక్యంలో ప్రయోగించటం.

అ. ఈ రోజు మా ఇల్లు కట్టడానికి పునాది వేస్తున్నాం.

ఆ. ముఖ్యమంత్రి నీటిపారుదల కాలువల తవ్వకానికి పునాది వేశారు.

ఇ. ఈ రోజే మా అన్న పెళ్లి ప్రయత్నాలకు పునాది వేశాడు మానాన్న.

ఈ. అన్నయ్య స్నేహితురాలి కొత్త ఇంటికి పునాది వేశాడు.

17. పొదుపు పథకాలు ప్రభుత్వంచే ప్రవేశపెట్టబడుతున్నాయి.

(కర్తరీ ప్రయోగంలోకి మార్చాలి)

అ. ప్రభుత్వం పొదుపు పథకాలను ప్రవేశపెడుతూ ఉంది.

ఆ. ప్రభుత్వం ప్రవేశపెట్టబడింది పొదుపు పథకాలు.

ఇ. ప్రభుత్వం చేత పొదుపు పథకాలు ప్రవేశిస్తాయి.

ఈ. ప్రభుత్వం పొదుపుని ప్రవేశపెట్టనుంది పథకాలుగా.

18. `శ్రమైక జీవన సౌందర్యానికి సమానమైనది లేనేలేదని' అనటంలో -

అ. శ్రమకు మించిన సౌందర్యజీవనం లేదు.

ఆ. శ్రమకన్నా మించిన సమానమైన జీవన సౌందర్యం లేదు.

ఇ. జీవన సౌందర్య సమత్వానికి శ్రమ అవసరం లేదు.
ఈ. జీవన సౌందర్యమంతా శ్రమలోనే సమంగా ఉంది.

19. ఎగుడు దిగుడు నేలను చదునుచేసి, పేద ప్రజలకు పంచిపెట్టాలి.
(సరళ వాక్యాలుగా మార్చడం)
అ. ఎగుడు దిగుడు నేలను చదును పరచి పేద జనులకు పంచాలి.
ఆ. పేద జనులకై ఎగుడుదిగుడు నేలను చదును చేయాలి.
ఇ. చదును చేసిన ఎగుడు దిగుడు నేలను పేద జనులకు పంచాలి.
ఈ. ఎగుడు దిగుడు నేలను చదును చేయాలి. దానిని పేద ప్రజలకు పంచిపెట్టాలి.

20. అమ్మ బాగుంది, నాన్న బాగున్నారు, చెల్లి బాగుంది. **(ఏక వాక్యం చేయడం)**
అ. అమ్మ చెల్లి బాగున్నారు నాన్నగారు కూడా బాగున్నారు.
ఆ. అమ్మ నాన్న చెల్లెలూ అందరూ చాలా బాగున్నారు.
ఇ. అమ్మ నాన్న చెల్లెలూ అందరూ బాగున్నారు.
ఈ. అమ్మకు నాన్న, నాన్నకు చెల్లలు బాగున్నారు.

21. `దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్' అనే వాక్యాన్ని ఈ విధంగా **రాయవచ్చు.**
అ. దేశమంటే సరిహద్దులు కావు మనుష్యులు.
ఆ. దేశమంటే పంటభూముల్లోమట్టి అనుకుంటున్నావు కాదు మనుష్యులు.
ఇ. దేశమంటే నివాసస్థలం కాదు నివసించే మనుష్యులు.
ఈ. దేశమంటే మనుష్యులే కాక మట్టి కూడా.

22. అది డాల్ సరోవరం. అది శ్రీనగర్‌లో శ్రేష్టమైంది. దానిపై నౌకావిహారం చేస్తారు.
(వాక్యాలన కలపి రాయండి)
అ. శ్రీనగర్‌వాసులు డాల్ సరోవరంలో నౌకా విహారం చేస్తారు.
ఆ. శ్రీనగర్‌లోని శ్రేష్టమైన డాల్ సరోవరంలో నౌకా విహారం చేస్తారు.
ఇ. డాల్‌సరోవరం ఉన్నా శ్రీనగర్‌లో నౌకా విహారం చేస్తారు.
ఈ. నౌకా విహారం కోసం డాల్ సరోవరం ఉన్న శ్రీనగర్ వెళతారు.

23. వాతావరణం చల్లగామారింది కాని ఉక్కపోయడం తగ్గలేదు.
అ. వాతావరణం చల్లగా మారనందున ఉక్కవేయడం ఆగలేదు.

ఆ. వాతావరణం చల్లబడిందేగాని ఉక్కపోయడం లేదు.
ఇ. వాతావరణం చల్లగా మారినా ఉక్కపోస్తుంది.
ఈ. వాతావరణం మారకపోయినా ఉక్కపోయడం లేదు.

24. ఏవి జాతీయ క్రీడలో, ఏవి గ్రామీణ క్రీడలో తెలియడంలేదు.
అ. జాతీయ క్రీడల్ని గ్రామీణ క్రీడల్ని తెలుసుకోవాలి.
ఆ. గ్రామీణ క్రీడలే జాతీయక్రీడలు అనుకొంటున్నారు.
ఇ. జాతీయ క్రీడల వల్లే గ్రామీణ క్రీడలు తెలియడంలేదు.
ఈ. జాతీయక్రీడలు వేరు గ్రామీణక్రీడలు వేరు అని తెలుస్తుంది.

25. వీలయితే నేను రేపు బయలుదేరుతాను లేదా ఎల్లుండి తప్పక వస్తాను.
అ. రేపు బయలుదేరడం లేదు.
ఆ. ఎల్లుండి వస్తానో రానో తెలియదు.
ఇ. వీలుని బట్టి ఎల్లుండి వస్తాను.
ఈ. ఎల్లుండి తప్పక వచ్చేస్తాను.

26. ఈ కాలంలో అమ్మాయి చాలా తెలివైంది

(బహువచనంలోకి మార్చాలి)

అ. ఈ కాలం అమ్మాయి చాలా తెలివైనవారు.
ఆ. ఈ కాలం అమ్మాయిలు చాలా తెలివైనవారు.
ఇ. ఈ కాలంలో అమ్మాయిలు చాలా తెలివైంది.
ఈ. ఈ కాలాలు అమ్మాయిలు తెలివైనవారు.

27. చిన్నపిల్లాడు అంత పెద్ద పాముని కొట్టాడు. *(ఆశ్చర్యార్థకంలోకి)*
అ. ఇంతచిన్న పిల్లాడు అంత పెద్ద పాముని కొట్టాడా!
ఆ. ఇంత చిన్న పిల్లవాడుగా ఉన్నాడు అంతపెద్ద పాముని కొట్టాడంట!
ఇ. ఇంత చిన్నవాడు ఇంత చిన్నపాముని కొట్టలేడా!
ఈ. ఇంత చిన్నపిల్లవాడు అంత పెద్ద పాముని ఎలా కొట్టాడు!

28. సంపాదించిన డబ్బులో సగం బ్యాంకులో వేస్తారు *(విశేషార్థకంలోకి)*
అ. సంపాదించిన డబ్బులో సగం బ్యాంకులో వేయాలి.
ఆ. సంపాదించిన డబ్బులో సగం బ్యాంకులో దాచాలి.

ఇ. సంపాదించిన డబ్బులో సగం బ్యాంకులో వేయాల్సిందే.

ఈ. సంపాదించింది దాచుకోడానికే మరి.

29. ఆయన ఈ రోజు పనికి పోతున్నాడు. *(స్త్రీలింగంలోకి మార్చాలి)*

అ. ఆయన ఈ రోజు పనికి పోతుంది.

ఆ. ఆమె ఈ రోజు పనికి పోతాడు.

ఇ. ఆమె ఈ రోజు పనికి పోతుంది.

ఈ. ఆయన ఈరోజు పనికి పోతుందేమో.

30. చెప్పుడు మాటలు వినకపోతే బాగుపడతావు *(నిషేదార్థం)*

అ. చెప్పుడుమాటలు వింటే చెడిపోతావు.

ఆ. చెప్పుడు మాటలు వినవద్దు, విన్నావంటే చెడిపోతావు.

ఇ. చెప్పుడు మాటలు వినడానికి బాగుంటాయి, ఆచరణకి కాదు.

ఈ. చెప్పుడు మాటలు వినటంవల్ల మనకే నష్టం.

31. ఈ కొట్టులో పాత పుస్తకాలున్నాయి, కొత్త పుస్తకాలు లేవు. *(కానీ చేర్చి వాక్యాన్ని రాయాలి)*

అ. ఈ కొట్టులో కానీ పాత పుస్తకాలున్నాయి కొత్త పుస్తకాలు లేవు.

ఆ. ఈ కొట్టులో పాత పుస్తకాలున్నాయి, కొత్త పుస్తకాలు కానీ లేవు.

ఇ. ఈ కొట్టులో పాత పుస్తకాలున్నాయి కానీ కొత్త పుస్తకాలు లేవు.

ఈ. ఈ కొట్టులో పాత కొత్త పుస్తకాలు కానీ ఉన్నాయి.

32. తెనాలి రామలింగడి కథ వింటే పిల్లలు పడిపడి నవ్వుతారు. *(భూతకాలంలోకి మార్చాలి)*

అ. తెనాలి రామలింగడి కథ విని పిల్లలు పడిపడి నవ్వారు.

ఆ. తెనాలి రామలింగడి కథ విన్నందువల్ల పడిపడి నవ్వెను.

ఇ. తెనాలి రామలింగడి వినడంలో పడిపడి నవ్వింది.

ఈ. తెనాలి రామలింగడి వింటే పడిపడి నవ్వుతారు.

33. అతను ఇంటికి వచ్చాడు. *(ఉత్తమపురుషలోకి మార్చాలి)*

అ. నేను ఇంటికి వచ్చాను.

ఆ. నువ్వు ఇంటికి వచ్చావు.

ఇ. ఇతను ఇంటికి వచ్చాడు.
ఈ. ఆయన ఇంటికి వచ్చారు.

34. ఈ ఊర్లో చిన్నచిన్న పార్కులు అనేకం ఉన్నాయి. *(విరుద్ధార్థంలో రాయాలి)*
అ. ఈ ఊర్లో ఎక్కడ చూసినా పార్కులు కన్పిస్తున్నాయి.
ఆ. ఈ ఊర్లో పెద్ద పెద్ద పార్కులు అనేకం ఉన్నాయి.
ఇ. ఈ ఊర్లో చిన్న చిన్న పార్కులే లేవు.
ఈ. ఈ ఊర్లో అంతా పచ్చగా పార్కులే ఉన్నాయి.

35. మనుషులకు రోజు రోజుకీ బుద్ధులు పెరుగుతున్నాయి. *(ఏకవచనంలోకి మార్చాలి)*
అ. మనిషికి రోజు రోజుకీ బుద్ధి పెరుగుతున్నాయి.
ఆ. మనుషులకు రోజురోజుకీ బుద్ధులు పెరుగుతుంది.
ఇ. మనిషికి రోజు రోజుకీ బుద్ధి పెరుగుతుంది.
ఈ. మనిషికి రోజూ బుద్ధులు మారుతూ పెరుగుతుంది.

36. నేను మొన్న మద్రాసుకు వెళ్లాను. *(భవిష్యత్‌లోకి మార్చాలి)*

అ. నేను మొన్న మద్రాసు వెళదామనుకున్నాను.
ఆ. నేను నిన్న మద్రాసు వెళ్లిపోయాను.
ఇ. నేను రేపు మద్రాసుకు పోతాను.
ఈ. నేను ఈ రోజే మద్రాసు వచ్చాను.

37. ఆ పుస్తకాన్ని టేబులు మీద నుంచి తీసేయి. లేకుంటే ఎత్తి పారేస్తాను.
(`లేకుంటే' లేకుండా అర్థం మారకుండా రాయాలి)
అ. ఆ పుస్తకాన్ని టేబులు మీద నుంచి తీయడాన్ని ఎత్తి పారేస్తాను.
ఆ. ఆ పుస్తకాన్ని టేబులు మీద నుంచి తీయకపోయావో ఎత్తి పారేస్తాను.
ఇ. ఆ పుస్తకాన్ని టేబులు మీద నుంచి తీసినావంటే మంచిది.
ఈ. ఆ పుస్తకం టేబులు మీద గాని ఉన్నదంటే ఏమి చేయను.

38. సప్తగిరి ఎక్స్‌ప్రెస్ వెళ్లిన తర్వాతనే రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌కు సిగ్నల్ ఇస్తారు.
అ. సప్తగిరి కన్నా ముందు రాయలసీమ వెళుతుంది.
ఆ. రాయలసీమకు సప్తగిరితో సిగ్నల్ దొరుకుతుంది.

ఇ. సప్తగిరి కన్నా ముందు రాయలసీమ పోదు.
ఈ. రాయలసీమే సప్తగిరి కన్నా ముందు వస్తోంది.

39. నేటి రాజకీయవేత్తల తుగ్లక్ చర్యలతో ప్రజలు విసిగిపోయారు.
(నుడికారంలోని భావాన్ని గుర్తించండి)
అ. రాజకీయవేత్తల మతసంబంధ చర్యలతో ప్రజలు విసిగిపోయారు.
ఆ. రాజకీయవేత్తల రాజతంత్ర చర్యలకు ప్రజలు విసిగిపోయారు.
ఇ. రాజకీయవేత్తలకు తుగ్లక్ రాజ్యం గల సంబంధాలు చూసి ప్రజలు విసిగిపోయారు.
ఈ. రాజకీయవేత్తల అనాలోచిత పనుల వల్ల ప్రజలు విసిగిపోయారు.

40. మా ఊరిలో మంచి పేరున్న భక్తురాళ్లు ఉన్నారు. *(ఏకవచనంలోకి మార్చాలి)*
అ. మా ఊరిలో మంచి పేరున్న భక్తురాలు ఉండేది.
ఆ. మా ఊరిలో మంచి పేరున్న భక్తాలి ఉంది.
ఇ. మా ఊరి గుడిలో భక్తురాండ్రు ఉంది.
ఈ. మా ఊరిలో మంచి పేరున్న భక్తురాలు ఉంది.

41. నేను హైదరాబాదుకు చదువుకోవడానికి వెళ్ళి వచ్చాను.
(చదువుకోవడం అనే నామరూపాన్ని క్రియగా మార్చండి)
అ. నేను హైదరాబాదు వెళ్లకనే చదివాను.
ఆ. నేను చదువుకోసం హైదరాబాదు వెళ్లాను.
ఇ. నేను హైదరాబాదులో చదివాను.
ఈ. నేను చదివాను హైదరాబాదుకు.

42. చట్టసమ్మతమైన పనులవల్ల దేశంలో శాంతి సౌభాగ్యాలు నెలకొంటాయి.
(వ్యతిరేకార్థక వాక్యంగా మారిస్తే)
అ. చట్టబద్ధమైన పనులవల్ల దేశంలో శాంతి సౌభాగ్యాలు ఉండవు.
ఆ. చట్ట విరుద్ధమైన పనులవల్ల దేశంలో శాంతి సౌభాగ్యాలు నెలకొనవు.
ఇ. చట్టసమ్మతమైన పనులవల్ల రాష్ట్రంలో శాంతి సౌభాగ్యాలు నెలకొనలేవు.
ఈ. చట్టవిరుద్ధమైన పనులవల్ల దేశంలో శాంతి సౌభాగ్యాలు నెలకొంటాయి.

43. జాతీయపతాకం ప్రిన్సిపాల్ చేత ఎగురవేయబడింది. *(దీనికి కర్త ప్రధానవాక్యం)*
   అ. జాతీయపతాకం ఎగురవేయబడింది ప్రిన్సిపాల్ చేత.
   ఆ. ప్రిన్సిపాల్ జాతీయపతాకాన్ని ఎగురవేశాడు.
   ఇ. ఎగురవేసినారు జాతీయపతాకాన్ని ప్రిన్సిపాల్ చేత.
   ఈ. జాతీయపతాకం చేత ఎగురువేయించబడింది ప్రిన్సిపాలుగారు.

44. ఆమె చాలా మంచిదిగా ఉంది. *(దీనికి క్రియా రహితవాక్యం చేయండి)*
   అ. ఆమె చాలా మంచిగా ఉంది.
   ఆ. ఆమె ఉంది చాలా మంచిదిగా.
   ఇ. ఆమె చాలా మంచిది.
   ఈ. చాలా మంచిదిగా ఉంది ఆమె.

45. అన్నయ్య అన్నం తినలేదు. *(విరుద్ధ వాక్యానికి నిశ్చయవాక్యం)*
   అ. అన్నయ్య అన్నం తినబోతాడు.
   ఆ. అన్నయ్య అన్నం తినకూడదు.
   ఇ. అన్నయ్య అన్నం తిన్నాడు.
   ఈ. అన్నయ్య అన్నం తింటారు.

46. సాయంత్రం సినిమాకి వెళదాం. ఆఫీసునుంచి త్వరగా వచ్చెయ్యి.
(వ్యతిరేక క్రియ అభ్యర్థనగా మార్చాలి)
   అ. సాయంత్రం సినమాకి వెళదాం. ఆఫీసునుంచి త్వరగా వచ్చెయ్యండి.
   ఆ. ఆఫీసునుంచి ఇవాళ త్వరగా రావచ్చు. సాయంత్రం సినిమాకి వెళదాం.
   ఇ. సాయంత్రం సినిమాకి వెళదాం త్వరగా ఆఫీసునించి రారాదు?
   ఈ. త్వరగా ఆఫీసునుంచి రండి. ఇవాళ సినిమాకి వెళదాం.

47. దొంగలు పారిపోతేగాని పోలీసులు రారు. *(పదక్రమం మార్చి రాయండి)*
   అ. పోలీసులు వచ్చేది దొంగలు పారిపోయిన ముందే.
   ఆ. పోలీసులు దొంగలు పారిపోయాక వెళ్లారు.
   ఇ. పోలీసులు దొంగలు పారిపోతేగాని వచ్చారు.
   ఈ. పోలీసులు వచ్చేసరికి దొంగలు పారిపోయారు.

48. "గోపాలరావు కొత్త సైకిలు కొన్నాడు" అన్నాడు సుబ్బారావు.

(ప్రత్యక్ష అనుకృత నుంచి పరోక్ష అనుకృతికి మార్చాలి)

అ. గోపాలరావు కొత్త సైకిలు కొన్నాడని సుబ్బారావు అనుకొంటున్నాడు.
ఆ. గోపాలరావు కొత్త సైకిలు కొన్నాడని సుబ్బారావు చెప్పాడు.
ఇ. సుబ్బారావు గోపాలరావు కొత్త సైకిలు కొన్నాడని చెప్పలేదు.
ఈ. కొత్త సైకిలును సుబ్బారావు కొన్నాడని సుబ్బారావు చెప్పుకొన్నాడు.

49. లక్ష్మి పాఠాలు చెప్పుతుందో, వ్యాసాలు రాస్తుందో తెలీదు.

(ప్రశ్నార్థక వాక్యం)

అ. లక్ష్మి పాఠాలు చెపుతుందా? వ్యాసాలు రాస్తుందో తెలుసా?
ఆ. లక్ష్మి పాఠాలు చెపుతుందో? వ్యాసాలు రాస్తుందా?
ఇ. లక్ష్మి పాఠాలు చెప్తుందా? వ్యాసాలు రాస్తుందా?
ఈ. లక్ష్మి పాఠాలు చెప్పక వ్యాసాలు రాయక ఉందా?

50. మనం చాలా కష్టపడుతున్నాం, ఫలితం దక్కుతుంది.

(క్రియల మధ్య సంబంధం మార్చండి)

అ. మనం చాలా కష్టపడుతున్నాం అయినప్పటికీ ఫలితం దక్కుతుంది.
ఆ. మనం చాలా కష్టపడుతున్నాం కాని ఫలితం దక్కుతుంది.
ఇ. మనం చాలా కష్టపడుతున్నాం లేకపోతే ఫలితం దక్కుతుంది.
ఈ. మనం చాలా కష్టపడుతున్నాం కాబట్టి ఫలితం దక్కుతుంది.

51. ఆ పెద్ద మనిషికేం తెలుస్తాయి ఇలాంటి పనికిమాలిన విషయాలు.

(నుడికారార్థాన్ని గ్రహించడం)

అ. ఆ పెద్ద మనిషి చేసేది మంచి పనులు కాబట్టి ఆయనకే తెలుస్తాయి.
ఆ. పనికిమాలిన వాళ్లకే పనికిమాలిన పనులు తెలుస్తాయి.
ఇ. పనికిమాలిన పనులు చేసేవాళ్లంతా ' పెద్ద మనుషులే'.
ఈ. పెద్ద మనుషులు చేసే పనులు పెద్ద మనుషులకే తెలుస్తాయి.

52. హేమంత్ నిద్రలేచాడు, స్నానంచేశాడు, అన్నం తిన్నాడు, బడికి వెళ్లాడు.

(ఏకవాక్యం చేయాలి)

అ. హేమంత్ నిద్రలేచి స్నాంచేశాడు అన్నంతిని బడికి వెళ్లాడు.
ఆ. హేమంత్ నిద్రలేచాడు. స్నానం చేసి అన్నంతిని బడికి వెళ్లాడు.

ఇ. హేమంత్ నిద్రలేచి స్నానంచేసి అన్నం తిన్నాడు బడికి వెళ్లాడు.

ఈ. హేమంత్ నిద్రలేచి, స్నానంచేసి, అన్నంతిని బడికి వెళ్లాడు.

53. నేను, నా స్నేహితురాలు కలసి రాముడి ఆలయానికి వెళ్లి సీతను రాముడిని దర్శించుకొ**న్నాం.**

అ. నేనూ నా స్నేహితురాలు కలసి రాముడి ఆలయానికి వెళ్లి సీతారాములను **దర్శించుకొన్నాం.**

ఆ. నేనూ నా స్నేహితురాలు కలసి రాముడి ఆలయానికి వెళ్లి సీతారాముడిని **దర్శించుకొన్నాం.**

ఇ. నేనూ నా స్నేహితురాలు కలసి రామాలయంలో సీతారాముడిని దర్శించుకొన్నాం.

ఈ. నేనూ నా స్నేహితురాలు కలసి రామాలయంలో సీతారాముడిని దర్శించుకొన్నాం.

54. గుర్రంచేత నడపబడే బండిలో మిట్టలు పల్లాలు గల రోడ్లలో మూడు లోకాలు చూపించాడు. (సమాసగతి వాక్యం రాయండి)

అ. గుర్రంతోలే బండిలో మిట్ట పల్లాల రోడ్లలో ముల్లోకాలు చూపించాడు.

ఆ. గుర్రంపు బండిలో మిట్టలు పల్లాలు గల రోడ్డులో ముల్లోకాలు చూపించాడు.

ఇ. గుర్రంచేత నడిచే బండిలో మిట్టపల్లాలుగల రోడ్డులో మూడులోకాలు చూపించాడు.

ఈ. గుర్రపు బండిలో మిట్టపల్లాల రోడ్డులో ముల్లోకాలు చూపించాడు.

55. రాము పేపరు కాగితం పట్టుకొని గేటు వాకిలి తీశాడు. *(దీనిలో పునరుక్తి తొలగించాలి)*

అ. రాము పేపరు పట్టుకొని గేటు వాకిలి తీశాడు.

ఆ. రాము పేపరు కాగితం పట్టుకొని గేటు తీశాడు.

ఇ. పేపరు కాగితం పట్టుకొని రాము గేటు వాకిలి తీశాడు.

ఈ. రాము పేపరు పట్టుకొని గేటు తీశాడు.

56. పుకార్లు కార్చిచ్చులాగా పాకాయి. *(నుడికారం లేకుండా అర్థవంతంగా మార్చండి)*

అ. పుకార్లు చీకటిలాగా పాకాయి.

ఆ. పుకార్లు వేగంలో పాకాయి.

ఇ. పుకార్లు అతిత్వరగా ప్రచారం పొందాయి.
ఈ. పుకార్లు అందరికీ తెలియవు.

57. "ప్రభుత్వ పర్వదినాలలో ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయ జెండా ఎగురవేయాలి" (ఇది ఏ రకమైన వాక్యం)
అ. ఆశ్చర్యార్థకం.
ఆ. అభ్యర్థన.
ఇ. ప్రశ్న.
ఈ. విధి.

58. మేము వచ్చువరకు నీవు మన యింటిని కాచుచుండవలెను.
(దీనిని ఆధునిక తెలుగులోకి మార్చండి)
అ. మేము వచ్చువరకు నువ్వు మన ఇంటిని కాచుచుండవలెను.
ఆ. మేము వచ్చువరకు నీవు మన యింటిని కాచుచుండవలెను.
ఇ. మేము వచ్చేవరకు నువ్వు మన ఇంటిని చూస్తుండాలి.
ఈ. మేము వచ్చువరకు నీవు మన యింటిని చూస్తుండు.

59. ఈ రోజు కాలేజీకి సుధ వచ్చింది. *(పుంలింగ బోధకంగా మార్చాలి)*
అ. ఈ రోజు సుధడు కాలేజీకి వచ్చాడా?
ఆ. ఈ రోజు సుధ కాలేజీకి వచ్చాయి.
ఇ. సుధ కాలేజీకి ఈ రోజు వచ్చింది.
ఈ. సుధా కాలేజీకి ఈ రోజు వచ్చాయి.

60. చదువు అంటే నాకు ఇష్టం లేదు. *(వ్యతిరేకార్థంలో రాయాలి)*
అ. చదువు పనిలేనివాళ్ల పని.
ఆ. చదవడం కళ్లకు వ్యాధి.
ఇ. చదువుకోవాలని బుద్ధేపుట్టదు.
ఈ. చదువంటే నాకు చాలా ఇష్టం.

E. Formal Grammar
సాధారణ వ్యాకరణం

Instruction: *In this section questions are asked on sandhi, compound, meter figure of speech, native words, loan words etc. and four alternatives are given as answer. Find out the correct answer among them and encircle the letter preceding it.*

సూచన : *ఈ విభాగంలో సంధి, సమాసం, ఛందస్సు, అలంకారం, దేశ్యాలు, అన్యదేశ్యాలు, ప్రకృతి- వికృతులు మొదలైన అంశాలకు సంబంధించిన ప్రశ్నలను ఇవ్వడమైంది. ఒక్కొక్క ప్రశ్నకు సమాధానంగా నాలుగు ప్రత్యామ్నాయాలను తెలపడమైంది. వాటినుంచి సరైన దానిని గుర్తించి, దానికి సంబంధించిన అక్షరానికి సున్న చుట్టండి.*

1. అమ్మ + ఇచ్చెను అనే పదాల సంధి రూపాన్ని గుర్తించండి.
   అ. అమ్మిచ్చెను
   ఆ. అమ్మే యిచ్చెను
   ఇ. అమ్మి ఇచ్చెను
   ఈ. అమ్మయిచ్చెను

2. చిట్టెలుక అనే పదాన్ని ఎలా విడదీయవచ్చో గుర్తించండి.
   అ. చిరు + ఎలుక
   ఆ. చిట్టు + ఎలుక
   ఇ. చిరి +ఎలుక
   ఈ. చిట్టె +ఎలుక

3. వచ్చుచున్ + ఉండెను అనే పదాల సంధి రూపాన్ని గుర్తించండి.
   అ. వచ్చుచుండెను
   ఆ. వచ్చుచు వుండెను
   ఇ. వచ్చుచుయుండెను
   ఈ. వచ్చుచుండెను

4. బుద్ధిమంత + ఆలు అనే పదాల సంధిరూపాన్ని గుర్తించండి.
   అ. బుద్ధిమంతరాలు
   ఆ. బుద్ధిమంతురోలు
   ఇ. బుద్ధిమంతురాలు
   ఈ. బుద్ధిమంత్రాలు

5. కొత్త + మెరుగు అనే పదాల సంధిరూపాన్ని గుర్తించండి.
   అ. కొంమెరుగు
   ఆ. కొమ్మెరుగు
   ఇ. కొమ్మరుగు
   ఈ. కొత్తెరుగు

6. విద్యాబుద్ధులు - ఇది ఏ సమాసం?
   అ. కర్మధారయం
   ఆ. ద్వంద్వసమాసం
   ఇ. బహువ్రీహి
   ఈ. తత్పురుష

7. బహువ్రీహి సమాసానికి ఉదాహరణ -
   అ. త్రినేత్రాలు
   ఆ. నీలకంఠం
   ఇ. త్రినేత్రుడు
   ఈ. త్రినేత్రం

8. తెల్లకలువ - ఇది ఏ సమాసం?
   అ. కర్మధారయం
   ఆ. విశేషణపూర్వపద కర్మధారయం
   ఇ. ఉపమానపూర్వపదకర్మధారయం
   ఈ. విశేషణోత్తరపద కర్మధారయం

9. రూపక సమాసానికి ఉదాహరణ -
   అ. పద్మాసనం
   ఆ. పద్మాసనుడు
   ఇ. పద్మముఖి
   ఈ. పద్మాసని

10. అనర్ఘుడు - ఏ సమాసం ?
   అ. విశేషణ పూర్వపద కర్మధారయం
   ఆ. బహుప్రీహి
   ఇ. అవ్యయీభావం
   ఈ. నఙ్ తత్పురుష

11. ఆటవెలది పద్యపాదం -
   అ. వేడిమిసెడినట్లు జనులు వినియులుకుదురే
   ఆ. వారు కందమూలంబు లాహారములుగ
   ఇ. పాటుగలిగె విరటు పాలఁబిదప
   ఈ. కరుణ పుట్టెడు నట్లుగా విన్నవింపు

12. 'అజ్ఞుల్ గొందరు నేముదామనుచు మాయంజెంది సర్వాత్మకున్' -
   ఇది ఏ పద్యపాదం?
   అ. ఉత్పలమాల
   ఆ. చంపకమాల
   ఇ. శార్దూలం
   ఈ. మత్తేభం

13. మత్తేభ పద్య పాదంలో ఏ ఏ గణాలు ఉంటాయి?
   అ. మసజసతతగ
   ఆ. భరనభభరవ
   ఇ. నజభజజజర
   ఈ. సభరనమయవ

14. కంద పద్యంలో ఉపయోగించటానికి అర్హ మైన గణాలు -
    అ. గగ,నల,భ,జ,స
    ఆ. భరత, నల, నగ, సల
    ఇ. ఇంద్రగణాలు
    ఈ. సూర్యగణాలు

15. 'లతాంతాయుధుకన్నతంద్రిశిరమచ్చోవామపాదంబునన్ తొలగంద్రోచెలతాంగి నాథుల్ నేరముల్ సేయఁబేరలుకంజెందిన యట్టికాంతలుచిత వ్యాపారముల్ నేర్తురే' - **దీనిలోని అలంకారం**
    అ. రూపకం
    ఆ. ఉపమ
    ఇ. అర్థాంతరన్యాసం
    ఈ. అతిశయోక్తి

16. ఆమ్రేడితం -
    అ. ఒకే పదాన్ని రెండు మార్లు ఉచ్చరించడం
    ఆ. రెండు వేర్వేరు పదాలను కలిపి ఉచ్చరించడం
    ఇ. రెండు మారులు ఒక పదాన్ని కలపడం
    ఈ. ఒకే పదాన్ని ఒక్క మారు ఉచ్చరించడం

17. శత్రర్థం అంటే -
    అ. వర్తమానార్థక సమాపక క్రియారూపం
    ఆ. భూతార్థబోధక అసమాపక క్రియారూపం
    ఇ. వర్తమానార్థబోధక అసమాపక క్రియారూపం
    ఈ. వర్తమానార్థబోధక సమాపక క్రియలో భాగం

18. ఆదేశం అంటే -
    అ. సంధి జరిగినపుడు ఒక వర్ణాన్ని తొలగించి దాని స్థానంలో వేరొక వర్ణం రావడం
    ఆ. సంధి జరిగినపుడు ఒక వర్ణం అధికంగా వచ్చి చేరడం
    ఇ. సంధి జరిగినపుడు రెండు వర్ణాలను తొలగించి వాటి స్థానంలో వేరొక వర్ణం **రావడం**
    ఈ. సంధి జరిగినపుడు ఒక వర్ణాన్ని తొలగించడం

19. లక్షణ విరుద్ధమైన భాషను _______ అని కొందరంటారు.
    అ. తత్సమం
    ఆ. దేశ్యం
    ఇ. గ్రామ్యం
    ఈ. దేశం

20. అగ్ని తద్భవరూపం -
    అ. అగ్ని
    ఆ. అగ్గీ
    ఇ. అగ్గి
    ఈ. అగ్గీ

21. దేశ్యం అంటే -
    అ. త్రిలింగదేశ గ్రంథ భాష
    ఆ. త్రిలింగదేశ వ్యవహార భాష
    ఇ. త్రిలింగదేశంలో వాడని భాష
    ఈ. వీరేశలింగం వాడిన భాష

22. ద్రుతప్రకృతికం అంటే -
    అ. ద్రుతం అంతంలో ఉండవచ్చు లేకపోవచ్చు
    ఆ. ద్రుతం అంతంలో లేనిది
    ఇ. ద్రుతం అంతంలో కలది
    ఈ. ద్రుతం యొక్క ప్రకృతి భావం

23. రగణం, సగణాల లక్షణం -
    అ. రగణం IUU - సగణం UUI
    ఆ. రగణం UIU సగణం IIU
    ఇ. రగణం UUI సగణం UIU
    ఈ. రగణం UUI సగణం IUI

24. గురుదక్షిణ అనే సమాసానికి విగ్రహవాక్యం -
    అ. గురువుకు దక్షిణ

ఆ. గురువుచే దక్షిణ
ఇ. గురువువల్ల దక్షిణ
ఈ. గురువుకోసం దక్షిణ

25. మృగ కాకములు అనే సమాస విగ్రహవాక్యం -
అ. మృగమును, కాకమును
ఆ. మృగము యొక్క కాకములు
ఇ. మృగమునకు కాకములు
ఈ. మృగం కోసం కాకములు

26. 'వినయం తోడి విద్య విశేషంగా శోభిల్లుతుంది కదా' - అనే వాక్యంలో 'కూడిన' అనే **అర్థం ఇచ్చే పదం.**
అ. విశేషంగా
ఆ. తోడి
ఇ. కదా
ఈ. శోభిల్లుతుంది

27. `మాంధాత్రాది' అనే పదాన్ని ఈ విధంగా అర్థవంతంగా విభజించాలి.
అ. మాంధాతృ + ఆది
ఆ. మాంధ + ఆత్రాది
ఇ. మాంధాత్ర + ఆది
ఈ. మాన్ + ధాత్రాది

28. భాను + ఉదయం పదాల సవర్ణదీర్ఘ సంధి రూపం -
అ. భానోదయం
ఆ. భానూదయం
ఇ. భానుదయం
ఈ. భాన్వుదయం

29. `గురువు తన శిష్యుని పుత్రుని వలె ప్రేమిస్తాడు' దీనిలో ఉపమావాచకం -
అ. గురువు

ఆ. పుత్రుడు
ఇ. శిష్యుడు
ఈ. వలె

30. ఉపమాలంకారాన్ని తెలిపే ముఖ్య విషయం -
అ. ఉపమేయం
ఆ. ఉపమానం
ఇ. ఉపమావాచకం
ఈ. సమానధర్మం

31. విష్ణు + ఆలయం అనే పదాల సంధిరూపం గుర్తించండి
అ. విష్ణాలయం
ఆ. విష్ణ్వాలయం
ఇ. విష్ణుఆలయం
ఈ. విష్ణ్యాలయం

32. కరకుటమ్మ్ము అనే పదాన్ని వాక్యరణ బద్ధంగా విభజించిన రూపాన్ని గుర్తించండి.
అ. కరకు + టమ్ము
ఆ. కరకు + అమ్ము
ఇ. కరకుట + అమ్ము
ఈ. కర + కుటమ్ము

33. షష్ఠితత్పురుష సమాసానికి ఉదాహరణ -
అ. రామబాణం
ఆ. గురుదక్షిణ
ఇ. దొంగభయం
ఈ. దొంగపెళ్లి

34. `ఊరబావి' అనేది ఏ సమాసం ?
అ. షష్ఠీ తత్పురుష
ఆ. తృతీయా తత్పురుష

ఇ. చతుర్థీ తత్పురుష
ఈ. సప్తమీ తత్పురుష

35. నా ప్రియమిత్రుడు, ఆనందకరుడు చిత్రగ్రీవుడు నాకు నేత్రోత్సవం చేస్తున్నాడు. **ఈ వాక్యంలో విశేషణాలు**
అ. ప్రియమిత్రుడు, చిత్రగ్రీవుడు
ఆ. ఆనందకరుడు, చిత్రగ్రీవుడు
ఇ. ప్రియమిత్రుడు, ఆనందకరుడు
ఈ. వీరు ఎవరూ కాదు

36. ఆ వింత చూడాలని లఘుపతనకం పావురాలను వెంబడించి పోయింది - **ఈ వాక్యంలో అసమాపక క్రియాపదం.**
అ. చూడాలని
ఆ. వెంబడించి
ఇ. పోయింది
ఈ. ఏమీ కాదు

37. తరువాత శక్తి కలిగిన పక్షంలో మిగిలిన వారి కార్యం చూసుకొందాం. - సమాపక క్రియారూపం.
అ. తరువాత
ఆ. మిగిలిన
ఇ. కలిగిన
ఈ. చూసుకొందాం

38. చిత్రగ్రీవుడు తన పరిజనంతో హిరణ్యకుని గుణాలు కొనియాడుతూ వెళ్లాడు - ఈ వాక్యంలో సర్వనామం.
అ. చిత్రగ్రీవుడు
ఆ. గుణాలు
ఇ. వెళ్లాడు
ఈ. తన

39. ఈ గుణంచేత నువ్వు త్రిలోకాధిపత్యానికి తగి ఉన్నావు.- ఈ వాక్యంలో సంజ్ఞా పదాలు.
 అ. గుణం, త్రిలోకాధిపత్యం
 ఆ. గుణం, నీవు
 ఇ. త్రిలోకాధిపత్యం, నీవు
 ఈ. నీవు, ఈ

40. అవి తాము తెచ్చుకొన్న యెరలో కొంచెంకొంచెం దానికి పంచి ఇచ్చాయి. **ఈ వాక్యంలో ఆమ్రేడిత పదం.**
 అ. అవి తాము
 ఆ. కొంచెంకొంచెం
 ఇ. యెరలో కొంచెం
 ఈ. పంచి ఇచ్చాయి

41. 'ఇంటికి వచ్చిన అతిథి ఉస్సురని పోరాదు' అనే ఈ వాక్యంలో వ్యతిరేకవాచకం -
 అ. వచ్చిన
 ఆ. ఉస్సురని
 ఇ. అతిథి
 ఈ. పోరాదు

42. 'ఓయీ! తెరువరీ వచ్చి ఈ పయిడి కంకణం పుచ్చుకొమ్ము' ఈ వాక్యంలో **సంబోధనార్థక పదం** -
 అ. ఓయీ!
 ఆ. పుచ్చుకొమ్ము
 ఇ. తెరువరి
 ఈ. పయిడి కంకణం

43. 'ఆహా! లోభమెంత చెడుగుణం' ఈ వాక్యంలో ఆశ్చర్యార్థకం -
 అ. లోభం
 ఆ. ఆహా
 ఇ. చెడుగుణం
 ఈ. ఎంత

44. 'ఒక్కసారిగా మనమందరం వలనెత్తుకొని ఎగిరిపోదాం' ఈ వాక్యంలో సహజ **అవ్యయం -**

అ. మనమందరం

ఆ. ఎగిరిపోదాం

ఇ. ఒక్కసారిగా

ఈ. వలనెత్తుకొని

45. 'నీ పూర్వ జన్మ తపఃఫలంవల్ల నా ఈ భవ్య రూపాన్ని చూడగలవు'. ఈ వాక్యంలో **భవ్యరూపం ఏ సమాసం?**

అ. ద్వంద్వం

ఆ. బహువ్రీహి

ఇ. కర్మధారయం

ఈ. అవ్యయీభావం

46. 'దశరథుడు వశిష్ఠాదులనందరిని అత్యంత ఆదరంతో యథోచితంగా సంతుష్టులను **చేశాడు.' ఈ వాక్యంలో యణాదేశసంధికి ఉదాహరణ**

అ. వశిష్ఠాదులు

ఆ. యథోచితంగా

ఇ. సంతుష్టులను

ఈ. అత్యంత

47. 'అయ్యెడ మూషిక వాయసాలు అన్యోన్య ప్రేమానురాగాలతో కాలక్షేపం చేశాయి'.

(ఈ వాక్యంలో త్రికసంధిగల పదం)

అ. అయ్యెడ

ఆ. కాలక్షేపం

ఇ. ప్రేమానురాగాలు

ఈ. అన్యోన్యం

48. 'రాముని పల్కులు విని ఆ రాక్షసుడు అట్టహాసం చేస్తూ ఇట్లన్నాడు'

(ఈ వాక్యంలో 'పల్కులు ' అనే పదంలో గల విభక్తి)

అ. ప్రథమా

ఆ. ద్వితీయా

ఇ. తృతీయా
ఈ. చతుర్థీ

49. యుధిష్ఠిరుడు, సవ్యసాచి అయిన అర్జునుడు, భీమ బలుడైన మారుతి రథారూఢులై వెళ్ళారు.

(ఈ వాక్యంలో అలుక్సమాస పదం)

అ. సవ్యసాచి
ఆ. భీమబలుడు
ఇ. యుధిష్ఠిరుడు
ఈ. రథారూఢుడు

50. 'రామలక్ష్మణులు ధనుర్బాణాలు ధరించి సరోవరం వెంబడి వచ్చారు'.

(ఈ వాక్యంలో విసర్గ (రేఫాగమ) సంధికి ఉదాహరణ)

అ. విరోచితం
ఆ. సరోవరం
ఇ. రామలక్ష్మణులు
ఈ. ధనుర్బాణాలు

51. ధనం నిత్యం కాదు, యౌవనం ఝరీవేగతుల్యం, జీవనం బుద్బుద ప్రాయం.

(వీటిలో పోలికను తెలిపే పదాలు)

అ. ధనం, యౌవనం
ఆ. యౌవనం, జీవనం
ఇ. ఝరీవేగం, బుద్బుదం
ఈ. తుల్యం, ప్రాయం

52. అనవద్యమైన విద్యచే నవక్రమగు విక్రమంతో నిరపాయమైన అపాయంతో నృపాలుర **మెప్పుపొందాలి.**

(ఈ వాక్యంలోని యలంకారం)

అ. యమకం
ఆ. రూపకం
ఇ. అనుప్రాస
ఈ. ఉపమ

53. 'అనిత్యమైన, మలినమైన కాయం చేత నిత్యమైన, నిర్మలమైన యశం లభించిందా? **అంతకంటే లాభం ఉందా?**'

(ఈ వాక్యంలో పరస్పర వ్యతిరేకపదాల జంట)

అ. అనిత్యమైన - నిర్మలమైన

ఆ. మలినమైన - నిత్యమైన

ఇ. కాయం - లాభం

ఈ. మలినమైన - నిర్మలమైన

54. 'తుదముట్టగ నీకబ్బుము పదిలముగాఁ జదివినట్టి బాలురకోవిం'

(ఈ భాగం ఏ పద్య పాదంలోనిది)

అ. ఆటవెలది

ఆ. కందం

ఇ. తేటగీతి

ఈ. సీసం

55. భయము + పడు అనే పదాల సంధిరూపం

అ. భయపడు

ఆ. భయముపడు

ఇ. బయపడు

ఈ. బయంపడు

56. 'మిరుమిట్లు' పదాన్ని అర్థవంతంగా విడదీస్తే.

అ. మిడు + మిట్లు

ఆ. మిట్టు + మిట్లు

ఇ. మిట్లు + మిట్లు

ఈ. మిన్ను + మిట్లు

57. 'కందోయి' పదాన్ని అర్థవంతంగా కింది విధంగా విడదీయాలి.

అ. కన్ను + దోయి

ఆ. కన్ + తోయి

ఇ. కం + దోయి

ఈ. కందు + ఓయి

58. 'పేదరాలు' పదాన్ని అర్థవంతంగా కింది విధంగా విడదీయాలి.
   అ. పేద + ఆలు
   ఆ. పేద + రాలు
   ఇ. పేద్ద + రాలు
   ఈ. పేదరు + ఆలు

59. 'కాలు + చేయి' సమాసరూపం -
   అ. కాలుసేతులు
   ఆ. కాలుజేతులు
   ఇ. కాలేచేయి
   ఈ. కాలుచేతులు

60. సరసము + మాట అనే పదాల సంధిరూపం -
   అ. సరసము మాట
   ఆ. సరసపుమాట
   ఇ. సరసమైన మాట
   ఈ. సరసమ్మాట

61. చిగురు + కొమ్మ అనే పదాల సంధిరూపం -
   అ. చిగురుఁగొమ్మ
   ఆ. చిగురుంకొమ్మ
   ఇ. చిగుర్కొమ్మ
   ఈ. చిగురున్గొమ

62. విజయసారథి - ఏ సమాసం?
   అ. విశేషణ పూర్వపద కర్మధారయం
   ఆ. బహువ్రీహి
   ఇ. ఉపమానోత్తర పద కర్మధారయం
   ఈ. ద్వంద్వం

63. నవనీతచోరుడు - ఏ సమాసం?
   అ. ద్వితీయా తత్పురుష
   ఆ. తృతీయా తత్పురుష
   ఇ. షష్ఠీ తత్పురుష
   ఈ. సప్తమీ తత్పురుష

64. రామాలయం - ఏమి సంధి?
   అ. గుణసంధి
   ఆ. వృద్ధిసంధి
   ఇ. సవర్ణదీర్ఘ సంధి
   ఈ. గసడదవ అనే సంధి

65. దేశ్య పదాన్ని గుర్తించండి.
   అ. స్థితి
   ఆ. గతి
   ఇ. ఉనికి
   ఈ. స్థాయి

66. దేశ్య పదాన్ని గుర్తించండి.
   అ. మమ్మీ
   ఆ. తల్లి
   ఇ. మాతా
   ఈ. మదర్

67. దేశ్య పదాన్ని గుర్తించండి.
   అ. కష్టాలు
   ఆ. అవస్థలు
   ఇ. ఇక్కట్లు
   ఈ. బాధలు

68. తత్సమం అంటే-
   అ. సంస్కృత సమం

ఆ. ఆంగ్ల సమం
ఇ. తెలుగు సమం
ఈ. హిందీ సమం

69. తద్భవం అంటే -
అ. ప్రాకృత భవం
ఆ. తెలుగు భవం
ఇ. ఆంగ్ల భవం
ఈ. హిందీ భవం

70. అన్యదేశ్య పదాన్ని గుర్తించండి.
అ. గుట్ట
ఆ. తిప్ప
ఇ. కొండ
ఈ. అద్రి

71. అన్యదేశ్య పదాన్ని గుర్తించండి.
అ. నాగలి
ఆ. మడక
ఇ. హలం
ఈ. నాగేలి

72. అన్యదేశ్య పదాన్ని గుర్తించండి.
అ. అన్నం
ఆ. బువ్వ
ఇ. కూడు
ఈ. తిండి

73. అన్యదేశ్య పదాన్ని గుర్తించండి.
అ. పొలం
ఆ. చేను
ఇ. మడి
ఈ. క్షేత్రం

74. ఓగిరం అన్న పదానికి ప్రకృతి పదాన్ని గుర్తించండి.
    అ. సాగరం
    ఆ. ఆహారం
    ఇ. అన్నం
    ఈ. బువ్వ

75. సింగం అనే వికృతి పదానికి ప్రకృతి పదాన్ని గుర్తించండి.
    అ. సిమ్మం
    ఆ. చిమ్నం
    ఇ. సింహం
    ఈ. చింహం

76. గౌరవం అనే ప్రకృతి పదానికి వికృతి పదాన్ని గుర్తించండి.
    అ. గారవం
    ఆ. గౌరవం
    ఇ. గోరవం
    ఈ. గోరం

77. రాజు అనే ప్రకృతి పదానికి వికృతి పదాన్ని గుర్తించండి.
    అ. రేడు
    ఆ. రోజు
    ఇ. రాజ్యం
    ఈ. రారాజు

78. ముగ్ధ పద రూపాంతరం -
    అ. మొగ్గ
    ఆ. మొద్దు
    ఇ. ముగుద
    ఈ. మొక్క

79. పశువులు పద రూపాంతరం -
    అ. పశువు
    ఆ. పసులు

ఇ. పశవు
ఈ. పసలు

80. కన్ను బహువచన రూపం -
అ. కల్లు
ఆ. కళ్లు
ఇ. కండులు
ఈ. కాండ్లు

Writing and Composition 4
లేఖనం-వ్యాసరచన

A. Spelling
అక్షరక్రమం

Instruction : *In this section the word with form alternative forms given below. Identify one with proper spelling in standard Telugu and encircle the letter preceding it or write in the answer booklet.*

సూచన : *ఈ విభాగంలో ఒక పదానికున్న భిన్నరూపాల్ని ఇవ్వడమైంది. వీటిలో ప్రామాణిక తెలుగు భాషా ప్రయోగంలో ఉండే అక్షరక్రమాన్ని గుర్తించి దానికి ముందున్న అక్షరానికి సున్న చుట్టండి. లేదా సమాధానపత్రంలో గుర్తించండి.*

1. అ. కుష్ణుడు
   ఆ. కిష్టుడు
   ఇ. కృష్ణుడు
   ఈ. క్రిష్టుడు

2. అ. బేదం
   ఆ. భేదం
   ఇ. బేధం
   ఈ. భేధం

3. అ. కృసించు
   ఆ. క్రుశించు
   ఇ. కుశించు
   ఈ. కృశించు

4. అ. పతిష్ట
ఆ. ప్రతిష్ఠ
ఇ. పతిష్ఠ
ఈ. ప్రతిష్ట

5. అ. దుర్యోధనుడు
ఆ. ధుర్యోదనుడు
ఇ. ధుర్యోధనుడు
ఈ. దుర్యోదనుడు

6 అ. విధ్యుచ్ఛక్తి
ఆ. విద్యుచ్ఛక్తి
ఇ. విద్యుశ్చక్తి
ఈ. విద్దుచ్ఛక్తి

7. అ. అదృశ్యం
ఆ. అద్రుశ్నం
ఇ. అదుశ్నం
ఈ. అద్రుశ్యం

8. అ. గూఢచారి
ఆ. గూడఛారి
ఇ. గూడశారి
ఈ. గూడచారి

9. అ. ఆశీర్వదించు
ఆ. ఆషీర్వదించు
ఇ. ఆసీర్వదించు
ఈ. ఆశీరదించు

10. అ. ప్రసిద్ధి
ఆ. ప్రశిద్ధి

ఇ. ప్రసిద్ధి
ఈ. ప్రశిద్ధి

11. అ. సీగ్రం
ఆ. శీగ్రం
ఇ. శీఘ్రం
ఈ. షీఘ్రం

12. అ. గాఢంగా
ఆ. గాడంగా
ఇ. ఘాడంగా
ఈ. ఘాడంగ

13. అ. నిస్సయించు
ఆ. నిశ్ఛయించు
ఇ. ని చ్ఛయించు
ఈ. నిశ్చయించు

14. అ. వాంఙ్మయం
ఆ. వాఙ్మయం
ఇ. వాగ్మయం
ఈ. వాంఙ్మయం

15. అ. భయలుపరచి
ఆ. బయలు పరసి
ఇ. బయలు పరచి
ఈ. బయల్పరశి

16. అ. సూర్యరష్మి
ఆ. శూర్యరస్మి
ఇ. శూర్యరష్మి
ఈ. సూర్యరశ్మి

17. అ. కవిత్వం
ఆ. కయిత్తం
ఇ. కయిత్వం
ఈ. కపిత్వం

18. అ. నిర్బ్ందం
ఆ. నిర్బ్ంధం
ఇ. నిర్భ్ంధం
ఈ. నిర్భందం

19. అ. పట్టబద్రులు
ఆ. పట్ట బద్దులు
ఇ. పట్టభద్రులు
ఈ. పట్టభద్దులు

20. అ. నిశేధం
ఆ. నిసేధం
ఇ. నిషేధం
ఈ. నిశ్శేదం

21. అ. పురోబివృద్ది
ఆ. పురోభివృద్ధి
ఇ. పురోబివృద్ధి
ఈ. పురోభిౖవృద్ది

22. అ. అవుషరం
ఆ. అవశరం
ఇ. అవుశరం
ఈ. అవసరం

23. అ. శత్రువులు
ఆ. శతృవులు

ఇ. సెత్రువులు
ఈ. షెత్రువులు

24. అ. నిదర్సనం
ఆ. నిదర్శనం
ఇ. నిధర్సనం
ఈ. నిధర్శనం

25. అ. పెపంచం
ఆ. ప్రెపంచెం
ఇ. పెపంచెం
ఈ. ప్రపంచం

26. అ. పరిసోదన
ఆ. పరిశోదన
ఇ. పరిశోధన
ఈ. పరిసోధన

27. అ. వ్యైతిరేకం
ఆ. వ్యతిరేకం
ఇ. వ్యతిరేఖం
ఈ. వ్యైతిరేఖం

28. అ. నిమగ్నులు
ఆ. నిమఘ్నులు
ఇ. నిమజ్ఞులు
ఈ. నిమ్మగ్నులు

29. అ. నష్టమొచ్చింది
ఆ. నస్టమువొచ్చినది
ఇ. నష్ఠంవచ్చింది
ఈ. నష్టమోచ్చింది

30. అ. వాగనుశాశనుడు
ఆ. వాగనుశాషనుడు
ఇ. వాగనుషాసనుడు
ఈ. వాగనుశాసనుడు

31. అ. ద్రుష్టి
ఆ. ద్రుస్టి
ఇ. ద్రుష్ఠి
ఈ. దృష్టి

32. అ. ద్రుతరాష్ట్రుడు
ఆ. ధృతరాష్ట్ృడు
ఇ. ధృతరాష్ట్రుడు
ఈ. దృతరాష్ట్రుడు

33. అ. ప్రాశస్త్యం
ఆ. ప్రాషస్త్యం
ఇ. ప్రాశశ్త్యం
ఈ. ప్రాసశ్త్యం

34. అ. విశ్వాసం
ఆ. విష్వాశం
ఇ. విశ్వాషం
ఈ. విస్వాసం

35. అ. విధ్యార్థి
ఆ. విద్యార్థి
ఇ. విద్యార్తి
ఈ. విధ్యార్ధి

36. అ. విద్యుక్త ధర్మం
ఆ. విధ్యుక్థ ధర్మం

ఇ. విద్యుక్త ధర్మం
ఈ. విధ్యుక్థ ధర్మం

37. అ. సుందరకాండం
ఆ. సుంధరాఖండం
ఇ. సుందరాకాండం
ఈ. సుందరఖండం

38. అ. విశిష్ఠం
ఆ. విశిష్టం
ఇ. విసిష్టం
ఈ. విసిష్ఠం

39. అ. విస్వేశ్వరుడు
ఆ. విశ్వేస్వరుడు
ఇ. విశ్వేశర్వుడు
ఈ. విశ్వేశ్వరుడు

40. అ. షష్టిపూర్తి
ఆ. షష్టిపూర్తి
ఇ. శష్టిపూర్తి
ఈ. సష్ఠిపూర్థి

41. అ. భూయిష్ఠం
ఆ. భూయిష్టం
ఇ. భూవిష్టం
ఈ. బూయిష్టం

42. అ. ప్రశ్నపత్రం
ఆ. ప్రష్నపత్రం
ఇ. ప్రస్నపత్రం
ఈ. ప్రెస్నపత్రం

43. అ. స్వఛందం
    ఆ. స్వచ్చందం
    ఇ. స్వచ్ఛందం
    ఈ. స్వచ్చంధం

44. అ. భ్రహ్మాండం
    ఆ. బ్రహ్మాంఢం
    ఇ. బ్రమ్హాండం
    ఈ. బ్రహ్మాండం

45. అ. ఉచ్ఛారణ
    ఆ. ఉచ్చారణ
    ఇ. ఉచ్చారన
    ఈ. ఉచ్ఛారన

46. అ. బీభత్సం
    ఆ. భీభత్సం
    ఇ. భీబత్సం
    ఈ. బీబత్సం

47. అ. ధ్రువపత్రం
    ఆ. ధృవపత్రం
    ఇ. దృవపత్రం
    ఈ. ద్రువపత్రం

48. అ. ఇష్టాగోష్ఠి
    ఆ. ఇష్ఠాగోష్ఠి
    ఇ. ఇష్టాగోష్టి
    ఈ. ఇష్ఠాగోష్టి

49. అ. బ్రుకుఠి
    ఆ. భృకుటి

ఇ. భ్రుకుఠి
ఈ. బృకుటి

50. అ. బూషనం
ఆ. భూశణం
ఇ. భూషణం
ఈ. భూశనం

51. అ. శీసం
ఆ. శీర్షం
ఇ. షీర్సం
ఈ. శీర్సం

52. అ. ఘంటాపథం
ఆ. గంటాపతం
ఇ. ఘంటాపతం
ఈ. గంటాపథం

53. అ. చంద్రషేఖరుడు
ఆ. చంద్రశేఖరుడు
ఇ. చందరసేకరుడు
ఈ. చంద్రసేఖరుడు

54. అ. విజయలక్ష్మి
ఆ. విజయలక్షి
ఇ. విజయలచ్చి
ఈ. ఇజయలచ్మి

55 అ. విబ్రుంభనం
ఆ. విజృంభనం
ఇ. విజ్రూంభణం
ఈ. విజృంభణం

56 అ. అక్షౌహిణి
ఆ. అక్షాహిణి
ఇ. అక్షోహిణి
ఈ. అచ్ఛౌషిణి

57. అ. అఖిలం
ఆ. అఖిళం
ఇ. అకిళం
ఈ. అకిలం

58. అ. గ్రుహస్థుడు
ఆ. గృహస్థుడు
ఇ. గృహస్తుడు
ఈ. గ్రుహస్తుడు

59. అ. విశ్వాసగాతకుడు
ఆ. విశ్వాసఖాతకుడు
ఇ. విశ్వాసఘాతకుడు
ఈ. విస్వాసఘాతకుడు

60 అ. అంతాపురం
ఆ. అంతఃపురం
ఇ. ఆంతఃపురం
ఈ. అతఃపురం

61. అ. పుచ్చం
ఆ. పూచ్ఛం
ఇ. పుచ్ఛం
ఈ. పూచం

62. అ. చంధస్సు
ఆ. చందస్సు

ఇ. చందశ్శు
ఈ. ఛందస్సు

63. అ. ఉద్దేసం
ఆ. ఉద్దేశం
ఇ. ఉద్దేషం
ఈ. ఉద్ధేషం

64. అ. అంగలార్చు
ఆ. అంకలార్చు
ఇ. అంకెలార్చు
ఈ. అంఖలార్చు

65. అ. వేశబాసలు
ఆ. వేషభాషలు
ఇ. వేసభాషలు
ఈ. వేషబాసలు

66. అ. నిస్చేష్ఠుడు
ఆ. నిశ్చేస్టుడు
ఇ. నిశ్చేష్టుడు
ఈ. నిష్చేస్టుడు

67. అ. గద్యపధ్యాలు
ఆ. గధ్యపద్యాలు
ఇ. గధ్యపధ్యాలు
ఈ. గద్యపద్యాలు

68. అ. మాంగళ్యం
ఆ. మాంగల్యం
ఇ. మాంఘల్యం
ఈ. మాంగెల్యం

69. అ. సంకరజాతి
ఆ. శంఖరజాతి
ఇ. షంకరజాతి
ఈ. సంకారజాతి

70. అ. బంగళాఖాతం
ఆ. బంగలాఘాతం
ఇ. బాంగ్లాఖాతం
ఈ. బంగాళాఖాతం

71. అ. దక్షిణధృవం
ఆ. దక్షినధ్రువం
ఇ. దక్షిణధ్రువం
ఈ. దక్కిన ధ్రువం

72. అ. ఆశపాసం
ఆ. ఆశాపాశం
ఇ. ఆషపాసం
ఈ. ఆసపాషం

73. అ. కర్బూరం
ఆ. ఖర్పూరం
ఇ. కర్పూరం
ఈ. కర్ఫూరం

74. అ. పాండిథ్యం
ఆ. పాంఢిత్యం
ఇ. పాండిధ్యం
ఈ. పాండిత్యం

75. అ. పుత్రుడు
ఆ. పూత్రుడు

ఇ. పుత్రుడు
ఈ. ఫుత్రుడు

76. అ. సింహాశనం
ఆ. సింహాషనం
ఇ. సింహాసనం
ఈ. శింహాసనం

77. అ. మిత్రభేదం
ఆ. మిత్రబేదం
ఇ. మిత్రబేధం
ఈ. మిత్రభేధం

78. అ. సంపూర్నం
ఆ. సంపూర్ణం
ఇ. సంపుర్ణం
ఈ. సంపూరణం

79. అ. అభిశేకం
ఆ. అవిసేకం
ఇ. అభిషేకం
ఈ. అభిసేకం

80. అ. విద్వాంసుడు
ఆ. విద్వాంషుడు
ఇ. విధ్వాంసుడు
ఈ. విద్వాంశుడు

81. అ. చతుర్బుజుడు
ఆ. చతుర్భుజుడు
ఇ. చెతుర్భుజుడు
ఈ. చెతుర్బుజుడు

82. అ. పారిజాతం
ఆ. పారుజాతం
ఇ. పారి జేతం
ఈ. పారజాతం

83. అ. భగమంతుడు
ఆ. బగమంతుడు
ఇ. బగవంతుడు
ఈ. భగవంతుడు

84. అ. బారతదేశం
ఆ. బారతదేసం
ఇ. భారతదేశం
ఈ. భారతదేషం

85. అ. శ్రీనాదుడు
ఆ. శ్రీనాధుడు
ఇ. స్రీనాథుడు
ఈ. శ్రీనాథుడు

B. Idioms and proverbs
జాతీయాలు, సామెతలు

Instruction : *In this section, in each one of the following items, an* ***idiom or a proverb and four sentences, supposed to be the interpretation or explanation are given. Identify the correct sentence and encircle the letter preceding it.***

సూచన : *ఈ విభాగంలో ప్రతి ప్రశ్న కింద ఒక జాతీయం లేదా సామెతను దానికి నాలుగు వివరణ వాక్యాలను ఇవ్వడమైంది. వాటి నుంచి సరైన దానిని గుర్తించి, దానికి ముందున్న అక్షరానికి సున్న చుట్టండి.*

1. 'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకో' అంటే -
   అ. దీపం పెట్టి ఇల్లు సర్దుకోవడం.
   ఆ. పరిస్థితులు అనుకూలంగా ఉన్నప్పుడే జాగ్రత్త పడటం.
   ఇ. ఇంటిని తీర్చిదిద్దుకోవడంలో శ్రద్ధ చూపడం.
   ఈ. దీపం వెలిగించి ఇల్లు కట్టుకోవడం.

2. త్యాగయ్యకు సంగీతం 'వెన్నతో బెట్టిన విద్య' అంటే-
   అ. త్యాగయ్యకు సంగీతం చిన్నప్పటి నుంచే వచ్చు.
   ఆ. త్యాగయ్యకు వెన్న వంటి సంగీతాన్ని నేర్చాడు.
   ఇ. త్యాగయ్యకు సంగీతవిద్య వెన్న వంటిది.
   ఈ. సంగీతం వెన్న వలె మృదువైన విద్య.

3. ఎరీక్షలో పాసయ్యావా అంటే అలా `నిలువు గుడ్లు వేసుకొని' చూస్తావేం? అంటే -
   అ. నిలువైన గుడ్లతో చూడటం.
   ఆ. గుడ్లు నిలబెట్టి చూడటం.
   ఇ. నిశ్చేష్టుడు కావడం.
   ఈ. నిలబడి గుడ్లతో చూడటం.

4. పాపం! రాత్రి రవి వాళ్ళ ఇంట్లో దొంగలు పడి ఇల్లంతా దోచుకెళ్లారట. రవి పరిస్థితి చూస్తుంటే 'కడుపు తరుక్కు పోతుంది.'
   అ. రవి స్థితి చూస్తుంటే నా కడుపులో దేవుతుంది.
   ఆ. రవి పరిస్థితి చూస్తుంటే విపరీతమైన జాలి వేస్తుంది.
   ఇ. వాళ్ళ స్థితి చూస్తుంటే కడుపులోపలికి పీక్కొని పోతుంది.
   ఈ. రవి ఎంతగానో దుఃఖిస్తూ ఉంటే కడుపులో వికారం కలిగింది.

5. కొందరు స్వార్థపరులు తమ పైవారి `అడుగులకు మడుగులొత్తుతారు'.
   అ. స్వార్థపరులైనవారు తమ పైవారి పట్ల అతివినయం చూపుతూ స్వప్రయోజనాల కోసం విధేయులై ఉంటారు.
   ఆ. కొందరు స్వార్థపరులు పై ఉద్యోగుల కాళ్లు కడికి సేవలు చేస్తారు.
   ఇ. పైవారి అడుగుల్ని కడిగి వస్త్రాలతో తుడుస్తారు.
   ఈ. పైవారి అడుగులకింద మడుగులు వేసి వాళ్లను నడిపిస్తారు.

6. వాళ్ల వ్యాపారానికేం `మూడుపూవులు ఆరుకాయలు' గా ఉంది.
   అ. వాళ్ళ వ్యాపార పరిస్థితి మూడు పూవులు ఆరుకాయలు కాసింది.
   ఆ. మూడు పూవులు ఆరుకాయలు కాసినంత విశిష్టంగా ఉంది.
   ఇ. వాళ్ల వ్యాపారం చాలా లాభదాయకంగా ఉంది.
   ఈ. వాళ్లు వ్యాపారంలో కష్టపడుతున్నారు.

7. 'వెదకబోయిన తీగ కాళ్లకు తగిలినట్లు' అతను ఎదురుపడ్డాడు.
   అ. ఒకతీగ కోసం వెదుకుతున్నప్పుడు అదే తీగ కాలికి చుట్టుకొని కనిపించడం.
   ఆ. వెదకబోగా కాలికి తీగ తగిలినట్లు అతను గోచరించాడు.
   ఇ. మనం వెదుకుతున్నవారే మనకు ఎదురు పడటం.
   ఈ. అతను కాళ్లకు తీగను తగిలించుకొని కనబడడం.

8. ఏమయ్యా! మీ వెంకయ్య తండ్రి కన్నుమూశాడట! నిజమేనా?
   అ. వెంకయ్య తండ్రి నిద్రపోతున్నాడట గదా!

ఆ. కళ్లు మూసుకొని ఏం చేస్తున్నాడయ్యా!

ఇ. కళ్లు మూసుకొని ఆలోచిస్తున్నాడా! ఏమిటి!

ఈ. పాపం వెంకయ్య తండ్రి చనిపోయాడట!

9. ఏమిరా కిట్టిగా! ఇన్నాళ్లు చదివిన చదవంతా `గుంట బెట్టి గంట వాయించావా'?

అ. నువ్వు చదివిన చదువంతా వ్యర్థమైపోయిందా?

ఆ. నువ్వు పరీక్షకు చదివిన చదువంతా ఏమైంది?

ఇ. గుంటలో గంటపెట్టి వాయించావని చెప్పారు, నిజమేనా?

ఈ. నువ్వు చదివిన చదువంతా పూర్తిగా పూడ్చి పెట్టేశావా? ఏమిటి?

10. 'ఎక్కడైనా బావగాని వంగతోటకాడ మాత్రం కాదు'.

అ. వ్యవహారం దగ్గర బంధుత్వం తగదని భావం.

ఆ. బావ అయినవాడు వంగతోట దగ్గర అన్నీ అవుతాడు.

ఇ. బావగారి తోటే గదా అని తాను చెప్పకుండానే కాయలు కోసుకుంటాడు.

ఈ. స్వార్థం మనిషిని పతనం చేస్తుంది.

11. 'అంబలి తాగే వాడికి మీసాలెత్తేవాడొకడు'.

అ. తాగేది గంజి దానికి భేషజాలు ఎందుకు?

ఆ. బీదవాడికి మీసాలు ఎత్తడం ఎందుకు?

ఇ. పేదవాడికి మీసాలెందుకు?

ఈ. డాంబిక జీవనం పేదలకు పనికిరాదు.

12. పేదవాని కోపం పెదవికి చేటు -

అ. అసమర్థుడు ఏమీ చెయ్యలేక కోపంతో తన పెదవిని తానే కొరుక్కుంటాడు.

ఆ. కోపంతో ఇతరుల పెదవి కొరుకుతాడు.

ఇ. పేదవాడు ఏమిచేసినా చెల్లదు.

ఈ. పేదవాడికి కోపం వచ్చినా ఏమీ చెయ్యలేడు.

13. 'పెట్టని అమ్మ పెట్టనే లేదు. పెట్టే అమ్మకేమొచ్చింది పెద్దరోగం.'
   అ. రోజూ బిచ్చం పెట్టే ఆమె ఒక సారి పెట్టకపోతే బిచ్చగాడు అనే మాట.
   ఆ. మంచివారే సమాజాన్ని విమర్శలకు గురి చేస్తారు.
   ఇ. మంచివారే మాటలుపడుతూ ఉంటారు సహజంగా.
   ఈ. పెట్టని తల్లి పెట్టనే లేదు. ఏం రోగం వచ్చిందో మరి నిత్యం పెట్టే ఆమెకు.

14. మహాత్మగాంధీ మరణించినపుడు భారత ప్రజల దుఃఖం కట్టలు తెంచుకొంది.
   అ. అధికమైన దుఃఖం కలిగింది.
   ఆ. అధికమైన ఆనందం కలిగింది.
   ఇ. అసలు దుఃఖం కలుగలేదు.
   ఈ. దుఃఖం వల్ల చెరువు కట్టలు తెగిపోయాయి.

15. నన్నయ తెలుగులో కావ్యరచనకు శ్రీకారం చుట్టాడు.
   అ. ముగించాడు.
   ఆ. ఆపివేశాడు.
   ఇ. మొదలుపెట్టాడు.
   ఈ. సున్నా చుట్టాడు.

16. బాల్య వివాహాలకు స్వస్తిపలకడానికి వీరేశలింగం పోరాడాడు.
   అ. ప్రారంభించడానికి.
   ఆ. పునః ప్రారంభించడానికి.
   ఇ. మధ్యలో నిలపడానికి.
   ఈ. ముగింపు కావడానికి.

17. భారత్ రష్యాలు ఒకటికొకటి చేదోడువాదోడుగా ఉన్నాయి.
   అ. ఒకరికొకరు సాయపడటం.
   ఆ. ఒకదానితో ఒకటి పోట్లాడటం.

ఇ. మాటల్లో సాయపడకుండా చేతల్లో సాయపడటం.

ఈ. చేతుల్తో కొట్టుకోవడం.

18. పాము కరచిన అతన్ని చూసి డాక్టర్లు <u>పెదవి విరిచారు.</u>

అ. బతుకుతాడని చెప్పారు.

ఆ. బతకడని చెప్పారు.

ఇ. పెదవి విరగ్గొట్టారు.

ఈ. బతికాడని చెప్పారు.

19. 'కాకిపిల్ల కాకికి ముద్దు' అంటే -

అ. కాకులు మాత్రమే పిల్లకాకులను ప్రేమగా చూస్తాయి.

ఆ. కాకులు తమ పిల్లలను ప్రేమగా చూడవు.

ఇ. ఎవరి పిల్లలు వాళ్ళకు ముద్దు.

ఈ. తమ పిల్లల కంటే ఇతరుల పిల్లలు ముద్దు.

20. 'మొక్కై వంగనిది మానై వంగునా' ?

అ. మొక్కలే వంగలేదు చెట్లెలా వంగుతాయి.

ఆ. చిన్నతనంలోనే మంచి అలవడాలిగాని పెద్దయితే రాదు.

ఇ. పెద్దయ్యాక వంచాలి.

ఈ. చెట్టుగానే బాగా పెంచాలి.

21. 'ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా'?

అ. పెద్దవాళ్ళే తప్పుచేస్తే పిల్లలు తప్పుచేయకుండా ఉంటారా?

ఆ. పెద్దవాళ్ళు తప్పుచేసినా పిల్లలు తప్పుచేయకూడదు.

ఇ. పిల్లలు తప్పు చేస్తే పెద్దవాళ్ళు చేయరా?

ఈ. పెద్దలు పిల్లలు తప్పులు చేయాలి.

22. 'స్థాలీపులాక న్యాయం' అంటే -
   అ. అన్నం అంతా చూసి ఉడికిందో లేదో చూడటం.
   ఆ. మెతుకు ఉడికిందంటే అన్నం అంతా ఉడకలేదు.
   ఇ. ఒక వ్యక్తి స్వభావం తెలుసుకోవడానికి ఒక విషయంలో గమనిస్తే చాలు.
   ఈ. ఒక వ్యక్తి స్వభావం తెలుసుకోవాలంటే అతన్ని అన్ని విషయాల్లోను చూడాలి.

23. 'నోరు మంచిదైతే ఊరు మంచిది అవుతుంది' అంటే -
   అ. మనం మంచివాళ్ళం అయితే అందరూ మంచివాళ్ళే అవుతారు.
   ఆ. మనం చెడ్డవాళ్ళం అయితే అందరు మంచివాళ్ళు అవుతారు.
   ఇ. అందరూ మంచివాళ్ళయితే మనం మంచివాళ్ళం అవుతాం.
   ఈ. మనం చెడ్డవాళ్ళు కాదు కాబట్టి అందరూ చెడ్డవాళ్ళు.

24. ముఖ్య అతిథి వేదిక మీదకు వచ్చి 'స్థానాన్ని అలంకరించటం' జరిగింది.
   అ. కేటాయించిన చోట కూర్చోవటం.
   ఆ. స్థానానికి అలంకారం చేయటం.
   ఇ. స్థలంలో కూర్చోవటం.
   ఈ. స్థలాన్ని అలంకరించటం.

25. శత్రువుపై పగతీర్చుకోవడానికి కంకణం కట్టుకొన్నాడు.
   అ. గాజులు తొడుక్కోవటం.
   ఆ. పూనుకొన్నాడు.
   ఇ. తోరణం కట్టుకోటం.
   ఈ. వ్రతం ఆచరించటం.

26. రైలు ప్రమాదం గురించి రైల్వే జి.యం. పూస గుచ్చినట్లు మంత్రికి వివరించారు.
   అ. అన్ని విషయాలను దండ కట్టినట్లు.
   ఆ. అన్ని విషయాలు సులభంగా తెలిసేలా.

ఇ. ప్రతి విషయాన్ని క్రమంగా చెప్పడం.

ఈ. ఏ మాటకూ అర్థం తెలియకుండా.

27. పనిలేకపోతే `ఊక దంపుడు మాటలు' ఎక్కువవుతాయి.

అ. పసలేని మాటలు.

ఆ. ఊకను దంచేటప్పుడు మాట్లాడే మాటలు.

ఇ. పెద్ద పెద్ద మాటలు.

ఈ. అబద్ధాలు.

28. రామయ్య `ఆషాఢభూతి' అంటే -

అ. చెప్పుడు మాటలు వినేవాడు.

ఆ. తప్పుడు మాటలు చెప్పేవాడు.

ఇ. ఆషాడ మాసంలో పుట్టినవాడు.

ఈ. నమ్మి బలికి మోసం చేసేవాడు.

29. ఆయనకు భగవద్గీత 'కరతలామలకం' అంటే -

అ. వివరంగా తెలిసి ఉండడం.

ఆ. చేతికి అందనిది.

ఇ. వివరించలేనిది.

ఈ. వివరించదగింది.

30. సంఘంలో కొందరు `గోముఖ వ్యాఘ్రూలు' ఉంటారు.

అ. పులి - మేక ఆట.

ఆ. పైకి మెత్తగా కనిపించేవాళ్ళు.

ఇ. వంటింటి కుందేలు.

ఈ. పులిమీద పుట్ర.

31. పిల్లల `గొంతెమ్మ కోరికలు' తీర్చడం బీదవారికి కష్టం.
   అ. కుంతీదేవి కోరిన కోరికలు
   ఆ. తీర్చటానికి సాధ్యంకాని కోరికలు.
   ఇ. తప్పుడు కోరికలు.
   ఈ. గొంతులో నిలిచిన కోరికలు.

32. అవినీతి అధికారులు ఆఫీసు రికార్డులను `పరశురామప్రీతి' చేశారు.
   అ. పరశురామునికి ప్రీతికరమైన వ్రతం.
   ఆ. నీటి పాలు కావటం.
   ఇ. కాల్చివేయడం.
   ఈ. పరశురామునికి ఇష్టమైన యుద్ధం.

33. వాగ్దానాలకు `తిలోదకాలివ్వటం' సర్వసాధారణం అయిపోయింది.
   అ. ఒక విధమైన కర్మకాండ.
   ఆ. ఒక విధమైన పూజాకార్యక్రమం.
   ఇ. ఆశీర్వాదం.
   ఈ. వదులుకోవటం.

34. సుబ్బారావు 'చుక్కల్లో చంద్రుడు' లా ఉంటాడు.
   అ. పున్నమి నాటి చంద్రుడు.
   ఆ. పదిమందిలో ఆకర్షణీయమైనవాడు.
   ఇ. ఒంటరి వీరుడు.
   ఈ. చుట్టూ చుక్కలున్న చంద్రుడు.

35. వాడెప్పుడూ `ఉలిపి కట్టె' అంటే -
   అ. అల్పబుద్ధి కలవాడు.
   ఆ. కుచ్చితపు ఆలోచనలు చేసేవాడు.

ఇ. బలహీనుడు.

ఈ. నలుగురు నడిచే దోవన నడవనివాడు.

36. కంప్యూటర్ వ్యాపారం ఇపుడు చాలా మందికి `కల్పవృక్షం' గా మారింది.

అ. ఒక జాతి వృక్షం.

ఆ. మహాపురుషుడు.

ఇ. లాభసాటి.

ఈ. ఇతరులకు ఎప్పుడూ కనపడనిది.

37. రామయ్యగారి ఇల్లు `నిత్య కల్యాణం పచ్చతోరణం' గా ఉంటుంది.

అ. రోజూ పెళ్లిళ్లు జరిగే మంటపం.

ఆ. ఎప్పుడూ తోరణం కట్టి ఉన్న ఇల్లు.

ఇ. పచ్చని తోరణాలుండటం.

ఈ. ఎప్పుడూ సంతోషంగా ఉండటం.

38. ఆ పని నాకు `నల్లేరు మీద బండి నడకే'_అంటే -

అ. ఎంతో క్లిష్టమైంది.

ఆ. చాలా సులభం.

ఇ. నల్లేరు మీద బండి స్వారీ చేసినట్టు.

ఈ. ఎంతో ఇష్టం.

39. దుర్యోధనుడికి శకుని `తలలోనాలుక '_ అంటే -

అ. సేవకుడు.

ఆ. మంచి మాటకారి.

ఇ. సలహాలు ఇచ్చేవాడు.

ఈ. మంచి మిత్రుడు.

40. `కంచే చేను మేసిందనడానికి పోలీసు స్టేషన్లో అత్యాచారం ఒక ఉదాహరణ.

అ. రక్షణ ఇవ్వాల్సినవాళ్లే అకృత్యాలకు పాల్పడ్డారు.

ఆ. కాపలా ఉన్న కంచె చేనును మేస్తే ప్రయోజనం?

ఇ. కాపు కంచెను నమ్మడిక.

ఈ. కంచె నిమిత్తమాత్రురాలు.

41. 'మూర్తి కొంచెమైనా కీర్తి దొడ్డది'_అంటే -

అ. పాముచిన్నదైనా మహాప్రాణాంతకం.

ఆ. పొట్టివాడికి పుట్టెడు జిత్తులు.

ఇ. చిన్న పిల్లవాడైనా గొప్పపేరు తెచ్చుకొన్నాడు.

ఈ. నిండు పాలకుండకు ఒక విషపుబొట్టులా.

42. 'అంత్యనిష్ఠురం కన్నా ఆది నిష్ఠురం మేలు'.

అ. ముందే నిష్ఠురం వేస్తే తర్వాత వేసే అవసరం ఉండదు.

ఆ. అతి చనువు ఇచ్చి బాధపడేకన్నా ముందే జాగ్రత్త పడటం మంచిది.

ఇ. ఎన్నో మాటలు పడేకన్నా మొదటి మాటతోనే జాగ్రత్త పడటం.

ఈ. చివర్లో కాదని చెప్పడం కంటే మొదట్లోనే కాదనడం మంచిది.

43. అల్లరిపిల్ల జీవనం యశోదమ్మకు `గుండెలమీద కుంపటి' అయింది.

అ. చలి వెయ్యడం.

ఆ. భారం కావడం.

ఇ. కాల్చడం.

ఈ. నలుపుదనం.

44. యవ్వనం ఎవ్వరికైనా `బుద్బుద ప్రాయమే'.

అ. బుడగవలె పెద్దది.

ఆ. బుడగలతో కూడిన నురుగు.

ఇ. బుడగలు వరుసగా ఏర్పడటం.

ఈ. తక్కువ కాలం.

45. 'పొరుగింటి పుల్లగూర రుచి'.

అ. `పక్క ఇంటిలో వండిన పుల్లగూర, స్వంత ఇంటిలోని పుల్లగూర కంటే రుచి ఎక్కువ.'

ఆ. `స్వంత కొడుకు కంటే పక్క ఇంటి అబ్బాయి అందంగా ఉంటాడు.'

ఇ. `ఇతరుల విషయాలలో జోక్యం చేసుకోవటంలో ఆసక్తి మెండు.'

ఈ. `స్వంత వస్తువుల కంటే ఇతరుల వస్తువుల మీద మోజు కలిగి ఉండటం.'

46. ఈ రోజుల్లో కల్తీ లేని పదార్థం దొరకటం `గగన కుసుమం' అయిపోతున్నది.

అ. చాలా ఎక్కువ.

ఆ. చాలా కష్టం.

ఇ. చాలా సులభం.

ఈ. చాలా ఇష్టం.

47. 'చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకోవటం'.

అ. కాలిన చేతులను చల్లార్చుకోవటానికి ఆకులు పట్టుకోవటం.

ఆ. ఏదైనా పనిచేయటానికి ముందుగానే దాని కోసం ప్రయత్నించటం.

ఇ. ఇలా చేసి ఉంటే బాగుండేదని నష్టం జరిగిపోయిన తర్వాత ఆలోచించడం.

ఈ. పూర్తి చేసిన పనిని మళ్లీ ప్రారంభించటం.

48. పార్టీ నాయకుని ఆదేశాలను కార్యకర్తలు `శిరసావహిస్తారు'.

అ. నెత్తిన పెట్టుకుంటారు.

ఆ. తలతో మోస్తారు.

ఇ. తలతో అనుమతి తెలుపుతారు.

ఈ. వినయంతో పాటిస్తారు.

49. నేను ఒకసారి చెప్తే అది `రామబాణమే'.
    అ. రాముని బాణం.
    ఆ. తిరుగులేనిది.
    ఇ. శ్రేష్ఠమైంది.
    ఈ. శ్లాఘించదగింది.

50. కొడుకు చేసినపనికి తల్లిదండ్రులు తలఎత్తుకోలేకపోతున్నారు.
    అ. తండ్రి చేసిన పనికి తల్లి తల ఎత్తుకోలేకపోతున్నది.
    ఆ. తండ్రి చేసిన పనికి కొడుకు చాలా ఆనందించాడు.
    ఇ. కొడుకు చేసిన పనికి తల్లిదండ్రులు చాలా సిగ్గుపడుతున్నారు.
    ఈ. కొడుకు చేసిన పనికి తల్లి చాలా చింతపడింది.

51. జరిగిన పనికి వాడు బిక్కచచ్చిపోయాడు.
    అ. జరిగింది చూసి వాడు మరణించాడు.
    ఆ. జరిగిన దానికి వాడు చాలా ఆనందించాడు.
    ఇ. జరిగినదానికి వాడు అవమానంతో బాధ పడ్డాడు.
    ఈ. బాధపడి జరిగిన దానికి ఆత్మహత్య చేసుకున్నాడు.

52. ఆమె వచ్చిరాగానే అతను గుడ్లురిమి చూశాడు.
    అ. అతను ఆమె వైపు కోపంతో చూశాడు.
    ఆ. అతను లోపలికి వస్తూనే కళ్ళెత్తి ఆమెను చూశాడు.
    ఇ. ఆమెను అతను అదోవిధంగా చూశాడు.
    ఈ. అతను ఆమెను ప్రేమగా చూశాడు.

53. అతని ఆనందం వర్ణించి చెప్పటానికి మాటలు చాలవు.
    అ. అతను ఆనందం తక్కువది.
    ఆ. అతను చాలా ఆనందించాడు.

ఇ. అతనికి ఆనందమే కలగలేదు.

ఈ. అతను ఆనందపడలేదు కనుక మాటలు లేవు.

54. సూర్యోదయంతో చీకటి పటాపంచలైంది.

అ. సూర్యోదయంతో చీకటి ఎక్కువైంది.

ఆ. సూర్యోదయంతో చీకటి ప్రసరించింది.

ఇ. సూర్యోదయంతో చీకటి తొలగిపోయింది.

ఈ. సూర్యోదయంతో చీకటి ఆక్రమించింది.

55. అతను కాటికి కాలు చాచుకొని ఉన్నాడు.

అ. అతను అవసానదశలో ఉన్నాడు.

ఆ. అతను చంపటానికి సిద్ధంగా ఉన్నాడు.

ఇ. అతను చంపబడటానికి సిద్ధంగా ఉన్నాడు.

ఈ. అతను చంపించడానికి సిద్ధంగా ఉన్నాడు.

56. శత్రువులు కయ్యానికి కాలు దువ్వుతున్నారు.

అ. గొడవలకి ప్రేరేపించడం.

ఆ. కయ్యానికి దూరంగా ఉన్నారు.

ఇ. కయ్యానికి సిద్ధంగా ఉన్నాం.

ఈ. జగడాలకు దూరంగా ఉన్నాం.

57. అతనికి మంత్రి పదవి వచ్చిందని ఆనందం పట్టలేక పోతున్నాడు.

అ. అతనికి ఆనందం కలిగినందువల్ల మంత్రి పదవి వచ్చింది.

ఆ. అతనికి మంత్రిపదవి వచ్చినందుకు ఎక్కువ సుఖపడుతున్నాడు.

ఇ. అతనికి మంత్రి పదవి వచ్చినందుకు ఎక్కువ సంతోషం కలిగింది.

ఈ. అతనికి మంత్రి పదవి వచ్చినందుకు ఎక్కువ ఆశ కలిగింది.

58. సంధ్యాసమయంలో సూర్యుడు కనుమరుగయ్యాడు.
అ. సాయంత్రం సూర్యాస్తమయం అయింది.
ఆ. సూర్యుడు ఉదయించాడు.
ఇ. సూర్యుణ్ణి రాహువు మింగింది.
ఈ. సూర్యుడు సాయంత్ర కాలం ఉదయించాడు.

59. ఆమెకు ఉంగరం కంకణం అయింది.
అ. ఆమె దగ్గర బంగారం ఎక్కువైంది.
ఆ. ఆమెకు బలం ఎక్కువైంది.
ఇ. ఆమె చాలా చిక్కిపోయింది.
ఈ. ఈ. ఆమెకు నీరసం ఎక్కువైంది.

60. పాండవుల అభివృద్ధి చూసి దుర్యోధనుడికి కళ్ళు కుట్టాయి.
అ. పాండువుల అభివృద్ధి చూసి దుర్యోధనుడు ఓర్వలేకపోయాడు.
ఆ. పాండువుల అభివృద్ధి చూసి దుర్యోధనుడు సంతోషించాడు.
ఇ. పాండువుల అభివృద్ధి చూసి దుర్యోధనుడు ఆశించాడు.
ఈ. పాండువులు దుర్యోధనుడి కళ్ళు కుట్టారు.

61. చిత్రసేనుడి చేతిలో దుర్యోధనుడికి చావు తప్పి కన్ను లొట్టపోయినట్లయింది.
అ. దుర్యోధనుణ్ణి చిత్రసేనుడు ఓడించి, ప్రాణాలతో వదలిపెట్టాడు.
ఆ. చిత్రసేనుడు దుర్యోధనుడి కన్ను తీసివేశాడు.
ఇ. చిత్రసేనుడి చేతిలో చిక్కినందుకు దుర్యోధనుడు కళ్ళు పొడుచుకున్నాడు.
ఈ. చిత్రసేనుడి దెబ్బకు దుర్యోధనుకి కళ్ళు లోపలికి వెళ్ళిపోయాయి.

62. వాళ్ళకేం కాలు మీద కాలు వేసుకొని తిన్నా జరుగుతుంది.
అ. వాళ్ళు ఏపని చేయకపోయినా జీవనం సాగుతుంది.
ఆ. వాళ్ళు కాలుమీద కాలువేసుకోకపోతే తినలేరు.

ఇ. వాళ్ళు పనిచేయడానికి బద్ధకస్తులు.

ఈ. వాళ్ళు పనిచేస్తారు కాని తినరు.

63. వాళ్ళకు నాలుగు వేళ్ళూ నోటిలోకి వెళుతున్నాయి.

అ. వాళ్ళు వేళ్ళు నోట్లో పెట్టుకుంటారు.

ఆ. వాళ్ళకు తినడానికి ఏ లోటూ లేదు.

ఇ. వాళ్ళకు ఆకలి తీరటం లేదు.

ఈ. వాళ్ళకు తినడానికి నాలుగు వేళ్ళే ఉన్నాయి.

64. పల్లెటూళ్లో అమ్మలక్కలు ప్రతి విషయానికి చెవులు కొరుక్కుంటారు.

అ. పల్లెటూళ్లో స్త్రీలు ప్రతి విషయం గురించి రహస్యంగా చెప్పుకుంటారు.

ఆ. పల్లెటూళ్లో స్త్రీలు చెవులు కొరుక్కొని తినే స్వభావం కలవాళ్లు.

ఇ. పల్లెటూరివాళ్లు చాడీలు చెప్తారు.

ఈ. పల్లెటూళ్ల స్త్రీలలో రహస్యాలుంటాయి.

65. పేదవాడికి రెక్కాడితే గాని డొక్కాడదు.

అ. పేదవాడికి పని చేసినపుడే కడుపు నిండదు.

ఆ. పనిచేయకపోతే పేదవాడికి తిండి దొరకదు.

ఇ. పనిచేయకపోయినా పేదవాడికి కడుపు నిండుతుంది.

ఈ. పేదవాడు పని చేసినా కడుపు నిండదు.

66. అర్జునుడు విలువిద్యలో అందెవేసినచేయి.

అ. అర్జునుడు విలువిద్యలో ఆరితేరినవాడు.

ఆ. అర్జునుని చేతులకు అందెలు ఉన్నాయి.

ఇ. అర్జునిడికి విలువిద్య అంటే చాలా ఇష్టం.

ఈ. విలువిద్యలో అర్జునుడికి ప్రావీణ్యం తక్కువ.

67. సంబంధంలేని విషయాల్లో తల దూర్చడం మంచిదికాదు.

అ. తల లోపలికి పెట్టడం.

ఆ. లోపలికి వెళ్ళడం.

ఇ. పట్టించుకోవడం.

ఈ. తలను తీసివెయ్యడం.

68. అధికారం అనేది గులాబీల పాన్పు కాదు.

అ. రోజాపూలతో వేసిన పడక.

ఆ. సుఖప్రదమైంది.

ఇ. సంతోషదాయకమైంది.

ఈ. రోజాపూల గుచ్ఛాలతో ఉన్న పరుపు.

69. బంగ్లాదేశ్ ప్రజలు చాలా మంది పొట్టచేత పట్టుకొని భారతదేశంలోకి వలస వస్తున్నారు.

అ. ఆకలి వేస్తుందని.

ఆ. జీవనోపాధికోసం.

ఇ. పొట్ట నొప్పి అని.

ఈ. జీవనం ఉందని.

70. ప్రతిపక్షాలు ఎంత అరిచినా పాలకపక్షానికి చీమకుట్టినట్లైనా లేదు.

అ. స్పందన కొంచెం అయినా ఉంది.

ఆ. స్పందన కొంచెం కూడా లేదు.

ఇ. స్పందన మనది కాదనుకోవడం.

ఈ. స్పందించాలనుకోవడం.

C. Precise writing
సంక్షిప్త లేఖనం

Instructions : *In this section, four alternative gists of the passage is given. Identify the suitable one and encircle the letter preceding it in this booklet or write in the answer booklet.*

సూచన : *ఈ విభాగంలో కొన్ని వాక్య సముదాయాలు ఇవ్వడమైంది. వాటి దిగువన ఆ వాక్యాలలోని ముఖ్యాంశాలు లోపించకుండా క్లుప్తంగా నాలుగు వాక్య సముదాయాలను ఇవ్వడమైంది. అందులో సరైన దానిని గుర్తించి, దానికి ముందున్న అక్షరానికి సున్న చుట్టండి లేదా సమాధాన పత్రంలో గుర్తించండి.*

1. `ఆనంద్ తల్లిదండ్రులు చాలా బీదవారు. ఆనంద్‌కు తక్కిన పిల్లలలాగా బడికి వెళ్లాలని, చదువుకోవాలని ఎంతో కోరిక ఉండేది. కాని అతను కూడా పనిచేస్తేగాని వాళ్ల కుటుంబానికి సరైన తిండి దొరకదు. అటువంటి పరిస్థితులలో ఆనంద్‌కు రాముతో పరిచయం అయింది. ఒకరోజు రాము ఏటిలో స్నానం చేస్తూ కాలు జారి నీటి ప్రవాహంలో పడిపోతే ఆనంద్ రక్షించాడు. రాము తండ్రి ఆనంద్‌ను తన కొడుకులాగానే చూసుకొని చదువు చెప్పిస్తాను అన్నాడు. ఆ అవకాశాన్ని ఆనంద్ చక్కగా సద్వినియోగం చేసుకుని చదువుకుని పైకి వచ్చాడు.

అ. బీదవాడైన ఆనంద్‌కు చదువుకునే అవకాశం లేదు. ఒక రోజు ఆనంద్ రాము అనే కుర్రవాడిని ఏటిలో నుంచి రక్షించాడు. రాము తండ్రి ఆనంద్‌కు చదువు చెప్పించాడు.

ఆ. ఆనంద్ బీదకుటుంబానికి చెందినవాడు. అతనికి చదువుకునేందుకు అవకాశం లేదు. రాము తండ్రి ఆనంద్‌కు చదువు చెప్పించాడు.

ఇ. ఆనంద్ తండ్రికి ఆనందును బడికి పంపే స్థోమత లేదు. ఒక రోజు రాము అనే కుర్రవాణ్ణి ఆనందు ఏటి ప్రవాహంలో నుంచి రక్షించాడు. రాము తండ్రి ఆనంద్‌ను సొంత బిడ్డగా భావించి అతన్ని చదివించే బాధ్యత తీసుకున్నాడు. ఆ విధంగా రాము బాగా చదువుకుని పైకొచ్చాడు.

ఈ. ఆనంద్ తండ్రి బీదవాడు. ఆనంద్‌ను చదివించలేకపోయాడు. ఆనంద్ రాము అనే కుర్రవాణ్ణి నదిలో నుంచి రక్షించాడు. ఇందుకు ప్రతిఫలంగా రాము తండ్రి ఆనంద్‌ను చదివించి పైకి తీసుకువచ్చాడు.

2. `గంపెడు పిల్లలతో సంసారాన్ని ఈదలేక బాధపడుతున్న సోమరిపోతు గవరయ్యకు ఒక రోజు ఒక విచిత్రమైన వ్యక్తి కనిపించి ఒక సలహా ఇచ్చాడు. ఆ సలహా మేరకు గవరయ్య ప్రతిరోజూ అడవికి వెళ్లి తాను చూసిన మొదటి వ్యక్తికి చేతనైన సహాయం ఏదో ఒకటి చెయ్యాలి. అలా చేస్తే కొంత కాలానికి ఒక అద్భుతం జరిగి, గవరయ్య దారిద్ర్యం తొలగిపోయే మార్గం తెలుస్తుంది.

అ. గంపెడు సంసారం కల గవరయ్య సోమరిపోతు. అతనికి ప్రతిరోజూ అడవికి వెళ్లి కనిపించిన మొదటి వ్యక్తికి చేతనైనంత సహాయం చేస్తే దారిద్ర్యం తొలగే మార్గం తెలుస్తుందని ఒక విచిత్ర వ్యక్తి సలహా ఇచ్చాడు.

ఆ. గవరయ్య సోమరిపోతు. అతని సంసారం పెద్దది. సంసారాన్ని పోషించటం కష్టం అయింది అతనికి. ఒక రోజు ఒక విచిత్ర వ్యక్తి ఒక సలహా ఇచ్చాడు. దాని ప్రకారం గవరయ్య ప్రతిరోజూ ఒక వ్యక్తికి కొంత సహాయం చేయాలి. అలా చేస్తే అతని దారిద్ర్యం పోయే మార్గం కనిపిస్తుంది.

ఇ. గవరయ్య దరిద్రుడు, సోమరిపోతు. ఆ కారణంగా తన పెద్ద సంసారాన్ని పోషించలేకపోతున్నాడు. ఒకరోజు ఒక విచిత్ర వ్యక్తి గవరయ్యను ప్రతిరోజూ అడవికి వెళ్లి కనిపించిన మొదటి వ్యక్తికి చేతనైనంత సహాయం చేస్తే కొన్ని రోజులకు అతని దరిద్రం పోయే మార్గం తెలుస్తుందని సలహా ఇచ్చాడు.

ఈ. గవరయ్య బీదవాడు, సోమరిపోతు. అతనిది పెద్ద సంసారం. ఆ సంసారాన్ని పోషించలేకపోతున్నాడు. ఒక రోజు ఒక విచిత్ర వ్యక్తి గవరయ్య దారిద్ర్యం పోవటానికి ఒక మార్గం చెప్పాడు.

3. `మూడు సంవత్సరాల క్రితం అతివృష్టివల్ల పంటలు దెబ్బతిన్నాయి. రెండు సంవత్సరాల క్రితం అనావృష్టివల్ల నాట్లే పడలేదు. నిరుడు మళ్లీ అతివృష్టి. ఈ సంవత్సరం వర్షాలు పడవలసిన సమయానికి పడలేదు. దీనితో పంటలు పూర్తిగా దెబ్బతిని రైతు విపరీతంగా బలహీనపడిపోయాడు. ప్రభుత్వం ఇటువంటి పరిస్థితిలో రైతును ఆదుకొని అతని స్థితిగతులను మెరుగుపరచాలని ప్రతిపక్షాలు కోరాయి.

అ. మూడు నాలుగు సంవత్సరాలుగా అతివృష్టివల్లనో, అనావృష్టివల్లనో పూర్తిగా చితికిపోయిన రైతులకు చేయూత నివ్వాలని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని కోరాయి.

ఆ. మూడు నాలుగు సంవత్సరాల నుంచీ రైతులు అతివృష్టివల్లగాని, అనావృష్టివల్ల గాని పంటలు దెబ్బతిని ఎంతో నష్టపోతున్నారు. వారికి తగిన సహాయం చేసి వారి పరిస్థితిని మెరుగుపరచాలని ప్రతిపక్షాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి.

ఇ. మూడు నాలుగు సంవత్సరాలనుంచీ నష్టపోతున్న రైతులకు సహాయం చేయాలని ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని కోరాయి.

ఈ. మూడు సంవత్సరాల క్రితం అతివృష్టి, రెండు సంవత్సరాల క్రితం అనావృష్టి, నిరుడు అతివృష్టి, ఈ ఏడు అనావృష్టి. ఈ కారణంగా పంటలు పాడైపోయి రైతు పూర్తిగా బలహీనపడిపోయాడు. ఈ పరిస్థితిలో ప్రభుత్వం రైతును ఆదుకోవాలని ప్రతిపక్షాలు కోరాయి.

4. బుచ్చయ్యకు ఒక అలవాటుంది. రోజూ అతను కనీసం పదిమందితోనైనా తనకు చిన్నతనంలో అడవిలో పులి ఎదురుకావటం, తను ఉపాయంగా పులి నుంచి తప్పించుకోవటం మొదలైన విషయాలన్నీ వివరంగా చెప్తాడు. అలా చెయ్యకపోతే అతనికి నిద్రపట్టదు. అందుకని ఈ ఊరివాళ్లు బుచ్చయ్య అటు వస్తున్నాడని తెలిస్తే చాలు అతనికి కనపడకుండా ఉండటానికి అక్కడినుంచి పారిపోతారు.

అ. బుచ్చయ్య చిన్నప్పుడు అడవిలో ఒక పులిని చూశాడు. ఆ పులి నుంచి ఉపాయంతో తప్పించుకున్నాడు. ఈ విషయం అతను రోజూ జనానికి చెప్తూ ఉంటాడు. కాని జనానికి రోజూ ఇది వినీ వినీ విసుగు పుట్టింది. అందువల్ల వారు బుచ్చయ్యకు దొరకకుండా తప్పించుకు తిరుగుతూ ఉంటారు.

ఆ. బుచ్చయ్య తమకు రోజూ చెప్పిన విషయాలే చెప్తాడని విసుగు పుట్టి జనం అతనినుంచి తప్పించుకు తిరుగుతారు.

ఇ. బుచ్చయ్య చిన్నప్పుడు పులి నుంచి తప్పించుకున్నాడు. ఈ విషయం అతను రోజూ అందరికీ చెప్తాడు. జనం విసుగు పుట్టి బుచ్చయ్య నుంచి తప్పించుకు తిరుగుతారు.

ఈ. చిన్నప్పుడు తాను పులి నుంచి తప్పించుకున్న వైనం బుచ్చయ్య రోజూ కనిపించిన వాళ్లకల్లా చెప్తూ ఉంటాడు. జనానికి విసుగు పుట్టి బుచ్చయ్యకు దొరకకుండా ఉండడానికి ప్రయత్నిస్తూ ఉంటారు.

5. రోజా పువ్వులు అమ్ముకుని వచ్చిన డబ్బుతో గుట్టుగా సంసారం చేసుకుంటున్నాడు వెంకయ్య. ఒకరోజు అతనికి ఒక పోటీదారుడు ఎదురయ్యాడు. సుబ్బయ్య అనే వ్యక్తి గూడా పూలు తెచ్చి వెంకయ్య అమ్మే ప్రాంతంలోనే అమ్మసాగాడు. అయితే వెంకయ్య అమ్మే పూలు కొంచెం వాడిపోయి ఉండేవి. సుబ్బయ్య అప్పటికప్పుడు కోసి తెచ్చిన పూలను అమ్ముతూ ఉండేవాడు. జనం సుబ్బయ్య దగ్గరే పూలు కొనటం మొదలుపెట్టారు. ఈ పోటీకి తట్టుకొని నిలబడటం ఎట్లాగా అని ఎంతో ఆలోచించి ఒక పథకం వేశాడు వెంకయ్య.

అ. వెంకయ్య పూల వ్యాపారి. అతను అమ్మే ప్రాంతానికి సుబ్బయ్య అనే మరో పూలవ్యాపారి వచ్చి పూలు అమ్మసాగాడు. వెంకయ్య అమ్మే పూల కంటే సుబ్బయ్య అమ్మే పూలు తాజాగా ఉంటాయి. అందువల్ల జనం సుబ్బయ్య దగ్గరే కొనేవారు. ఈ పోటీవల్ల వెంకయ్యకు నష్టం వచ్చేది. ఈ సమస్య నుంచి ఎట్లా బయటపడటమా అని ఆలోచించి వెంకయ్య ఒక పథకం వేశాడు.

ఆ. వెంకయ్య పూలవ్యాపారి. అతనికి పోటీదారుడు సుబ్బయ్య. వెంకయ్య పూలకంటే సుబ్బయ్య పూలు తాజావి కావటం వల్ల జనం సుబ్బయ్య పూలనే కొనేవారు. సుబ్బయ్య నుంచి వచ్చిన పోటీ తట్టుకొనేందుకు వెంకయ్య ఒక ఉపాయం ఆలోచించాడు.

ఇ. వెంకయ్య పూలు అమ్ముతాడు. సుబ్బయ్య అనే మరో వ్యాపారి వెంకయ్యకు పోటీగా వచ్చాడు. మంచి పూలు అమ్ముతున్నందుకు జనం సుబ్బయ్య పూలనే కొనేవారు. ఈ కారణంగా నష్టానికి గురి అవుతున్న వెంకయ్య దీనికి ఒక పథకం వేశాడు.

ఈ. వెంకయ్య పూల కంటే సుబ్బయ్య పూలు మంచివి కావటంతో జనం సుబ్బయ్య పూలనే కొనేవారు. జనాన్ని ఆకర్షించటానికి వెంకయ్య ఒక పథకం ఆలోచించాడు.

6. 'బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ వంటి అత్యంత ప్రాముఖ్యంగల ప్రాంతాలలో అధునాతన భవనాలు కొనుగోలు చేయదలచుకున్నవారికి సులభంగా ఇప్పించగలనని మోసగించి సుమారు 20 మంది దగ్గర్నించి లక్షరూపాయలు కాజేసిన ఒక వ్యక్తిని పోలీసులు నిన్న అరెస్టుజేశారు. ఈ వ్యక్తి ఒక ప్రైవేటు కంపెనీలో మేనేజింగు డైరెక్టరుగా పనిచేస్తున్నాడని పోలీసులు తెలిపారు.

అ. హైదరాబాదులోని బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ వంటి ముఖ్య ప్రాంతాలలో నూతన భవనాలు కొనటానికి ఏర్పాటు చెయ్యగలనని మోసగించి లక్షరూపాయిలు కాజేసిన ఒక వ్యక్తిని పోలీసులు అరెస్టుచేశారు. అతను ఒక ప్రైవేటు కంపెనీలో మేనేజింగు డైరెక్టరుగా పనిచేస్తున్నాడట.

ఆ. ఒక ప్రైవేటు కంపెనీలో మేనేజింగు డైరెక్టరుగా పనిజేస్తూ హైదరాబాదులోని ప్రముఖ ప్రాంతాలలో అధునాతన భవనాలు అమ్ముకోవటానికి ఏర్పాటు చేస్తానని జనాన్ని మోసగించి లక్షరూపాయలు కాజేసిన ఒక వ్యక్తిని నిన్న పోలీసులు అరెస్టుచేశారు.

ఇ. ఒక ప్రైవేటు కంపెనీ ఉద్యోగి జనాన్ని ప్రముఖ ప్రాంతాలలో ఇళ్లు కొనటానికి ఇప్పిస్తానని చెప్పి లక్షరూపాయలు కాజేయగా పోలీసులు అరెస్టుచేశారు.

ఈ. ప్రముఖ ప్రాంతాలలో ఇళ్లు కొనుగోలుకు ఇప్పిస్తానని చెప్పి ప్రజల దగ్గర నుంచి లక్షరూపాయలు కాజేసిన ఒక ప్రైవేటు కంపెనీ ఉద్యోగిని పోలీసులు నిన్న అరెస్టు చేశారు.

7. సికింద్రాబాద్‌లోని జింఖనా మైదానానికి ఓ ప్రత్యేకత ఉంది. ఈ మైదానంలో పెద్ద స్టేడియం నిర్మించాలని అనుకోవటం, తరువాత శంకుస్థాపన చేయటం ఒక ఆచారంగా మారింది. శంకుస్థాపనలైతే అయ్యాయి కాని స్టేడియం మాత్రం కలగానే మిగిలిపోయింది.

అ. సికింద్రాబాదు జింఖానా మైదానంలో స్టేడియం నిర్మించాలని అనుకోటం, శంకుస్థాపన చేయటం చాల సార్లు జరిగింది. కాని ఇంతవరకు స్టేడియం ఏర్పడలేదు.

ఆ. సికింద్రాబాదులో ఇంతవరకూ స్టేడియం ఏర్పడలేదు.

ఇ. సికింద్రాబాదులోని జింఖానా మైదానంలో చాలకాలంగా అనుకుంటున్న స్టేడియం ఇంతవరకు నిర్మించబడలేదు.

ఈ. సికింద్రాబాదు జింఖానా మైదానం ఎన్నో సార్లు తలపెట్టి శంకుస్థాపన కూడా జరిగిన స్టేడియం ఇంతవరకు ఏర్పడలేదు.

8. పిల్లలకు చిన్నప్పటినుంచే మంచి అలవాట్లు నేర్పాలి. కేవలం విద్య నేర్పినంత మాత్రాన చాలదు. సత్ప్రవర్తన, వినయ విధేయతలు కూడా చదువంత ముఖ్యమే. అన్నిటికీ పాఠశాల మీదనే ఆధారపడితే చాలదు. వారి అభివృద్ధిలో తల్లిదండ్రులు కూడా బాధ్యత వహించాలి.

అ. పిల్లల పెంపకానికి తల్లిదండ్రులే బాధ్యత వహించాలి, ఉపాధ్యాయులు కాదు.

ఆ. పిల్లలకు విద్యాబుద్ధులతోపాటు సత్ప్రవర్తన కూడా అవసరం. వారి భాద్యత ఉపాధ్యాయుల మీదనే వదలకుండా తల్లిదండ్రులు కూడా తీసుకోవాలి.

ఇ. పిల్లలకు విద్యను ఉపాధ్యాయులు, క్రమశిక్షణను తల్లిదండ్రులు నేర్పాలి.

ఈ. పిల్లల చదువుకు అభివృద్ధికి తల్లిదండ్రులదే బాధ్యత.

9. ఏ పనికైనా పూనుకోవడానికి ముందు భగవంతుడు నీకిచ్చిన శక్తులను గుర్తుంచుకోవాలి. నీకున్న చెడు అలవాట్లను తెలుసుకొని మానుకోవాలి. తమ తప్పులను తామే తెలుసుకోగలిగినవారే మహాత్ములు. ఇతరుల లోపాలను ఎన్నడం పాపం. దానిని నువ్వు విడనాడాలి.

అ. నీ శక్తిని గుర్తించి, ఇతరుల లోపాలను గణించపక, చెడు మార్గంలో పోకుండా, నీ తప్పును నువ్వు తెలుసుకొని ప్రవర్తించాలి.

ఆ. ఇతరుల లోపాలను లక్ష్యపెట్టక, నీ తప్పు తెలుసుకొంటూ, నీ శక్తిని బట్టి కృషిచేయాలి.

ఇ. నీ చెడు నడవడిక మాని, ఇతరుల తప్పులను గుర్తిస్తూ, మహాత్ముడవు కావాలి.

ఈ. నీ శక్తిని అనుసరించి, దురభ్యాసాలను మాని, ఇతరుల లోపాలను ఎన్నకుండా దేవుణ్ణి ధ్యానించాలి.

10. క్రీడలలో, వ్యాయామంలో, చర్చలలో పాల్గొనాలి. బహుమతులను గెల్చుకోవాలి. బలవంతుడవై ఉండి బలహీనులకు సాయపడాలి. ఎవరితోను వివాద పడకూడదు. ఏజాతి వారైనా, ఏ దేశం వారైనా సరే, వారితో సోదర భావాన్ని కలిగి ఉండాలి.

అ. బహుమతులను గెలుచుకొంటూ, అన్ని జాతుల, దేశాల వారితో సోదర భావంతో ఉంటూ, బలవంతుడవై బలహీనులకు సాయపడాలి.

ఆ. బలహీనులకు సాయపడుతూ, అందరిని సోదర భావంతో చూస్తూ, వ్యాయామంలో పాల్గొంటూ బహుమతులను గెలుచుకోవాలి.

ఇ. అన్ని దేశాల వారితో సోదర భావంతో మెలగుతూ, వివాదపడకుండా, బహుమతులను గెలుచుకొంటూ, వ్యాయామం చేస్తూ బలహీనులకు సాయపడాలి.

ఈ. శారీరకంగా, మానసికంగా బలం కలిగిఉండి, బలహీనులకు సాయపడుతూ, ఎవరితో కూడా వైరంలేక అందరినీ సోదర భావంతో చూడాలి.

11. మంచి పనికి విఘ్నాలు అధికం. అయినా గమ్య ప్రాప్తికి శక్తికొలది కృషిచేయక తప్పదు. ఈ విషయంలో పెద్దల సలహాలను పాటించాలి. ఏ కార్యం కూడా హీనం కాదు. తాను చేపట్టిన కార్యమెంత చిన్నదైనప్పటికీ దానిని ఘనకార్యంగా భావించి చేయగలవాడే బుద్ధిమంతుడు.

అ. విఘ్నాలు ఎక్కువైనప్పటికీ పెద్దల సలహాలతో కృషిచేస్తూ ఘనకార్యాలు చేయగలవాడే బుద్ధిమంతుడు.

ఆ. విఘ్నాలను లెక్కచేయకుండా చిన్న పనిని కూడా శ్రద్ధతో పెద్దల సలహాలతో చేస్తూ గమ్యాన్ని చేరుకొనేవాడే బుద్ధిమంతుడు.

ఇ. ఎంతటి ఘనకార్యం అయినప్పటికీ చిన్న పనిగానే భావించి, విఘ్నాలను పాటింపక గమ్య ప్రాప్తాన్నందుకొనేవాడే బుద్ధిమంతుడు.

ఉ. పెద్దల సలహాలతో విఘ్నాలు అధికమైనప్పటికీ శక్తికొలది కృషిచేస్తూ చిన్న పెద్ద పనులను ఘనంగా చేసేవాడు బుద్ధిమంతుడు.

12. పూర్వమెందరో మంత్రులు, రాజులు మనదేశ ధర్మ గౌరవాలను రక్షించారు. ప్రజలను కన్న బిడ్డలవలె కాపాడారు. వారు గతించినప్పటికీ వారి కీర్తి కాంతులు పుణ్యస్థలిని పునీతం చేస్తూనే ఉన్నాయి. ఆవేశంతో, తొందరపాటుతో ముందు వెనుకలు ఆలోచింపక ప్రవర్తించిన రాజులను మంత్రులు అదుపులో పెట్టగలిగారు.

అ. పూర్వం మంత్రులు రాజుల దేశభక్తి అపారమవడం వల్ల వారి కీర్తి నేటికిని మనదేశంలో వ్యాపించి ఉంది.

ఆ. మంత్రులు రాజులను అదుపులో పెట్టేవారు వారి కీర్తి దేశమంతట నేటికిని వ్యాపించి ఉన్నది.

ఇ. ప్రజలను కన్నబిడ్డలవలె చూసి, దేశ ధర్మ గౌరవాలను కాపాడిన మంత్రుల రాజుల కీర్తి మనదేశంలో నేటికిని వ్యాపించి ఉంది.

ఈ. మంత్రులు రాజులను అదుపులో పెట్టి ప్రజలను రక్షిస్తూ దేశ గౌరవాన్ని కాపాడి కీర్తి పొందారు.

13. మహాపురుషుల జీవితాలు మానవాళికి ఆదర్శప్రాయాలు. వారి సాధనలు, బోధనలు మనకు మంచి ఉపదేశాలు. వారు జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని, కార్యసాధకులై చిర యశస్సును ఆర్జించారు.

అ. సాధకులై, హితోపదేశకులై, కార్యసాధకులై, పురోగమించి యశోవంతులైన మహాపురుషుల జీవితాలు మనకు ఆదర్శం.

ఆ. జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని, ఆదర్శ జీవితాలను గడిపి సాధనలు, బోధనలు చేసిన మహాపురుషులు మనకు ఆదర్శం.

ఇ. ఎన్నో సాధనలు, బోధనలు చేసి, కష్టాలను ఎదుర్కొని కార్య సాధకులైన మహాపురుషుల జీవితం మనకు ఆదర్శం.

ఈ. ఎన్నో మంచి ఉపదేశాలు చేసి సాధకులై ఎన్నో కష్టాలను ఎదుర్కొన్న మహాపురుషుల జీవితం మనకు ఆదర్శం.

14. కాలం ఒక మహాప్రవాహం వంటిది. ప్రవాహంలో రెండు కట్టెలు ఎక్కడ నుంచో విడివిడిగా వచ్చి కలుసుకొని కొంతదూరం కలసి పయనించి మరల విడిపోతాయి. సకల జీవుల సత్య జీవనం అటువంటిదే.

అ. జీవుల దాంపత్య జీవనం కాలగతిలో కొంత కాలానికి విడిపోక తప్పదు.

ఆ. కొంతకాలం కలసి ఉండని జీవుల దాంపత్య జీవనం కాల ప్రభావం.

ఇ. రెండు కట్టెలు కొంతకాలం మాత్రమే కలసిఉండి విడిపోయినట్లే జీవుల దాంపత్య జీవనం కాల మహాప్రవాహాలలో కొట్టుకొనిపోతాయి.

ఈ. విడిపోయిన కట్టెలు ప్రవాహాలలో కలుసుకొన్నట్లే దాంపత్య జీవనం కాల ప్రవాహంలో కలుసుకొంటాయి.

15. శాస్త్రవేత్త, రుషి మానవుల ఐహిక, ఆధ్యాత్మిక సుఖాలకై ప్రయత్నించారు. వీరి సాధనమార్గం దీక్ష ఒక్కటే. వారిరువురి కృషి ఫలితాలు సర్వ జనుల శ్రేయస్సుకు ఉపయుక్తాలు. ఒకరు ఐహిక సుఖాన్ని, మరొకరు ఆధ్యాత్మికానందాన్ని అందించారు.

అ. దీక్షతో ఐహిక ఆధ్యాత్మిక సుఖాలను కాంక్షించిన శాస్త్రవేత్త, రుషి మానవులే.

ఆ. పట్టుదలతో శ్రమించిన శాస్త్రవేత్త, రుషి తమ తమ యత్నాలలో సకల జనుల శ్రేయస్సును కోరినవారే.

ఇ. తమతమ ఐహిక, ఆముష్మిక సుఖాలకోసం శాస్త్రవేత్త, రుషి దీక్షతో శ్రమించారు.

ఈ. శాస్త్రవేత్త, రుషి ఒకే సాధనమార్గంలో ఐహిక ఆముష్మిక సుఖాల కోసం పాకులాడారు.

16. కొందరు మెత్తని మనసు కలవారుంటారు. వారు ఇతరుల కష్టాలను తమవిగా భావిస్తారు. వారు తమ శక్తి సామర్థ్యాలను వినియోగించి ఇరుగు పొరుగువారి బాధలను తొలగించటానికి యత్నిస్తారు.

అ. ఇరుగు పొరుగు వారి బాధలను తొలగించటంలో కొందరు తమ మెత్తని మనసును ఉపయోగిస్తారు.

ఆ. తమ శక్తి సామర్థ్యాలతో ఇతరుల మెత్తని మనసులోని బాధలను తొలగించటానికి యత్నిస్తారు.

ఇ. మృదు మనస్కులు సాటివారి కష్టాలను తమవిగానే భావించి వారికి శక్తికొలది సాయపడతారు.

ఈ. తమ కష్టాలు, ఇతరుల కష్టాలు తమవిగానే భావించి కొందరు మెత్తని మనసుతో శక్తి కొలది బాధలను తొలగిస్తారు.

17. బయట పనిలో ఉన్నప్పుడు దప్పిక అయిందనుకోండి. ముందు ఎక్కడ నీళ్ళు దొరుకుతాయో చూడాలి. లేక ఎవరినైనా అడగాలి. అలాకాక నేను వెంటనే ఇంటికి వెళ్ళాలి. నీళ్ళు తాగి మళ్లీ వస్తాను అంటే ఎలా?

అ. బయట పనిలో ఉన్నప్పుడు దప్పికయితే ఎక్కడా వెతకకుండా ఎవర్ని అడగకుండా మా ఇంటికే వెళ్ళాలి అంటే బాగుండదు.

ఆ. బయట పనిలో ఉన్నప్పుడు దప్పికయితే ఎవరినైనా అడిగి, ఎక్కడ దొరుకుతాయో తెలుసుకోవాలిగాని, ఇంటికి వెళ్ళి నీళ్ళు తాగి వస్తానంటే ఎలా?

ఇ. బయట పనిలో ఉన్నప్పుడు దప్పికయితే నేను మా ఇంటి నీళ్ళే తాగుతాను బయటి నీళ్ళు తాగను అంటే కుదరదు.

ఈ. బయట పనిలో ఉన్నప్పుడు దప్పికయితే నేను మా ఇంటి నీళ్ళే తాగుతాను బయటి నీళ్ళు తాగను అంటే కుదరదు.

18. గోపికి ఇంటికి వెళ్లే బస్సు తప్పిపోయింది. కొంచెం సేపు బడిదగ్గర నిలబడి ఆలోచించాడు. నడిచి పోదామా అనుకొంటూనే ఉన్నాడు. అంతలో రవివాళ్ళ నాన్నగారు కారులో వెళ్తూ గోపిని చూశారు. ఆయన గోపిని ఏమి చేస్తున్నావని అడిగారు కారు నిలిపి. గోపి తన పరిస్థితి చెప్పాడు. ఆయన కారులో గోపిని ఇంటి దగ్గర దింపారు.

అ. బడి బస్సు తప్పిన గోపిని రవినాన్న ఇంటిదగ్గర దింపి వెళ్ళారు.

ఆ. బడి బస్సు తప్పిన గోపి నడిచి ఇంటికి వెళ్తూ ఉంటే రవినాన్న చూసి అతనిని ఇంటి దగ్గర దింపారు.

ఇ. ఇంటికి వెళ్లే బస్సు తప్పడంతో గోపి ఇంటికి ఎలా వెళ్ళటమా అని ఆలోచిస్తూ ఉంటే ఆ దారిన కారులో వెళ్తున్న రవి నాన్నగారు గోపిని ఇంటిదగ్గర దింపారు.

ఈ. నడచి ఇంటికి వెళ్తూ ఉన్న గోపిని చూసి బడి బస్సు తప్పినదని తెలుసుకొన్న రవినాన్న అతనిని ఇంటి దగ్గర దింపారు.

19. ప్రయాణానికి బయలుదేరే ముందు చేయవలసినవి కొన్ని ఉన్నాయి. ఏమేమి తీసుకుపోవాలో ముందుగానే నిర్ణయించుకోవాలి. ఆ కావలసినవి సర్దుకోవాలి. జేబులో డబ్బుందో లేదో చూసుకోవాలి. చాలినంత లేకపోతే జేబులో వేసుకోవాలి. ఆ తర్వాతనే బయలుదేరాలి.

అ. ప్రయాణానికి బయలుదేరే ముందు చేయవలసిన పనులను గురించి ఆలోచించుకోవాలి.

ఆ. ప్రయాణానికి బయలుదేరే ముందు కావలసిన వస్తువులను, డబ్బును తీసుకొని మరీ బయలుదేరాలి.

ఇ. ప్రయాణానికి బయలుదేరే ముందు వస్తువులను జాగ్రత్తగా పెట్టుకొని బయలుదేరాలి.

ఈ. ప్రయాణానికి బయలుదేరే ముందే ఎంత డబ్బు కావాలో లెక్క వేసుకోవాలి.

20. ఇతరులను మంచి పనులు చేయమని ఉపన్యాసాలిచ్చినంత మాత్రాన చాలదు. వాళ్ళకు చెప్పే ముందు మనం కూడా అటువంటి పనులు కొన్నైనా చేసి చూపించాలి.

అ. ఇతరులకు చెప్పేవన్నీ మనం కూడా చేయటం మంచిది.

ఆ. ఇతరులకు మనం చెప్పే మాటలు వాళ్ళకే కాక, మనకు కూడా అని గ్రహించాలి.

ఇ. ఇతరులకు మనం ఎన్నో చెబుతాం. కాని అవి మనకు కూడా వర్తిస్తాయి అని మనం ఆలోచించం.

ఈ. ఇతరులను మంచి పనులు చేయమని బోధించే ముందు మనం అటువంటివి కొన్ని చేసి చూపించాలి.

21. మేడలో ఒక బిడ్డ పుట్టాడు. పూరిగుడిసెలో ఒక బిడ్డ పుట్టాడు. వాళ్ళు ఇద్దరూ పెరుగుతున్నారు. రాను రాను పెరిగి మేడలో పుట్టినవాడు రాజయ్యాడు. గుడిసెలో పుట్టినవాడు కవి అయ్యాడు.

అ. మేడలో పుట్టిన బిడ్డ పెద్దవాడై రాజుగాను, గుడిసెలో పుట్టిన బిడ్డ పెద్దవాడై సుకవిగాను అయ్యారు.

ఆ. మేడ గుడిసెలలో పుట్టిన బిడ్డలు క్రమంగా పెరిగి రాజు, సుకవి అయ్యారు.

ఇ. మేడలో పుట్టిన బిడ్డ కవిగాను, గుడిసెలో పుట్టిన బిడ్డ రాజుగాను అయ్యారు.

ఈ. గుడిసెలో పుట్టిన బిడ్డ రాజుగాను, మేడలో పుట్టిన బిడ్డ చక్రవర్తి అయ్యారు.

22. రంతిదేవుడనే రాజు తనకున్నదంతా దానం చేసి పేదవాడయ్యాడు. అతను నలభై రోజులు పస్తున్నాడు. ఒకరోజున నెయ్యి, నీళ్ళు, పాయసం లభించాయి. వాటిని తినబోతుండగా ఆకలితో ఒక బ్రాహ్మణుడు ఆహారం కోసం వచ్చాడు.

అ. దానగుణంవల్ల పేదవాడైన రంతిదేవుడు నలభైరోజులు తర్వాత తనకు లభించిన ఆహారాన్ని తినబోతుండగా ఆకలితో ఒక బ్రాహ్మణుడు వచ్చాడు.

ఆ. రంతిదేవుడు పేదవాడు కావటం వల్ల నలభైరోజులు పస్తున్నా అతను తినబోయేసరికి ఒక బ్రాహ్మణుడు ఆకలితో వచ్చాడు.

ఇ. రంతిదేవుడు తనకున్నదంతా దానం జేసి పేదవాడై పస్తులుంటే ఒకనాడు తిన బోతున్న సమయంలో ఒక బ్రాహ్మణుడు ఆకలితో వచ్చాడు.

ఈ. రంతిదేవుడు తనకున్నదంతా దానం చేయక పేదవాడై తినబోతున్న సమయంలో బ్రాహ్మణుడు వచ్చాడు.

23. విష్ణుశర్మ రాకుమారుల్ని తనతో తీసుకొని వెళ్ళాడు. ఒక భవనంలో దించాడు. తన దగ్గర కూర్చోబెట్టుకొని కథలు చెప్పడం ప్రారంభించాడు. ఆ కథలు వినటంవల్ల వాళ్ళలో తెలివి తేటలు వికసించాయి.

అ. విష్ణుశర్మ తనతో తీసుకొని వెళ్ళి, కథలు చెప్పి, వాళ్ళను తెలివైన వాళ్ళగా తయారుచేశాడు.

అ. విష్ణుశర్మ కథలు చెప్పి వాళ్ళను తన వైపు తిప్పుకొన్నాడు.

ఇ. విష్ణుశర్మ తనతో అందమైన భవనానికి వాళ్ళను తీసుకొని వెళ్ళటం వాళ్ళలో ఆలోచన రేకెత్తింది.

ఈ. విష్ణుశర్మ తనతో తీసుకొని వెళ్ళి, కథలు చెప్పి, వాళ్ళను వృద్ధిలోకి తెచ్చారు.

24. గంగా కావేరి నదులను కలిపే బృహత్ప్రణాళిక అమలు జరిపితే దేశం సస్యశ్యామలం అవుతుంది. కాని ఎన్నో నిధులు దానికి తరలించటంవల్ల పారిశ్రామిక రంగం, మొదలగునవి కుంటుపడవచ్చు. అన్ని రంగాల్లో అభివృద్ధి కుంటుపడుతూ పోయేకన్నా ఒక రంగంలో స్వయంసమృద్ధి గొప్పదే కదా!

అ. గంగా కావేరీ నదుల అనుసంధానం వల్ల దేశం హరిత విప్లవాన్ని సాధిస్తుంది గనుక మిగిలిన రంగాలకు ప్రాధాన్యత తగ్గటం వల్ల అభివృద్ధికి పెద్ద హాని ఏమీ జరగదు.

ఆ. 'గంగా కావేరి' ప్రణాళిక వల్ల వ్యవసాయరంగం అబివృద్ధి అయినా మిగిలిన రంగాలు అధోగతి పాలవుతాయి.

ఇ. గంగా కావేరి ప్రణాళిక వల్ల సాధించే అభివృద్ధి మిగిలిన రంగాల వినాశనం ముందు అంత గణనీయం కాదు.

ఈ. గంగా కావేరీ నదుల అనుసంధానం వల్ల అన్ని రంగాల్లో అభివృద్ధి నశిస్తుంది. అయినా వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధి అభిలషణీయమే కదా?

25. దేశంలో హిందీ వచ్చినవారి సంఖ్య నిజానికి ముప్ఫైశాతం లోపేనట. అంటే అధిక ప్రజలకు హిందీ అర్థం కానప్పుడు వారి వారి మాతృభాషలనే పరిపక్వం చేసుకొనే బాధ్యత వారి మీద ఉన్నట్లే కదా? అంటే ఇంగ్లీషు అనుసంధాన భాషగా కొనసాగే అవసరం ఇంకా తీరలేదు.

అ. అధిక ప్రజలకు హిందీ అర్థం కావటం లేదు. కాబట్టి ఇంగ్లీషును అనుసంధాన భాషగా ఉండనిచ్చి, మాతృభాషలను పరిపుష్టం చేసుకోవటం ప్రస్తుత కర్తవ్యం.

ఆ. ఎక్కువమంది ఇంగ్లీషును అర్థం చేసుకుంటారు కాబట్టి, హిందీ తద్విరుద్ధం కాబట్టి మనం మాతృభాషలే అభివృద్ధి చేసుకోవాలి.

ఇ. హిందీ మాట్లాడేవారి సంఖ్య తక్కువ కాబట్టి ఇంగ్లీషు అనుసంధాన భాషగా ఉండక తప్పదు.

ఈ. మాతృభాషలకున్న ప్రాచుర్యం హిందీకి లేదు. అందుకే ఇంగ్లీషు అనుసంధాన భాష కాక తప్పదు.

26. కాళ్లూ చేతులు బలహీనమైతే శరీరానికి కదలిక ఉండదు. కాని ఆ రెండే బలమంతా లాగేసుకుంటే శరీరానికి నిస్సత్తువ ఆవహించి అవి కూడా దుర్బలమవుతాయి. అలాగే కేంద్ర, రాష్ట్రాలు పరస్పరం ఇచ్చి పుచ్చుకోవటం మీద ఆరోగ్యవంతమైన సంబంధాలు ఏర్పరచుకోవచ్చు.

అ. కేంద్రం బలహీనమైతే రాష్ట్రాలు బలహీనమవుతాయి. అందుకే శరీరంలో కాళ్ళు చేతుల్లాంటి రాష్ట్రాలు ప్రధానాంగమై కేంద్రంతో కలహించకూడదు.

ఆ. చలన దోహదకారులైన కాళ్ళు చేతులవలె రాష్ట్రాలు కేంద్రంతో సహకార భావంతో మెలగాలి. ఒకరి శక్త్యాశక్తతలు పరస్పరం ఆధారపడి ఉంటాయి. కాబట్టి ఏదీ దేనినీ అధిగమించకూడదు.

ఇ. బలహీనమైన కాళ్ళు చేతులు శరీరానికి ముప్పు. అందుకే వాటికి శక్తి కావాలి. అలాగే రాష్ట్రాలకు కేంద్రంనుంచి అధికారాలు కావాలి.

ఈ. మితిమీరిన బలమున్న కాళ్ళు చేతులవల్ల శరీరం శుష్కిస్తుంది. అందుకే కేంద్రం బలంగా ఉండాలంటే రాష్ట్రాలు బలహీనం కాక తప్పదు.

27. ఆంధ్రులు నాగవంశీయులనే ఒక వాదం ఉంది. దీనికి ఆ వంశీయుల భాషా పదాలు కొన్ని తెలుగుకు మాతృకలుగా ఉదహరించబడ్డాయి. కాని తెలుగు ద్రావిడ భాషాజన్యమనే వివాదం స్థిరపడి పోయింది. దీనికున్న సాహిత్యం బహు విస్తారమైంది. ఏవో కొన్ని పదాలు ఒక జాతి భాషల చరిత్ర నిర్ణయాలకు సమర్థనీయాలు కావు.

అ. నాగవంశీయులని చెబ్బబడేవారి కొన్ని పద ప్రయోగాలు తెలుగు ఉనికిని ప్రశ్నించలేవు. మారుమూల పదాలు ఒక పరిపుష్ఠమైన భాషా స్థితిని నిర్ణయించలేవు.

ఆ. తెలుగు ద్రవిడభాష అనే వాదం స్థిరపడినా తెలుగువారు నాగవంశీయులనటానికి ఒక కొత్త సిద్ధాంతం బలపడుతున్నది.

ఇ. ఆంధ్రులు నాగవంశీయులనటానికి వారుపయోగించే కొన్ని భాషా పదాలు తోడ్పడుతున్నాయి.

ఈ. తెలుగు మాతృకలు ఉండటంతో ఒక నాగ భాష తెలుగుకు మూలమైనట్లు తోస్తున్నది.

28. వరంగల్లు సమీపాన పాలంపేటలో కాకతీయ రాజుల కాలంనాటి రామప్ప గుడి అనే ఒక దేవాలయం ఉన్నది. దాని పై భాగాన ఒక వరసలో వాడిన ఇటుకలకు నీటిపై తేలేగుణం ఉంది. పధ్నాలుగో శతాబ్దినాటి ఆంధ్రుల వాస్తుకళ ఎంత గొప్పది?

అ. కాకతీయులు కట్టించిన రామప్పగుడిలో వాడిన ఇటుకలు నీటిపై తేల్తాయట. 14 వ శతాబ్దపు ఆంధ్ర వాస్తుకళ ఎంత గొప్పదో!

ఆ. కాకతీయుల కాలం నాటి రామప్పగుడిలో పైభాగాన వాడబడిన కొన్ని ఇటుకలు నీటిలో మునగవట. 14వ శతాబ్ది ఆంధ్రులు గొప్పవారు.

ఇ. పాలంపేటలోని కాకతీయులనాటి దేవాలయం నిర్మాణంలో వాడిన ఇటుకలు నీటిపై తేలేవట.

ఈ. ఆంధ్రలో రామప్ప గుడిలో పై భాగాన వాడిన ఇటుకలు నీటిలో తేల్తాయట. ప్రతాపరుద్రుల కాలంనాటి వాస్తుకళ ఎంత పరిణతి చెందిందో!

29. ఎవరి అండదండలతోనో గాని గూర్ఖ విమోచనవాది ఘీసింగ్‌కు అధిక ప్రాధాన్యం లభిస్తోంది. బింద్రన్‌వాలా లాంటి మతోన్మాదిలా ఇతను మారకముందే అదుపు చెయ్యటం మంచిది. లేకపోతే మనదేశాన్ని ఎన్నో రాష్ట్రాలుగా విభజించాల్సి వస్తుంది.

అ. గుర్ఖా అతివాది భింద్రన్‌వాలా లాంటి ఉన్మాది. మరెన్నో రాష్ట్రాల పుట్టుకకు కారకుడు కాగలిగిన ఇతన్ని అదుపులో ఉంచాలి. అనవసరంగా గొప్పవాణ్ణి చేయకూడదు.

ఆ. ఘీసింగ్ ఎవరి మనిషైనా సరే, భింద్రన్‌వాలాలాగా ఇతనిపట్ల కూడా ఉపేక్ష వహించి అనవసర ప్రచారం ఇస్తే దేశం మరిన్ని ముక్కలు కాక తప్పదు.

ఇ. మరో భింద్రన్వాలే ఘీసింగ్‌కు పగ్గం వెయ్యకపోతే దేశానికి వంద రాష్ట్రాల గతి రాసిపెట్టి ఉంది.

ఈ. అందరి అండదండలులేని గుర్ఖా ఉన్మాది ఘీసింగ్ మరొక్క భింద్రన్ వాలాయే. దేశాన్ని చీల్చే ఇతని ప్రయత్నం వమ్ము కావాలి.

30. "గుణవంతుడైన పుత్రుడు ఒకడు చాలు. మూర్ఖులు నూరుగురవలన ఫలమేమి? ఒక రత్నంతో గులకరాళ్లు గంపెడైననూ సరిగావు. విద్యావంతులైన, గుణవంతులైన పుత్రులను జూచి సంతోషించటం అనే సంపద పుణ్యం చేసుకొన్నవారికే గాని అందరికీ లభించదు".

అ. పుత్రుడొకడు చాలడు పెక్కురు కావాలి.

ఆ. గుణవంతుడైనను పుత్రుడొకడు చాలడు. నూరుగురు కావాలి.

ఇ. పుణ్యం చేసినవారికిగాని గుణవంతులైన పుత్రులు పుట్టరు.

ఈ. పుణ్యం చేసిన వారికి గుణవంతులైన సుపుత్రులు పుడతారు.

31. బిడ్డలకు విద్యాభ్యాసం చేయించని తలిదండ్రులు దోషులు. తల్లిదండ్రుల చేత శిక్షితుడైన బాలుడు విద్వాంసుడవుతాడుగాని పుట్టగానే విద్యాంసుడుగాడు. పురుషాకారం చేత కార్యాలు సిద్ధిస్తాయి గాని రిత్త కోరికలచేత సిద్ధింపవు.

అ. తలిదండ్రులు బాలురను బాగా దండించాలి.

ఆ. బాలుడు పెద్ద వాడైన పిదప విద్వాంసుడు అవుతాడు.

ఇ. పురుషులకే విద్య సిద్ధిస్తుంది.

ఈ. ఎలాంటి పనినైననూ దీక్షచే సాధింపవచ్చు.

32. గొప్పశాస్త్రాలు చదివి చర్చల్లో పాల్గొని పరుల సంశయాలను తీర్చగల, నేర్పుగలవారు సైతం లోభం వల్ల వివేకం పోగొట్టుకొని ఇబ్బందిపడుతున్నారు. ఆహా! లోభమెంత చెడుగుణం. అన్ని దుఃఖాలకు లోభమే మూలకారణం.

అ. గొప్పశాస్త్రాలు చదివిన వారికి లోభం ఉంటుంది.

ఆ. లోభం సర్వక్లేశాలకు మూలం.

ఇ. లోభంగలవారు పరుల సంశయాలను తీర్చగలరు.

ఈ. వివేకం, లోభం - ఈ రెండూ చెడు గుణాలు.

33. మేలు మేలు! నీ ఆశ్రిత వాత్సల్యం కొనియాడదగింది. అట్లు కొనియాడటానికి నేనేపాటి వాడను. ఈ గుణంచేత నీవు త్రిలోకాధిపత్యానికి తగి ఉన్నావు. నీవు సాదరంగా పూజించి సత్కరించటానికి తగి ఉన్నావు.

అ. ఆశ్రిత వాత్సల్యం ప్రశంసనీయమైన గుణం.

ఆ. నిన్ను ఇంద్రపదవివరింపగలదు.

ఇ. మూడులోకాలు నిన్ను ప్రశంసిస్తున్నాయి.

ఈ. మూడులోకాలు అతన్ని పూజించి సత్కరించాయి.

34. ఇక్కడ గంగలో నిత్యం స్నానం చేస్తూ మాంసాశనం విడిచి బ్రహ్మచారినై చాంద్రాయణవ్రతం చేస్తున్నాను. మిమ్మలను ధర్మజ్ఞులని, మంచివారని ఇక్కడి పక్షులు అప్పుడప్పుడు ప్రశంసింపగా విని చాలా దినాల నుంచి నేను మీ దర్శనం చేసుకోవాలని కోరికతో ఉన్నాను. మీరు విద్యా వయోవృద్ధులు. కాబట్టి మీవలన ధర్మాలను వినాలని వచ్చాను.

అ. నేను నిత్యం తపస్సు చేస్తూంటాను.

ఆ. నేను చంద్రుని గూర్చి వ్రతం చేస్తాను.

ఇ. నియమనిష్ఠలుగల నేను మీ ఉపదేశానికి వచ్చాను.

ఈ. మీకు ధర్మం ఉపదేశింపగోరి వచ్చిఉన్నాను.

35. సర్వదానాలు, సర్వవ్రతాలు, సర్వయాగాలు శరణాగతరక్షణతో సరిగావు. శరణాగతం ఉపేక్షించటం కంటే దురితంలేదని ధర్మజ్ఞులు చెప్పుతున్నారు. మీరు సకల ధర్మవేత్తలని బుద్ధిమంతులు చెప్పగా విన్నాను. మీతో మైత్రి సంపాదించుకొని ఇక్కడ నివసించి కాలం గడపాలని నా కోరిక.

అ. శరణాగతరక్షణం సర్వ ధర్మాలకు శ్రేష్ఠం.

ఆ. దానాలు, వ్రతాలు, శరణాగతరక్షణం అన్నీ సమానమైనవే.

ఇ. శరణాగతుని ఉపేక్షించమని ధర్మజ్ఞుల వచనం.

ఈ. మీరు ధర్మవేత్తలగుటచే శరణాగతులు.

36. ఎలాంటి పౌరుషంగాని దైవగతి విపరీతమైనప్పుడు పనికి రాదు. కీడో, మేలో ఏ కాలంలో ఏమి జరగాలో అది జరగక మానదు. కాబట్టి మేలు కోరి ఎవరైన వచ్చినప్పుడు కాదనరాదు. కాదనడంవల్ల ప్రయోజనం ఏమిటి?

అ. పురుష నిర్ణయాలు దైవనిర్ణయాన్ని మార్చుతాయి.

ఆ. కాలం కలిసిరానపుడు ఎలాంటి పనులు సిద్ధింపవు.

ఇ. పురుష ప్రయత్నం దైవగతి రెండునూ పనికి రావు.

ఈ. ఇమ్ముదప్పి వచ్చినపుడు వెనుకకు ఒదిగి ఉండాలి.

D. Text Organization
వాక్య క్రమం

Introduction: *In this section, five sentences of a text and four types of sequences of the same also given. To form a meaningful sequence, select the correct suitable sequence and write in the answer booklet/encircle to letter preceding it in this booklet.*

సూచన : *ఈ విభాగంలో ఒక విషయాన్ని అయిదు వాక్యాలలో వివరించడమైంది. ఆ వాక్యాలను పూర్వాపరాలను అనుసరించి క్రమంగా కూర్చితే ఒక అర్థవంతమైన పాఠం అవుతుంది. వాటి నుంచి సరైన దానిని గుర్తించి, దానికి ముందున్న అక్షరానికి సున్న చుట్టండి లేదా సమాధానపత్రంలో గుర్తించండి.*

1. 1. శ్రీకృష్ణదేవరాయలు ఆముక్తమాల్యద అనే ప్రబంధం రచించాడు.
   2. కర్ణాటాంధ్ర సామ్రాజ్యాధీశ్వరుడుగా శ్రీకృష్ణదేవరాయలు సుప్రసిద్ధుడు.
   3. ఆయన ఆస్థానంలో ఎనమండుగురు కవులు `అష్టదిగ్గజాలు'గా ప్రఖ్యాతి పొందారు.
   4. తిమ్మరుసు మంత్రి సూచనలను అనుసరించే ఆయన రాజ్యపాలన చేశారు.
   5. శ్రీకృష్ణదేవరాయలు కవిపోషకుడేగాక స్వయంగా కవి కూడా.

   అ. 5, 4, 1, 3, 2
   ఆ. 2, 4, 3, 5, 1
   ఇ. 4, 2, 5, 1, 3
   ఈ. 2, 5, 4, 3, 1

2. 1. కాని ఇంతలోనే మా ఇంటికి ఆకస్మికంగా అతిథులు వచ్చారు.
   2. వాళ్లను కూడా "ఎగ్జిబిషన్" కు రమ్మన్నాను. కాని వాళ్లు రాలేదు.
   3. నాకు ఏమి చేయాలో తోచలేదు.
   4. నా స్నేహితునితో కలిసి వస్తుప్రదర్శనశాలకు పోవాలనుకున్నాను.
   5. నిన్న నేను నా పని ముగించుకొని ఇంటికి వచ్చాను.

అ. 5, 2, 3, 4, 1
ఆ. 5, 3, 1, 2, 4
ఇ. 4, 2, 1, 3, 5
ఈ. 5, 4, 1, 3, 2

3. 1. మా అన్నవాళ్ళందరూ ఇంటిల్లిపాదీ సినిమాకు వెళ్లారని పక్కింటి వాళ్లు చెప్పారు.
   2. ఆ స్నేహితుడు కూడా ఊళ్లో లేడని విని నేను చాలా నిరుత్సాహ పడ్డాను.
   3. వేసవి సెలవల్లో నేను మా అన్నగారింటికి వెళ్లాను.
   4. అప్పుడు నేనొక స్నేహితుడి ఇంటికి వెళ్లాను.
   5. నేను వెళ్లేసరికి మా అన్న ఇల్లు తాళం వేసి ఉంది.

   అ. 3, 5, 1, 4, 2
   ఆ. 3, 2, 5, 4, 1
   ఇ. 5, 2, 3, 4, 1
   ఈ. 4, 2, 3, 1, 5

4. 1. అయినా ప్రజలు ధైర్యసాహసాలతో కరువు నెదుర్కొని ఎలాగో తమను తాము రక్షించుకోగల్గుతారు.
   2. పరిశ్రమ కవసరమైన విద్యుచ్ఛక్తి తక్కువైతే పరిశ్రమలు దెబ్బతింటాయి.
   3. పరిశ్రమలు సరిగా నడవకపోతే దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుంది.
   4. వర్షాలు బాగా కురవకపోతే విద్యుచ్ఛక్తి ఉత్పత్తి తగ్గిపోతుంది.
   5. దానివల్ల కరువు వస్తుంది.

   అ. 3, 4, 2, 1, 5
   ఆ. 4, 2, 3, 5, 1
   ఇ. 4, 3, 5, 1, 2
   ఈ. 4, 1, 3, 5, 2

5. 1. ఇంకా ఆశ్రిత పక్షపాతం, అర్థ నీతి రెండూ ప్రముఖపాత్ర వహిస్తున్నాయి.
   2. లేకపోతే కొంత కాలానికి ధర్మం, న్యాయం పూర్తిగా అడుగంటిపోతాయి.
   3. వీటిని అరికట్టే ప్రయత్నం ప్రజలే చెయ్యాలి.
   4. ఈ నాటి పాలనా యంత్రాంగంలో అవినీతి వీరవిహారం చేస్తోంది.
   5. ధర్మం న్యాయం అడుగంటితే దేశం అధోగతి పాలవుతుంది.

అ. 3, 2, 4, 5, 1
ఆ. 4, 2, 5, 3, 1
ఇ. 4, 1, 3, 2, 5
ఈ. 5, 3, 2, 1, 4

6.
1. కాని ఇంతలో అక్కడ ఏవో అల్లర్లు జరిగితే కర్ఫ్యూ విధించారు.
2. దేవుణ్ణి ప్రార్థించాను, కాని ప్రయోజనం లేకపోయింది.
3. నేను హైదరాబాదు వెడదామని టిక్కెట్టు రిజర్వు చేయించాను.
4. అప్పుడు నేను టిక్కెట్టు ఎందుకు కొన్నాను దేవుడా అని బాధపడ్డాను.
5. నాకు ఏం చెయ్యడానికీ పాలుపోలేదు.

అ. 2, 4, 5, 3, 1
ఆ. 3, 1, 5, 2, 4
ఇ. 4, 3, 1, 2, 5
ఈ. 3, 4, 2, 5, 1

7.
1. వీరేశలింగంగారు గొప్ప సంఘ సంస్కర్త.
2. కాని కొంతమంది ఆయన కార్యకలాపాలను విమర్శించారు.
3. అందుకోసం హితకారిణీ సమాజాన్ని స్థాపించి దిక్కులేని స్త్రీలకు ఆశ్రయం కల్పించారు.
4. అయినా ఆయన వారిని లెక్కచేయక ముందుకు సాగిపోయారు.
5. స్త్రీ జనాభ్యుదయం కోసం ఆయన ఎంతో శ్రమించారు.

అ. 1, 5, 3, 2, 4
ఆ. 3, 4, 2, 5, 1
ఇ. 4, 3, 2, 5, 1
ఈ. 3, 5, 2, 4, 1

8.
1. ఆ రోజు నాకు చాలా పని ఉన్న రోజు.
2. అందువల్ల నాలుగు మైళ్లు నాకు నడవక తప్పలేదు.
3. అందుకని హడావిడిగా పనులన్నీ పూర్తి చేసుకొని ఆఫీసుకు బయలుదేరాను.
4. ఒకరోజు నేను నిద్ర లేచేసరికి చాలా ఆలస్యమైంది.
5. ఆరోజు వాహనాలేవీ తిరగలేదు.

అ. 4, 2, 3, 5, 1
ఆ. 4, 1, 3, 5, 2
ఇ. 4, 5, 3, 2, 1
ఈ. 2, 4, 5, 3, 1

9. 1. ఇంద్రుడు ఆయనకు తపోభంగం కలిగించాలని మేనకను పంపాడు.
   2. దాని ఫలితంగా శకుంతల జన్మించింది.
   3. విశ్వామిత్రుడు బ్రహ్మర్షి కావాలని ఘోరమైన తపస్సు చేశాడు.
   4. శకుంతలను ప్రేమించిన రాజే దుష్యంతుడు.
   5. మేనక విశ్వామిత్రుణ్ణి వశపరచుకుంది.

   అ. 3, 2, 5, 1, 4
   ఆ. 5, 3, 2, 1, 4
   ఇ. 3, 1, 2, 5, 4
   ఈ. 3, 1, 5, 2, 4

10. 1. కూర్చోటానికి నాకెక్కడా చోటు దొరకలేదు.
    2. నాటకం అంతా అయ్యాక, నన్ను మాట్లాడమన్నారు.
    3. ఇంతలో కార్యనిర్వాహకులు నన్ను చూసి తీసుకెళ్ళి ఒక కుర్చీలో కూర్చోబెట్టారు.
    4. నేను వెళ్ళేసరికి నాటకం మొదలుపెట్టారు.
    5. చాలాసేపు నేను నిల్చునే నాటకం చూశాను.

    అ. 4, 1, 5, 3, 2
    ఆ. 4, 5, 2, 3, 1
    ఇ. 2, 1, 4, 5, 3
    ఈ. 4, 5, 3, 2, 1

11. 1. అయినా వినిపించుకోకుండా వాళ్ల నాన్న సుజాత పెళ్ళికి ముహూర్తం పెట్టారు.
    2. సుబ్బారావుతో సుజాత పెళ్లి జరపడానికి సుజాత తండ్రి అంగీకరించలేదు.
    3. సుబ్బారావునే చేసుకుంటాను లేదా తన మీద ఆశ వదులుకోమని సుజాత అంది.
    4. సుజాత సుబ్బారావులు ప్రేమించుకున్నారు.

5. సుజాత, సుబ్బారావు ఒకే కళాశాలలో చదువుకున్నారు.

అ. 1, 2, 3, 4, 5
ఆ. 2, 3, 4, 5, 1
ఇ. 5, 4, 2, 3, 1
ఈ. 1, 3, 2, 5, 4

12. 1. చివరికి అతను మరణించాడు.
2. అతనికి ఇంటి దగ్గరే నాటు వైద్యం చేశారు.
3. తగ్గకపోతే అతన్ని ఆసుపత్రికి తీసుకువెళ్ళారు.
4. అప్పటికే విషం బాగా ఎక్కింది.
5. అతను పొలం వెళ్తే పాము కరచింది.

అ. 1, 2, 3, 4, 5
ఆ. 2, 3, 4, 5, 1
ఇ. 5, 2, 3, 4, 1
ఈ. 3, 2, 1, 4, 5

13. 1. ఒకరోజు `చెల్లెలికి పెళ్లి సంబంధం కుదిరింది' అనే వార్త తెలిసింది.
2. చాలా రోజులనుంచి చెల్లెలికి పెళ్లి సంబంధాలు వెతుకుతున్నారు.
3. వెంకటేశ్వర్లు స్వగ్రామం అక్కడినుంచి చాలా దూరం.
4. అతను వెంటనే భార్యను తీసుకుని స్వగ్రామానికి బయల్దేరాడు.
5. వెంకటేశ్వర్లు వేరే రాష్ట్రంలో ఉద్యోగం చేస్తున్నాడు.

అ. 1, 3, 4, 5, 2
ఆ. 3, 4, 1, 2, 5
ఇ. 5, 3, 2, 1, 4
ఈ. 2, 3, 1, 2, 4

14. 1. సుబ్బారావు రవి ఇంటికి వెళ్లాడు ; అయినా డబ్బు అడగటానికి సుబ్బారావు నోరు పెగలలేదు.
2. వెంటనే సుబ్బారావు దగ్గరికి రవి వచ్చి అతనికి కావాల్సిన డబ్బు సర్దగలనని చెప్పాడు.
3. అందువల్ల సుబ్బారావు సమస్య తెలిసి రవి చాలా బాధపడ్డాడు.

4. సుబ్బారావుకు డబ్బు అత్యవసరంగా కావాల్సివచ్చింది.
5. రవి ఇంతకు ముందు సుబ్బారావు నుంచి ఇటువంటి పరిస్థితిలోనే సహాయం పొందాడు.

అ. 4, 1, 5, 3, 2
ఆ. 1, 3, 4, 5, 2
ఇ. 2, 1, 3, 4, 5
ఈ. 2, 4, 3, 1, 2

15. 1. రవి ఒక్క కేకవేసి చెట్టు మీది నుంచి కిందికి దూకాడు.
2. అది నోరు భయంకరంగా తెరుచుకుని రవి వైపుకు వస్తున్నది.
3. మామిడి పళ్ల కోసం చెట్టెక్కాడు రవి.
4. ఏం జరిగింది అంటూ వాళ్ల అమ్మ మంచం మీదనుంచి లేచి కూర్చున్న రవి దగ్గరికి వచ్చింది.
5. పళ్లు కోస్తూండగా కొమ్మకు చుట్టుకుని ఒక పెద్ద కొండచిలువ కనిపించింది.

అ. 4, 1, 5, 3, 2
ఆ. 2, 3, 5, 1, 4
ఇ. 3, 5, 2, 1, 4
ఈ. 4, 1, 2, 5, 3

16. 1. ఏం చెయ్యాలో పాలు పోలేదు.
2. ఆ రోజు శనివారం బ్యాంకు టైం అయిపోయింది.
3. సమయానికి డబ్బు చేతిలో లేదు.
4. మర్నాడు బ్యాంకుకు సెలవు.
5. నేను అవసరంగా విజయవాడ వెళ్లాలి.

అ. 3, 4, 2, 1, 5
ఆ. 5, 1, 2, 4, 3
ఇ. 2, 1, 4, 5, 3
ఈ. 5, 3, 2, 4, 1

17. 1. వచ్చే సెలవులకు గూడా రాము ఢిల్లీకే వెళ్లాలనుకున్నాడు.
2. ఢిల్లీలో రామువాళ్ల మామయ్య ఉన్నాడు.
3. రాముకు చాలా సంతోషం కలిగింది.
4. రామువాళ్ల మామయ్య ఢిల్లీ అంతా చూపించాడు.
5. సెలవులకు రాము ఢిల్లీ వెళ్లాడు.

అ. 5, 2, 4, 3, 1
ఆ. 3, 4, 1, 2, 5
ఇ. 1, 3, 4, 2, 5
ఈ. 2, 1, 5, 3, 4

18. 1. వాళ్ల అక్కయ్య ఈ రోజు అత్తగారింటికి వెళుతుందని.
2. ఇంతలో ఇంటిముందు టాక్సీ వచ్చి ఆగింది.
3. టాక్సీ చూసి జ్ఞాపకం వచ్చింది రవికి.
4. పొద్దున రవి లేవగానే ఇంట్లో అంతా సందడిగా ఉంది.
5. రవికి ఏమీ అర్థం కాలేదు ; కళ్లు నులుముకుని చూశాడు.

అ. 2, 1, 3, 5, 4
ఆ. 4, 5, 3, 1, 2
ఇ. 3, 4, 1, 2, 5
ఈ. 4, 5, 2, 3, 1

19. 1. అయినా దగ్గరికి భయంగా అడుగులు వేసుకుంటూ వెళ్లాడు.
2. అక్కడ ఒక ఎలుగుబంటి కనిపించింది.
3. వినోద్ అడవికి వెళ్లాడు.
4. వినోద్‌కి భయం వేసింది.
5. అది మానవ భాషలో నీకేం భయంలేదు, ఇలారా అని పిలిచింది.

అ. 1, 3, 2, 4, 5
ఆ. 3, 1, 5, 4, 2
ఇ. 3, 2, 4, 5, 1
ఈ. 1, 5, 4, 2, 3

20. 1. ఆ డ్రైవరు గుడ్డివాడిని గమనించినట్లు లేదు.
2. ఎదురుగా ఒక బస్సు స్పీడుగా వస్తున్నది.
3. ఒకరోజు రవి బడికి వెళ్తున్నాడు.
4. రవి పరిగెత్తుకుంటూ వెళ్లి గుడ్డివాడి చెయ్యి పట్టుకుని పక్కకు లాక్కొచ్చాడు.
5. దార్లో గుడ్డివాడు రోడ్డు దాటుతుండటం చూశాడు.

అ. 1, 4, 3, 5, 2
ఆ. 2, 5, 3, 4, 1
ఇ. 3, 5, 2, 1, 4
ఈ. 4, 2, 1, 5, 3

21. 1. వెంటనే ఫోను చెయ్యటానికి నిశ్చయించుకున్నాడు.
2. సాయంత్రం 5 గంటలైంది.
3. ఏం చెయ్యాలో తోచలేదు.
4. వస్తానన్న గోపి ఇంకా రాలేదు.
5. ఇంకొక అరగంటలో గోపి రాకపోతే అనుకున్న పని చెడిపోతుంది.

అ. 3, 5, 4, 1, 2
ఆ. 2, 4, 3, 5, 1
ఇ. 5, 3, 1, 2, 4
ఈ. 1, 2, 3, 4, 5

22. 1. బస్సుకు టైం అయిపోతున్నది ఇవ్వాళ తప్పనిసరిగా బయల్దేరాలి.
2. ఈ ప్రయాణానికి కావలసిన డబ్బు ముందుగానే సిద్ధం చేసుకొని ఉండాల్సింది అనిపించింది నాకు.
3. డబ్బు తెచ్చి ఇస్తానన్న మిత్రుడు ఇంతవరకూ అతీ గతీ లేదు.
4. ఇప్పుడు పశ్చాత్తాపపడి ప్రయోజనం ఏముంది?
5. నా ప్రయాణం ఇవ్వాళే కాని కావలసిన డబ్బు సమకూర్చుకోలేదు.

అ. 5, 1, 3, 2, 4
ఆ. 4, 2, 3, 1, 5
ఇ. 3, 4, 5, 1, 2
ఈ. 2, 4, 5, 1, 3

23. 1. నా స్నేహితుడు బోర్డు మీద కోతి బొమ్మ గీశాడు.
    2. అది వేసిందెవరు అన్నారు మాస్టరు.
    3. దానితో క్లాసు నుంచి బయటికి పంపించారు నన్ను.
    4. నేను స్వతహాగా భయస్థుణ్ణి కావటంతో భయంగా చూశాను.
    5. మర్నాడు వాడు బడికి రాలేదు.

    అ. 2, 1, 3, 4, 5
    ఆ. 1, 3, 4, 2, 5
    ఇ. 1, 5, 2, 4, 3
    ఈ. 2, 4, 3, 1, 5

24. 1. దాని పేరు హైడ్రస్ మెగ్నీషియమ్ సిలకేట్.
    2. తర్వాత మనం దాన్ని టాల్కోం పౌడర్ అని పిలుస్తాం.
    3. అది ఇసుక సంబంధమైన ఒక మెత్తని కందెనవంటి పదార్థం.
    4. దాన్ని బాగా స్వచ్ఛపరిచి పరిమళాన్ని కలుపుతారు.
    5. మనం ముఖాలకు పూసుకొనే పౌడర్‌ను దేన్తో తయారు చేస్తారో తెలుసా?

    అ. 5, 3, 1, 4, 2
    ఆ. 3, 1, 2, 4, 5
    ఇ. 2, 1, 3, 5, 4
    ఈ. 5, 1, 3, 2, 4

25. 1. దాని పేరు వెనీలా.
    2. ఉదాహరణకు వెనీలా ఐస్‌క్రీమ్.
    3. ఇదేమిటి?
    4. ఇది ఒక వృక్ష సంబంధమైన పదార్థం.
    5. ఖరీదైన ఆహారపదార్థంలో పరిమళ ద్రవ్యంగా దీన్ని వాడతారు.

    అ. 2, 1, 3, 5, 4
    ఆ. 3,4, 1, 5, 2
    ఇ. 4, 2, 1, 3, 5
    ఈ. 1, 3, 5, 2, 4

26. 1. ఆ తర్వాత వాతావరణం ఏర్పడి జీవి పుట్టిందట.
    2. క్రమంగా అది చల్లారటం ప్రారంభించిందట.
    3. అది మండుతున్న ఒక నక్షత్ర గురుత్వ పరిధిలో చిక్కుకున్నదట.
    4. విశ్వాంతరాళంలో ఒక నక్షత్ర శకలం విసరివేయబడిందట.
    5. అదే మనం నివసిస్తున్న భూమి.

    అ. 5, 4, 3, 2, 1
    ఆ. 4, 2, 1, 3, 5
    ఇ. 1, 2, 5, 4, 3
    ఈ. 4, 3, 2, 1, 5

27. 1. ఆర్యులు దేశాలు పట్టి తిరిగేవారు.
    2. భారతదేశంలో ద్రావిడులు ప్రాచీనమైనవారు.
    3. వారిది మహా నాగరక జాతి.
    4. దాంతో ద్రావిడులు వింధ్యకు దక్షిణంగా వలస వచ్చారు.
    5. వాళ్ళు వచ్చి శాంతి ప్రియులైన ద్రావిడులను జయించి బాధించారు.

    అ. 4, 1, 2, 3, 5
    ఆ. 2, 3, 1, 5, 4
    ఇ. 1, 2, 3, 5, 4
    ఈ. 4, 1, 3, 4, 5

28. 1. ఆ వస్తువుల్లో ఆహారం, దుస్తులు, విజ్ఞాన వినోద సాధనాలు ప్రధానమైనవి.
    2. ఈ అవసరమే అతనికి సర్వశక్తులు సాధ్యమయ్యేలా చేసింది.
    3. ఈ కారణంగానే అతను జీవితాన్ని మరింత సుఖమయం చేసుకొనే ప్రయత్నంలో పడ్డాడు.
    4. మానవుడు జీవించటానికి ఎన్నో వస్తువులు కావాలి.
    5. ఇవి అన్నీ దైనందిన జీవితం సుఖప్రదం కావటానికి అవసరం.

    అ. 1, 5, 4, 3, 2
    ఆ. 1, 4, 5, 3, 2
    ఇ. 2, 4, 3, 5, 1
    ఈ. 4, 1, 5, 2, 3

29. 1. దీన్ని ఆంధ్రరాష్ట్రంలోని శ్రీహరికోట నుంచి ప్రయోగించారు.
2. ఉపగ్రహ ప్రయోగ సామర్థ్యమున్న దేశాల్లో ఇండియా ఆరవది అయ్యింది.
3. రోహిణి ఉపగ్రహం జూలై 18 వ తేదీన భూకక్షలోకి ప్రయోగించబడింది.
4. భారతీయ విజ్ఞాన శాస్త్రానికి ఇది ఘనవిజయం
5. ఈ ఉపగ్రహ ప్రయోగ శకటాన్ని భారతీయ ఇంజనీర్లు, శాస్త్రజ్ఞులు రూపొందించారు.

అ. 3, 1, 4, 2 5
ఆ. 3,4, 1, 2, 5
ఇ. 3, 2, 5, 4, 1
ఈ. 3, 1, 5, 2, 4

30. 1. చేయబోయే కార్యక్రమానికి ముందుగానే పథకం సిద్ధం చేసుకుంటే కార్యక్రమాలు సులభంగా నెరవేరతాయి.
2. ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలు సాగితే సత్ఫలితాలు కలుగుతాయి.
3. ఆ పైన ఒక నిర్ణీత పద్ధతిలో కార్యక్రమాన్ని నిర్ణయించుకుంటారు.
4. ఒక సమగ్ర పద్ధతిలో నిర్ణయింపబడి, ముందు జరగబోయే కార్యక్రమ రచనే ప్రణాళిక.
5. అందుకే విజ్ఞులు ఆ కార్యక్రమంలోని సాధకబాధకాలను ముందుగా బేరీజు వేసుకుంటారు.

అ. 2, 4, 1, 3, 2
ఆ. 4, 1, 5, 3, 2
ఇ. 2, 3, 4, 1, 5
ఈ. 4, 3, 1, 5, 2

31. 1. విజ్ఞానశాస్త్ర ప్రగతి మానవుణ్ణి భయ విహ్వాలుణ్ణి చేస్తున్నది.
2. ఉదాహరణకు రేడియో ధార్మిక శక్తి, విషవాయువులు సోకి అమాయక ప్రజలు జీవచ్ఛవాలవుతున్నారు.
3. భూమి మీదే కాదు అంతరిక్షంలోను ఆధిపత్యంకోసం పెనుగులాట ప్రారంభమైంది.
4. ఎందుకంటే తన సృష్టే తనకు భద్రత లేకుండా చేస్తుంది.
5. విజ్ఞానశాస్త్రం వినాశానానికి కాకుండా లోక కల్యాణానికి వినియోగపడాలి.

అ. 4, 1, 3, 2, 5
ఆ. 1, 3, 2, 4, 5
ఇ. 4, 3, 2, 1, 5
ఈ. 1, 4, 2, 3, 5

32. 1. ఇలా వస్తువులను దాచి, ధర పెంచి అమ్మడాన్ని దొంగ వ్యాపారం అంటారు.
2. అందుకే వస్తువులను న్యాయ సమ్మతంగా కొని సరసమైన ధరలకు విక్రయించే పద్ధతి కోసం ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.
3. ఉత్పత్తిదారులే వస్తువులను నేరుగా వినియోగదారులకు విక్రయించటం మంచిది.
4. కానీ వర్తకులు ఆ విధంగా కాకుండా వస్తువులను స్వార్థ బుద్ధితో దాచివేస్తారు.
5. కాని కొన్ని వ్యవస్థాపన కారణాల వల్ల అది కష్ట సాధ్యం అవుతుంది.

అ. 3, 5, 2, 4, 1
ఆ. 2, 3, 4, 5, 1
ఇ. 4, 2, 3, 5, 1
ఈ. 3, 2, 1, 4, 5

33. 1. స్కూటరు మీద వెళ్దామనుకొంటే అది స్టార్టు కాలేదు.
2. నేను వెళ్ళేటప్పటికి అర్ధగంట ఆలస్యమయ్యింది.
3. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు నేనొక సమావేశానికి వెళ్ళవలసి ఉంది.
4. చివరికి సిటీ బస్సులో వెళ్ళాను.
5. పోనీ ఆటో రిక్షాలో వెళ్దామా అనుకొంటే ఆటోవాళ్ళు స్ట్రైక్‌లో ఉన్నారు.

అ. 2, 1, 4, 3, 5
ఆ. 1, 4, 5, 2, 3
ఇ. 4, 2, 5, 3, 1
ఈ. 3,1, 5, 4, 2

34. 1. వాటిని చూసి నాకు నోరూరింది.
2. కొన్ని కాయలు దోరదోరగా ఉన్నాయి.
3. ఆ సాయంత్రం కాలక్షేపానికి మామిడి తోటకు వెళ్ళాను.
4. అన్నిటిని తినేద్దామా అనిపించింది.

5. తోటలో చెట్లన్నీ విరగకాసి ఉన్నాయి.

అ. 3, 5, 2, 1, 4
ఆ. 1, 4, 5, 2, 3
ఇ. 2, 3, 5, 1, 4
ఈ. 5, 1, 3, 4, 2

35. 1. ఒకరిని ఒకరు తోసుకుంటూ అందరూ దాని మీదికి ఎగబడ్డారు.
2. అది రావడం చూసి కూర్చొని ఉన్న వాళ్ళలో చలనం కలిగింది.
3. ఈ తొక్కిసలాటలో ముసలీ-ముతకా, పిల్లా-జెల్లా నలిగి పోయారు.
4. బస్సు కిక్కిరిసిన జనంతో వస్తుండటం దూరం నుంచి కనిపించింది.
5. వచ్చిన బస్సు ఆగకుండా వెళ్ళిపోయింది.

అ. 1, 3, 5, 2, 4
ఆ. 5, 4, 2, 3, 1
ఇ. 4, 2, 1, 3, 5
ఈ. 1, 2, 3, 4, 5

36. 1. అతను చాలా పరాక్రమశాలి.
2. అతను తన మిత్రుడైన దుర్యోధనునికి ప్రాణమైనా ఇస్తాడు.
3. పాండవులలో మూడోవాడు అర్జునుడు.
4. శత్రు పక్షంలో అతనికి అన్ని విధాల దీటైనవాడు కర్ణుడు మాత్రమే.
5. కర్ణార్జునుల మధ్య యుద్ధం జరిగితే ఎవరు గెలుస్తారనేది సందేహమే.

అ. 3, 1, 4, 2, 5
ఆ. 5,3, 2, 1, 4
ఇ. 4,3, 2, 5, 1
ఈ. 1, 4, 5, 3, 2

37. 1. అక్కడ ప్రళయగర్జనవంటి భీషణ ఘోష వినింది.
2. అది ఏనుగులను మాత్రం ఖండిస్తుంటుంది.
3. ఒక అడవిలో పింగళకం అనే సింహం ఉండేది.
4. తక్కిన అల్పమైన మృగాలను పట్టించుకోదు.
5. ఒకనాడు దప్పిక తీర్చుకోవటానికి యమునానదికి వెళ్లింది.

అ. 2, 4, 3, 1, 5
ఆ. 4, 1, 5, 2, 3
ఇ. 3, 2, 4, 5, 1
ఈ. 1, 3, 5, 4, 2

38. 1. వాడొక్కనాడు బాణాలు, చిక్కం, ఉరులు మొదలైన సాధనాలు తీసుకొని వేటకై అడవికి పోయాడు.
2. కళ్యాణకటకమనే పట్టణంలో భైరవుడనే వేటగాడు ఉండేవాడు.
3. అపుడు దారిలో నడిచే కొండలాగా వస్తున్న పందిని చూశాడు.
4. ముందుగా బాగా మదించిన ఒక మృగాన్ని చంపి, దాని మాంసం తీసుకొని వస్తున్నాడు.
5. వేటగాడు బాణంతో కొట్టగా, వరాహం అతనిపై తిరగబడి తన వాడి కొమ్ములతో అతనిని సంహరించింది.

అ. 1, 2, 3, 4, 5
ఆ. 2, 1, 4, 3, 5
ఇ. 5, 4, 3, 2, 1
ఈ. 5, 2, 1, 4, 3

39. 1. అందుచేతనే 'గురుశుశ్రూషయా విద్యా' అనే నానుడి వాడుకలోకి వచ్చింది.
2. గురువులవద్దనే విద్యార్థులు నివసిస్తూ, విద్యను నేర్చుకొనేవారు.
3. ప్రాచీనకాలంలోని విద్యావిధానం నేడు ఉన్న రీతిలో లేదు.
4. శిష్యుల పోషణ భారాన్ని గురువు వహించేవారు.
5. గురువుగారికి శిష్యులు తగిన సేవలు చేసేవారు.

అ. 3, 2, 4, 5, 1
ఆ. 1, 4, 3, 5, 2
ఇ. 3, 5, 2, 1, 4
ఈ. 2, 3, 5, 1, 4

40. 1. ఒక ఎండ్రకాయ ఆ దృశ్యం చూసి చాలా ఆశ్చర్యపడింది.
2. బదరికావనంలో సారోదం అనే కాసారం ఉండేది.
3. కొంగతో నీ విచిత్ర చరిత్రను తెలుసుకోవాలని భావిస్తున్నాను అని పలికింది.

4. అక్కడికి ఒక ముసలి కొౕక్కెర వచ్చి కన్నులు సగం మూసుకుని ఒంటికాలితో తపం చేస్తున్నది.
5. దాని దగ్గరకు వచ్చిన మీనులను సైతం భక్షించకుండా ఉన్నది.

అ. 4, 3, 2, 5, 1
ఆ. 2, 4, 5, 1, 3
ఇ. 1, 4, 5, 3, 2
ఈ. 3, 2, 4, 5, 1

41. 1. ఓ `బాటసారీ ! వచ్చి ఈ బంగారు కంకణాన్ని తీసుకో' అని పిలిచింది.
2. "ఏదీ కంకణం చూపించు" అని బాటసారి అడిగాడు.
3. ఒక బాటసారి రావడాన్ని స్నానం చేసి దర్భలు చేతపట్టుకొని కొలనిగట్టులో నిలబడిన ముసలి పులి చూసింది.
4. ఒక బాటసారి ఆ మాటలు విని ఇది నా భాగ్యం అనుకున్నాడు.
5. 'ఇదిగో చూడు' అని చేతి కంకణం చూపింది పులి.

అ. 2, 4, 5, 3, 1
ఆ. 1, 3, 5, 2, 4
ఇ. 3, 1, 4, 2, 5
ఈ. 5, 4, 2, 3, 1

42. 1. దీని కంటే మంచి మార్గం మరేదీ లేదు.
2. గడ్డి పరకలు సైతం ఒకటిగా ఏర్పడి మదపుటేనుగును బంధిస్తున్నాయి.
3. సంఘీభవించి ఎంతటి కార్యమైనా సాధించవచ్చు.
4. మనం అల్పులం మనకీ కార్యం సాధ్యమవుతుందా అని విచారించనవసరం లేదు.
5. ఒక్కసారిగా మనం అందరం వలనెత్తుకొని ఎగిరిపోదాం.

అ. 2, 4, 5, 3, 1
ఆ. 3, 2, 4, 1, 5
ఇ. 1, 2, 5, 4, 3
ఈ. 5, 4, 3, 2, 1

43. 1. నా పళ్లు చాలా కోమలం.
2. పండ్ల బలిమి ఉన్నంత వరకు నీ బంధాన్ని ఛేదిస్తాను.
3. హిరణ్యకుడు ఇలా అన్నాడు.
4. తరువాత శక్తి కలిగిన పక్షంలో మిగిలిన వాళ్ళ కార్యాన్ని చూద్దాం అన్నాడు.
5. అన్నిటి బంధాలు కొరికి తెంచలేను.

అ. 2, 5, 1, 4, 3
ఆ. 3, 2, 5, 1, 4
ఇ. 3, 1, 5, 2, 4
ఈ. 4, 5, 3, 2, 1

44. 1. అది ఒకచోట చచ్చిపడిన సర్ప, కిరాత, వరహాలను చూసింది.
2. నాకు మూడు నెలల గ్రాసానికి పంది మాంసం సరిపోతుంది.
3. దీర్ఘరావమనే నక్క వనంలో తిరుగుతుండేది.
4. ఆహా! పుష్కలంగా మాంసం దొరికింది అని సంతోషించింది.
5. ఒక మాసం కిరాతుని మాంసంతో గడపవచ్చును అనుకొంది.

అ. 5, 3, 1, 4, 2
ఆ. 3, 1, 4, 2, 5
ఇ. 2, 4, 5, 3, 1
ఈ. 1, 4, 5, 2, 3

45. 1. ఇద్దరు కలసి హోటలు కెళ్లారు.
2. బట్టలు కొనుక్కొంది.
3. సుజాత బజారుకి వెళ్లింది.
4. దారిలో స్నేహితురాలు కన్పించింది.
5. అటునుంచి సినిమాకు వెళ్లారు.

అ. 2, 4, 5, 3, 1
ఆ. 4, 2, 1, 3, 5
ఇ. 1, 4, 3, 2, 5
ఈ. 3, 2, 4, 1, 5

46. 1. ఇతను ఉభయభాషా ప్రావీణ్యుడు.
2. శ్రీనాథుడు రెడ్డి రాజుల ఆస్థాన కవి.
3. 'దేశభాషలందు తెలుగు లెస్స' అని చాటాడు.
4. సంస్కృతకవి కంచుఢక్కను పగులగొట్టాడు.
5. తెలుగు సంస్కృతంతో సమానమని నిరూపించాలనుకున్నాడు.

అ. 5, 2, 1, 4,3
ఆ. 1, 2, 3, 4, 5
ఇ. 2, 1, 5, 4, 3
ఈ. 3, 5, 2, 1, 4

47. 1. లార్డుకర్జన్ మత ప్రాతిపదికపైన బెంగాల్‌ను చీల్చాడు.
2. మత దృష్టితో కాకుండా భాషా దృష్టితో రాష్ట్ర విభజన జరగాలన్నారు పెద్దలు.
3. భారత ప్రజానీకం జాగృతమై స్వాతంత్ర్య పోరాటం చేసింది.
4. 1947 ఆగస్టు 15 న భారతదేశం స్వరాజ్యం సాధించింది.
5. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ జరిగింది.

అ. 2, 4, 5, 1, 3
ఆ. 1, 5, 3, 4, 2
ఇ. 3, 2, 5, 1, 4
ఈ. 1, 3, 2, 4, 5

48. 1. భారతదేశాన్ని ఏలిన పూర్వీకులందరికీ పతాకాలున్నాయి.
2. స్వాతంత్ర్యసమర పోరాట చిహ్నమైంది.
3. మువ్వన్నెలతో అశోకచక్రాన్ని కలిగిన జెండా మన జాతీయ జెండా అయింది.
4. ఆధునిక యుగ ప్రారంభంలో మన జెండాలో `వందేమాతరం' అని రాయబడింది.
5. 'భారత జాతీయ జెండా లౌకికరాజ్యానికి, ధర్మబద్ధ జీవనానికి, శాంతి కాముకత్వానికి ప్రతీక.

అ. 2, 1,3, 4, 5
ఆ. 5, 3, 2, 1, 4

ఇ. 1, 4, 2, 3, 5

ఈ. 4, 2, 1, 3, 5

49. 1. దీనికి పశ్చిమ సరిహద్దులో నేపాల్ ఉంది.
2. ఇక్కడ హిమాలయాలున్నాయి కాబట్టి చలి ఎక్కువ.
3. మంచుకొండల మధ్య ఉదయించే సూర్యుడిని చూడడం గొప్ప అనుభూతిని ఇస్తుంది.
4. పశ్చిమ బెంగాల్‌లో చూడచక్కని ప్రదేశం డార్జలింగ్
5. అందువల్ల తప్పకుండా అన్ని వస్త్రాలు ధరించాలి.

అ. 1, 4, 2, 5, 3

ఆ. 4, 1, 2, 5, 3

ఇ. 4, 2, 1, 5, 3

ఈ. 3, 4, 2, 5, 1

50. 1. మద్రాసునుంచి సత్యాగ్రహానికి దుర్గాబాయ్ నాయకత్వం వహించింది.
2. చేసేది లేక ఆమెను ఖైదు చేసి జైలులో పెట్టారు.
3. గుండెనిబ్బరంతో ఒక చేత్తో ఉప్పుని ఒక చేత్తో జెండాని పట్టుకొని సత్యాగ్రహం ప్రారంభించింది.
4. ఉప్పు సత్యాగ్రహం జరుగుతున్న రోజులవి.
5. ఉప్పును కింద పడేయమని లాఠీలతో కొట్టారు. శరీరం గాయపరిచారు.

అ. 4, 1, 3, 5, 2

ఆ. 2, 5, 1, 4, 3

ఇ. 5, 3, 2, 1, 4

ఈ. 3, 2, 1, 4, 5

E. Letter Writing and Composition
లేఖారచన - వ్యాసరచన

Instruction: In this section four alternatives are given as answers for every question on letter writing and composition. Identify the correct answer among the alternatives and encircle the letter preceding it.

సూచన : ఈ విభాగంలో లేఖారచన, వ్యాసరచనకు సంబంధించిన ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యమ్నాయాలను సమాధానంగా ఇవ్వడమైంది. వాటి నుంచి సరైన దానిని గుర్తించి, దానికి ముందున్న అక్షరానికి సున్న చుట్టండి.

1. నువ్వు ఒక ఉద్యోగానికి దరఖాస్తు ఫారం పంపవలసిందిగా కోరుతూ లేఖ రాసేటప్పుడు చిట్టచివర ఉండదగిన వాక్యం -
   అ. నాకు ఉద్యోగం ఇప్పించవలసిందిగా కోరడమైంది.
   ఆ. నాకు ఉద్యోగావకాశం కల్గించాల్సిందిగా కోరుతున్నాను.
   ఇ. నేను కోరిన విధంగా దరఖాస్తు ఫారం త్వరలో పంపిస్తారని ఆశిస్తాను.
   ఈ. మీరు ఎంత త్వరగా ఫారం పంపిస్తే అంత మంచిది.

2. 'విశ్వశాంతి' గురించి వ్యాసం రాసేటప్పుడు మొదట రాయదగిన వాక్యం -
   అ. విశ్వం యొక్క శాంతియే విశ్వశాంతి.
   ఆ. లోకంలో అందరు సుఖమయమైన, ప్రశాంత జీవనాన్ని పొందగల్గటమే విశ్వశాంతి.
   ఇ. మానవాళి ఏ అలజడులు ఆందోళనలు సృష్టించకుండా ఉండటమే విశ్వశాంతి.
   ఈ. విశ్వశాంతి అనగా ప్రజలందరి సుఖజీవనమే.

3. మీ గ్రామానికి విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్గించవలసిందిగా అధికారులకు రాసే విన్నపంలో చివరి వాక్యం -
   అ. మీరు తప్పక విద్యుత్సౌకర్యం మా గ్రామానికి కల్గించి తీరాలి.

ఆ. మీరు ఎంత త్వరలో విద్యుద్దీపాలు సౌకర్యం మాకు కల్గిస్తే మీకు అంత మంచిది.

ఇ. సాధ్యమైనంత త్వరలో మా గ్రామానికి విద్యుద్దీపాల సౌలభ్యం కల్గించవలసిందిగా మిమ్మల్ని వినమ్రుడనై వేడుకుంటున్నాను.

ఈ. ఎన్నికలు వస్తున్నాయి గనుక మా గ్రామానికి వెంటనే విద్యుద్దీపాలు ఏర్పాటు చేయించాల్సింది.

4. మీ స్నేహితుణ్ణి మీ చెల్లెలి వివాహానికి రమ్మని రాసే లేఖలో ఉండదగ్గ విషయం -

అ. నీవు తప్పక వస్తానని, మాకు సాయంగా ఉంటావని ఆశిస్తున్నాను.

ఆ. నీవు రాకపోతే మన స్నేహం ఇంతటితో పూర్తి అవుతుందని హెచ్చరిస్తున్నాను.

ఇ. నీవు రాకపోయావో ఏం చేస్తానో చూడు.

ఈ. నీవు గనక రాకపోతే నేను ఇక ఎప్పటికీ మీ ఇంటికి రాను.

5. వరదలవల్ల మీ గ్రామం చాలా నష్టపోయినప్పుడు జిల్లా అధికారికి పంపుకునే విజ్ఞప్తిలో ఉండదగిన వాక్యం -

అ. మీరే గనక వెంటనే నష్టపరిహారం చెల్లించకపోతే మా గ్రామస్థులంతా మీ ఆఫీసుముందు నిరాహారదీక్ష ప్రారంభిస్తాం.

ఆ. మా పల్లెకు (ఈ వరదల వల్ల) సంభవించిన నష్టాన్ని తమరు స్వయంగా పరిశీలించి, తగురీతిగా బీదా బిక్కకి సాయం అందించ ప్రార్థన.

ఇ. మీ అధికారుల చేత మా గ్రామానికి వచ్చిన నష్టాన్ని అంచనా వేయించి తక్షణం మా కందరికీ ధన, ధనేతర రూపంలో సహాయం పంపవలసిందే.

ఈ. మీ సహాయం వెంటనే మాకు అందకపోతే మేము మంత్రిగారికి రిపోర్టు చేస్తామని హెచ్చరిస్తున్నాం.

6. మీ ఊరికి అదనపు బస్సుల సౌకర్యం కలిగించాలని రోడ్డు రవాణా సంస్థకు రాసే లేఖలో ఉండదగిన వాక్యం -

అ. రోజూ మా పల్లె నుంచి బస్సుల్లో జనం క్రిక్కిరిసి పోయి ప్రయాణం చేస్తున్నారు గనుక మరో రెండు బస్సులు అదనంగా నడపవలసిందిగా కోరుతున్నాం.

ఆ. మీరు గనక అదనంగా బస్సులు నడపకపోయారో మీ బస్సుని ఇక నడవనియ్యకుండా ఇక్కడే ఆపి, నిప్పుపెట్టేస్తాం-జాగ్రత్త!

ఇ. మా గ్రామ జనాభా, ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకొని త్వరలో మరో రెండు బస్సులైనా కనీసం నడిపించాల్సిందే.

ఈ. మీరేవచ్చి స్వయంగా ఎన్క్వయిరీ చేసి మా గ్రామానికి అదనంగా బస్సులు నడిపిస్తే మీకే మంచిది.

7. నిరుద్యోగ నివారణ గురించి రాసే వ్యాసంలో ఉండదగిన వాక్యం -

అ. ఇదొక చిక్కు సమస్య. దీనికి పరిష్కార మార్గం సూచించడం అంత సులభం కాదు.

ఆ. ప్రజలంతా కలిసికట్టుగా ఉంటే ఈ సమస్యను తేలికగా పరిష్కరించవచ్చు.

ఇ. ఇది ఒక అంతర్జాతీయ సమస్య. ప్రపంచదేశాలన్నీ దీన్ని గురించి ఆమూలాగ్రంగా, కూలంకషంగా చర్చించాలి.

ఈ. ఈ సమస్య గురించి మేధావులంతా కూడి చర్చించి, దీని పరిష్కార మార్గాలు అన్వేషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

8. మీ యువజన సంఘ కార్యక్రమాలను రికార్డు చేసి ప్రసారం చేయవలసిందిగా కోరుతూ రేడియో స్టేషన్ అధికారులకు రాసే లేఖలో ఉండదగిన వాక్యం -

అ. మా వినోద కార్యక్రమాల్లో బాగున్న వాటిని మీరే ప్రసారం చేసి తీరాలి అని మనవి చేస్తున్నాం.

ఆ. మా వినోద కార్యక్రమాల్ని మీ రేడియో ద్వారా సమీక్షించాలని కోరుకుంటున్నాం.

ఇ. మా కార్యక్రమాలలో మాకు నచ్చిన భాగాలను రేడియోలో ప్రసారం చెయ్యడానికి ఎంపిక చెయ్యవలసిందిగా ఆదేశిస్తున్నాం.

ఈ. మేము ఎంతో శ్రద్ధాసక్తుల్తో నిర్వహిస్తున్న కార్యక్రమాలను మీ అధికారులచే రికార్డు చేయించి, దూరవాణి కార్యక్రమంలో భాగంగా ప్రసారం చేయించవలసిందిగా కోరుతున్నాం.

9. ఒక పత్రికకు మీ గ్రామంలో జరిగిన ఒక సంఘటన గురించి రిపోర్టు రాసి పంపేటప్పుడు రాయదగిన అంశం.

   అ. తగిన మురుగునీటి పారుదల సౌకర్యాలు లేకుండా ఫ్యాక్టరీకి లైసెన్సు ఎలా ఇచ్చారో అర్థం కావడంలేదు.

   ఆ. ఆ ఫ్యాక్టరీ నుంచి వచ్చే మురికినీరు పారుదల సౌకర్యాలు కల్పించకపోతే త్వరలోనే అందరి ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని గ్రామప్రజలు ఆందోళన చెందుతున్నారు.

   ఇ. ఫ్యాక్టరీకి లైసెన్సు ఇచ్చేముందు ప్రభుత్వం ఈ విషయం గురించి కూలంకషంగా పరిశీలించి ఉండవలసింది.

   ఈ. ఒక నిపుణుల బృందాన్ని వెంటనే పంపించి, ఈ విషయాన్ని తనిఖీ చేయించాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

10. అఖిల భారతస్థాయిలో జరిగే నాటకపోటీలకు పోవలసిన ఒక నాటకబృంద నాయకుడు రిజర్వేషన్ సౌకర్యాలకోసం రైల్వే అధికారులకు రాసే లేఖలో ఉండదగిన వాక్యం -

   అ. పదేళ్లుగా అనేక నాటక ప్రదర్శనలను ఇచ్చిన మా సమాజానికి రైల్వే కన్సెషన్ ఇప్పించాల్సింది.

   ఆ. అఖిల భారత నాటకపోటీలలో పాల్గొనబోతున్న మా నాటకబృంద సభ్యులు తొమ్మండుగురికి రైల్వే కన్సెషన్ మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాం.

   ఇ. ఈ నాటకపోటీలలో పాల్గొంటున్న బృందాలలో మాదే గొప్పది గనుక మాకు తప్పక కన్సెషన్ ఇవ్వాలి.

   ఈ. మా నాటక సమాజం అంతర్జాతీయ ఖ్యాతి నార్జించింది గనుక మా సమాజ సభ్యులందరికీ పర్మనెంటు రైల్వే కన్సెషన్ ఇప్పించాలని డిమాండు చేస్తున్నాం.

11. నువ్వు చూసిన ఒక ఘోరమైన అగ్నిప్రమాదం గురించి పత్రికా సంపాదకుడికి పంపే రిపోర్టులో ఉండాల్సిన వాక్యం -

   అ. ఇలాంటి ఘోరమైన అగ్ని ప్రమాదం గడిచిన యాభై సంవత్సరాలలో జరగలేదని గ్రామపెద్దలు విషాద మనస్కులై అన్నారు.

ఆ. ఇటువంటి అగ్ని ప్రమాదం మన దేశ చరిత్రలోనే ఎన్నడూ కనీవినీ ఎరుగనిది గనుక వెంటనే ప్రధానమంత్రి వచ్చి ఈ పరిస్థితిని చూడాల్సిందే అని ఆ గ్రామ ప్రజ భావిస్తున్నారు.

ఇ. ఈ అగ్ని ప్రమాదంలో బాధితులకు తక్షణ సాయం ప్రజలంతా పూనుకొని అందించాలి. లేకపోతే ఇరుగుపొరుగు గ్రామాలకు నిప్పు పెట్టే ప్రమాదం ఉంది.

ఈ. నిన్న జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు శిశువులు అగ్నిని చల్లార్చే ప్రయత్నంలో అసువులు కోల్పోయారట. దీని గురించి వివరాలు ఇంకా తెలియలేదు.

12. మనకు రావలసిన బాకీకోసం ఉత్తరం రాసేటప్పుడు ఈ కింది వాటిలో ఏ విధంగా రాస్తే ఎక్కువ సౌమ్యంగా ఉంటుంది?

అ. మీరు మాకు ఇవ్వవలసిన డబ్బు ఈ ఉత్తరం అందిన వెంటనే పంపించాలి.

ఆ. మీరు మాకు ఇవ్వవలసిన డబ్బు సాధ్యమైనంత తొందరగా పంపగలరని ఆశిస్తున్నాం.

ఇ. మీరు మాకు ఇవ్వవలసిన డబ్బు ఈ సమయంలో ఇస్తే మీరు మాకు ఉచితంగా ఇచ్చినట్లుగా భావించగలం.

ఉ. మీరు మాకు ఇవ్వవలసిన డబ్బు వెంటనే అందజేయని పక్షంలో తగిన చర్య తీసుకోగలమని మనవి చేస్తున్నాం.

13. మన ఊరికి వస్తున్నవారిని ఉత్తరం ద్వారా మన ఇంటికి ఆహ్వానించేటపుడు ఈ కింది వాటిలో ఏది బాగుంటుంది?

అ. మీరు మా ఇంటికి విచ్చేసి మా ఆతిధ్యాన్ని స్వీకరించి మమ్మల్ని ఆనందింపజేయగలరని ఆశిస్తున్నాం.

ఆ. మా ఇంటికి రావడం మా ఆతిధ్యాన్ని తీసుకోవడం మీకంత ఇబ్బందైన పని కాదు కదా!

ఇ. మా ఇంటికి వచ్చి వెళ్లటం మీకు ఆనందకరం అనుకుంటాను.

ఈ. మా ఇంటికి వచ్చి వెళ్లటం బాగుంటుందని మా అభిప్రాయం.

14. ఉద్యోగం ఇమ్మని కోరుతూ అభ్యర్థన పంపుతూ ఈ కింది వాటిలో ఏ రకంగా రాస్తే బాగుంటుంది?

అ. ఈ ఉద్యోగాన్ని నాకే తప్పక ఇచ్చి నా శక్తి సామర్థ్యాలు పరిశీలించగలరని ఆశిస్తున్నాను.

ఆ. ఈ ఉద్యోగాన్ని నాకు దయతో ఇప్పిస్తే నా శక్తి వంచనలేకుండా పనిచేసి అందరికీ సంతృప్తి కలింగించగలనని నమ్ముతున్నాను.

ఇ. దయతో నాకు ఈ ఉద్యోగం ఇప్పిస్తే నేను సర్వదా కృతజ్ఞుడనై శక్తి వంచన లేకుండా పనిచేసి మీ అందరి మన్ననలు పొందగలనని భావిస్తున్నాను.

ఈ. నాకు ఈ ఉద్యోగం ఇవ్వడం మీకే గౌరవం అని తెలియజేస్తున్నాను.

15. బంధువుల అబ్బాయి పెళ్ళికి వెళ్ళలేక పోతున్న విషయం తెలియజేస్తూ ఏ విధంగా ఉత్తరం రాస్తే బాగుంటుంది?

అ. మీ అబ్బాయి పెళ్ళికి నేను రాలేకపోతున్నందుకు విచారిస్తున్నాను. నేను రాకపోయినా వచ్చినట్లుగా భావించవలసిందిగా కోరుతున్నాను.

ఆ. తప్పని పని ఉండటంవల్ల మీ అబ్బాయి పెళ్ళికి రాలేకపోతున్నాను. నేను రాకపోయినా వచ్చినట్లే భావించవలసింది.

ఇ. నాకు పని ఉండిరావటం లేదు మీ అబ్బాయి పెళ్ళికి. నేను వచ్చినా రాకపోయినా ఒకటే అనుకోమని కోరుతున్నాను.

ఈ. మీ అబ్బాయి పెళ్ళి కంటే ముఖ్యమైన పని ఉంది. అందువల్ల నేను పెళ్ళికి రాలేను.

16. మిత్రుడు సకాలంలో జేసిన ఆర్థిక సహాయానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఏ రకంగా ఉత్తరం రాస్తే బాగుంటుంది?

అ. నువ్వు చేసిన సహాయానికి కృతజ్ఞతలు.

ఆ. నువ్వు పంపిన డబ్బు అందింది. కృతజ్ఞతలు.

ఇ. నువ్వు పంపిన డబ్బు సమయానికి అందింది. నీ సాయానికి సర్వదా కృతజ్ఞుణ్ణి.

ఈ. డబ్బు రూపంలో నువ్వు చేసిన సాయానికి నా కృతజ్ఞతలు.

17. ఒక కంపెనీ పంపిన వస్తువులలో కొన్ని అవకతవకలు జరిగితే ఆ విషయాన్ని ఆ కంపెనీ దృష్టికి తేవటం జరిగింది. అప్పుడు ఆ కంపెనీవారు రాసే ఉత్తరంలో చివరి వాక్యంగా ఉండదగిన వాక్యాన్ని గుర్తించండి -

అ. జరిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం.

ఆ. తగిన చర్య తీసుకుంటాం.

ఇ. మీకు ఈ జాబు అందిన వెంటనే ఉత్తరం రాయగలరు.

ఈ. తగిన చర్య తీసుకోగలరు.

18. ఒక ఆదర్శప్రాయుడైన వ్యక్తి గురించి పిల్లల కోసం రాసే వ్యాసంలో ఆ వ్యక్తి గురించి ముఖ్యంగా ఏం రాయాలి?

అ. ఆ పురుషుని, పుట్టుక తేది, తల్లిదండ్రుల పేర్లు.

ఆ. ఆ వ్యక్తి బంధువర్గం, స్నేహితులు, ఆయన ఏఏ ప్రదేశాలు చూశాడు.

ఇ. ఆ వ్యక్తి మనకు ఆదర్శప్రాయుడు ఎందుకయ్యాడు?

ఈ. ఆ వ్యక్తి జీవితంలో చేసిన పొరపాట్లు, వాటిని చక్కదిద్దుకున్న విధానం.

19. పాఠశాల వార్షికోత్సవం తర్వాతి రోజును సెలవు దినంగా ప్రకటించమని ప్రధానోపాధ్యాయునికి రాసుకొనే విన్నపంలో ఈ కింది నాలుగు వాక్యాల్లో ఏది ఎక్కువ సరిపోతుంది?

అ. పాఠశాల వార్షికోత్సవం తర్వాతి రోజును సెలవుగా ప్రకటించాలి.

ఆ. పాఠశాల వార్షికోత్సవం తర్వాతి రోజును సెలవుగా ప్రకటించటం మంచిది.

ఇ. పాఠశాల వార్షికోత్సవం తర్వాతి రోజును దయచేసి సెలవుగా ప్రకటించమని మనవి చేసుకొంటున్నాం.

ఈ. పాఠశాల వార్షికోత్సవం తర్వాతి రోజును సెలవు దినంగా ప్రకటించటం ప్రధానోపాధ్యయుని విధి.

20. పరీక్ష ఫీజు కట్టటానికి గడువును పొడిగించమని విద్యాశాఖాధికారికి రాసుకొనే అర్జీలో కింది వాక్యాల్లో ఏది ఎక్కువ సరైంది?

అ. ఈ సంవత్సరం వరదలవల్ల ప్రజలు కష్టాల పాలయ్యారు. అందువల్ల ఈ పరీక్ష ఫీజు కట్టే గడువును పొడగించాలి.

ఆ. ఈ సంవత్సరం వరదల మూలంగా ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. కనుక పరీక్ష ఫీజు కట్టే గడువును పొడిగించటం అధికారుల ధర్మం.

ఇ. ఈ సంవత్సరం వరదల కారణంగా ప్రజలు బాధలకు గురి అయ్యారు. కనుక పరీక్ష ఫీజు కట్టే గడువును పొడిగించి మాకు సాయం చెయ్యండి.

ఈ. ఈ సంవత్సరం సంభవించిన వరదల వల్ల పిల్లల తల్లిదండ్రులు ఇబ్బందులలో ఉండటం చేత దయచేసి పరీక్ష ఫీజు కట్టే గడువును పొడిగించమని ప్రార్థిస్తున్నారు.

21. ఉద్యోగం కోసం సిఫారసు చేయమని మరొకరిని కోరే ఉత్తరంలో ఉండవలసింది -

అ. నాకు మీరు ఉద్యోగం ఇప్పించండి.

ఆ. దయచేసి నాకు ఈ ఉద్యోగం వచ్చేటట్లు చూడండి.

ఇ. ఈ ఉద్యోగం మీరు నాకు ఇప్పించాల్సిందే.

ఈ. ఇంతకు ముందు మీరు ఎన్నో సార్లు ఉద్యోగం ఇప్పిస్తానని ఇప్పించలేదు. ఈ సారి ఇప్పించక తప్పదు.

22. మీ ఊరిలో జరిగే ఉత్సవానికి రమ్మని మీ మిత్రుడికి పంపే ఆహ్వానంలో ఉండవలసింది -

అ. ఇంతమంచి ఉత్సవాన్ని చూసే అవకాశం పోగొట్టుకో కూడదు. కాబట్టి నీవు తప్పక రావాలి.

ఆ. ఇది మంచి ఉత్సవం. నీ ఇష్టం మరి.

ఇ. ఈ ఉత్సవానికి నేను రమ్మంటున్నాను. ఆ పైన నీ ఇష్టం.

ఈ. ఉత్సవానికి నీవు వస్తే బాగుంటుంది. రాలేకపోతే నీ యిష్టం.

23. మీ ఊరికి వెంటనే రోడ్డు వేయించాలని కలెక్టరుగారిని కోరే అర్జీలో ఉండవలసింది -

అ. అన్ని ఊళ్ళకు ఈ నాడు రోడ్లు ఉండగా మా ఊరికి ఎందుకు లేదు?

ఆ. దయచేసి మా ఊరికి రోడ్డు మంజూరు చేసి మా కష్టాలను తీర్చమని కోరుతున్నాం.

ఇ. ప్రతి ఊరికి రోడ్డు వేయటం ప్రభుత్వం ధర్మం. ఆ ధర్మం మాకు దక్కలేదు.

ఈ. మా ఊరికి రోడ్డు మంజూరు చేయకుండా మీరు మీ బాధ్యతను మరిచారు.

24. తన పెళ్ళికి రమ్మని ఆప్తమిత్రునికి రాసే జాబులో ఉండవలసింది -

అ. నీవు నా పెళ్ళికి తప్పక రావాలి అంటున్నాను.

ఆ. నీవు రాకపోతే నా పెళ్ళి జరుగదు, కాబట్టి రావాలి.

ఇ. నా పెళ్ళికి నీవు వస్తేనే బాగుంటుంది, కనుక రా.

ఈ. ఆప్తమిత్రుడివైన నువ్వు నా పెళ్ళిలో లేకపోతే వెలితిగా ఉంటుంది.

25. తన ఊరికి వెళ్ళినప్పుడు ఆతిథ్యం ఇచ్చిన స్నేహితుడికి కృతజ్ఞతలు తెలుపుతూ రాసే జాబులో ఉండవలసింది -

అ. నీవు ఇచ్చిన ఆతిథ్యం చాలా బాగున్నది.

ఆ. నీ ఆతిథ్యానికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.

ఇ. నీ ఆతిథ్యం బాగున్నది, కాని భోజనం తర్వాత విరోచనాలు పట్టుకున్నాయి.

ఈ. నీ ఆతిథ్యం విశేషమేమిటంటే ఆ తర్వాత మూడు రోజులదాకా అజీర్ణం చేసింది.

26. కొత్తచోటులో డబ్బు పోగొట్టుకొన్నప్పుడు ఆదుకొన్న మనిషికి కృతజ్ఞతలు తెలిపేటప్పుడు ఉండవలసింది -

అ. మీరు దొంగను పట్టి నా డబ్బును ఇప్పించినందుకు నాకు చాలా ఆనందం కలిగింది.

ఆ. ఇంత తొందరలో దొంగను పట్టి డబ్బు ఇప్పించిన మీ శక్తి సామర్థ్యాలకు నా జోహార్లు.

ఇ. దొంగనుపట్టి డబ్బును వాపసు చేసేటప్పుడు మీరు భాగం అడగనందుకు నేను సంతోషించాను.

ఈ. దొంగను పట్టి డబ్బును వాపసు ఇప్పించటానికి మీరు రెండు రోజులు తీసుకోవటం నాకు ఆశ్చర్యం కలిగించింది.

27. వయసులో పెద్దవారు వివాహిత అయిన స్త్రీని ఉత్తరంలో ఇలా సంబోధిస్తారు -

అ. మహారాజ రాజశ్రీ

ఆ. గౌరవనీయులైన

ఇ. అమ్మా తల్లీ

ఈ. కుంకుమ శోభితురాలైన

28. దేశసేవలో ప్రాణాలు పోగొట్టుకొన్న సైనికుడి తల్లికి రాసే ఉత్తరంలో ఉండదగింది-

అ. మీరు యుద్ధంలో మీ కొడుకును పోగొట్టుకున్నందుకు నాకు చాలా బాధగా ఉంది.

ఆ. యుద్ధంలో ఎందరో వీరమరణం పొందారు. మీ అబ్బాయి కూడా అందులో ఒకడనుకోండి.

ఇ. దేశసేవకు ప్రాణాలను అర్పించిన దేశభక్తుడికి తల్లిగా వీరమాతయైన మీకు నా జోహార్లు.

ఈ. దేశసేవలో చనిపోయిన సైనికుని తల్లిగా మీరు దుఃఖించకూడదు.

29. కుటుంబ నియంత్రణపై రాసే వ్యాసంలో తప్పక ఉండవలసిన విషయం-

అ. చాలా దేశాలకన్నా మనదేశపు జనాభా ఎక్కువ అనే విషయం.

ఆ. దేశ జనాభా పెరిగితే భవిష్యత్తులో సంభవించబోయే విపరీత పరిణామాలు.

ఇ. జనాభా విషయంలో మనదేశం కన్నా చైనా ముందున్నది.

ఈ. జనాభా పెరిగితే దేశంలో శ్రామిక శక్తి పెరుగుతుంది.

30. వార్తా పత్రికల్లో ఉత్తరాల శీర్షికకు రాసేటప్పుడు సంబోధన ఇలా ఉంటుంది-

అ. అయ్యా

ఆ. ఏమండి

ఇ. ఆర్యా

ఈ. మహారాజశ్రీ

31. మీ పై ఆఫీసరుకు లేఖ రాస్తూ ఈ మాటతో ముగింపు చేస్తారు -

అ. మీ ఆప్తుడు

ఆ. మీ సహోద్యోగి

ఇ. మీ విశ్వాసపాత్రుడు

ఈ. మీ నిజోద్యోగి

32. పిల్లలకు ఉత్తర రాసేటప్పుడు సాధారణంగా పెద్దలు ఇలా ప్రారంభిస్తారు -

అ. చిరంజీవి

ఆ. బ్రహ్మశ్రీ

ఇ. గౌరవనీయులైన

ఈ. మహారాజశ్రీ

33. మీ సైకిలు దొంగిలించబడిందని పోలీసుకు రాసే ఫిర్యాదులో కింది ఏ వాక్యం సబబుగా ఉంటుందో గుర్తించండి.

అ. నా సైకిలు నాకు ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను.

ఆ. పోయిన నా సైకిలు దయతో ఆచూకీ తీసి నాకు స్వాధీనపరచాలని కోరుతున్నాను.

ఇ. నా సైకిలు దొంగను పట్టుకోవాలని కోరుతున్నాను.

ఈ. దొంగలించబడ్డ నా సైకిలు ఆచూకీ తెలిసుకొని నాకు తిరిగి స్వాధీన పరచమని కోరుతున్నాను.

34. తప్పిపోయిన బాలుడి ఆచూకీ తెలిసినప్పుడు వివరాలను తెలియజేస్తూ ఉత్తరాన్ని ఎలా ప్రారంభించవచ్చు -

అ. మీకు కావలసిన పిల్లవాడు మా దగ్గరున్నాడు.

ఆ. తప్పిపోయిన వారి గురించి మీరు చేసిన ప్రకటల్లోని ఒక కుర్రవాడు మా దగ్గరున్నాడు.

ఇ. తప్పిపోయిన కుర్రవాళ్ళ గురించి మీరు ప్రకటించిన నాలుగేళ్ళ బాబు మాకు దొరికాడు.

ఈ. ఒక తప్పిపోయిన కుర్రవాడు మాకు దొరికాడు.

35. <u>నిరుద్యోగ సమస్య</u> అనే వ్యాసంలో ఉండదగిన వాక్యం -

అ. ప్రభుత్వ నిర్లక్ష్యంవల్లనే నిరుద్యోగ సమస్య ఏర్పడుతున్నది.

ఆ. ప్రజల్లో స్వావలంబన దృష్టి కొరవడటమే దీనికి కారణం.

ఇ. కులవృత్తులు చేపట్టడానికి ప్రజలకు ఇష్టం లేకపోవడం.

ఈ. పనిచేయకుండా జీతం తీసికోవచ్చునని భావించి సోమరిపోతులు అవటం.

36. 'విద్యార్థులు-సంఘసేవ' అనే వ్యాసంలో ఉండదగిన వాక్యం.

అ. విద్యార్థులు విరామ సమయాల్లో సమాజంలోని తోటివారికి అవసరమైన వాళ్ళకు తోడ్పడాలి.

ఆ. విద్యార్థులు తమ చదువు సంగతి ఎట్లున్నా సంఘసేవ చేయాలి.

ఇ. తమ పిల్లలు సంఘసేవ చేయటానికి తలిదండ్రులు ఇష్టపడరు.

ఈ. సంఘసేవ అంటే చదువు-సంధ్యలు మాని ఊళ్ల వెంబడి తిరగటం.

37. 'జనాభా నియంత్రణ' అనే వ్యాసంలో ఉండదగిన వాక్యం -

అ. పదిమంది పిల్లలుగల తల్లి పూజ్యురాలు.

ఆ. పరిమిత కుటుంబం వల్ల ఆ దేశ ఔన్నత్యం క్షీణిస్తుంది.

ఇ. వనరుల పరిమితి దృష్ట్యా పరిమిత కుటుంబం దేశ పురోభివృద్ధికి పునాదిరాయి.

ఈ. జనాభా తగ్గించుకోవటం వల్ల విదేశీ దండయాత్రల భయం కలుగుతుంది.

38 'విద్యార్థులు - రాజకీయాలు' అనే వ్యాసంలో ఉండదగిన వాక్యం

అ. విద్యార్థులకు రాజకీయాలు తప్పనిసరి అని నాయకుల భావన.

ఆ. విద్యార్థులు విద్యార్థి జీవితం ముగిసిన తర్వాత రాజకీయాల్లో ప్రవేశించాలి.

ఇ. విద్యార్థి జీవనం - రాజకీయాలు ఈ రెంటికి చుక్కెదరు.

ఈ. విద్యకు ఆటంకం కాని రీతిలో రాజకీయ పరిజ్ఞానం పొందాలి.

39 'భారతదేశం' అనే వ్యాసంలో ఉండదగిన వాక్యం -

అ. భారతదేశం పూర్తిగా ఇతర దేశాలపై ఆధారపడి ఉంది.

ఆ. ఆధ్యాత్మిక విషయాల్లో భారతదేశం ఇతరులకు గురు స్థానంలో ఉంది.

ఇ. భారతదేశం వర్ధమాన దేశాల నుంచి అప్పులు గ్రహిస్తున్నది.

ఈ. రోదసీ యాత్రలలో భారతదేశం పురోగమిస్తున్నది.

40. మీ ఇంట శుభకార్యానికి రాలేకపోయినందుకు మీ సహోద్యోగి విచారిస్తూ రాసిన జాబుకు మీరు బదులుగా రాసే ఒక వాక్యం -

అ. ఈ శుభకార్యానికి రాలేకపోయిన మీ అశక్తతను తెలిపిన రీతికి మీరు మాతో గడిపినట్లుగా భావిస్తున్నాం.

ఆ. పనుల ఒత్తిడి అందరికీ ఉంటుంది. కాని శుభకార్యాలకు వెళ్ళక పోవటం సబబు కాదేమో!

ఇ. శుభకార్యం ఏదో జరిగిపోయింది మీరు రాలేకపోయినా మాకు సంతోషమే.

ఈ. మా శుభకార్యాలకన్నా మీకు మీ పనులే ముఖ్యం. నేను అర్థం చేసుకోగలను.

41. రేషనుకార్డు కోసం రాసే విజ్ఞప్తిలో చివరి వాక్యం.

అ. నాకింతవరకు రేషనుకార్డు లేనందున ఒక కార్డు ఇప్పించాల్సింది.

ఆ. నాకొక సొంత కుటుంబం ఏర్పడినందున అవసరాన్ని గుర్తించి ఒక కొత్త కార్డు ఇప్పించాల్సిందిగా కోరుతున్నాను.

ఇ. అధిక ధరల్లో సతమవుతున్న నాకు ఒక రేషను కార్డు ఇప్పించాల్సింది.

ఈ. నా కుటుంబానికి రేషనుకార్డు అవసరం ఎంతైనా ఉంది. సహకరించాలి.

42. రేషన్ కార్డుల గురించి అధికారికి చేసే వినతిలో -

అ. రేషన్‌కార్డుల కోసం ఇలా తిప్పించుకోవటం మీ అవినీతికి నిదర్శనం.

ఆ. రేషన్‌కార్డులు ఇవ్వక హింసిస్తున్నారని మీ పై అధికారికి రిపోర్టు చేయగలవాడను.

ఇ. రేషన్ కార్డులు ఇవ్వనందుకు ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకొనక తప్పదని హెచ్చరిస్తున్నాం.

ఈ. రేషన్ కార్డుల జారీలో జాప్యానికి గల కారణాలేవో తెలియచేసినట్లయితే సంబంధిత అధికార్లకు రాసుకోగలం.

43. పాముల గురించి పిల్లలకు రాసే వ్యాసంలో మొదటి వాక్యం -

అ. పాము ఒక విష జంతువు.

ఆ. పాము విషపురుగు.

ఇ. పాము విషకీటకం.

ఈ. పాము విషజీవి.

44. దిన పత్రికలోని రాజకీయ వ్యాసంలో రాయదగిన వాక్యం -

అ. ఈ పార్టీ పరిపాలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చింది.

ఆ. ఈ పార్టీ పరిపాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధోగతి పాలైంది.

ఇ. ఈ పార్టీ పరిపాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తమైంది.

ఈ. ఈ పార్టీ పరిపాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భ్రష్టమైంది.

45. మీ మిత్రుడు చేసిన పనిపట్ల మీ ఆశ్చర్యాన్ని ఎలా వ్యక్తం చేస్తారు.

అ. నువ్వు చేసిన పని నన్ను సిగ్గుపడేలా చేసింది.

ఆ. నువ్వు కూడా ఇలాంటి పని చేస్తావనుకోలేదు.

ఇ. అలాంటి పని చేసే నువ్వు నా మిత్రుడిగా కొనసాగకూడదు.

ఈ. నువ్వు ఆ పని చెయ్యటం నాకు ఏమాత్రం గిట్టలేదు.

46. నదీజలాల వివాదం మీద రాసే వ్యాసంలో ప్రారంభక వాక్యం -

అ. నదీజలాల వివాదం ఈ నాటిది కాదు.

ఆ. నదీజలాల వివాదం ఎప్పటిదో.

ఇ. నదీజలాల వివాదం ఈ కాలానికి చెందింది కాదు.

ఈ. నదీజలాల వివాదం సార్వకాలికమైంది.

47. ఒక వ్యక్తి గురించి ధృవీకరిస్తూ రాసే వాక్యం -

అ. ఈ వ్యక్తి నాకు కావలసినవాడు.

ఆ. ఈ వ్యక్తి నాకు చాలా కాలంగా తెలుసు.

ఇ. ఈ వ్యక్తి గత కొద్ది కాలంగా నాకు తెలుసు.

ఈ. ఈ వ్యక్తి నాకు పరిచయస్తుడు.

48. ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగానికి చేసే దరఖాస్తులో రాయదగిన వాక్యం.

అ. మీరీ ఉద్యోగాన్ని ఇస్తే సర్వదా మీ కంపెనీకి కృతజ్ఞుణ్ణి.

ఆ. మీరీ ఉద్యోగాన్ని ఇస్తే మీ మన్ననలకు పాత్రుడిని కావటానికి కృషి చేస్తాను.

ఇ. మీరీ ఉద్యోగాన్ని ఇస్తే మీ కంపెనీ సహోద్యోగుల అభిమానాన్ని చూరగొంటాను.

ఈ. మీరీ ఉద్యోగాన్నిస్తే మీ కంపెనీకి విధేయుడుగా ఉంటాను.

49. మీ ఊరికి బస్ సౌకర్యం కల్గించమని ఆర్టీసీవారికి రాసే విన్నపంలో ఒక వాక్యం.

అ. విజ్ఞప్తులను పెడచెవిన పెట్టిన మీ ఆర్టీసీ పైన ప్రత్యక్ష చర్యకు దిగటం తప్ప గత్యంతరం లేదని విన్నవిస్తున్నాం.

ఆ. మా విజ్ఞప్తులను పట్టించుకోని మీ ఆర్టీసీ పైన చర్య తీసుకోవటానికి వెనుకాడమని గమనించ ప్రార్థన.

ఇ. మా విజ్ఞప్తులు చెవికెక్కని మీ ఆర్టీసికి తగిన గుణపాఠం చెప్పటానికి నడుం కట్టామని గుర్తించగలరు.

ఈ. మా విజ్ఞప్తులను గుర్తించి సత్వర చర్యలు గైకొని మేం అనవసరంగా ఆందోళనకు దిగకుండా నివారించ గోరుతున్నాం.

50. చౌకడిపో డీలరు మీద చర్య గురించి -

అ. ఈ పరిస్థితుల్లో ఈ అవినీతి డీలరుపై చర్య తీసుకొనక జాప్యం చేస్తే ప్రజలు అతనికి తగిన శాస్తి చేసే ప్రమాదముందని ముందుగా తెలియజేస్తున్నాం.

ఆ. ఈ అవినీతి డీలరుపై చర్యతీసుకోవాలని లేకపోతే ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పగలరని తెలుసుకోవలసిందిగా భావిస్తున్నాం.

ఇ. ఈ అవినీతి డీలరును ప్రజల బారినుంచి రక్షించాలంటే వెంటనే సత్వర చర్యలు తీసుకోవాలి.

ఈ. ఈ అవినీతి డీలరకు రక్షణ కల్పించకపోతే ప్రజలు అతనికి దేహశుద్ధి చేస్తారనే విషయం గమనించండి.

51. గ్రామంలో పోస్టాఫీసు ఏర్పాటు విషయంలో పత్రికకు రాసే లేఖలో -

అ. రెండు వందలు గడపగల ఈ గ్రామానికి పోస్టాఫీసు అవసరం అనే ఉద్దేశం అధికారులకు లేదా

ఆ. రెండు వందల గడప ఉన్న ఈ గ్రామానికి పోస్టాఫీసు నియామకం విషయంలో అధికారుల జోక్యం అవసరం.

ఇ. రెండువందల గడప గల ఈ గ్రామానికి పోస్ట్ఆఫీసు లేదు. సంబంధిత అధికారులు ఈ అవసరాన్ని గమనించి తగిన ఏర్పాట్లు చేయగలరని నమ్ముతున్నాం.

ఈ. రెండువందల గడప ఉన్న మా గ్రామ ప్రజలు పోస్ట్ సౌకర్యార్థం మైళ్ళు నడవాలని అధికారుల ఉద్దేశం?

52. వరకట్నం గురించిన ఉపన్యాసంలో ఉండదగిన పరుషం కాని వాక్యం -

అ. వరకట్నం పుచ్చుకొనే యువకులు సంతలో అమ్ముడుబోయే పశువుతో సమానం.

ఆ. కట్నం కోసం అమ్ముడుబోయే యువకులను అభిమానవతులైన ఏ స్త్రీలు ఆమోదించరు.

ఇ. కట్నాన్నాశించే యువకులు నరరూప రాక్షసులు.

ఈ. కట్నం తీసుకొనే యువకులు పరాన్నభక్షులు.

53. వేదికపై చేసే ఉపన్యాసంలో జనం ఏ మాత్రం హర్షించనిదీ, తొందరపాటుతో కూడినదీ అయిన వాక్యం -

అ. ఓటుహక్కును వినియోగించే పౌరుడికి ప్రభుత్వాన్ని విమర్శించే హక్కులేదు.

ఆ. అసలు స్త్రీ గడప దాటినప్పుడే పురుషుడికి తలబొంపులు ప్రారంభమయ్యాయి.

ఇ. రాజకీయనాయకులు మన పాలిట రాబందులుగా మారారు.

ఈ. స్త్రీ స్వాతంత్ర్యం ఆమోదయోగ్యం కాదేమో!

54. పై అధికారి మీపై చేయబడిన ఆరోపణల మీద వివరణ కోరినప్పుడు -

అ. నా మీద చేయబడిన ఆరోపణలన్ని ఒక అబద్ధాల పుట్ట అని తెలియ జేస్తున్నాను.

ఆ. నా మీద చేయబడిన ఆరోపణలు దురుద్దేశపూరితాలని సవినయంగా మనవి చేస్తున్నాను.

ఇ. నామీద చేయబడిన ఆరోపణలలో నిజం లేదని సవినయంగా మనవి చేస్తున్నాను.

ఈ. నా మీద చేయబడిన ఆరోపణలు అవినీతిపరంగా ఉన్నాయి.

55. మీ నిర్దోషిత్వాన్ని నిరూపించుకొంటూ రాసుకొనే విన్నపంలో -

అ. పై అభియోగాలన్నీ ఉద్దేశపూర్వకంగా చేయబడినవి కనుక నిర్దోషిత్వాన్ని గురించి న్యాయం చేకూర్చ ప్రార్థన

ఆ. పై అభియోగాల వెనుక కుట్ర ఉన్నదికనుక నన్ను దోషిగా ఎంచటం అక్రమం అవుతుందని గమనించగలరు.

ఇ. ఉద్దేశపూర్వకంగా చేయబడిన ఈ అభియోగాలు అత్యంత గర్హణీయాలు. నాకు న్యాయం దొరికి తీరాలి.

ఈ. దురుద్దేశపూర్వకంగా చేసిన అభియోగాలకు విలువ లేదని అధికారులు గుర్తించాలి. నాకు న్యాయం తప్పదు.

56. ఒక కొత్త విషయం గురించి రాసేటప్పుడు ప్రారంభిక వాక్యం -

అ. ఈ విషయం ఎంతమందికి తెలుసు?

ఆ. ఈ విషయం చాల మందికి తెలిసి ఉండకపోవచ్చు.

ఇ. ఈ విషయం తెలిసిన వారుండరు.

ఈ. ఈ విషయం తెలిసిన వారెవ్వరు?

57. కోర్టు భాషలో ఏ వాక్యం సరైంది -

అ. మీ పై నేరారోపణ ఉంచబడింది.

ఆ. మీ పై నేరారోపణ పెట్టబడింది.

ఇ. మీ పై నేరారోపణ రాబడింది.

ఈ. మీ పై నేరారోపణ చేయబడింది.

58. మీ ఇంటికి హఠాత్తుగా సాయంత్రం వేళ కరెంటు కనెక్షను తీసివేయబడినప్పుడు ప్రతిస్పందిస్తూ రాసే లేఖలో -

అ. ఈ చర్య దుందుడుకు చర్య.

ఆ. ఈ చర్య అనాలోచితమైంది.

ఇ. ఈ చర్య అంత సబబైంది కాదేమో.

ఈ. ఈ చర్య హేయమైన చర్య.

59. మోటారు వాహనాల శాఖవారిని దిన పత్రిక ద్వారా ఒక లేఖలో మెత్తగా విమర్శిస్తూ రాసే వాక్యం -

అ. నల్లటి దట్టమై పొగవదిలే వాహనాల రాకపోకలు యథేచ్ఛగా తిరుగుతున్నా చూస్తూ ఊరుకున్నారేం?

ఆ. నల్లటి దట్టమైన పొగ వదిలే వాహనాల రద్దీ పెరగటం ప్రజల ఆరోగ్యానికి హానికరమని సంబంధిత అధికారులు గుర్తిస్తారనుకుంటాను.

ఇ. నల్లటి దట్టమైన పొగ వదిలే వాహనాల రద్దీ పెరగుదలను అరికట్టలేరా?

ఈ. నల్లటి దట్టమైన పొగ వదిలే వాహనాల రద్దీ పెరగుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్టున్నారేం?

60. ఈ కింది వాక్యాల్లో సైకిల్ పోవడం గురించి పోలీసు ఇన్స్పెక్టరుకు రాసే రిపోర్టులో ఉండదగిన వాక్యం -

అ. నేను ఎక్కువ ఖరీదు పెట్టి కొన్న సైకిలు పోయింది.

ఆ. నాకు మరో సైకిలునైనా ఇప్పించ గోర్తాను.

ఇ. అయ్యో! నా సైకిలు నంబరు 0526452

ఈ. పోయిన నా సైకిలు వెదికి దయతో ఇప్పించగోరుతున్నాను.

61. ఈ కింది వాక్యాల్లో ప్రయాణీకుడు, రైల్వేబుకింగ్ క్లర్కు సంభాషణలో ఉండదగిన వాక్యం -

అ. నేను సెలవులకు ఇంటికి వెళ్లదల్చుకొన్నాను.

ఆ. అయ్యా! నాకు విజయవాడకు ఒక టిక్కెట్టు కావాలి.

ఇ. నాకు జూన్ 20 నుంచి కాలేజీ తెరుస్తారు.

ఈ. మీరు ఎంత కాలం నుంచి పనిచేస్తున్నారు?

62. కిందివాటిలో విద్యార్థి ప్రధానోపాధ్యాయుల మధ్య సంభాషణలో ఉండదగిన వాక్యం -

అ. అయ్యా! నేను పరీక్ష ఫీజు కట్టలేను.

ఆ. నాకు మా ఇంటి గుట్టుమట్టులు తెలుసు.

ఇ. నేను సరదాలకు ధనం ఖర్చు చేశాను.

ఈ. నేను పరీక్ష ఫీజు కట్టలేదు కనుక పరీక్ష మానను.

63. కింది వాటిలో పౌరుడు - పత్రికా సంపాదకుల మధ్య జరిగే సంవాదంలో ఉండదగిన వాక్యం -

అ. మా ప్రాంతం వెనకబడిన ప్రాంతం.

ఆ. ఈ ప్రాంతంలో చాలాకాలం నుంచి వర్షాలు లేవు.

ఇ. మా గ్రామంలో ఈ మధ్య ఎన్నికలు జరగలేదు.

ఈ. మా గ్రామంలోనివారు వయోజన విద్యపై అభిలాషకలవారే.

64. కింది వాక్యాల్లో న్యాయమూర్తి - ఖైదీల మధ్య సంభాషణలో ముఖ్యంగా ఉండవలసిన వాక్యం.

అ. నీకు పిల్లలెంతమంది?

ఆ. నువ్వు నేరం చేశావా?

ఇ. నువ్వు ఇక్కడికి ఎందుకు వచ్చావు?

ఈ. నువ్వు వెళ్లి పోదామనుకుంటున్నావా?

65. పుస్తక దుకాణాదారుకు పంపే ఆర్డరులో వచ్చే వాక్యం -

అ. మీరు రబ్బరు స్టాంపులు తయారుచేసి పంపగలరా?

ఆ. మీరు దుకాణం ప్రారంభించి ఎన్ని సంవత్సరాలైంది?

ఇ. ఇంటర్మీడియట్ తెలుగు పుస్తకాలు 20 కాపీలు పంపగలరా?

ఈ. మీ దుకాణం పూర్తి అడ్రసు తెలపండి.

Listening Comprehension 5
శ్రవణ సామర్థ్యం

Instruction : Please listen the following text carefully. Then questions are asked along with alternative answers. Choose the correct answer and encircle the letter preceding it or write it in the answer booklet.

సూచన : ఇప్పుడు చెప్పబోయే పాఠాన్ని జాగ్రత్తగా వినండి. ఆ తరువాత అడిగే ప్రతి ప్రశ్నకు నాలుగు ప్రత్యామ్నాయాలను సమాధానాలుగా ఇవ్వడమైంది. ప్రశ్నలను, జవాబులను జాగ్రత్తగా విని ప్రత్యామ్నాయాల నుంచి సరైన జవాబును గుర్తించి, ప్రశ్నపత్రంలో ఆ సమాధానం ముందున్న అక్షరానికి సున్న చుట్టండి లేదా సమాధాన పత్రంలో గుర్తించండి.

I. పాశ్చాత్య దేశాలలో ఏదో ఒక కొత్త ఫ్యాషను తెస్తేనే కాని పుస్తకం బాగా అమ్మకం కాదు. పుస్తకం అమ్మకం కాకపోతే కవికి జీవనోపాధి ఉండదు. కాబట్టి ప్రతి కవీ ఏదో ఒకటి కొత్తదనాన్ని సమకూర్చాలి. రసవంతంగా చెప్పాడా? లేదా అని కాదు వారు వేసే ప్రశ్న. కొత్తగా ఏమి చూశాడు? అని ప్రశ్నిస్తారు. అందువల్ల నవ నాగరికులు పాదాలతో నడవటం చాలించి పాదరక్షలతో నడుస్తూ ఉంటే అతి నాగరికులు తల కిందా కాళ్ళు పైనా పెట్టి శీర్షాసనంతో నడవవలసి వస్తోంది. పాశ్చాత్యులు పుస్తకాల అమ్మకానికి ఏదోవిధంగా కొత్తదనానికి దేవులాడుకోవాలి. అయితే మన అదృష్టం చేత మనకా కర్మపట్టలేదుగా! మనం రాసే పుస్తకాలు విరివిగా కొనేవాళ్ళు మనదేశంలో లేరు. కొత్తగా రాసినా, పాతగా రాసినా, మెచ్చుకున్నా, తిట్టినా, మన కవులు రాసే పుస్తకాలు ఖర్చు కావు. వేరే జీవనోపాధి లేకపోతే పస్తుపడుకోవలసిందే. ఇంతమంది నవ్య కవులు తమ పుస్తకాలు అచ్చువేశారు గదా! ఒక్కరైనా పుస్తకాల అమ్మకం ద్వారా ముద్రణ ఖర్చులు వసూలు చేశారా!

ప్రశ్నలు :

1. పాశ్చాత్య దేశాలలోని పరిస్థితులెలాగున్నాయి?
   అ. కవిత్వంలో రస ప్రాధాన్యతకున్న కొత్తదనాన్ని కలిగి ఉండకపోతే కవికి జీవనోపాధి ఉంటుంది.
   ఆ. కవిత్వంలో రస ప్రాధాన్యం కన్నా కొత్తదనాన్ని కలిగి ఉంటేనే ఆ పుస్తకం అమ్ముడుపోతుంది.
   ఇ. కవిత్వంలో రస ప్రాధాన్యం కన్నా కొత్తదనాన్ని కలిగి ఉంటే కవికి జీవనోపాధి ఉండదు.
   ఈ. కవిత్వంలో రస ప్రాధాన్యం ముఖ్యం, కొత్తదనం అంత ముఖ్యమైంది కాదు.

2. నవ నాగరికులు ఎలా నడవాల్సి వస్తుంది.
   అ. నాగరికులు పాదాలతో నడుస్తున్నారు.
   ఆ. పాదరక్షలతో నడవవలసి వస్తుంది.
   ఇ. శీర్షాసనంతో నవ నాగరికులు నడవవలసి వస్తుంది.
   ఈ. నవ నాగరికులు చేతులతో నడవవలసి వస్తుంది.

3. మనదేశంలో పుస్తకాల స్థితి ఏ విధంగా ఉంది?
   అ. పుస్తకాలలో కొత్తదనం ఉంటే కొంటారు.
   ఆ. ఎలా రాసినా పుస్తకాలు కొంటారు.
   ఇ. ఎలా రాసినా పుస్తకాలు కొనేవాళ్ళు తక్కువ.
   ఈ. ఏమి రాసినా ఏమీ కాదు. కావు.

4. మన నవ్య కవుల పరిస్థితి ఏ విధంగా ఉంది?
   అ. ఎంతో మంది ఎన్నో పుస్తకాలు రాశారు కాని ఒక్కరైనా ముద్రణ ఖర్చు రాబట్టుకోలేకపోయారు.
   ఆ. ఎంతోమంది ఎన్నో పుస్తకాలు రాసి వాటి మీద బాగా డబ్బు చేసుకున్నారు.
   ఇ. ఎందరో ఎన్నో పుస్తకాలు రాశారు గాని, పాపం డబ్బు మాత్రం వాటి పైన ఖర్చుపెట్టలేకపోయారు.
   ఈ. ఎందరో ఎన్నో పుస్తకాలు రాశారు గాని, డబ్బుకోసం మాత్రం కాదు.

5. శీర్షాసనం అంటే -
   అ. తల కిందులుగా పడుకొనే ఆసనం.
   ఆ. ఉన్నత స్థానాన్ని ఆసనంగా చేసుకొని కూర్చోవటం.
   ఇ. తల కిందికి కాళ్ళు పైకి పెట్టి వేసే ఆసనం.
   ఈ. తల, కాళ్ళు తగిలేటట్లు వంగి వేసే ఆసనం.

6. దేవులాడుకొను అంటే -
   అ. కొట్లాడుకోవటం.
   ఆ. వెతుక్కోవటం.
   ఇ. తిట్టుకోవటం.
   ఈ. ఒకరినొకరు నిందించుకోవటం.

7. మన కవులకు వేరే జీవనోపాధి లేకపోతే ఏమవుతారు?
   అ. లక్షాధికారులు అవుతారు.
   ఆ. పస్తు ఉంటారు.
   ఇ. శీర్షాసనం వేస్తారు.
   ఈ. పుస్తకాలు అచ్చు వేస్తారు.

8. పాశ్చాత్యులు అంటే -
   అ. తూర్పు దేశాలవారు.
   ఆ. పశ్చిమ దేశాలవారు.
   ఇ. మధ్య ప్రాచ్య దేశాలవారు.
   ఈ. మధ్య ఐరోపా దేశాలవారు.

II. ఈ నాడు మనదేశం ఎన్నో సమస్యల్ని ఎదుర్కొంటోంది. ఎక్కడ చూసినా హత్యలు, దోపీడీలు, మారణహోమాలు సాగుతున్నాయి. దీనికి అంతం లేదా? పరిష్కార మార్గం లేదా? అన్న సందేహం కూడా కలుగుతుంది అప్పుడప్పుడు.

మన వైజ్ఞానిక పురోగమనం అంతా మారణాస్త్రాలు తయారుచేసి ఒకరినొకరు చంపుకోవడం కోసమేనా! ఈ దారుణ దమనకాండకు నివారణోపాయం ఏమిటి? మేధావులంతా కలసి ఆలోచించాలి.

బుద్ధుడు, గాంధీ పుట్టిన దేశంలోనే శాంతి అహింసలు కరవయ్యాయి. వీరు ఇతర దేశాలకు ప్రబోధం చేశారు. సకల మానవజాతి నైతిక విలువలు అడుగంటిపోయాయి ఈనాడు. దీనికి కారణాలు మానవుడి స్వార్థం, ధన వ్యామోహం, సుఖలాలసత్వం, భోగవాంఛ ఇలాంటివి ఎన్నో.

మరి దీనికి తరుణోపాయం:

నిద్రాణమైన జాతిని జాగృతం చేసిన రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానందలవంటి మహనీయుల ప్రబోధాలను యువతీ యువకులు సంఘ సేవాదృష్టితో నడుం కట్టి దేశం నలుమూలలా ప్రచారం చేసి, సామాజిక, నైతిక, ఆధ్యాత్మిక విలువల్ని పునరుద్ధరించాలి.

సాంఘిక అసమానతలను తొలగించుకొని పరస్పర విద్వేషాలను, భేదాలను అంతమొందించుకొని శాంతియుత సహజీవనం చెయ్యగలిగిన జాతి, దళిత వర్గాల అభ్యున్నతికి పాటుపడే జాతి, మనుగడలో పరోపకార భావన పెంపొందించే జాతి, స్వశక్తిపై ప్రశాంత పథంలో ముందడుగు వేయగలిగే జాతి ముందు తరాలవారికి మంచిని అందించగల్గుతుంది. దానికోసం మనమంతా నిరంతరం కృషి చేద్దాం.

ప్రశ్నలు :

1. ఈ నాడు మనదేశ పరిస్థితి ఎలా ఉంది?
   అ. అల్లకల్లోలంగా ఉంది.
   ఆ. ఎక్కడ చూసినా హత్యలు జరుగుతున్నాయి.
   ఇ. ఎక్కడ చూసినా మారణాస్త్రాలు తయారుచేస్తున్నారు.
   ఈ. మనదేశం ఎన్నో సమస్యల్ని ఎదుర్కొంటోంది.

2. వైజ్ఞానిక పురోగమనం అంటే ఏమిటి?
   అ. మారణాస్త్రాలు తయారు చేయడం.
   ఆ. ఒకరినొకరు చంపుకోవడం.
   ఇ. ప్రజల శ్రేయస్సు కోసం విజ్ఞాన శాస్త్రం ఉపయోగపడటం.
   ఈ. శాస్త్ర బద్ధంగా జాతి అసమానతలు తొలగించడం.

3. నైతిక విలువలు అంటే ఏమిటి?
   అ. ఒకరినొకరు మన్నించుకొంటూ సహాయ సహకారాలు అందించుకోవడం.
   ఆ. నైతిక విలువలను ఒకరినొకరు చెప్పుకోవడం.

ఇ. జాతి అభివృద్ధికి తోడ్పడే విలువైనవన్నీ.
ఈ. తన పని తాను చూసుకోవడం.

4. దేశం ప్రస్తుత పరిస్థితినుంచి బాగుపడాలంటే ఏం చేయాలి?
అ. జాతి అభ్యుదయం కోసం నిరంతరం పరిశ్రమించాలి.
ఆ. నిద్రాణమైన జాతిని మేల్కొల్పి, దేశ వ్యాప్తంగా ధర్మ ప్రచారం చేయాలి.
ఇ. మహనీయుల ప్రబోధాలను దీక్షతో దేశం నలుమూల ప్రచారం చేసి, ప్రతి ఒక్కరిలో నైతిక విలువల్ని పెంపొందించాలి.
ఈ. మానవుడు మానవత్వాన్ని పెంపొందించుకొని తన సుఖం చూసుకోవాలి.

5. బుద్ధుడు, గాంధీలు అందించిన ఏ సందేశం విస్మరించబడింది?
అ. శాంతి అహింసలను పాటించి, మానవత్వాన్ని పెంపొందించడం.
ఆ. శాంతి అహింసలను సమయానుకూలంగా పాటించడం.
ఇ. సకల మత సమానత్వాన్ని స్థాపించడం.
ఈ. సర్వమత ధర్మాల సమన్వయం చేయడం.

6. మనం ముందు తరాల వారికి అందించవలసింది ఏది?
అ. మంచిని.
ఆ. వైజ్ఞానిక పరిశోధనలను.
ఇ. మత ధర్మాలను.
ఈ. స్వశక్తిపై నిలబడగలగటాన్ని.

7. ఈ వ్యాసభాగం విన్న తర్వాత మీరు గ్రహించగల్గిన సారాంశం -
అ. ఈనాడు ధర్మబోధ, విచక్షణాజ్ఞానం అవసరం.
ఆ. శాంతి, అహింసల గురించి ప్రచారం అవసరం.
ఇ. నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడం అవసరం.
ఈ. పరస్పర విద్వేషాలను అంతమొందించడం అవసరం.

8. నిద్రాణమైన జాతిని జాగృతం చెయ్యడం అంటే ఏమిటి?
అ. తమ బాధ్యతలను గుర్తించి ప్రగతి పథం వైపు నడిపించటం.

ఆ. స్వాతంత్ర్య వాంఛను పెంపొందించడం.

ఇ. నిద్రపోతున్న వారిని మేల్కొల్పడం.

ఈ. జాతి నిద్రపోకుండా చూడటం.

III. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత గడిచిన యాభై సంవత్సరాలలో మనదేశం అనేక రంగాలలో ప్రగతిని సాధించింది. మన ప్రయాణ సౌకర్యాలు మెరుగయ్యాయి. ఆహార పదార్థాల కొరత చాలావరకు తీరింది. ఎన్నో ప్రాజెక్టుల నిర్మాణం జరిగింది, జరుగుతోంది. ప్రభుత్వ రంగంలో ఎన్నో పెద్ద పెద్ద కర్మాగారాలు భారీ పరికరాలను తయారు చేస్తున్నాయి. కుటీర పరిశ్రమలు కూడా ఆటుపోటులను తట్టుకొని నిలబడగలిగాయి.

వ్యవసాయ రంగంలో విప్లవాత్మక పరిణామం సంభవించింది. ఆధునిక యంత్రోపకరణాల వల్ల, ఎరువుల వాడకం వల్ల, నూతన పద్ధతులవల్ల ఆహారధాన్యాల తదితర నూనెగింజల ఉత్పత్తిని బాగా పెంచగలిగాం. నదీ జలాలను మునపటి కంటే బాగా ఎక్కువగా సద్వినియోగం చేయగలిగాం. పశువుల పెంపకం, పాడిపరిశ్రమలలో కనీవినీ ఎరుగనంత అభివృద్ధిని సాధించాం. వివిధ రాష్ట్రాలలో చాలావరకు బస్సురూట్లను జాతీయం చేసి, రోడ్డు రవాణా సంస్థలను నెలకొల్పి, ప్రజల అవసరాలకు తగినంతగా సౌకర్యాలు చేకూర్చుకోగలిగాం.

విద్యారంగంలో మనం సాధించిన ప్రగతి చాలా తక్కువ. ఇప్పటికీ మన అవసరాలకు తగినన్ని విద్యాలయాలు లేవు. కొన్ని చోట్ల పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులు ప్రవేశం దొరకక నానా అవస్థలు పడుతున్నారు. సాంకేతిక విద్యారంగంలో మనం ఇంకా ముందంజ వేయలేకపోతున్నాం. మన దేశావసరాలకు తగినన్ని వృత్తి విద్యా సంస్థలు బహుముఖంగా విస్తరిల్లలేదు. జాతీయ విద్యా విధానంలో ఈ అంశాలన్నీ పరిగణనలోకి తీసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రత్యేక ఉపాధి సౌకర్యాలతో విద్యాలయాలను స్థాపిస్తున్నారు.

కువిమర్శలు చేయకుండా నిర్మాణాత్మకంగా సలహాలనిస్తూ అందరం కలిసికట్టుగా దేశ సర్వతోముఖాభివృద్ధికి నడుం కట్టి పనిచేద్దాం.

ప్రశ్నలు :

1. మన ఆహారపదార్థాల కొరత కొంతవరకు ఎలా తీరింది?

   అ. యంత్రాలనుపయోగించడం వల్ల, ప్రాజెక్టుల నిర్మాణం వల్ల.

   ఆ. ఎరువుల వాడకం వల్ల, ఆధునిక వ్యవసాయ పద్ధతుల వల్ల.

ఇ. కనీ వినీ ఎరుగనంతగా కష్టపడి పనిచేయడం వల్ల.

ఈ. మన రైతాంగం సమిష్టి కృషి వల్ల, ప్రకృతి తోడ్పడం వల్ల.

2. ఏయే రంగాలలో మనం కనీవినీ ఎరుగనంతటి అభివృద్ధిని సాధించగలిగాం?

అ. పాడిపరిశ్రమ, పశువుల పెంపకం.

ఆ. భారీ యంత్రాంగ నిర్మాణం, రోడ్డు రవాణా సౌకర్యాలు.

ఇ. సామాన్య విద్యారంగం, సాంకేతిక విద్య.

ఈ. కుటీర పరిశ్రమల స్థాపన.

3. విద్యారంగంలో మన స్థితి ఎలా ఉంది?

అ. మనం ఇంకా చెప్పుకోదగినంత ప్రగతిని సాధించలేదు.

ఆ. మనం మంచి ప్రగతిని సాదించాం.

ఇ. విద్యాలయాల్లో విద్యార్థులకు బాగా సీట్లు దొరుకుతున్నాయి.

ఈ. మనం ఇంకా వెనుకబడి ఉన్నాం.

4. మన సాంకేతిక విద్య పరిస్థితి ఎలా ఉంది?

అ. సాంకేతిక విద్యారంగంలో మనం బాగా అబివృద్ధి చెందాం.

ఆ. సాంకేతిక విద్యలో మనం తగినంత ముందడుగు వెయ్యలేదు.

ఇ. మనకు ఇతర దేశాల సహాయం తగినంతగా అందలేదు.

ఈ. మనకు తగినంత మంది సాంకేతిక విద్యా నిపుణులు లేరు.

5. జాతీయ విద్యా విధానం ఏమి మార్పులు సూచించింది?

అ. గ్రామీణ ప్రాంతాలలో ప్రభుత్వమే ఆశ్రమ పాఠశాలలు నెలకొల్పి, ఆయా ప్రాంత ప్రజల అవసరాలకు తగిన కోర్సులను ప్రారంభిస్తోంది.

ఆ. ప్రభుత్వం ఇంతకాలం విద్యారంగాన్ని చిన్నచూపు చూసింది.

ఇ. గ్రామీణ ప్రాంతాలలోని బాలబాలికల అభివృద్ధికి కృషిచేస్తోంది.

ఈ. జాతీయ విద్యావిధానం మన అవసరాలకు తగిన మార్పులు సూచించింది.

6. వృత్తి విద్యా సంస్థల్ని నెలకొల్పకపోతే ఏమవుతుంది?

అ. సాంకేతిక రంగంలో మనం వెనకబడిపోతాం.

ఆ. వృత్తి విద్యలు వృద్ధిచెందకపోతే మనదేశం ప్రగతిని సాధించలేదు.
ఇ. ఆయా వృత్తి విద్యా నిపుణుల సంఖ్య తగ్గిపోతుంది.
ఈ. మనదేశంలో వృత్తి విద్యలు నశిస్తాయి.

7. ఈ గద్యభాగం విన్నాక మీకు కలిగే అభిప్రాయం ఏమిటి?
అ. గత నలభై ఏళ్లలో మనం సాధించిన అభివృద్ధి గురించి తెలుపుతుంది.
ఆ. మనం ఏయే రంగాలలో ప్రగతిని సాధించామో స్పష్టంగా తెలియదు.
ఇ. మనం సాధించిన ప్రగతి పెద్దగా చెప్పుకోదగింది కాదు.
ఈ. మనం ఏయే రంగాలలో విఫలమైయ్యామో ఇందులో చెప్పలేదు.

8. ఏ రంగంలో మనం సాధించవలసిన ప్రగతి గురించి ఇందులో ప్రస్తావించబడింది?
అ. కువిమర్శలు చేయకుండా అబివృద్ధి కోసం నడుం కట్టి పనిచెయ్యాలి.
ఆ. విద్యారంగంలో వెనుకబడినట్లు సూచనఉన్నది.
ఇ. మనం సాధించవలసిన ప్రగతి గురించి సరిగా చెప్పలేదు.
ఈ. వృత్తి విద్యాభివృద్ధికి జాతీయ విద్యా విధానంలో ప్రాధాన్యం ఇచ్చారు.

IV. వరకట్న దురాచారం మనదేశంలో ఉన్నంతగా మరే దేశంలోనూ లేదు. మన దేశంలో కొన్ని వర్గాలలో ఈ సాంఘిక దురాచారం ప్రబలంగా ఉంది. ఈనాడు అది మన సమాజాన్ని పట్టి పీడిస్తున్న జటిల సమస్యగా తయారైంది.

నిన్న మొన్నటిదాకా మనదేశంలో వివాహ సంరంభం చాలా ఆడంబరంగా ఉండేది. పెండ్లి వేడుకల పేరుతో వేలకొద్ది రూపాయలను ఖర్చు పెడ్తున్న కుటుంబాలు కొన్ని ఇంకా ఉన్నాయి. పూర్వం అయిదు రోజులపాటు ఆర్భాటంగా పెళ్లిళ్లు జరిగాయి. ఇక ఊరేగింపు హడావిడి, ఆర్భాటం మాట చెప్పనక్కర్లేదు. బాణాసంచా కాలుస్తూ పురవీధుల్లో వధూవరుల్ని పెట్రొమాక్సు దీపాల వెలుగులో కళ్లు జిగేలు మనేట్లు అందంగా అలంకరించిన పూలరథంలాంటి వాహనం మీద ఊరేగించడం ఇంకా మనం మానలేదు. `విత్తం కొద్దీ విభవం' అన్నట్లు శ్రీమంతులైనవాళ్లు ఈ ఆర్భాటాలను మరింత ఎక్కువగా చేస్తున్నారు. సామాన్యుల్లో కూడా ఈ అట్టహాసం అంతో ఇంతో లేకపోలేదు.

ఇదంతా ఒక ఎత్తు. పెళ్లి భోజనాల సమయంలో ఆహారపదార్థాన్ని వృథా చెయ్యటం ఒక ఎత్తు. అంచనా లేకుండా వంట చేసేవాళ్లు, అవసరానికి మించిన వంటకాలు తయారుచెయ్యడం అవి వృథా కావడం మనం చూస్తూనే ఉన్నాం. దీనికి తోడు వధువు తల్లిదండ్రులు వరుని తల్లిదండ్రులకు జమ కట్టాల్సిన లెక్కకురాని ముడుపు. దీన్ని ఇచ్చి పుచ్చుకోవడాలలో ఏ నీతినియమాలూ లేవు. ప్రభుత్వం ఎన్ని

చట్టాలు చేసినా, ఎలాంటి కఠినశిక్షలు విధించినా ఈ దూరాచారం ఒక వేరుపురుగులాగా సమాజాన్ని అంటిపెట్టుకొని ఉంది.

వరకట్నం ధర వరుడి విద్యార్హతలు, చేసే ఉద్యోగం, ఆస్తిపాస్తులు మొదలైన వాటిపై ఆధారపడిఉంటుంది. కొన్ని వర్గాలలో ఇది ఒక వేలంపాటలాగా అయింది. మధ్యతరగతి కుటుంబాలు ఎన్నో ఈ దురాచారానికి బలి అయిపోతున్నాయి. ఆడపిల్లలుగల తల్లిదండ్రుల దుస్థితి వర్ణనాతీతం. వాళ్లు తమ ఆస్తిపాస్తులు అమ్ముకొని అధోగతి పాలవుతున్నారు.

వివాహం అయిన తర్వాత కూడా లాంఛనాల నెపంతో వరుని తాలూకు వాళ్లు వధువు తల్లిదండ్రుల్ని జలగల్లా పట్టి పీడించటం కద్దు. కొన్ని కొన్ని సందర్భాలలో అమాయకురాలైన ఇల్లాలిని చిత్రహింసల పాలు చేసిన ధనమదాంధుల పైశాచిక కృత్యాన్ని మనం పత్రికల్లో అప్పుడప్పుడూ చదువుతూనే ఉన్నాం.

ఈ వరకట్న పిశాచం ఇలా విలయతాండవం చేస్తూ ఉండవలసిందేనా? దీనికి పరిష్కార మార్గం లేనే లేదా? లేకేమి ఉంది. కాని అది కార్యరూపానికి రావాలంటే యువకుల మనస్తత్వంలో మార్పురావాలి. నైతికస్థాయి పెరగాలి. స్త్రీ పురుషులు సమానమే అన్న భావన అన్ని రంగాలలోను నిర్మాణాత్మకంగా ప్రస్ఫుటం కావాలి. కట్నం తీసుకోం అని యువకులు, కట్నాలు ఇవ్వం అని యువతులు ప్రతిజ్ఞలు చేసి అమలు చెయ్యాలి. అప్పుడే సమాజంలోని అసమానతలు తొలగిపోయి సర్వ సమతాభావం నెలకొంటుంది.

ప్రశ్నలు :

1. వరకట్న దురాచారం మనదేశంలో ఇంత ప్రబలం కావటానికి కారణం -
   అ. ధన కాంక్ష.
   ఆ. భోగలాలసత్వం.
   ఇ. అజ్ఞానం.
   ఈ. స్వార్థం.

2. నిన్న మొన్నటిదాకా పెళ్లిళ్లు అట్టహాసంగా ఆడంబరంగా జరగటానికి కారణం -
   అ. పదిమందిలో తమ స్థాయిని ప్రకటించుకోవాలనుకోవడం.
   ఆ. సమాజం తమ గురించి తక్కువగా అంచనావేయకూడదన్న కృత్రిమత్వం.
   ఇ. పదిమందీ ఆ వేడుకలో పాల్గొనాలన్న కోరిక ఉండటం.
   ఈ. సంఘంలో తమ గొప్పను వెల్లడి చేసుకోవడానికి ఇదొక అవకాశం అని భావించడం.

3. వరకట్నం ముడుపు ధర ఏఏ అంశాలపై ఆధారపడి ఉంటుంది.
   అ. వరుడి విద్యార్హతలు, తల్లిదండ్రుల పేరు ప్రతిష్ఠలు.
   ఆ. వరుడు చేసే ఉద్యోగం, వాళ్ల ఆస్తిపాస్తులు, విద్యార్హతలు.
   ఇ. వరుడి కులగోత్రాలు, ముఖ లక్షణాలు, సోదరుల స్థాయి.
   ఈ. వరుడి గుణగణాలు, మాటలతీరు, స్నేహితుల బృందం.

4. వరకట్న దురాచార ఫలితాలలో మిక్కిలి ప్రధానమైంది -
   అ. వధువు అత్తవారింట ఆధిపత్యం చెలాయించడం.
   ఆ. వధువు అత్తవారింట అగచాట్లు పడడం.
   ఇ. వధువు తల్లిదండ్రులు అధోగతి పాలుగావడం.
   ఈ. వధువు ఆత్మహత్యకు పాల్పడటం.

5. వరకట్న దురాచారం అంతరించాలంటే ఏం చెయ్యాలి?
   అ. ప్రభుత్వం కఠినంగా శాసనం చేసి అమలు పరచాలి.
   ఆ. యువతీ యువకుల మనస్తత్వాలలో మార్పు రావాలి.
   ఇ. సమాజంలో ఆర్థిక అసమానతలు తొలగిపోవాలి.
   ఈ. స్వశక్తిపై ఆధారపడి బతకాలన్న భావం యువకుల్లో కలగాలి.

6. ఈ వ్యాసం విన్న తర్వాత మీకు కలిగే అభిప్రాయం ఏమిటి?
   అ. వధువు తల్లిదండ్రుల వద్ద నుంచి కట్నం తీసుకోకూడదు/కట్నం ఆశించే వరుణ్ణి పెండ్లి చేసుకోకూడదు.
   ఆ. ఈ అర్థంలేని ఆడంబరాలకన్నా రిజిస్టర్డ్ మ్యారేజి ఉత్తమం.
   ఇ. ఈ దురాచారాన్ని అంతమొందించేందుకు కృషిచెయ్యాలి.
   ఈ. బాగా కట్నం తీసుకొని ఇచ్చి సుఖంగా బతకాలి.

7. ప్రభుత్వం ఈ దురాచారాన్ని అరికట్టలేకపోవడానికి కారణం -
   అ. ప్రభుత్వం తీసుకుంటున్న తీవ్రమైన చర్యలు ఇంకా ఫలప్రదం కావడం లేదు.
   ఆ. ఈ దురాచారాన్ని రూపుమాపాలన్న ధృఢ సంకల్పం ప్రజలకే లేదు గనుక.
   ఇ. సంఘంలో నైతికవిలువలు దిగజారిపోయాయి గనుక.
   ఈ. ఇది ఒక పెద్ద దురాచారంగా ప్రజలు భావించటం లేదు గనుక.

8. ఈ దురాచారం ఒక వేరుపురుగు అంటే అర్థం -
   అ. వేరుకు పట్టిన పురుగు.
   ఆ. వేరును వృద్ధి పరిచే పురుగు.
   ఇ. పురుగు వేరులలో ప్రవేశించినట్లు సంఘంలో ప్రవేశించింది.
   ఈ. సమాజాన్ని మొదలంట నాశనం చేసేది.

V. ఎందరో మహాపురుషుల జన్మభూమి మనదేశం. రుషులు, మత ప్రవక్తలు, ప్రచారకులు, ధర్మబోధకులు, సంఘసంస్కర్తలు వేదాంతుల విహారక్షేత్రమిది. తమ తపస్సు చేత, ధర్మబోధల చేత, అనేక సంఘసంస్కరణల చేత మానవాళి శ్రేయస్సును కాంక్షించిన మహనీయులెందరో మనజాతి అదృష్టం కొద్దీ ఇక్కడే జన్మించారు.

కాలచక్రగమనంలో ఎన్నో ఒడుదుడుకులకు లోనైన మన ప్రజానీకం చాలా కాలం పరదేశీయుల పాలనలో మగ్గిపోయింది. తత్ఫలితంగా దైన్యం, బానిసత్వం మన వాళ్ల నరనరాల్లో జీర్ణించుకుపోయాయి. అందువల్ల నేటి దాకా మనలో ఆ ఛాయలు నిలిచి ఉన్నాయి.

రామకృష్ణ పరమహంస, వివేకానందుడు జాతిని పట్టి పీడిస్తున్న కొన్ని దొసగులను ఎత్తి చూపి సకలధర్మ సమన్వయం చేసి సనాతన భారతీయ తత్త్వ విజ్ఞాన సంపదను ప్రపంచానికి పంచిపెట్టారు. అదేవిధంగా తరతరాలుగా మన సమాజాన్ని వేధిస్తున్న మూఢ విశ్వాసాలను, మంకుపట్టులను ఛేదించి, నవయుగ వైతాళికుడై విరాజిల్లిన వారిలో కందుకూరి వీరేశలింగంగారొకరు.

స్వయంగా కవి, పండితుడు, విమర్శకుడు నవలా కర్త అయిన కందుకూరి వారి రాజశేఖరచరిత్ర అనే పేరుతో సాంఘిక నవల రాసి సమకాలీన సాంఘిక స్థితిగతులను తీర్చిదిద్ది సంఘ సంస్కరణాభిలాషను రేకెత్తించారు.

ఆనాడు విరివిగా జరుగుతూ ఉండే బాల్య వివాహాల్ని వ్యతిరేకించారు. స్త్రీ పునర్వివాహాలను ప్రోత్సహించారు. హితకారిణీ సమాజాన్ని స్థాపించి అనాథలైన స్త్రీలకు ఆశ్రయమిచ్చి, వాళ్లకు కొన్ని వృత్తి విద్యల్ని నేర్పించి, సంస్కారవంతులైన యువకులతో పెళ్లిళ్లు జరిపించి అప్పటి సంప్రదాయజ్ఞుల కన్నెర్రకు సంఘ బహిష్కారానికి కూడా గురి అయ్యాడు.

ఎన్నో వ్యాసాలను, ప్రహసనాలను రచించి, వాటి ద్వారా సంఘంలో పాతుకొనిపోయిన మూఢ విశ్వాసాలను దుయ్యబట్టి భూతప్రేతాదులతో కూడిన రచలనపై చురకలు వేశారు. ఇలాంటి వారిని సంస్కరణ వ్యతిరేక శక్తులు సాధారణంగా వెక్కిరించడం పరిపాటి. ఈ ఉద్యమంలో వీరేశలింగంగారికి ఆయన సతీమణి రాజ్యలక్ష్మీదేవి భాగస్వామినియై నిలిచింది.

మొట్టమొదటగా తెలుగుకవుల చరిత్ర రాసిన ఘనత వీరేశలింగంగారిదే.

సంతతిలేని ఆ పుణ్యదంపతులు అనాథ బాలబాలికలందర్నీ తమ బిడ్డలుగా భావించి వాళ్ల సర్వతోముఖాభ్యుదయం కోసం నిరంతరం శ్రమించారు.

ఆయన స్థాపించిన హితకారిణీ సమాజం, విద్యాలయాలు, వృత్తి విద్యా సంస్థలు నేటికీ ఆ దంపతుల కీర్తి పతాకాలుగా రాజమహేంద్రవరంలో శోభిల్లుతున్నాయి.

ప్రశ్నలు :

1. మిగతా దేశాలకంటే మనదేశం ఏ విషయంలో విశిష్టమైంది?
   అ. విహారక్షేత్రాలలో.
   ఆ. ధర్మ బోధనలో.
   ఇ. మూఢ విశ్వాసాలలో.
   ఈ. బానిసత్వంలో.

2. వీరేశలింగంగారిని ఇప్పుడు ఏమని అంటున్నాం?
   అ. నవయుగ వైతాళికుడని అంటున్నాం.
   ఆ. గొప్ప సంస్కర్త అని అంటున్నారు.
   ఇ. స్త్రీ సంక్షేమకారకుడు అని అంటున్నాం.
   ఈ. ఆదర్శపురుషుడు అని అంటున్నాం.

3. కందుకూరివారు నెలకొల్పిన సంస్థ ఏది?
   అ. రాజ్యలక్ష్మి నిలయం.
   ఆ. హితకారిణీ సమాజం.
   ఇ. వృత్తి విద్యాలయం.
   ఈ. స్త్రీ పునర్వివాహ సంస్థ.

4. వీరేశలింగంగారు ప్రోత్సహించిన సంస్కరణ -
   అ. వర్ణాంతర వివాహాలు.
   ఆ. భూతప్రేత వ్యతిరేక రచనలు.

ఇ. స్త్రీ పునర్వివాహం.
ఈ. బాల్యవివాహాలు.

5. సంప్రదాయ జ్ఞానులకు వీరేశలింగంగారికి గల సంబంధం -
అ. సంప్రదాయజ్ఞులు ఆయనకు సంఘ బహిష్కార శిక్ష విధించడం.
ఆ. అడుగడుగున ఆయనను విమర్శించడం.
ఇ. భూతవైద్యులచే వీరేశలింగంగారిపై ప్రయోగాలు చేయించడం.
ఈ. ఆయన సంస్కరణలను దుయ్యబట్టడం.

6. వీరేశలింగంగారి రచనల్లో ప్రసిద్ధమైనట్టిది -
అ. రాజశేఖరచరిత్ర.
ఆ. తెలుగుకవుల చరిత్ర.
ఇ. ప్రహసనాలు.
ఈ. వ్యాస సంపుటి.

7. ఈ వ్యాస ఖండిక విన్న తర్వాత నీకు కలిగే భావం ఏమిటి?
అ. వీరేశలింగంగారి స్త్రీ పునర్వివాహ సమారంభం.
ఆ. సంస్కరణోద్యమం.
ఇ. రచనా ప్రక్రియల వైవిధ్యం.
ఈ. అనాథశరణాలయ స్థాపనం.

8. మనలో బానిసత్వం జీర్ణించుకొనిపోవడానికి హేతువు -
అ. పరి పరిపాలనలో జాతి నిర్వీర్యం కావడం.
ఆ. మన తత్త్వజ్ఞానం ఎక్కువ కావడం.
ఇ. మన మూఢ విశ్వాసాల ప్రాబల్యం.
ఈ. జాతి ప్రబోధకులు లేకపోవడం.

VI. ఒకనాటి ఖైదీల స్థావరం -
నేటి భిన్న సంస్కృతుల సమ్మేళనం -
ఒకనాడు నరకంగా వర్ణింపబడిన దీవులు -
నేటి భూతల స్వర్గాలు -
ఒకనాటి కాలాపానీ -
నేటి కమ్మని కమనీయ దృశ్య కావ్యం.

"నేను అండమాన్ దీవులకు వెళుతున్నాను" అని ఎవరైనా అంటే "నువ్వు ఏం తప్పు చేశావురా" అని అడుగుతారు బంధువులూ, స్నేహితులూ -

"ఒరేయ్! నిన్ను అండమాన్ దీవులకు పంపిస్తాను జాగ్రత్త" అని అంటారు ఎవరైనా తప్పు చేస్తే -

అండమాన్ దీవులు అంటే తప్పు చేసినవారిని పంపే ప్రదేశమనీ, నేరస్తులుండే చోటు అనీ ఇప్పటికీ ఒక రకమైన దురభిప్రాయం ప్రజల్లో పాతుకుపోయింది.

ఎవరైనా ఇక్కడికి వచ్చి, ఈ దీవుల ప్రకృతి రమణీయకతనూ, సుందరమైన ద్వీప సముదాయాన్నీ, పచ్చపచ్చని పోక, కొబ్బరిచెట్లనూ, రాగరంజితమైన సూర్యోదయాన్నీ, ఆకాశం నుంచి భూమికి వారధులైన ఇంద్రధనసుల్ని, అన్నిటికీ మించి ఈ ద్వీపవాసుల ఆత్మీయతనూ, జాతీయతనూ చూసి అనుభవించినప్పుడు అండమాన్ ఒక నేరస్థుల స్థావరం అన్న అభిప్రాయాన్ని మార్చుకోక తప్పదు.

ప్రాచీన రాతియుగానికి చెందిన ఆదిమవాసులతో, దేశం నలుమూలల నుంచి తీసుకురాబడ్డ ఖైదీల కుటుంబాలతో, రాజకీయ, దేశభక్తుల పరివారాలతో, మోప్లా తిరుగుబాటుదారులు, రంపచోడవరం విప్లవకారులు, డాకూ సుల్తాన్ శిష్య బృందం మొదలైన క్రాంతికారుల వారసులతోనే కాక, తూర్పు పాకిస్తాన్ నుంచి వలస వచ్చిన కాందిశీకులు, మాజీసైనికుల స్థావరాలు, పొట్ట చేత్తో పట్టుకుని వచ్చిన ఉద్యోగస్థులు, బర్మా కాందిశీకులు, నవ నాగరకతా వ్యామోహంలో కొట్లాడే బలిష్ఠమైన నికోబారు యువతీ యువకులతో ఈ ద్వీపాలు చిన్న భారతదేశాన్ని స్ఫురింపజేస్తాయి.

సుమారు మూడు వందల యాభై నాలుగుకు పై చిలుకుఉన్న ఈ ద్వీపాలు భారతదేశ ముఖ్య భూ భాగానికి దూరంగా బంగాళాఖాతంలో ఒక అందమైన తోరణంలా కనిపిస్తాయి. దేశానికి దక్షిణ భాగంలో చిట్టచివర భారతమాత పాద మంజీరాలవలె ప్రకాశిస్తున్నాయి. నల్లని సిరారంగుతో నీలంగా తళతళలాడే అండమాన్ సముద్రాన్ని ఒకనాడు "కాలాపానీ" అనే పేరుతో పిలిచేవారు. ఎత్తైన కొండలతో, అందమైన లోయలతో, ప్రకృతి సహజమైన దట్టమైన అరణ్య సంపదతో విరాజిల్లే ఈ దీవుల్లో వరుణదేవుడు సంవత్సరంలో 265 రోజులు తన కరుణను వెదజల్లుతూ ఉంటాడు. ఒక్కో చెట్టు 50 అడుగుల ఎత్తున నిటారుగా, గర్వంగా నిలబడి, చూపరులకు కన్నుల

పండుగ చేస్తుంది. ప్రపంచంలోని అరుదైన తీరప్రాంతాలు, ప్రపంచంలోకెల్లా ప్రకృతి సహజమైన అందమైన హార్బరు ఉన్న ప్రదేశం నాన్ కౌరీ దీవి. ఈ ద్వీప సముదాయంలో ఉండడం భారతీయులకు గర్వ కారణం.

స్వాతంత్ర్య పోరాట చరిత్ర తెలిసినవారికి ఈ దీవులు ఒక తీర్థ యాత్రా కేంద్రంగా స్ఫురిస్తాయి. ఈ దీవుల్లోని సెల్యులర్ జైలులో బ్రిటిష్ వారితో ఢీ అంటే ఢీ అని పోరాడిన స్వాతంత్ర్య వీరులు మరికొందరు.

బంగాళా ఖాతంలో తూర్పు తీరానికి దూరంగా ఉన్న ఈ దీవులు భారత దేశపు ఆత్మగా రూపురేఖలు దిద్దుకుంటున్నాయి. చారిత్రక సాంస్కృతిక సత్యాలతో కేంద్రపాలిత ప్రాంతాల్లో ఒక ముఖ్యమైన భాగంగా విరాజిల్లే ఈ దీవులు ఒక చిన్న భారతదేశాన్ని పోలినవీ అంటే అతిశయోక్తి కాదు.

ప్రశ్నలు :

1. అండమాన్ దీవులకు వెళ్లేవారిపై ఒకనాటి ప్రజల అభిప్రాయమేమిటి?
   అ. వినోద యాత్రకు వెళ్తున్నారని.
   ఆ. రాజకీయ కార్యకలాపాలకు వెళ్తున్నారని.
   ఇ. వ్యాపార నిమిత్తమై వెళ్తున్నారని.
   ఈ. ఏదో నేరాలు చేసి శిక్ష అనుభవించటానికి వెళ్తున్నారని.

2. అండమాన్ దీవుల ప్రాశస్త్యం ఏమిటి?
   అ. ప్రకృతి సౌందర్యం.
   ఆ. అక్కడి సముద్రపు లోతు.
   ఇ. స్వాతంత్ర్య సమరవీరులతో సంబంధం.
   ఈ. సముద్రంలో భారత ముఖ్య భూ భాగానికి దూరంగా ఉండటం.

3. స్వాతంత్ర్య పోరాట చరిత్ర దృష్టిలో అండమాన్ దీవులు-
   అ. పవిత్ర యాత్రాస్థలం.
   ఆ. చిన్న భారత దేశాన్ని స్ఫురింప జేస్తాయి.
   ఇ. ఇంగ్లీషువారి ఆగడాలకు నిలయాలు.
   ఈ. జాతీయ భావనకు స్ఫూర్తినిచ్చాయి.

4. అండమాన్‌లోని వాతావరణ విశేషం-
   అ. చలిఎక్కువ.

ఆ. ఎండలు ఎక్కువ.
ఇ. వర్షాలు ఎక్కువ.
ఈ. సమశీతోష్ణస్థితి.

5. అండమాన్ దీవులను ఒక చిన్న భారతదేశం వంటివి అనటానికి కారణం-
అ. ఇవి భారతదేశానికి చెందిన ద్వీపాలు కావటం.
ఆ. ఇక్కడ భారతదేశంలోని అన్ని రకాల ప్రజలు నివసిస్తూ ఉండటం.
ఇ. ఇవి భారతదేశం కంటే చాలా చిన్నవి కావటం.
ఈ. అండమాన్ దీవులకు భారత స్వాతంత్ర్య పోరాటంతో సంబంధం ఉండటం.

6. భారతీయులకు గర్వకారణం ఏమిటి?
అ. అండమాన్ దీవుల ప్రకృతి సౌందర్యం.
ఆ. అండమాన్ దీవులలోని ఎన్నో రకాల ప్రజలు.
ఇ. అండమాన్ దీవులలో ప్రపంచంలోకెల్లా ప్రకృతి సహజమైన హార్బరు ఉండటం.
ఈ. అండమాను స్వాతంత్ర్య పోరాటంతో సంబంధం కలిగి ఉండటం.

7. `ఒక రకమైన దురభిప్రాయం పాతుకుపోయింది' అనే వాక్యంలో `పాతుకుపోయింది' అంటే-
అ. ఎవరో పాతిపెట్టారు.
ఆ. బలంగా ఏర్పడింది.
ఇ. నిలిచిపోయింది.
ఈ. బలంగా నాటారు; కాని పోయింది.

8. `భూతల స్వర్గాలు' అనే పదబంధంలో `స్వర్గం' అంటే:
అ. స్వర్గలోకం.
ఆ. అందమైన ప్రదేశం.
ఇ. ఆకర్షణీయమైనది.
ఈ. సంతోషదాయకమైనది.

VII. రత్నపురం జమీందారు ధర్మరాజు కచేరీలో చాలామంది గుమాస్తాలు, పనివాళ్లు ఉన్నారు. కాని అవసరమైనప్పుడు ఆయనకు సలహాలిచ్చి, ఆయన చేసిన నిర్ణయాలను అమలు చేయగలవాళ్లు మాత్రం ఎవరూ లేరు. ఈ లోటును భర్తీ చేసేందుకు జమీందారు ఒక తెలివిగల సలహాదారును నియమించాలనుకున్నాడు.

ఈ సంగతి తెలిసి ఆరుగురు యువకులు ఆయనకు అర్జీలు పంపుకున్నారు. జమీందారు రమ్మన్న రోజున ఆయన వద్దకు ఆరుగురు యువకులూ వచ్చారు. జమీందారు వాళ్ళతో "నాకు కవిత్వమన్నా, ఇతర లలితకళలన్నా ఎంతో ప్రీతి అని మీకు తెలిసే ఉంటుంది. ఎవరో రాసిన కవిత్వం చదివి ఆనందించడంతో పాటు, స్వయంగా కవిత్వం రాయాలన్న కోర్కె ఈ మధ్యనే కలిగింది. ఈ నాడు ఎన్నో అపురూపమైన భావాలతో మనస్సు ఉర్రూతలూగిపోతోంది. ఒక పాట రాస్తున్నాను. వినండి!" అని ఒక ఆరు చరణాలు పాడి వాళ్లకు వినిపించాడు. యువకులు ఆ పాట విన్నారు.

అప్పుడు జమీందారు దగ్గర సెలవు తీసుకొని వెళ్లిపోయి ఆయన రమ్మన్న లక్ష్మీవారంనాడు తిరిగివచ్చారు. జమీందారు వాళ్లను చూసి, "మీరు లోగడ వచ్చినప్పుడు, ఒక పాట వినిపించాను గదా! ఆ పాట రాసిన కాయితం కనబడకుండా పోయింది. ఆ పాట మీలో ఎవరికైనా జ్ఞాపకం ఉందా?" అని అడిగాడు.

ఆరుగురు యువకులూ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. వాళ్లలో రామకీర్తనం అనే యువకుడు జమీందారుతో "అయ్యా! తమ పాట నాకు జ్ఞాపకం ఉంది, చిత్తగించండి" అని ఆ పాట ఆరుచరణాలూ పాడి వినిపించాడు.

రామకీర్తనం జ్ఞాపకశక్తిని చూసి మిగిలిన ఐదుగురూ ఆశ్చర్యపోయారు. జమీందారు అతణ్ణి మెచ్చుకుంటూ, "రామకీర్తనం నీ జ్ఞాపకశక్తి సాటిలేనిది. పాట రాసిన నాకే గుర్తులేని ఆ ఆరు చరణాలనూ వినిపించావు!" అన్నాడు.

అందుకు రామకీర్తనం వినయంగా "అయ్యా తమరు క్షమిస్తానంటే ఒక చిన్న సంగతి చెప్పదలిచాను" అన్నాడు. "ఏమిటది? అలాగే చెప్పు," అన్నాడు జమీందారు ఆశ్చర్యపోతూ. "ఈ పాట మీరు రాసింది కాదు" అన్నాడు రామకీర్తనం.

"నేను రాసింది కాదా? సరే దానిని రాసిన కవి ఎవరో చెప్పు" అన్నాడు జమీందారు. "ఈ పాట మా నాయనమ్మ పాడగా విన్నాను. అప్పటికామెకు దాదాపు ఎనభైఏళ్ల వయసు' నేను నాలుగైదేళ్లవాడి"ని అన్నాడు రామకీర్తనం.

జమీందారు పెద్దగా నవ్వి "ఆహా! నీ జ్ఞాపకశక్తి అమోఘం, రామకీర్తనం! నిజంగానే ఆ పాట రాసింది నేను కాదు. మీలో మంచి జ్ఞాపకశక్తి గల వాళ్ళెవరో తెలుసుకొనేందుకు ఈ పరీక్ష పెట్టాను. నాలుగైదేళ్ల వయసులో విన్న పాట ఇంతకాలం గుర్తుంచుకోవడం గొప్ప విశేషమే. నాకు సలహాదారుగా ఉండేవాడికి తెలివి తేటలతో పాటు మంచి జ్ఞాపకశక్తి కూడా అవసరం. ముఖస్తుతి కోసం ఆ చరణాలు పాడి, గొప్ప కవిత్వం

రాశారని అనకుండా పాట నాది కాదని ఎంతో ధైర్యంగా నిజాయితీతో చెప్పావు. నా కచేరీలో నిన్ను సలహాదారుగా నియమిస్తున్నాను." అన్నాడు.

ప్రశ్నలు :

1. జమీందారు తనకు కావలసిన వాణ్ణి ఎంపిక చేసుకోవటంలో ఎదురైన సమస్య -
   అ. అందరు యువకులలోనూ తనకు కావలసిన లక్షణాలు, గుణాలు కనిపించాయి.
   ఆ. ఎవరూ సరైన వ్యక్తిగా కనిపించలేదు.
   ఇ. ఎంపికలో సమస్య ఏమీ కలగలేదు; సులభంగానే జరిగింది.
   ఈ. ఒక్కొక్క గుణానికి ఒక్కొక్క పరీక్ష పెట్టాల్సొచ్చింది.

2. జమీందారు వినిపించిన పాటను ఎవరు రాశారు?
   అ. జమీందారు.
   ఆ. యువకులలో ఒకరు.
   ఇ. ఆస్థాన కవులలో ఒకరు.
   ఈ. ఒక అజ్ఞాత కవి.

3. జమీందారు `రామకీర్తనం' ను మెచ్చుకుంటూ మొట్టమొదటిసారిగా అతనిలోని ఏ గుణాన్ని గుర్తించాడు?
   అ. నిజాయితీని.
   ఆ. జ్ఞాపకశక్తిని.
   ఇ. ధైర్యాన్ని.
   ఈ. తెలివితేటలను.

4. జమీందారు మొదటిరోజున యువకులను పంపించివేసి వారు తిరిగి వచ్చినప్పుడు ఏం చేశాడు?
   అ. అదే పాట పాడి వినిపించాడు.
   ఆ. కొత్తపాట వినిపించాడు.
   ఇ. నేను మొదటి రోజున పాడిన పాట ఏమిటి? అని ఆ యువకులను అడిగాడు.
   ఈ. యువకులను తలా ఒక పాట పాడమన్నాడు.

5. రామకీర్తనాన్ని చూసి మిగిలిన యువకులు ఆశ్చర్యపోవడానికి కారణం -
   అ. అతని జ్ఞాపకశక్తి.
   ఆ. అతని నిజాయితీ.
   ఇ. అతని తెలివితేటలు.
   ఈ. అతని ధైర్యం.

6. జమీందారు వచ్చిన యువకులకు పాట ఎందుకు వినిపించాడు?
   అ. పాట గురించి వారి అభిప్రాయం తెలుసుకోటానికి.
   ఆ. పాటను తాను ఎంత చక్కగా రాసిందీ వారికి తెలపటానికి.
   ఇ. పాట ఎవరు రాశారో తెలుసుకోవటానికి.
   ఈ. తాను పెట్టబోతున్న పరీక్షలో ఒక భాగంగా.

7. జమీందారు యువకులలో ఏయే గుణాలు ఉండాలి అనుకున్నాడు?
   అ. తెలివితేటలు, చురుకుదనం, జ్ఞాపకశక్తి.
   ఆ. జ్ఞాపకశక్తి, తెలివితేటలు, నిజాయితీ.
   ఇ. తెలివితేటలు, కవిత్వం అర్థంచేసుకోటం, సలహా ఇవ్వగలగటం.
   ఈ. కవితాశక్తి, లలితకళలలో ప్రవేశం, జ్ఞాపక శక్తి.

8. ``అమలుచేయటం' అంటే -
   అ. జారీచేయటం.
   ఆ. అమర్చటం.
   ఇ. నిలుపుచేయటం.
   ఈ. నెరవేర్చటం.

VIII. తెలుగునాడు గ్రామజీవనం పట్టణ జీవనానికి భిన్నంగా ఉంటుంది. తొలికోడి కూయగానే రైతులు లేచి తన బండితోనో, అరకతోనో పొలానికి బయలుదేరుతారు. ఎడ్ల మెడగంటలు వేకువ జాములో ఎంతో మధురంగా వినిపిస్తాయి. తమతోటి రైతులను పలకరించుకుంటూ గ్రామస్థులు పొలాలకు తరలి వెళ్ళటం నేత్రపర్వంగా ఉంటుంది. అప్పటికే స్త్రీలు లేచి ఇళ్ళు, వాకిళ్ళు శుభ్రం చేసుకోవటంలో నిమగ్నమవుతారు. పాడి పశువులకు మేత, కుడితి పెట్టి పాలు పిండటం మొదలుపెడతారు. మరికొందరు

ముగ్గులు వేస్తుంటారు. ఎవరి పనులు వాళ్ళు చేసుకొంటూనే పక్క ఇంటివారిని పలకరిస్తుంటారు.

ముఖ్యంగా పండుగ-పబ్బాల కాలంలో గ్రామీణ మహిళలు ఉదయాన ఎంతో సందడితో పనులు చేసుకుంటారు. సంక్రాంతి వచ్చిందంటే ముంగిళ్ళు గొబ్బెమ్మలతో, ముగ్గులతో శోభాయమానంగా ఉంటాయి. పక్క ఇంటి వరకు ముగ్గులు పెడతారు. ఆ విధంగా ఊరంతా ముగ్గులతో ఏకమవుతుంది. ధాన్యలక్ష్మి ఇంటికి చేరడంవల్ల ఇళ్ళన్నీ ధాన్యపు రాసులతో కళకళలాడుతాయి. రకరకాల యాచకులు రైతులు ఇచ్చే వాటిని సంతోషంగా తీసుకువెళతారు. గంగిరెద్దులవాళ్ళు, బుడబుక్కలవాళ్లు ఇంకా ఎందరో ఊరంతా తిరుగుతూ కోలాహలంగా ఉంటారు. గ్రామీణులు ఏ తరుణంలో అయినా సరే సందడిగానే ఉంటారు. ఏరువాక మొదలు పంట నూర్పిడివరకూ ఎడతెరిపి లేకుండా పనులుంటాయి. పొలంలో పంట కోతలయ్యాక ఎరువుతోలి భూమిని సత్తువ చేసే పనిలో ఉంటారు. నేలతల్లిని నమ్ముకున్న ఆదర్శపుత్రులు గ్రామీణులు.

గ్రామాలలో సూర్యోదయం అవుతుండగా మగవారు కావిళ్ళతో ఆడవాళ్ళు కుండలతో, బిందెలతో చెరువునుంచి, బావినుంచి మంచి నీళ్ళు తెచ్చుకుంటారు. ఆ సమయంలో కూడా ఒకరి యోగక్షేమాలు మరొకరు తెలుసుకుంటారు. ఆ పలకరింపులో ఆత్మీయత ఉట్టి పడుతుంది. ఏ కులం వారైనా, ఏ స్థాయివారైనా బంధుత్వం కలుపుకొని పిలుచుకుంటారు. పొద్దు ఎక్కుతుండగా పశువుల్ని మేపటానికి తోలుకువెళ్ళే సందడిలో కాపర్లు ఉంటారు.

కూలీలు పనులకు వెళ్ళే సమయం అది. జట్లు జట్లుగా గ్రామం నలువైపులా ఉండే పొలాలకు వారు తరలివెళ్తారు. మధ్యాహ్నం పూట గ్రామంలోని వయోవృద్ధులు రచ్చబండ వద్ద చేరి లోకాభిరామాయణం చెప్పుకోవటం పరిపాటి. ఊరు మొదలు ప్రపంచం వరకూ అన్ని విషయాలు అక్కడ చర్చకు వస్తాయి.

పొద్దువాలుతుండగా రైతులు ఇళ్ళకు తిరిగి వస్తారు. ఆలమందలు పరుగుపరుగున తిరుగుముఖం పడతాయి. రాత్రి భోజనాలు అయ్యాక రామమందిరం వద్దో, గుడి వద్దో యువకులు, పెద్దలు చేరి భజనలు చేస్తారు. ఒక్కొక్కప్పుడు పురాణపఠనం ఏర్పాటవుతుంది. మరోసారి తోలు బొమ్మలు మొదలైన వినోద ప్రదర్శన ఉంటుంది.

ప్రశ్నలు :

1. తెలుగునాట పల్లెల్లో ఉదయం వాతావరణం మనోహరంగా ఉంటుంది ఎందుకంటే -

   అ. ఎవరూ వీధుల్లో తిరగక వీధులు ఖాళీగా ఉండటం వల్ల.

   ఆ. ఎవరి పనులు వాళ్ళు చేసుకుంటూ స్త్రీలు పురుషులు ఉండటం వల్ల.

ఇ. అందరూ పనులు చేసుకోకుండా కబుర్లు చెప్పుకుంటుండడం వల్ల.
ఈ. అందరూ యంత్రాలతో పనిచేయించడం వల్ల.

2. పండుగల సమయంలో స్త్రీలు ఎలా ఉంటారు?
   అ. అందరూ ఒక చోట కూడి పోట్లాడుకుంటారు.
   ఆ. ఎంతో సందడితో పనులు చేసుకొంటూ ముగ్గులు పెట్టి ఇళ్లు వాకిళ్ళు అలంకరిస్తారు.
   ఇ. నీళ్ళ కుళాయిల దగ్గర చేరి తగవులు పెట్టుకుంటారు.
   ఈ. కొత్త సినిమా వస్తే వెంటనే చూడాలని ప్రయత్నిస్తారు.

3. పల్లె ప్రజలు ఒకరి విషయాలు ఒకరు తెలుసుకోవటానికి కారణం ఏమిటంటే?
   అ. ఒకరి పట్ల ఒకరికి గల ఆత్మీయత.
   ఆ. అవసరం అయినప్పుడు దెప్పవచ్చని.
   ఇ. వాళ్ళ రహస్యాలు తెలుసుకొని కోర్టుకు వెళ్ళొచ్చని.
   ఈ. పంచాయితీ సభ్యుడుగా ఓటు వేయించుకోవడానికి.

4. గ్రామంలో మగవాళ్ళు, ఆడవాళ్ళు వేటితో నీళ్ళు తెస్తారు?
   అ. గంగాళం, డేగిసా.
   ఆ. చెంబు, గ్లాసు.
   ఇ. కావిడి, బిందెలు.
   ఈ. తపేలా, దాక.

5. పంటలు పండి ధాన్యం ఇంటికి చేరితే -
   అ. ఇళ్ళు అసహ్యంగా తయారవుతాయి.
   ఆ. ఇళ్ళు కళకళలాడతాయి.
   ఇ. ఇళ్ళు ఇరుకుగా తయారవుతాయి.
   ఈ. ఇళ్ళు మేడలవుతాయి.

6. గ్రామస్థులలో కులం, స్థాయి భేదాలున్నా -
   అ. పెళ్ళి సంబంధాలు చేసుకుంటారు.

ఆ. బంధుత్వ వాచకాలతో పిలుచుకుంటారు.
ఇ. ఒకరినొకరు ద్వేషించుకుంటారు.
ఈ. అసలు వాటి జోలికే వెళ్ళరు.

7. రచ్చబండ దగ్గర మాట్లాడుకునే విషయాలు -
అ. భార్యాభర్తల పోట్లాటలు.
ఆ. అన్నదమ్ముల తగాదాలు.
ఇ. పంచాయితీ మొదలు ప్రపంచం వరకు.
ఈ. అమ్మలక్కల వ్యవహారాలు.

8. `యోగక్షేమాలు' అంటే -
అ. యోగాసనాలు.
ఆ. యోగగవాక్షలు.
ఇ. మంచిచెడ్డలు.
ఈ. పిచ్చాపాటి.

IX. తెలుగువారు సంవత్సరం పొడుగునా పండుగలూ-పబ్బాలు, నోములూ- వ్రతాలు చేసుకుంటారు. ఇవన్నీ తెలుగు ప్రజల జీవన విధానంలో ముఖ్య భాగంగా ఉన్నాయి.

ఈ పండుగలు అనేక రకాలు. కొన్ని పురాణాలకు, ఇతిహాసాలకు సంబంధించినవి. కొన్ని రుతు సంబంధమైనవి. అయితే మరికొన్ని మత సంబంధమైనవి. పండుగలలో కొన్నిటిని అందరూ జరుపుకుంటారు. కొన్ని వర్గాలు మాత్రమే జరుపుకునే పండగలు కొన్ని ఉన్నాయి. స్త్రీలకు మాత్రమే సంబంధించిన పండుగలు కొన్ని ఉన్నాయి.

పండుగలు ప్రతి కుటుంబంలోను కష్టాలను మరిపించి కొత్త ఉత్సాహాన్ని కలిగిస్తాయి. ఇవి ఆధ్యాత్మిక చింతనను సాటి మానవుల పట్ల స్నేహభావాన్ని పెంపొందిస్తాయి. ఇప్పుడు కొన్ని పండుగల గురించి తెలుసుకుందాం.

ఉగాది: తెలుగువారి ముఖ్యమైన పండుగలలో ఉగాది మొదటిది. తెలుగు నెలలలో చైత్రం మొదటి నెల. పూర్ణిమనాడు చిత్రా నక్షత్రం ఉండే నెల చైత్రం. ఈ పండుగనాడు మామిడితోరణాలతో ఇంటి గుమ్మాలు అలంకరిస్తారు. కుటుంబంలోని వారంతా తలంటుకొని, కొత్త బట్టలు కట్టుకొని ఎంతో ఆనందంగా ఉంటారు. ఆనాడు

పిండివంటలు చేసుకుంటారు. ముందుగా ఉగాది పచ్చడి తింటారు. వేపపూవు, మామిడికాయ ముక్కలు, కొత్త చింతపండు పులుసు, కొత్త బెల్లం, అరటిపళ్ళతో, కొబ్బరి ముక్కలతో దీన్ని చేస్తారు. కొన్ని చోట్ల గసగసాలు, పుష్పాలు కూడా కలుపుతారు. ఆరోగ్యరీత్యా ఈ పచ్చడి చాలా మంచి గుణం ఇస్తుంది. మధ్యాహ్నం `పంచాంగ శ్రవణం' జరుగుతుంది. సంవత్సరంలో రానున్న గోచారఫలం, వర్షస్థితి, పంటలు మొదలైన విశేషాలు దీనిలో తెలుస్తాయి.

ఉగాదినాడే వసంతనవరాత్రులు ప్రారంభమవుతాయి.

శ్రీరామనవమి: శ్రీరాముడు విష్ణుమూర్తి అవతారం. చైత్ర శుద్ధ నవమి పునర్వసు నాలుగో పాదంలో కౌసల్య గర్భాన రాముడు జన్మించాడు. రాముడి జన్మదినమే శ్రీరామనవమి. తెలుగువారి భద్రాద్రి రాముడు అత్యంత ప్రీతి పాత్రుడు. అందుచేతనే తెలుగు నాట సామూహికంగా జరిగే ఉత్సవాలలో `శ్రీరామనవమి' ముఖ్యమైంది.

భద్రాచలంలో `సీతారామకల్యాణం' మహావైభవంగా జరుగుతుంది. తెలుగు దేశంలో ప్రతి పల్లెలోను, ప్రతిపట్టణంలోను పెద్ద పందిర్లు వేసి తొమ్మిది రోజుల పాటు రామనవమి ఉత్సవాలు జరుపుతారు. పూజలతో పాటు ప్రతిరాత్రి భజనలు, హరికథలు, సంగీతం, నృత్యం, నాటకాలు ఏర్పాటు చేస్తారు. చివరి రోజున పేదలకు అన్నదానం ఉంటుంది.

ఇళ్ళలో సీతారాములను పూజించి, పానకం, వడపప్పు ప్రసాదం స్వీకరిస్తారు. భక్తులు `రామకోటి' రాసి ఈనాడు భద్రాచలంలో రాముని సన్నిధికి చేర్చటం పరిపాటి.

జన్మాష్టమి: శ్రావణ బహుళ అష్టమి నాడు విష్ణుమూర్తి దేవకి గర్భాన శ్రీకృష్ణుడుగా అవతరించాడు. ఆనాడు తెలుగు ప్రాంతంలో జన్మాష్టమి పండుగ చేసుకుంటారు. ముఖ్యంగా వైష్ణవులు ఎక్కువ భక్తి శ్రద్ధలతో ఈ నాడు పూజాదులు జరుపుతారు. పల్లె ప్రజలు కృష్ణాష్టమిని ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. సాయంత్రం శ్రీకృష్ణుని విగ్రహం ఊరేగించి `ఉట్లుపందె' వేడుకలు ఏర్పాటు చేస్తారు.

ప్రశ్నలు :

1. పండుగలు ప్రజల జీవన విధానంలో ముఖ్య భాగాలు అందువల్ల -

   అ. అవి వారి బాధలకు ప్రతిబింబాలు.

   ఆ. వారి చిత్త వృత్తులకు ప్రతిబింబాలు.

   ఇ. వారి సంస్కృతికి ప్రతిబింబాలు.

   ఈ. వారి దుబారాకు ప్రతిబింబాలు.

2. పండుగలు - పబ్బాలు వేటిని పెంపొందిస్తాయి?
   అ. పండుగలు ప్రజలలో అంతఃకలహాలను ద్వేషాలను.
   ఆ. ప్రజల చేత శక్తికి మించిన ఖర్చులు.
   ఇ. ప్రజలలో ఈర్ష్యా ద్వేషాలు.
   ఈ. ప్రజలలో ఆధ్యాత్మిక చింతన మానవుల పట్ల సహృదయం.

3. ఉగాది తర్వాత వచ్చే పూర్ణిమనాడు చంద్రుడు ____________లో ఉంటాడు.
   అ. పుష్యమీ నక్షత్రం.
   ఆ. చిత్రా నక్షత్రం.
   ఇ. భరణీ నక్షత్రం.
   ఈ. రేవతి.

4. పండుగ రోజులలో వాకిళ్ళను -
   అ. దీపాలతో అలంకరిస్తారు.
   ఆ. రంగులతో అలంకరిస్తారు.
   ఇ. బొమ్మలతో అలంకరిస్తారు.
   ఈ. తోరణాలు కట్టి అలంకరిస్తారు.

5. శ్రీరామనవమి జరుపబడే రోజు -
   అ. సీతారాముల పెళ్ళి రోజు.
   ఆ. సీతారాముల పట్టాభిషేకం రోజు.
   ఇ. రాముడు రావణుని చంపిన రోజు.
   ఈ. రాముడు పుట్టిన రోజు.

6. ఉగాదిని ప్రజలు ఏ విధంగా జరుపుకుంటారు?
   అ. ప్రతి ఒక్కరూ కొత్త బట్టలు కట్టుకొని మాంసాహారం తింటారు.
   ఆ. పానకం, చలిమిడి, వడపప్పు తింటారు.
   ఇ. తలంటుకొని కొత్త బట్టలు కట్టుకొని, ఉగాది పచ్చడి తింటారు.
   ఈ. కొత్త బట్టలు కట్టుకొని ఉట్ల పందేలు వేసుకుంటారు.

7. ఉగాది పచ్చడిలో కలిపే పదార్థాలు -
   అ. వేప పువ్వు, గసగసాలు, పప్పులు, మామిడికాయ ముక్కలు.
   ఆ. కొబ్బరి ముక్కలు, గసగసాలు, చింతకాయలు.
   ఇ. గసగసాలు, వేపఆకు, అరటిపళ్లు.
   ఈ. మామిడి ముక్కలు, కొత్తబెల్లం, కొత్తచింతపండు రసం, వేపపూవు.

8. `రామకోటి' అంటే అర్థం -
   అ. వ్య క్తి పేరు.
   ఆ. రామ అని కోటిసార్లు రాయడం.
   ఇ. పుస్తకంలో భాగం.
   ఈ. కోటి రాముళ్లు.

X. భారతదేశంలో గ్రామసీమలు ప్రకృతి సౌందర్యానికి ప్రశాంత వాతావరణానికి ఆట-పట్టుగా అలరారుతున్నాయి. ప్రాచీనకాలం నుంచి ఈనాటి వరకు జనపదాలే అధికంగా ఉన్నాయి. వ్యవసాయాన్ని స్వీకరించి భూమిని సస్యశ్యామలం చేసి రైతులు జనపదాలను అన్నపూర్ణకు పుట్టినిల్లుగా మార్చారు. ప్రభువులు, రాజోద్యోగులు, దౌత్యాధికారులు, వ్యాపారవేత్తలు మొదలైనవారు తమ నివాసాలుగా చేసుకొని నగరాలను అభివృద్ధిపరిచారు. అయినప్పటికీ అనాదిగా జనపదాల సంఖ్యే ఎక్కువ. జనసాంద్రతలోను, విస్తీర్ణంలోను అయిదింట నాలుగువంతులు గ్రామీణ ప్రాంతాలు ఆక్రమించి ఉన్నాయి.

ప్రాచీనకాలంలో కూడా నగరవాసులు ప్రశాంతజీవనం కోరుకున్నప్పుడు జన పదాలకు తరలి వెళ్ళేవారు. నాడే కాక నేడు కూడా ప్రశాంతత పల్లె పట్టులలో కానవస్తుంది.

అనాదినుంచి భారతదేశంలో గ్రామవ్యవస్థ సుస్థిరంగా నిలచి ఉంది. ప్రాచీనమైన ఈ వ్యవస్థే దేశ సౌభాగ్యానికి పట్టుకొమ్మగా వర్ధిల్లింది. భూమిని బాగుచేసుకొని వ్యవసాయానుకూలం చేసుకొని పంటలు పండించుకొన్నవారే వాటిపై హక్కు పొందారు. వ్యవసాయానుకూలత కోసం సామూహికంగా కృషిచేశారు. ఈ బృందం నివసించే చోటు క్రమంగా గ్రామంగా రూపుదాల్చింది. గ్రామమంతా ఒక సంఘంగాను, గ్రామ మడికట్టులోని భూమిమీద హక్కు గ్రామస్థులందరికీ ఉండేది. భూమిమీద సామూహికాధిపత్యం ఉండేదని జైమిని సూత్రంలో ఆరో అధ్యాయం నిరూపిస్తోంది.

ప్రాచీనకాలంలో అడవులను నరికివేసి జనావాసాలు ఏర్పరచుకొన్నారు. సమతలంగా ఉండే మధ్యప్రదేశంలో సమూహంలోని వారంతా ఇళ్ళు కట్టుకొన్నారు. చుట్టూ కొంత స్థలం వదలి పెట్టేవారు. పశువులు తిరగటానికి, ముందు ముందు కొన్ని ఇళ్ళు కట్టుకొనేందుకు ఇతర అవసరాలకు ఈ స్థలం ఉపకరించేది. మధ్యప్రదేశాన్ని `గ్రామనత్తం' లేక `గ్రామ కంఠం' అని వ్యవహరించేవారు.

రైతులు పంటలో కొంత భాగం ప్రభువుకు చెల్లించే ఆచారం ఉండేది. అదే రాజభాగం. ఈనాడు దానిని `శిస్తు' అని అంటున్నారు. ప్రతి గ్రామానికి ఒక అధికారి, కొన్ని గ్రామాలకు కలిపి ఒక పెద్ద అధికారి `గోపుడు', వారిపైన స్థానికుడు, ఆ తరువాత ప్రాదేశికుడు ఉండేవారు. మౌర్య సామ్రాజ్య కాలంలో ఈ వ్యవస్థ సక్రమమైన రూపం దాల్చింది.

గ్రామ వ్యవస్థ చిరకాలంనుంచీ చక్కగా పని చేయడం ముదావహమైన విషయం. గ్రామ సంఘాలకు భారతదేశం పుట్టినిల్లు. దేశంలో అరాచక పరిస్థితులు ఏర్పడిన కాలంలో సైతం స్వపరిపాలనాధికారం వహించి ఈ గ్రామ సంఘాలు శతాబ్దాలుగా సహస్రాబ్దాలుగా శాంతి భద్రతలను కాపాడు కోగలిగాయి.

ప్రశ్నలు :

1. ప్రాచీనకాలంనుంచీ ప్రపంచంలో పల్లెలు ఎలా ఉండేవి?
   అ. సస్యశ్యామలమై, సుసంపన్న మై అన్నపూర్ణలుగా ఉండేవి.
   ఆ. పట్టణాలకంటే తక్కువగా ఉండేవి.
   ఇ. రాజోద్యోగులకు, దౌత్యాధికారులకు నిలయాలుగా ఉండేవి.
   ఈ. పట్టణాల మీద వ్యవసాయాభివృద్ధి కోసం ఆధారపడి ఉండేవి.

2. జనం వ్యవసాయం నేర్చుకోవటంవల్ల కలిగిన ఫలితం -
   అ. గ్రామీణ జీవన ప్రారంభానికి దోహదం చేస్తుంది.
   ఆ. పట్టణాలలో వ్యాపారాన్ని అభివృద్ధిచేసింది.
   ఇ. రాజకీయంగా అభివృద్ధిచెందడానికి దోహదం చేసింది.
   ఈ. రైతులకు ప్రశాంతత లేకుండా పోయింది.

3. `గ్రామకంఠం' అంటే-
   అ. ఊరి సరిహద్దు ప్రాంతాలు.
   ఆ. ప్రాచీనులు గ్రామం ఏర్పరచుకొన్న స్థలం.

ఇ. మరణించినవారి అంత్యక్రియలు చేసే స్థలం.
ఈ. పశువులు మేపే కొండప్రాంతం.

4. పట్టణాలను ఎవరు అభివృద్ధి చేశారు?
అ. రాజోద్యోగులు, రైతులు, పల్లె ప్రజలు.
ఆ. వర్తకులు, పరిపాలకులు, దౌత్యాధికారులు.
ఇ. రైతులు, బ్రాహ్మణులు, రాజులు, సైనికులు.
ఈ. బ్రాహ్మణులు, రాజులు, మంత్రులు, స్త్రీలు.

5. ప్రాచీన గ్రామీణ వ్యవస్థలోని రాజు భాగం -
అ. ఈనాడు భూమి పన్నుగా మారింది.
ఆ. ఆనాడు అమ్మకం పన్నుగా మారింది.
ఇ. ఈనాడు ఇంటి పన్నుగా మారింది.
ఈ. ఈనాడు ఆదాయం పన్నుగా మారింది.

5. ప్రశాంతత కావలన్నప్పుడు నగరవాసులు -
అ. గానసభలు మొదలైనవి ఏర్పాటు చేసేవారు.
ఆ. సంగీత సాహిత్య సభలు ఏర్పాటు చేసేవారు.
ఇ. పల్లెటూళ్ళకు తరలి వెళ్ళి ఆనందించేవారు.
ఈ. రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనేవారు.

7. ఊరు చుట్టూ వదలిన భూమి ఇలా ఉపయోగపడేది -
అ. మరణించిన ప్రజల అంత్యక్రియలకు.
ఆ. రక్షణకోసం కందకం తవ్వడానికి.
ఇ. కొత్తగా ఇళ్ళు కట్టుకోవడానికి పశువులు తిరగటానికి.
ఈ. యుద్ధ విద్యలు నేర్చుకోడానికి.

8. దేశంలో అరాచక పరిస్థితి ఏర్పడితే -
అ. గ్రామ స్వపరిపాలన శాంతి భద్రతలను కాపాడుతుంది.
ఆ. గ్రామంలో ఆరాచకం ఏర్పడుతుంది.
ఇ. గ్రామాలు నాశనం అవుతాయి.
ఈ. గ్రామీణులు చక్కబెట్టేవారు.

XI. హాస్యానికి కూడా మానవునికి ఉన్నంత చరిత్ర ఉంది. ఆదిమానవుడు కూడా తన అనుభూతికి అందిన విధంగా నవ్వును అనుభవించి ఉంటాడు. మానవుని ఆలోచనాశక్తి అధికమైనకొద్దీ హాస్యం మీద అభిలాష పెరిగి ఉంటుంది. దానికోసం అన్వేషించడం ప్రారంభించి ఉంటాడు. నవ్వించగలవారెవరు? అనే ప్రశ్నలోనుంచే హాస్యకారులు బయలుదేరి ఉంటారు.

అలాంటి వారిలో ముఖ్యులు విదూషకులు. వీరు రాచమర్యాదలతో జీవించగలిగారు.

రాజుల పెదవుల మీద మందహాసం చిందించడం మాత్రమేకాక అవసరం వచ్చినపుడు వారిని మందలించే తాహతు కూడా సంపాదించుకోగలిగారు. మన తెలుగుదేశంలో హాస్యకారులు అనేకరకాలుగా ఉన్నారు. పగటివేషగాళ్ళ వద్దనుంచి జుట్టు పోలిగాడు, బంగారక్కల వరకు ఎందరో ఉన్నారు. కొన్ని కొన్ని నాటకాలలో హాస్యాన్ని చిందించే వంతగాళ్ళు ఉంటూ వచ్చారు. `కేతిగాడి' హాస్యం కోసం ప్రజలు విరగబడతారు. `మొద్దబ్బాయి' హాస్యం చూసి మురిసిపోతుంటారు. నవ్వించడానికి నానా విధాలుగా ప్రయత్నాలు జరుగుతూ ఉంటాయి.

క్రమంగా హాస్య పాత్రలు నాటకాలలోకి పాకాయి. తర్వాత సినిమాలలో చేరాయి. ఎంతమంచి నాటకమైనా హాస్య భూమిక లేనిదే రక్తి కట్టదనే భయం ఏర్పడింది నటులలో. అందువల్ల హాస్యం మీద అభిరుచి ప్రజలలో పెరిగింది.

హాస్యం కోసం రచన చెయ్యడమనేది ఆధునికంగా చేపట్టిన కళ. ఇది ప్రహసనం అనే పేరుతో వెలువడింది. దీనిని తెలుగు సాహిత్యంలో ప్రవేశపెట్టినవారు వీరేశలింగంపంతులుగారు. నవలలకూ, వ్యాసాలకూ అనువాదాలకూ, పత్రికా రచనకు ఒరవడి దిద్దిన ఆయనే ప్రహసనాలకు కూడా మొదటివారు. అయితే ఈ హాస్య రచనల మీద ఈ ఆసక్తి కలగడానికి ఇంగ్లీషు భాషలో ఉన్న `రెసిటేషన్ నాటకాలే' కారణం. ఏమైనప్పటికీ ప్రహసన రచనకు మొదటగా పూనుకున్న పుణ్యాత్ములు పంతులుగారు. సాంఘిక దురాచారాలను తూర్పారపట్టటానికి సంస్కరణాభిలాషి అయిన పంతులకు ప్రహసనం ఒక సాధనంగా లభించింది. అయితే హాస్యానికి ప్రాధాన్యం ఇచ్చి సాహిత్యపు విలువలు తగ్గించడం జరగలేదు. పైపెచ్చు చక్కని సామెతలతో మంచి భాషతో వీటిని నడిపారు.

వీరు రాసిన ప్రహసనాలను `హాస్య సంజీవని' అనే పేరుతో మూడు భాగాలుగా ముద్రించారు. వీరు మొత్తం నలభైనాలుగు ప్రహసనాలు రాశారు. వాటిలో ఇంగ్లీషు అనువాదాలు కూడా కొన్ని ఉన్నాయి.

వీరేశలింగంగారు చాల నాటకాలు రాశారు. వీరి ప్రహసనాలు ఆ రోజుల్లో తరచు ప్రదర్శించబడుతూ బహుళ ప్రచారాన్ని పొందగలిగాయి. పంతుల ప్రహసనాలను ప్రదర్శించడానికి కాలేజీ విద్యార్థులు ఎంతో ఉత్సాహపడ్డారు. మొత్తం మీద ఈ ప్రహసనాలు ఆంధ్రదేశంలో నవ్వుల పంటలు పండించాయి.

ప్రశ్నలు :

1. తెలుగుదేశంలో పలురకాలవారు ఎవరున్నారు?
   అ. హాస్యగాళ్ళు ఉన్నారు.
   ఆ. ఆటగాళ్ళు ఉన్నారు.
   ఇ. తోలుబొమ్మలాటలవాళ్ళున్నారు.
   ఈ. నాట్యశాల యజమానులు.

2. రాజాస్థానంలో విదూషకుల పని -
   అ. విదేశీయులను నవ్వించడం.
   ఆ. సభలో అల్లరి చేయడం.
   ఇ. రాజులకు మానసిక ఒత్తిడి తగ్గించడం.
   ఈ. ప్రజల్ని అవమానించడం.

3. మానవునిలో ఆలోచనా శక్తితో పాటు ఏమి పెరిగింది?
   అ. హాస్యం.
   ఆ. విలోమంగా ఆసక్తి.
   ఇ. ఈర్ష్యాద్వేషాలు.
   ఈ. కళలలో ఆసక్తి.

4. తెలుగులో ప్రహసనాలు మొదటగా రాసింది ఎవరు?
   అ. చంపూ కావ్యకర్తలు.
   ఆ. సంఘసంస్కర్తలు.
   ఇ. నాటక కర్తలు.
   ఈ. హరికథకులు.

5. వీరేశలింగంగారికి హాస్య రచన చేయటానికి మూలం -
   అ. సంస్కృతనాటకాల ప్రభావం.
   ఆ. మరాఠీ నాటకాల ప్రదర్శన.
   ఇ. ఇంగ్లీషు నాటకాల అనువాదం.
   ఈ. హిందీ నాటకాల రచన.

6. ప్రహసనాలు రాయటంలో వీరేశలింగం ఉద్దేశం -
   అ. ప్రదర్శింపజేసి సంఘసంస్కరణ చేయడం.
   ఆ. దేశభక్తిని ప్రబోధించాలని.
   ఇ. హాస్యానికి గౌరవం కల్పించాలని.
   ఈ. అందరిచేత గొప్పవాడనిపించుకోవాలని.

7. నాటకంలో రక్తి కట్టించాల్సింది ఏమిటి?
   అ. ముగ్ధభూమిక.
   ఆ. హాస్య భూమిక.
   ఇ. బీభత్స భూమిక.
   ఈ. భయానక భూమిక.

8. `ప్రహసనం' అంటే-
   అ. హాస్యం ప్రధానంగా గల సాహిత్య ప్రక్రియ.
   ఆ. శృంగారం ప్రధానంగా గల సాహిత్య ప్రక్రియ.
   ఇ. యుద్ధలు వర్ణనగల ప్రక్రియ.
   ఈ. తోలు బొమ్మలాటలో హాస్యం.

XII. మాక్లే దుర్గం రైలుస్టేషను గుంతకల్లు నుంచి బెంగుళూరుకు పోయే దారిలో నాల్గు స్టేషన్‌లకు ఇవతల ఉంది. ప్లాటుఫారం కన్నా రైలుస్టేషనుకు పది గజాలు ఎక్కి వెళ్ళాలి. రైలు రోడ్డు ప్రక్కనే పెద్దకొండ ఉంది. దాని నిండా చెట్లూ - చేమలూ, రాళ్ళూ - రప్పలూ ఉన్నాయి. అప్పుడప్పుడు రాత్రిపూట సివంగులు స్టేషనులోకి వస్తుంటాయి. స్టేషనుకి వెనుక పెద్ద లోయ, ఆవలివైపు ఉన్నకొండ మీద పెద్ద సౌధం ఉంది. ఈ లోయలో రెండు, మూడు వాగులున్నాయి.

మాక్లే దుర్గం స్టేషను చాలా చిన్నది. అందులో ఒక చిన్న అంగడి ఉంది. రైళ్ళు వచ్చి పోయే వేళల్లో తెరచి ఉంటుంది. అంగడి తెరచినప్పుడల్లా అక్కడ ఒక కుక్క ప్రత్యక్షమవుతుంది. అంగడి ఎత్తుగా ఉంటుంది. కుక్క తన చూపు అంగడిలోని పళ్ళెంలోని మిఠాయి మీదపడే అంత సమరేఖలో నిలబడి ఊర్ధ్వదృష్టితో తపస్సు చేస్తుంది. అంగడి సర్దేటప్పుడైనా, ఎవడైనా కొనుక్కొనేటప్పుడైనా ఒక చిన్నముక్క జారి పడుతుందేమో అని ఎదురు చూస్తుంటుంది. వారానికో పదిరోజులకో కాని ఒక ముక్క జారి పడదు. లేదా పది రోజుల కిందట చేసిన పకోడీని కొనుక్కున్నవాడు చద్దివాసన

వేసి పారేస్తే కుక్క దానిని ముందుపళ్ళతో నొక్కి అంగుట్లోకి పోవటానికి రెండు గతుకులు గతికి మింగబోయి కక్కుతుంది. రైలు వెళ్ళిపోగానే అంగడివాడు మూసేస్తాడు తన దుకాణం.

ప్రశ్నలు :

1. మాక్లే అనే
   అ. దుర్గ .
   ఆ. ఒక దుర్గ ద్వారం.
   ఇ. ఒక దుర్గం పేరు.
   ఈ. ఒక దేవాలయం.

2. ప్లాట్‌ఫారం కంటే స్టేషను ఎంత ఎత్తున ఉంది -
   అ. 100 గజాలు.
   ఆ. 100 మీటర్లు.
   ఇ. 10 మీటర్లు.
   ఈ. 10 గజాలు.

3. లోయకు అవతల ఉన్న కొండ మీద ఏముంది?
   అ. పెద్ద సౌధం.
   ఆ. పెద్ద దుర్గం.
   ఇ. పెద్ద లోయ.
   ఈ. పెద్ద దేవళం.

4. రైళ్ళు వచ్చి పోయే వేళకూ స్టేషనులో తెరిచి ఉండేది -
   అ. స్టేషను.
   ఆ. రైల్వేగేటు.
   ఇ. ఒక చిన్న అంగడి.
   ఈ. స్టేషన్ మాస్టర్ గది.

5. అంగడి తెరవగానే ప్రత్యక్షమయ్యేది ఏది?
   అ. అంగడివాడు.
   ఆ. ప్రయాణీకుడు.

ఇ. రైల్వే పోర్టర్లు.
ఈ. ఒక కుక్క.

6. కుక్క రెండు కాళ్ళమీద నిలబడి ఊర్ధ్వ దృష్టితో తపస్సుచేయడానికి కారణం -
అ. ఒక చిన్న మిఠాయి ముక్క దొరుకుతుందేమోనని.
ఆ. మోక్షం కోసం.
ఇ. యోగం అలవాటై.
ఈ. సర్కస్‌లో అలవాటు చొప్పున.

7. కొనుక్కొన్నవాడు పకోడీలు ఎందుకు పారవేస్తాడు?
అ. పారవేయడు.
ఆ. చద్దివాసన వేసి.
ఇ. రైలు వచ్చేయడం వల్ల.
ఈ. చేయి జారిపోవడంవల్ల.

8. `ఊర్ధ్వ దృష్టి' అంటే -
అ. సూటిగా చూడటం.
ఆ. పైకి చూడటం.
ఇ. పక్క చూపు.
ఈ. కింది చూపు.

XIII. నాయనలారా! దయ్యాలు లేవు. మన బుద్ధులే దయ్యాలు. విద్య, సత్సహవాసం, దైవభక్తి, జ్ఞానంచేత ఈ దయ్యాలు వదలిపోవాలి. అంతేకాని మంత్రించిన మినపగింజలు, చీపురుకట్టలు, పాతచెప్పులచేత వదిలిపోవు. పిశాచాలు, బ్రహ్మరాక్షసులు లోకంలోనే ఉన్నారు. విద్య నేర్చుకొని న్యాయమైన జీవనోపాధిని సంపాదించుకోక, కనబడిన వారినెల్లా ఆశ్రయించి స్తోత్ర పాఠాలు చేసి, యాచించి పొట్టపోసుకొంటూ ఒకచోటనైనా కాలు నిలువక వెర్రి కుక్కల్లాగా తిరిగే మనుషులే భూతాలు. ఉచితానుచితాలు లేక, పట్టిన పట్టు విడువక, పరుల శ్రేయస్సును చూసి సహించలేక ఎంతసేపు ఉదర పోషణార్థమై దేవులాడుతూ, హద్దుమీరి ఆత్మ స్తోత్రాలు చేసుకొంటూ, కవులను, పండితులను, గాయకులను నిష్కారణంగా దూషిస్తూ పరిపాలించే ప్రభువుల గురించి పతివ్రతల గురించి లేని పోని తుచ్ఛ ప్రసంగాలు చేస్తూ కాలక్షేపం చేసేవారే పిశాచాలు. నీతి, పరోపకారం, ఇంద్రియనిగ్రహం,

అహంభావనిరసన, బ్రహ్మజ్ఞాన సంపాదనల కోసం పాటుపడకుండా ఐహిక లంపటులై, ఆశాపాశబద్ధులై, దుష్ప్రవర్తనాసక్తులై, పరాపకారతత్పరులై, గ్రామ్య సుఖాసక్తులై, ప్రబల గర్వోన్నతులై ఒళ్లు తెలియక తిరిగేవారే బ్రహ్మరాక్షసులు. వీరిని మించిన దయ్యాలు ఈ లోకంలో లేవు అని జంఘాలశాస్త్రి ప్రవచించారు.

అంతట వాణీదాసుడు లేచి ఈ విధంగా చెప్పాడు. లేనివాటికి సిద్ధాంతంగా చెప్పటం ఎక్కువ సాహసం. సృష్టి అనంతం. దానిలో వింతలు అనిర్వచనీయాలు, అవాఙ్మానసగోచరాలు. మన బుద్ధికందని అంశం మిథ్య అనరాదు. ప్రపంచంలో అసంఖ్యాక జీవులున్నాయి. అవయవాలు లేని జంతువులున్నాయి. చలనమే లేని జంతువులున్నాయి. అటువంటప్పుడు శరీరం లేని జంతువులు మాత్రం ఎందుకు ఉండగూడదు? గాలిలో ఉన్న జీవులన్నింటిని మనం చూస్తున్నామా? చూడలేని కారణంగా లేవంటున్నామా? నిశ్శరీరాలైన శక్తులు ఉన్నా ఉండవచ్చు. ఇంత అనల్ప కల్పన చేసిన భగవంతుడు వానిని మాత్రం చేయలేడని, చేయలేదని ఏవిధంగా చెప్పగలం? అవియే దయ్యాలు గాని అవి మనలను బాధించేవి గావు.

ప్రశ్నలు :

1. నిజానికి దయ్యాలనేవి -
   అ. ఉన్నాయి.
   ఆ. లేనేలేవు.
   ఇ. మన బుద్ధులే.
   ఈ. అవి క్షుద్రశక్తులు గల ప్రేతాత్మలు.

2. పిశాచాలు, బ్రహ్మరాక్షసులు ఎక్కడ ఉన్నారు?
   అ. మర్రిచెట్టుమీద.
   ఆ. ఈ లోకంలోనే.
   ఇ. పాతాళలోకంలో.
   ఈ. స్మశానాలలో.

3. ఇతరులను ఆశ్రయించి స్తోత్ర పాఠాలలో పొట్ట పోసుకొనేవాడు ఎవరు?
   అ. యాచకులు.
   ఆ. వందిమాగధులు.
   ఇ. రాజకీయనాయకులు.
   ఈ. భూతాలు.

4. ఉదరపోషణార్థం ఇతరులను దూషిస్తూ తుచ్ఛ ప్రసంగాలు చేసేవారు -
   అ. బతుకుతెరువు తెలిసినవారు.
   ఆ. పిశాచాలు.
   ఇ. వేషగాండ్రు.
   ఈ. మహానుభావులు.

5. బ్రహ్మరాక్షసులు ఎవరంటే?
   అ. నీతికై పాటు పడేవారు.
   ఆ. బ్రహ్మజ్ఞాన సంపాదన చేసేవారు.
   ఇ. గ్రామ్య సుఖాసక్తులై తిరిగేవారు.
   ఈ. పరోపకారం చేయనివారు.

6. దయ్యాలు లేవని చెప్పటం -
   అ. సిద్ధాంతం.
   ఆ. అబద్ధం.
   ఇ. నిజం.
   ఈ. మిక్కిలి సాహసం.

7. సృష్టిలోని వింతలు -
   అ. పరిమితాలు.
   ఆ. అనిర్వచనీయాలు.
   ఇ. విశేషం లేనివి.
   ఈ. మన బుద్ధికి అందేవి.

8. `పరాపకార తత్పరత' అంటే-
   అ. ఇతరులకు ఉపకారం చేయాలనే భావన.
   ఆ. ఇతరులకు చెడ్డ చేయాలనే భావన.
   ఇ. ఇతరులకు కారం అందించాలనే భావన.
   ఈ. తరువాత అపకారం చేద్దామనే భావన.

XIV. తేనెటీగల గురించి మనకు తెలియని ఎన్నో విచిత్రాలు ఉన్నాయి. తేనెటీగ తోకతో కుట్టే కీటకాల జాతికి చెందుతుంది. అవి నివాసముండే తేనెపట్టులో వందలు, వేలకొలది ఈగలుంటాయి. వాటిలో రాణి ఈగది అగ్రాసనం. దాన్తోపాటు కొన్ని మగ ఈగలు మిగిలిన కూలి ఈగలు ఉంటాయి. మగ ఈగలు సోమరిపోతులు. పని చెయ్యవు. రాణి ఈగతో సంపర్కానికి ఇవి పనికి వస్తాయి. పువ్వు నుంచి పువ్వుకు వెళ్ళి మకరందాన్ని తెచ్చి తేనెపట్టులో శ్రద్ధగా ఏర్పరచిన గదుల్లో ఉంచే బాధ్యత కూలి ఈగల్ది. సంతానాన్ని వృద్ధిచేసే బాధ్యత రాణి ఈగది. చిత్రమేమిటంటే తేనెపట్టులో కూలి ఈగలు, మగ ఈగలు, రాణి ఈగలు పుట్టి పెరగటానికి గదులు ప్రత్యేకంగా కేటాయించబడి ఉంటాయి. ఏ గదుల్లో ఏ ఈగలు ఉద్భవించాలో ముందుగానే గుర్తించిన రాణి ఈగ ఎటువంటి పొరపాటు చెయ్యకుండా ఆయా గదుల్లో, ఆయా ఈగలకు సంబంధించిన గుడ్లు పెడుతుంది. ఆ గుడ్లనుంచి పుట్టిన చిన్ని కీటకాలకు ఆహారం పెట్టేటప్పుడు కూలి ఈగలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాయి. ఒక ప్రత్యేక ఆహారం అందించగా కొన్ని లార్వాలు రాణి ఈగలుగా ఉద్భవిస్తాయి. ముందుగా బయట వచ్చిన చిన్నరాణి ఈగ బయటికి రానున్న రాణి ఈగ పిల్లల్ని కుట్టి చంపేస్తుంది. రాణి ఈగ పెరిగి పెద్దదైతే - కూలీఈగ కొన్ని కొత్త రాణి ఈగ చెంత చేరిపోవటం మరి కొన్ని పాతరాణి ఈగకే మద్దతు ప్రకటించటం జరుగుతుంది. అప్పుడు కొత్తరాణి ఈగగాని పాతరాణి ఈగగాని తేనెపట్టును విడిచి తన బలగంతో వేరొక ప్రదేశానికి తరలి వెళ్ళిపోవటం జరుగుతుంది. అక్కడ మరొక్క గూడును నిర్మించుకొని జీవనం సాగిస్తాయి.

తేనెటీగలు సైగల్తో, సంకేతాల్తో సంభాషించుకుంటాయి. అది ఎగురుతూ చేసే విన్యాసం మకరందపు పుష్పాలున్న దిక్కును, దాని లయ దూరాన్ని సూచిస్తుంది. ఇతర ఈగలు అది గమనించి, తమ కార్యక్రమానికి ఉపక్రమిస్తాయి.

అసలు ఈగలు తేనె ఎలా తయారు చేస్తాయి? ఎన్నుకున్న మంచి పూల మకరందాన్ని నోటినిండా జుర్రుకొని తేనెపట్టుకు తిరిగి చేర్తాయి. వాటి లాలాజలంతో కలిసిన మకరందం జారుడు గుణాన్ని కోల్పోతుంది. దాన్ని అవి గదుల్లో నింపేస్తాయి. తర్వాత కొన్నాళ్ళు జుయ్‌మంటూ నిరంతరంగా తమరెక్కల్తో వాటికి గాలిని విసరటం ప్రారంభిస్తాయి. అప్పుడు ఆ మకరందం చిక్కబడి తేనెగా మారుతుంది. శత్రువు తమ ఆహారమైన తేనెను దొంగిలించటానికి వచ్చినప్పుడు కొన్ని దాడి చేస్తాయి. మరికొన్ని శత్రువుకు తేనె దక్కకుండా చేయాలనే తలంపుతో తేనెనంతా హడావిడిగా తాగటానికి ఉపక్రమిస్తాయి. ఈ ప్రయత్నంలో కడుపుబ్బ తాగి ఎగరలేకపోవటం, ఒక్కోసారి కడుపు పగిలి మరణించటం గూడా జరుగుతుంది పాపం. తేనెటీగలన్నీ కుడతాయనుకుంటున్నారా? మగ ఈగలకు కుట్టటం చేతకాదు. కుట్టటానికి వీలైన ఏర్పాటు దాని శరీరనిర్మాణంలో లేదు. పని చెయ్యని మొద్దులని మగ ఈగల్ని కొన్నిటిని అప్పుడప్పుడూ కూలి ఈగలు కుట్టి చంపివేస్తుంటాయి.

ప్రశ్నలు :

1. సంతానాన్ని వృద్ధి చేసే బాధ్యత ఎవరిది?
   అ. మగ ఈగలది.
   ఆ. కూలి ఈగలిది.
   ఇ. రాణి ఈగది.
   ఈ. కూలి ఈగలు మాత్రమే.

2. ఏ వాక్యం సరైనది?
   అ. సంతానాన్ని వృద్ధి చేసే బాధ్యత రాణి ఈగలది, కూలి ఈగలది.
   ఆ. సంతానాభివృద్ధిలో రాణి ఈగలు, కూలి ఈగలు, మగ ఈగలు పాల్గొంటాయి.
   ఇ. పూల నుంచి మకరందాన్ని తెచ్చే బాధ్యత కూలి ఈగలది.
   ఈ. తేనెపట్టులో మూడు రకాల ఈగలు పుట్టి పెరగడానికి వేరు వేరు గదులు ఉంటాయి.

3. రాణి ఈగలు -
   అ. ప్రత్యేకించిన గదుల్లో పుడతాయి.
   ఆ. ప్రత్యేకమైన ఆహారాన్ని తీసుకుంటాయి.
   ఇ. ప్రత్యేకమైన ఆహారాన్ని అందించగా ఉద్భవించేవి.
   ఈ. ప్రత్యేకమైన ఈగ జాతికి చెందినవి.

4. తేనెటీగలు వేరే గూళ్ళను ఏర్పాటు చేసుకోవటానికి కారణం -
   అ. రాణి ఈగల మధ్య వైరం రావటం.
   ఆ. కూలి ఈగలు ఒక్కరాణి ఈగకు విధేయులుగా ఉండకపోవటం.
   ఇ. కూలి ఈగలు కొన్ని కొత్త రాణి ఈగ చెంత చేరటం, మరికొన్ని పాత రాణి ఈగ చెంతనే ఉండటం.
   ఈ. రెండు లేక మూడు రాణి ఈగలు కూలి ఈగలకు సమీకరించు కోవటంలో పోటీ పడటం.

5. తేనె చిక్కబడుతుంది, ఎందుకంటే -
   అ. తేనెటీగ లాలాజలంతో కలిసి జారుడు గుణాన్ని కోల్పోతుంది.

ఆ. కొన్నాళ్ళపాటు తేనెటీగలు తమ రెక్కలతో గాలిని విసురుతాయి.
ఇ. చాలా రోజులపాటు మకరందం గదుల్లో నిల్చి ఉంటుంది గనుక.
ఈ. మకరందంగా ఉంటే తేనెపట్టు గదుల్లోంచి జారిపోతుంది కాబట్టి.

6. తేనె నిండిన పూలున్న చోటు -
అ. తేనెటీగ చేసే విన్యాసం వల్ల వ్యక్తం అవుతుంది.
ఆ. తేనెటీగ విన్యాసం చేసేటప్పటి లయ వల్ల సూచింపబడుతుంది.
ఇ. తేనెటీగ చేసే విన్యాసం, లయ రెండూ సూచిస్తాయి.
ఈ. తేనెటీగలకు ముందే తెలిసి ఉంటుంది.

7. మగ తేనెటీగలు కుట్టవు ఎందుకంటే -
అ. కూలి ఈగలు, రాణి ఈగలు కుడతాయి గనుక.
ఆ. కుట్టడానికి అనువైన శరీర నిర్మాణం దానిలో లేదు గనుక.
ఇ. అవి సోమరిపోతులు.
ఈ. కుట్టటం వాటి స్వభావానికి విరుద్ధం.

8. తేనెటీగలు ఒక్కొక్కసారి ఎందుకు ఎగరలేకపోతాయంటే -
అ. మకరందం కోసం ఎంతో దూరం తిరిగి అలసిపోతాయి గనుక.
ఆ. నిరంతరంగా రెక్కలను ఉపయోగించి మకరందాన్ని చక్కబరుస్తాయి గనుక.
ఇ. శత్రువు వచ్చినప్పుడు తేనెను కడుపు ఉబ్బేలా తాగుతాయి గనుక.
ఈ. మకరందం తీసుకురావటం, గూడును నిర్మించటం లార్వాకోసం ఆహారాన్ని తీసుకురావటం మొదలైనవాటివల్ల అలిసిపోతాయి గనక.

9. మగ ఈగలు -
అ. పనిచేసే ఉత్సాహం లేనివి.
ఆ. పని చెయ్యటం చేతగానివి.
ఇ. పనిచేసే శక్తిలేనివి.
ఈ. పని చేసే ఉద్దేశ్యం లేనివి.

10. రాణి ఈగలు పెద్ద సంఖ్యలో ఉండక పోవటానికి కారణం -
అ. కూలి ఈగల్లో కలహాలు తగ్గించే ప్రకృతి స్వభావం.

ఆ. బహుశ తేనెపట్టు పరిమాణాన్ని తగ్గించి వెయ్యటానికి.

ఇ. బహుశ ప్రత్యేకాహారం లార్వాలకు చాలకపోవటం.

ఈ. ముందుగా బయటికి వచ్చిన రాణి ఈగ మిగిలిన రాణి ఈగ పిల్లల్ని చంపటం వల్ల.

XV. నలుగురు వర్తకులు లాభసాటిగా ఉండే ఏదైనా ఉమ్మడి వ్యాపారం చేద్దామనుకొని బాగా ఆలోచించారు. చివరకు దూది వ్యాపారం వల్ల బాగా ఆదాయం వస్తుందని తీర్మానించుకున్నారు. ఆ తర్వాత వాటా ధనం అంతా కలిపి పెద్ద మొత్తంలో దూదికొని బస్తాలన్నీ ఒక పెద్ద నేలమాళిగలో ఉంచారు. కాని ఎలుకలు చేరి బస్తాలన్నీ కుట్టి పారేయటం గమనించిన మీదట ఒక పిల్లిని పెంచాలని నిర్ణయించారు. వెంటనే ఒక పిల్లిని తెచ్చి పెంచటం ప్రారంభించారు. అది ఎంతో ముద్దుగా ఉండి, అందరికీ భలే నచ్చింది. దానికి బాగా తిండి పెట్టి ముద్దు చేయటం ప్రారంభించారు. నలుగురికీ అది నచ్చటంతో ఏ ఒక్కరికీ అది సొంతం కాకూడదని దాని నాలుగు కాళ్ళూ నాలుగు వాటాలు వేసుకొని దాని కాళ్ళకు చిరుగజ్జెలు, గొలుసులు వగైరాలు తెచ్చి కట్టి తలా ఒక రీతిలో దాని మీద వాళ్ళకున్న ముచ్చటను తీర్చుకున్నారు. కాని దానికి గారాబం, తిండి ఎక్కువై బాగా బలిసింది. ఎలుకల జోలికి పోకుండా దూది బస్తాలమీద అటూ ఇటూ గెంతుతూ, దూకుతూ ఒక రోజు జారి కిందపడి కాలు విరగగొట్టుకుంది. ఆ విరిగిన కాలు వాటాదారు కాలు గాయానికి నూనెతో తడిపిన గుడ్డ చుట్టి వెదురు బద్దల్తో కట్టు కట్టించాడు. కొన్నాళ్ళకు గాయం మానక పుండై దురద పెట్టింది. పక్కనే ఉన్న పొయ్యిలో ఆ పిల్లి కాలు పెట్టింది. గుడ్డకు నిప్పు రవ్వ అంటుకొని కాలు చుర్రున కాలి మండింది. అది భయంతో దూది బస్తాల మీద వెర్రిగా పరిగెత్తింది. బస్తాలకు నిప్పు అంటుకొని దూదంతా క్షణాల్లో భస్మం అయింది. నష్టమంతా ఆ విరిగిన కాలు వల్ల జరిగిందని దాని వాటాదారే అదంతా భరించాలని మిగిలిన ముగ్గురూ తీర్మానించారు. అతను గుండెలు బాదుకొంటూ ఊరి పెద్ద దగ్గరకు వెళ్లి న్యాయం చెయ్యమన్నాడు. జరిగినదంతా విన్న పెద్ద ఆ ముగ్గురు వ్యాపారులూ కలిసి నాలుగో వ్యాపారికి నష్టపరిహారం కట్టాలన్నాడు. అన్యాయమని అరిచారు ముగ్గురూ. అప్పుడు ఆ పెద్ద ఇలా తీర్పు చెప్పాడు. విరిగిన కాలుకున్న గుడ్డ కాలి నిప్పంటుకున్నదన్నారు. నిజమే. దానివల్ల నష్టం జరిగి ఉంటే ఆ కాలి వాటాదారే జవాబుదారీ. కాని నిప్పు అంటుకున్నా తర్వాత కాలిన కాలు పైకెత్తి మిగిలిన మూడు కాళ్ళతోటే ఆ బస్తాల మీద ఉరుకులు పరుగులు పెట్టింది. కాబట్టి నష్టమంతా ఆ మూడు కాళ్ళ వల్ల జరిగింది. ఆ మూడు కాళ్ళ వాటాదార్లే నష్టాన్ని భరించాలిగాని నాల్గోవాటాదారు కాదు అని తీర్పు వివరించారు.

ప్రశ్నలు :

1. పిల్లి ఎలుకల జోలికి ఎందుకు పోలేదు?
   - అ. దానికి గారాబం ఎక్కువైంది.
   - ఆ. దానికి ఎలుకలంటే ఇష్టం లేదు.
   - ఇ. దానికి తిండి ఎక్కువైంది.
   - ఈ. దానికి ఆకలి లేకపోవటం.

2. వర్తకులు పిల్లి కాళ్ళను వాటాలు వేసుకోవటానికి కారణం -
   - అ. అది వాళ్ళ సహజగుణం కావటం.
   - ఆ. పిల్లి నలుగురికి నచ్చటం. అది ఏ ఒక్కరికీ సొంతం కాకూడదనే ఉద్దేశం ఉండటం.
   - ఇ. ముందు ముందు దాని వల్ల నష్టాలేమైనా జరగవచ్చు అనే ముందు చూపు.
   - ఈ. ఒక్కోకాలికి గొలుసులు వగైరాలు కట్టి అందంగా ఉంచొచ్చని.

3. కింది వాక్యాల్లో ఏది సబబైంది?
   - అ. వర్తకులు నలుగురు కలిసి ఊరి పెద్ద దగ్గరికి వెళ్ళారు.
   - ఆ. ముగ్గురు వర్తకులూ మాత్రమే వెళ్ళారు.
   - ఇ. ఒక వర్తకుడు మాత్రమే ముందు ఊరి పెద్దను కలిశాడు.
   - ఈ. నలుగురు వర్తకులూ విడివిడిగా ఊరి పెద్దను కలిశారు.

4. నలుగురు వర్తకులు -
   - అ. దూది వ్యాపారం వల్ల బాగా ఆదాయం వస్తుందని ఉమ్మడి వ్యాపారం చెయ్యాలనుకున్నారు.
   - ఆ. ఏదో ఒక వ్యాపారం చేద్దామనుకున్నారు.
   - ఇ. లాభసాటిగా ఉండే వ్యాపారం చేద్దామనుకున్నారు.
   - ఈ. లాభసాటిగా ఉండే ఏదైనా ఉమ్మడి వ్యాపారం చేద్దామనుకున్నారు.

5. ముగ్గురు వర్తకులు విరిగిన కాలు వాటాదారు మాత్రమే నష్టమంతా భరించాలి అనటాన్ని బట్టి ఏం అర్థం అవుతుంది?
   - అ. వాటాలను బట్టి లాభనష్టాలు భరించాలి కాబట్టి ఆ ముసుగు కింద వాళ్ళు ముగ్గురూ నష్టపడకుండా ఉండవచ్చని.

ఆ. విరిగిన కాలువల్లే నష్టమంతా జరిగింది గనుక దాని వాటాదారే నష్టాన్ని భరించాలనేది న్యాయం అని.

ఇ. అసలు నష్టం విరిగిన కాలు వల్లగాక మిగిలిన మూడు కాళ్ళవల్ల జరిగిందని వాళ్ళకు తెలియదు.

ఈ. విరిగిన కాలి వాటాదారు ఊరిపెద్ద దగ్గరికి న్యాయం కోసం వెళ్లాడని మిగిలినవాళ్ళకు గమనిక లేదు అని.

6. అసలు నష్టం ఏ క్రియ వల్ల జరిగింది?

అ. కాలుకు నిప్పు అంటటం వల్ల.

ఆ. పిల్లి దూది బస్తాలమీద ప్రాణభీతితో పరిగెత్తటం వల్ల.

